06-07Pg1exHMNWJQE:Layout 1 7/6/23 12:16 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
6-7-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 156, పేజీలు : 10+6 వెల : 6.50

కాంగ్రెస్‌లో చేరిన 'ఆదిపురుష్' హనుమాన్ 5లో
తీస్‌హజారీ కోర్టులో న్యాయవాది కాల్పులు

## ఇద్దరు నేతలపై వైఎస్సార్సీ సీరియస్

### మాజీ కార్యదర్శి మధుసూధన్‌రెడ్డి పార్టీ నుంచి సస్పెన్షన్

**అనంతపురం, జులై 5 ప్రభాతవార్త బ్యూరో :** అనంతపురం జిల్లాలో ఇద్దరు వైఎస్సార్సీ నేతలపై ఆ పార్టీ అధిష్టానవర్గం సీరియస్ అయింది. ఉరవకొండ వైసీపీ నేత అయిన వై.మధుసూధన్‌రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. శింగనమల నియోజకవర్గం వైఎస్సార్సీ నాయకుడు చామలూరు రాజగోపాల్‌పై కూడా సీరియస్ అయింది. వెంటనే సంజాయిషీకి సమాధానంచెప్పాలని ఆదేశాలుఇచ్చింది.. వివరాల్లోకి వెళితే.. గత నెల 29న సొంత పార్టీ నేతలపై వై.మధుసూధన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కూడేరులో భూ అక్రమాల్లో వైఎస్సార్సీ నాయకులు ఉన్నారంటూ వ్యాఖ్యలు, పరోక్షంగా మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి, ప్రణయ్‌రెడ్డిల మీద వ్యాఖ్యలు. మాజీ ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి చామలూరు రాజగోపాల్‌పై పార్టీ అధిష్టానవర్గం సీరియస్ అయింది. శింగనమల నియోజకవర్గం చామలూరు రాజగోపాల్ వివిధ కారణాల వల్ల అసంతృప్తి గళం వినిపించారని, ఆలూరు సాంబశివారెడ్డి పై ఆరోపణ చేశారని ఫిర్యాదులు పార్టీ అధిష్టాన వర్గానికి వెళ్లింది. గత ఏప్రిల్ 23వ తేదిన ఎమ్మెల్యేజొన్నలగడ్డ పద్మావతిపై వైఎస్సార్సీ నాయకులు ఆలూరు సాంబశివారెడ్డిపై చామలూరు రాజగోపాల్ ఆరోపణలు చేసినట్లు ఫిర్యాదులు ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో చామలూరు రాజగోపాల్‌పై కూడా పార్టీ అధిష్టానం సీరియస్ అయివారం రోజులలోపు వివరణ ఇవ్వాలంటూ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఇద్దరు నేతలు పార్టీ హద్దులు దాటారు అనిజిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య వెల్లడించారు. పార్టీ పరువుకు భంగం కల్గించినందుకు చర్యలు తీసుకున్నాం. పార్టీనిబంధనలకు వ్యతిరేకంగా ఎవరైనా ప్రవర్తిస్తే చర్యలుతప్పవని హెచ్చరించారు.



బుధవారం సాయంత్రం న్యూఢిల్లీలో ప్రధాని మోడీని కలుసుకున్న సిఎం జగన్

ఢిల్లీలో ప్రధానిని కలిసి రాష్ట్రానికి చెందిన ఇతర డిమాండ్లు కూడా పరిష్కరించాలని కోరిన సిఎం

ప్రత్యేక హోదా, రిసోర్స్ గ్యాప్ ఫండింగ్ తదితర అంశాలు ప్రస్తావించిన ముఖ్యమంత్రి

రాష్ట్రాభివృద్ధికి సహకరిస్తున్నందుకు ప్రధానికి ధన్యవాదాలు తెలిపిన సిఎం

## తక్షణమే పోలవరం నిధులివ్వండి

### ప్రధాని మోడీని కోరిన సిఎం జగన్

**విజయవాడ,జూలై5,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధికి మీ నేతృత్వంలో కేంద్రం నుంచి అందుతున్న సహకారం మరువలేనిదని సిఎం జగన్ ప్రధాని నరేంద్రమోడీకి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రానికి జీవనాడి వంటి పోలవరం ప్రాజెక్ట్ త్వరితగతిన పూర్తికావడానికి సంపూర్ణం సహకారం ఇవ్వాలని పిఎం మోడీని సిఎం జగన్ అభ్యర్ధించారు.విభజన సమయంలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని కోరారు.బుధవారం సాయంత్రం తన ఢిల్లీ పర్యటనల్లో భాగంగా సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రధాని నరేంద్ర మోడీని కలుసుకున్నారు.ఆయనను సముచిత రీతిన సత్కరించి జ్ఞాపికను అందించారు.ఆయన జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అనుసరిస్తున్న విధానాలను సొఎం జగన్ అభినందించారు. ఇటీవల ఆమెరికాతో సహా ఆయా దేశాల్లో ప్రధాని మోడీ భారతీయ ప్రతిష్టకు వన్నె తీసుకుని అనుసరించి విధానాలు స్ఫూరిదాయకమని ప్రశంసించారు.

అనంతరం ప్రధానితో భేటీ అయ్యారు.రాష్ట్రానికి సంబంధించిన వివిధంశాలపై ఆయన పోలవరం ప్రాజెక్ట్ తొలిదశ పూర్తికి కేంద్రం నుంచి 17,148 కోట్లు నిధుల మంజూరుకు అంగీకరించిన నేపథ్యంలో అత్యావరసర నిధులుగా రూ.12,911 కోట్లు నిధులు విడుదల చేయాలని ప్రధాని మోడీకి సిఎం జగన్ విజ్ఞప్తి చేసారు. డయాఫ్రం వాల్ నిర్మాణాపికి రూ.2020 కోట్లు నిదులు వెంటనే విడుదల చేయాలని కోరారు.రాష్ట్ర సమస్యలపై ఆయన వినతి పత్రం అందజేసారు.ఈ క్రమంలో లాంఛనప్రాయ మర్యాదల అనంతరం ప్రధాని మోడీతో సీఎం జగన్ భేటీ అయ్యారు. ఈ

≫2



ఎన్సీపి అధ్యక్షుడిగా

## శరద్ పవార్ తొలగింపు

**ముంబయి,జులై 5:** బాబాయిపై తిరుగుబాటు చేసి డిప్యూటి సిఎంగా పదవిని పొందిన ఎన్సీపీ రెబెల్ అజిత్‌పవార్‌తాజాగా ఎన్సీపీ జాతీయ అధ్యక్షుడుగా శరద్‌పవార్‌ను తొలగిస్తున్నట్లు ప్రకటించారు. ఎన్నికల సంఘానికి రాసిన లేఖలో ఈఅంశాన్ని స్పష్టంగా వివరిస్తూ పార్టీ గుర్తు, ఎన్నికల గుర్తు, పార్టీ జెండా, పార్టీపేరు తమదేననిచెపుతూ తమను

≫6

జగన్ ఆస్తుల వ్యవహారం

## విజయసాయికి సుప్రీం నోటీసులు

**విజయవాడ,జూలై5,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం వైఎస్ జగన్ ఆస్తులు,ఆర్థిక లావాదేవీలు అంశానికి సంబంధించి కేసులో ఎంపి విజయసాయిరెడ్డికి సుప్రీం కోర్టు నోటీసులు జారి చేసింది. జగతి పబ్లి కేషన్స్, భారతీ సిమెంటు తదితరంశాలకు సంబంధించిన ఆస్తుల ఆర్థిక లావాదేవీలపై సిబిఐ కేసులు విచారణలో ఉన్నాయి.ఇవి అక్రమ పద్దతుల్లో సంపాదించారనే అభియోగాలపై సిబిఐ కేసులు నమోదు చేసింది.

ఈ కేసుల్లో విజయ సాయిరెడ్డిపైన అభియోగాలు ఉన్నాయి. సిబిఐ కేసుల విచారణ తేలే వరకు ఈడీ కేసుల విచారణ ఆపాలంటూ గతంలో తెలంగాణా హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను ఎన్‌ఫోర్సు మెంట్ డైరెక్టరేట్ (ఇడి) సుప్రీం కోర్టులో సవాల్ చేసింది. ఇడి పిటిషన్‌పై విచారణ చేపట్టిన సుప్రీం ధర్మాసనం సెప్టెంబరు 5వ తేదిలోగా సమాధానంచెప్పాలని ప్రతివాదులుగా ఉన్న విజయ సాయిరెడ్డి,భారతీ సిమెంట్, జగతి పబ్లికేషన్లకు నోటీసులు ఇచ్చింది.

≫2

వివేకా హత్య కేసు

## పిఎ కృష్ణారెడ్డి పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీం కోర్టు

**హైదరాబాద్, జూలై 5, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో తనను బాధితుడిగా చూడాలన్న వివేకా పిఎ కృష్ణారెడ్డి పిటిషన్‌ను సుప్రీం కోర్టు బుధవారం నాడు డిస్మిస్ చేసింది. ఇదే సమయంలో దస్తగిరి అప్రూవర్‌గా మారడాన్ని సవాల్ చేసే అధికారం తనకు వున్నట్లుగా కృష్ణారెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను కూ డా సుప్రీం కోర్టు కొట్టివేసింది. ఇదే అంశమై బుధవారం ఉదయం సుప్రీం కోర్టులో జరిగిన విచారణలో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. వివేకా హత్య కేసులో తాము జోక్యం చేసుకునేందుకు సిద్దంగా లేమని పేర్కొన్న సుప్రీం కోర్టు, ఈ విషయంలో వాద ప్రతివాదనలు తెలంగాణ హైకోర్టు ముందు చెప్పుకోవాలని పేర్కొంది.

పోలవరం నిర్వాసితుల ఆర్తనాదాలు

## అరణ్యరోదనలేనా!

- ప్రభుత్వ రివర్స్ టెండరింగ్ ఓ డ్రామా
- నాలుగేళ్లుగా ఏ పనులూ జరగలేదు
- ప్రాజెక్టు నిర్మాణం పనులు ప్రశ్నార్థకమే
- మీడియాతో మాజీ మంత్రి దేవినేని



**అమరావతి, జులై5, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర రైతాంగానికి సాగునీరు అందించి, రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసే బహుళార్ధ సాధక ప్రాజెక్టు పోలవరం అని టిడిపి సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. ఈ ప్రాజెక్టు 980 మెగావాట్ల విద్యుత్ అందించే గొప్ప ప్రాజెక్టు అన్నారు. అలాంటి పోలవరంను టిడిపి ప్రభుత్వం సమర్ధవంతంగా నిర్మిస్తే, జగన్‌రెడ్డి రాకతో దాని నిర్మాణం కలగానే మిగిలే పరిస్థితి ఏర్పడిందని దుయ్యబట్టారు.. బుధవారం టిడిపి జాతీయ కార్యాలయంలో దేవినేని మీడియాతో మాట్లాడారు. దివంగత రాజశేఖరరెడ్డి సిఎంగా ఉన్నపుడు పోలవరం ప్రాజెక్టునిర్వాసితులకు అందాల్సిన సాయాన్ని అప్పటి కాంగ్రెస్ దళారులు తినేశారని అన్నారు. చంద్రబాబు 2014లో సిఎం అయ్యాక ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తి చేయాలన్న దృఢ సంకల్పంతో తెలంగాణ పరిధిలోని 7 ముంపు మండలాలను ఎపిలో కలపాలని కేంద్రాన్ని కోరి, పట్టుబట్టి సాధించారని అన్నారు. అదే సమయంలో గత ప్రభుత్వాలు ఆ ఏడు గ్రామాల్లోని నిర్వాసితులకు చేసిన అన్యాయాన్ని ఆయన చక్కదిద్ది వారి జీవితాల్లో వెలుగులు నింపారని అన్నారు.

ప్రాజెక్టు పరిధిలోని ఒక్క నిర్వాసిత కుటుంబం రోడ్డునపడకుండా సకాలంలో పరిహారం అందించి వారికి అధునాతన హంగులతో ఇళ్ల నిర్మించారని తెలిపారు. పరిహారం కింద రూ.1150 కోట్లు వారి బ్యాంకు ఖాతాల్లో జమఅయ్యేలా చూశారని అన్నారు. టిడిపి ప్రభుత్వంలో 1440 మీటర్ల వరకు డయాఫ్రమ్ వాల్ నిర్మాణం జరిగిందన్నారు. గోదావరి గర్భంలోకి వెళ్లి అక్కడున్న కొండరాయిపై నిర్మాణం చేపట్టి, రికార్డుస్థాయిలో రూ.450 కోట్లతో జర్మనీకి చెందిన బావర్, ఎల్అండ్‌టి సంస్థలు డయాఫ్రమ్‌వాల్‌ను నిర్మించాయని తెలిపారు. జగన్‌మోహన్‌రెడ్డి సిఎం అయ్యాక తొలిసారి పోలవరంపై సమీక్ష చేసినపుడు ఆర్అండ్‌బికి సంబంధించి నిర్వాసితులకు ఇళ్ల నిర్మాణం జరుగుతోందని, డయాఫ్రమ్‌వాల్ నిర్మాణం పూర్తయిందని, ఎర్త్‌కమ్ రాక్‌ఫిల్ డ్యామ్ పనులు మొదలుపెడతామని అధికారులు చెప్పారని అన్నారు.

ఆర్ అండ్ బి పరిహారం ఇచ్చి నిర్వాసితులకు న్యాయం చేస్తే,. సాంకేతిక కారణాల వల్ల అప్పర్ కాపర్ డ్యామ్‌లోని గ్యాప్స్‌ను పూర్తిచేస్తామని, లోయర్ కాపర్ డ్యామ్ ఎత్తు పెంచుతామని, తర్వాత ఈసీఆర్ఎఫ్ డ్యామ్ పనులు జరుగుతాయని అధికారులు క్లియర్‌గా చెప్పారని గుర్తుచేశారు. నాడు అధికారులు చెప్పినదానికి తలూపిన జగన్‌రెడ్డి, తాడేపల్లి వచ్చి పనులు చేస్తున్న సంస్థలను తొలగిస్తున్నట్టు ప్రకటించారన్నారు. సిఎం నిర్ణయాన్ని పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పిపిఎ) తీవ్రంగా ఖండించిందన్న విషయం ప్రజలందరికీ తెలిసిందే అన్నారు. కేంద్రానికి లేఖ కూడా రాసిందన్నారు. కాగా రివర్స్ టెండరింగ్ చేస్తే పోలవరం నిర్మాణంలో వచ్చే ఇబ్బందులకు గతంలో పనిచేసిన సంస్థలు సమాధానం చెబుతాయా? కొత్తగావచ్చిన సంస్థలు సమాధానం చెబు

≫6



## కొత్త రంగాలపై ఐటి పంజా

పన్ను ఎగవేతదారుల భరతం పట్టేందుకు చర్యలు

ఐవిఎఫ్ కేంద్రాలపై ఫోకస్

ఎన్ఆర్ఐ కోటా వైద్య సీట్లు, చెయిన్ స్టోర్లపైనా దృష్టి

వ్యాపారంగా మారిన మెడికల్ సీట్లు

కోట్లలో పన్ను ఎగవేస్తున్న మరికొన్ని రంగాలపైనా నిఘా

**న్యూఢిల్లీ, జులై 5:** దేశంలో ఇప్పటివరకూ పన్నుల ఎగవేతపై కేవలం కార్పొరేట్, వ్యాపార వర్గాలు, చలనచిత్ర నిర్మాతలు, పంపిణీ సంస్థలకే పరిమితంఅయిన ఐటిసోదాలు దాడులు ఇకపై విభిన్న రంగాలకు విస్తరించాయి. పన్ను చెల్లింపులపరిధిని మరింత విస్తృతంచేసేందుకు వీలుగా కొత్తకొత్త రంగాలపై దృష్టిసారించింది. తాజాగా దేశంలో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న ఐవిఎఫ్ సెంటర్లపైనే ఫోకస్ పెంచింది. కృత్రిమ గర్భధారణ చికిత్స కేంద్రాల్లో ఐవిఎఫ్‌పేరిట లక్షల్లో గుంజుతున్న సంగతి తెలిసిందే. ఐవిఎఫ్ క్లినిక్‌లతోపాటు డిజైనర్ దుస్తుల మల్టీస్టోర్లు, చెయిన్ స్టోర్లుపైనా దృష్టి పెట్టింది. ఇక వైద్యకళాశాలల్లో ఎన్ఆర్ఐకోటా వైద్య విద్య సీట్లు కోట్లరూపాయలకు అమ్ముడవుతున్నాయి. ఎన్ఆర్ఐకోటా పిజి సీట్లకయితే ముందు ఏడాదినుంచే అడ్వాన్సు రిజర్వేషన్లలో పోతుంటాయి. 2023-24లో పన్ను పరిధిని మరింత పెంచేందుకువీలుగా ఆదాయపు పన్నుశాఖ ఈ రంగాలపై సోదాలునిర్వహించేందుకు కసరత్తులు మ్మరంచేసింది. వీరంతా కోట్లల్లోనే పన్నులు ఎగవేతకు పాల్పడుతున్నట్లు అంచనా.

చిన్న చిన్న క్లినిక్కుల తరహాలో ఇపుడు నగరానికి వెళ్లినా పదుల సంఖ్యలో కృత్రిమ గర్భోత్పత్తి కేంద్రాలు దర్శనమిస్తున్నాయి. ఐవిఎఫ్, ఐసియుఐ ఇతర విధానాల్లో మా సక్సెస్‌రేటు 90శాతం పైనే అంటూ వివిధరూపాల్లో ఇస్తున్న వ్యాపార ప్రకటనలకు పిల్లలులేని దంపతులు ఆకర్షితులవుతున్నారు. సంపన్నులయితే ఎంతైనా చెల్లించుకోగలుగుతారు. ఇపుడు సామాన్య మధ్యతరగతి కుటుంబాలు కూడా అనివార్యంగా ఈ వ్యవస్థను ఎంచుకుంటుండటంతో కోట్లల్లోనే ఈ వ్యాపారం జరుగుతోంది. దేశవ్యాప్తంగా చూస్తే మెట్రోనగరాలు, మహానగరాలు, మధ్యస్థాయి పట్టణాలకుకూడా ఈ ఐవిఎఫ్ కేంద్రాలు పుట్టగొడుగుల్లా పుట్టుకువచ్చాయి. దేశం మొత్తంగాచూస్తే లక్షల్లోనే వీటి సంఖ్య ఉంది. ఇవేమీ వీలుకానిపక్షంలో అద్దెగర్భం పద్దతి కూడా ఉందంటూ యువ దంపతులను ప్రోత్సహిస్తున్నారు. వీటి చెల్లింపులు కనిష్టంగా

≫2



బుధవారం నెల్లూరుజిల్లా కోవూరు మండలంలో యువగళం పాదయాత్రలో పాల్గొన్న లోకేష్

## రాష్ట్రానికి చంద్రబాబే బ్రాండ్ అంబాసిడర్

### పాదయాత్రలో లోకేష్

**కోవూరు(నెల్లూరు), జూలై 5 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబే బ్రాండ్ అంబాసిడర్ అని , పరిశ్రమలు తీసుకువచ్చి యువతకు 20 లక్షల మేర ఉద్యోగాలు కల్పిస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్పష్టం చేశారు. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని కోవూరు మండలం సాలు చింతల సెంటర్‌లోని యువగళం పాతయాత్ర సందర్భంగా ఏర్పాటు చేసిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేసిన ఇష్టారీతి హక్కులతో ప్రజలపై పెనుభారం పడిందన్నారు. రాష్ట్రం ఎటువైపు పోతుందనే ఆందోళన ప్రజల్లో స్పష్టంగా కనిపిస్తుందన్నారు. కులాల వారీగా, మతాల వారీగా ప్రజలను ఈ ముఖ్యమంత్రి విడదీశారని, ఐదుగురు కూడా కూర్చుని మాట్లాడే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈపాలనలో చివరకు న్యాయవాదులు కూడా రక్షణ చట్టం అడుగుతున్నారని పేర్కొన్నారు. గతంలో తమ పాలనలో 40 వేల పరిశ్రమలతో 6 లక్షల ఉద్యోగాలు ఇచ్చామని, అసెంబ్లీ సాక్షిగా దివంగత పరిశ్రమల శాఖ మంత్రి గౌతమ్‌రెడ్డి చెప్పారన్నారు. కియా పరిశ్రమ తెచ్చి 25వేల ఉద్యోగాలు కల్పించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చేసే అప్పులు ప్రజలపై భారాలు మోపుతుందన్నారు. అగ్ర రాజ్యాల్లో సైతం సంక్షేమ పథకాలు

≫2

## ప్రధాని మోడీ రేపటినుంచి 4 రాష్ట్రాల పర్యటన

### ఐదు రాష్ట్రాల ఎన్నికల ప్రచారానికి శంఖారావం

**న్యూఢిల్లీ,జులై 5:** ప్రధాని నరేంద్రమోడీ ఈ వారంలో నాలుగు రాష్ట్రాల్లో సుడిగాలిపర్యటన చేయనున్నారు. ఛత్తీస్‌ఘర్, ఉత్తరప్రదేశ్‌లలో జులై ఏడున పర్యటిస్తారు. తెలంగాణ, రాజస్థాన్‌లలో మరుసటిరోజే పర్యటించనున్నారు. అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల్లో ప్రధాని పర్యటనతోనే ఎన్నికల ప్రచారానికి శంఖారావం పూరించినట్లవుతుందని పార్టీ నేతలు అంచనా. పలుప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు కూడాచేస్తారు. సుమారు 50వేల కోట్లవిలువైన ప్రాజెక్టుల ఆవిష్కరణలు ఉంటాయని పిఎంఒ వెల్లడించింది. ఉత్తరప్రదేశ్ మినహా మిగిలిన అన్ని రాష్ట్రాలుకూడా ఈ ఏడాదే ఎన్నికలకు వెళ్లనున్నాయి. ఛత్తీస్‌ఘర్‌లోని రాయ్‌పూర్‌లో ఉదయం అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనచేస్తారు. ఐదునేషనల్ హైవే ప్రాజెక్టులు సుమారు 6400 కోట్లవిలువైన వాటికి శంకుస్థాపనచేస్తారు. నాలుగుల్లే రహదారి రాయ్‌పూర్, కోడేబాద్ సెక్షన్‌లోను, జబల్‌పూర్, జగ్‌దల్‌పూర్ హైవేకు అనుసంధానంగా 53 కిలోమీటర్ల నాలుగులేన్ల రహదారి బిలాస్‌పూర్, పత్రాపలి భాగాల్లో ఎన్‌హెచ్130పై రహదారులు నిర్మిస్తున్నారు. ఇకారులేన్ల గ్రీన్‌ఫీల్డ్ రాయ్‌పూర్, విశాఖపట్టణం కారిడార్‌సెక్షన్‌కు కూడా భూమిపూజ చేస్తారు. 103 కిలోమీటర్ల పొడవాటి రాయ్‌పూర్ ఖరియార్ రోడ్‌రైల్‌లైన్‌ను జాతికి అంకితంచేస్తారు. 17 కిలోమీటర్ల కొత్త రైల్వేలైన్‌ను కూడా ప్రారంభించనున్నారు. కియోటి అంతాఘర్‌మధ్య ఈ లైన్ నిర్మించారు. ఐఒసికి సంబంధించిన బాట్లింగ్ యూనిట్‌ను కూడా ప్రారంభిస్తారు.

కోర్బా ప్రాంతంలో ఈప్రాజెక్టును ప్రారంబించనున్నారు. అలాగే ఆయుష్మాన్‌భారత్‌కింద 75 లక్షల కార్డులు కూడా అందచేస్తారు. ఆతర్వాత అక్కడి నుంచి యుపిలోని గోరక్‌పూర్‌లో పర్యటిస్తారు. గీతాప్రెస్ శతజయంత్సు వాల్లో పాల్గొంటారు. గోరక్‌పూర్‌నుంచి వందేభారత్‌ఎక్స్‌ప్రెస్‌ను కూడా ప్రారంభిస్తారు. గీతాప్రెస్ కార్యక్రమంలోనే చిత్రమయ శివపురాణ గ్రంధాన్ని విడుదలచేస్తారు. అక్కడే లీలాచిత్ర మందిరం కూడా సందర్శిస్తారు. గోరక్‌పూర్ రైల్వే స్టేషన్‌నుంచే లక్నో, జోధ్‌పూర్ అహ్మదాబాద్‌రూట్లలో వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లను ప్రారంభిస్తారు. గోరఖ్‌పూర్‌లో మోడీ రైల్వేస్టేషన్ అభివృద్ధి ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తారు. సాయంత్రం ఐదు గంటలకు వారణాశి చేరుకుని అక్కడ బహిరంగసభలో పాల్గొంటారు. అక్కడే అభివృద్ధిపనులకు శంకుస్థాపనచేస్తారు. 12,100 కోట్లవిలువైన ప్రాజెక్టులకు భూమిపూజచేస్తారని తెలిసింది. పండిట్‌దీన్‌దయాల్ ఉపాధ్యాయ జంక్షన్ సోన్‌నగర్ రైల్వేలైన్‌ను

≫6

హోం మంత్రి అమిత్‌షాతో సిఎం జగన్ భేటీ 2లో

06-07Pg2exHMNWJQE:Layout 1 7/6/23 12:17 AM Page 1





బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్‌కు జ్ఞాపికను బహూకరిస్తున్న సిఎం జగన్

## కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో
# సిఎం జగన్ భేటీ

**విజయవాడ,జూలై 5,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రానికి విభజన చట్టాన్ని అనుసరించి ఇంకా పెండింగ్‌లో ఉన్న నిధులు మంజూరు చేయాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు సిఎం జగన్ విజ్ఞప్తి చేసారు.బుధవారం తన ఢిల్లీ పర్యటనలో భాగంగా సిఎం జగన్ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలుసుకున్నారు. ఆమెతో సుమారు గంట పాటు పలు అంశాలు చర్చించారు. రాష్ట్రానికి రావాల్సిన పెండింగ్ నిధులు కేటాయించాలని కోరారు.కీలకంగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేసారు.రాష్ట్రంలో పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని,ఇందుకు కేంద్రం నుంచి నిధులను ఇచ్చి సహకరించాలని కోరారు. తమ ప్రభుత్వం సంక్షేమ పథకాలకు సంబంధించి నిధులను సద్వినియోగం చేస్తుందన్నారు.రాష్ట్రం ఈ విద్యా సంవత్సరం నుంచి అయిదు వైద్య కళాశాలను ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఈ విషయంలో కేంద్రం నుంచి అవసరమైన నిధుల విషయంలో సహకారం అందించినందుకు ధన్య వాదాలు తెలిపారు. మరో మూడు వైద్యకళాశాలల నిర్మాణం పూర్తయినందున వాటిలో తరగతుల ప్రారంభానికి సహకరించాలని కోరారు. వచ్చే విద్యా సంవత్సరంలో ఇవి అందుబాటులోకి వచ్చేందుకు సహకరించాలన్నారు. ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయరంగంలో, పారిశ్రామిక రంగాల్లో ముందడుగులు వేస్తుందని వివరించారు. ప్రభుత్వ పాఠశాలలను గ్లోబల్ ఏడ్యుకేషన్ దిశలో తీర్చి దిద్దుతున్నామన్నారు.ఇందుకు సహకరించాలని విజ్ఞ ప్తి చేసారు.నిర్మలా సీతారామన్‌ను సిఎం జగన్ ఎపి ప్రభుత్వం తరపున సముచిత రీతిన సత్కరించారు. మిఠాయిలు.జ్ఞాపికను అందించారు.

# పోలవరం నిధులివ్వండి

≫ సందర్భంగా విజ్ఞాపన పత్రంలోని పలు అంశాలతో సహా పలు విషయాలను ప్రధాని దృష్టికి తీసుకుని వచ్చారు సీఎం జగన్. పోలవరం ప్రాజెక్టు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత సంకల్పంతో ముందుకు సాగుతోందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చేదిశగా ప్రాజెక్టు నిర్మాణం కొనసాగుతుందన్నారు. ఈ ప్రాజెక్టు విషయంలో కేంద్రప్రభుత్వం తగిన సహకారం అందిస్తే కొద్దికాలంలోనే ఇది వాస్తవరూపంలోకి వస్తుందన్నారు. ఫలితాలు ప్రజలకు అందుతాయన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం తాను సొంతంగా సొంత ఖజానా నుంచి ఖర్చు చేసిన నిధుల ఖాళీగా కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని విడుదల చేయాలని కోరారు..పోలవరం ప్రాజెక్టు అంచనాలను టెక్నికల్ అడ్వయిజరీ కమిటీ రూ.55,548 కోట్లుగా నిర్ధారించిందన్నారు. వెంటనే దీనికి ఆమోదం తెలపాల్సిందిగా కోరుతున్నాన్నారు.మంచి నీటి సరఫరా అంశాన్ని కూడా పోలవరం ప్రాజెక్టులో భాగంగా చూడాలన్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో కాంపొనెంట్ వారీగా నిబంధనలను సడలించాలని విజ్ఞప్తి చేసారు. పోలవరం బాధితులకు వీలైనంత త్వరగా పరిహారం ఇవ్వాలన్నారు. ఆలస్యం అవుతున్న కొద్దీ ప్రాజెక్టు వ్యయం పెరిగిపోతుందనే విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాన్నారు.రాష్ట్ర విభజన జరిగి తొమ్మిది ఏళ్ల కావొస్తున్నా ఇప్పటి వరకు రాష్ట్రానికి నెరవేర్చాల్సిన అనేక అంశాలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయన్నారు. తెలంగాణ డిస్కంల నుంచి ఏపి జెన్కోకు రావాల్సిన బకాయిలు అలానే ఉన్నాయన్నారు.2014 జూన్ నుంచి 2017 జూన్ వరకు సరఫరా చేసిన విద్యుత్తుకు సంబంధించి రూ.7,058 కోట్లు రావాల్సి ఉందన్నారు.వీటిని వెంటనే ఇప్పించాల్సిందిగా కోరుతున్నాన్నారు.జాతీయ ఆహార భద్రతా చట్టం కింద లబ్ధిదారుల ఎంపికలో హేతుబద్ధత పాటించకపోవడం వల్ల రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు.దీని వల్ల పీఎంజీకేవై కార్యక్రమం కిందకు రాని, 56లక్షల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వమే సొంతంగా రేషన్ ఇస్తోందన్నారు.దాదాపు రూ.5,527 కోట్ల భారాన్ని మోయాల్సి వస్తోందన్నారు.ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ చేసిన విజ్ఞప్తి సరైనదేన్నారు. నీతి ఆయోగ్ కూడా నిర్ధయించిన నేపథ్యంలో తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం వినియోగించని కోటాను రాష్ట్రాన్ని కేటాయించాల్సిందిగా సీఎంజగన్ ప్రధాని నరేంద్రమోదీని కోరారు.రాష్ట్ర విభజన సమయంలో ప్రత్యేక హోదా ఇస్తామంటూ పార్లమెంటు సాక్షిగా కేంద్రం హామీ ఇచ్చిందన్నారు.ఈ హామీని అమలు చేయడం వలన రాష్ట్రంలో అనేక సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. రాష్ట్రానికి గ్రాంట్లు, పన్ను రాయితీలు లభిస్తాయన్నారు.ఆర్థికంగా రాష్ట్ర ప్రభుత్వంపై మేలు జరుగుతుందన్నారు.పెద్ద ఎత్తున పరి శ్రమలు రావడమే కాకుండా,సేవారంగం విస్తరిస్తుందన్నారు. స్వయం శక్తి దిశగా రాష్ట్రం అడుగులు వేసేందుకు తోడ్పాటునందుతుందన్నారు.రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో 13 జిల్లాలను 26 జిల్లాలుగా చేసామన్నారు.ప్రతి జిల్లాకు సుమారు 18లక్షల మంది జనాభా ఉన్నారు.కొత్తగా కేంద్రం అనుమతి మంజూరు చేసిన మూడు మెడికల్ కాలేజీలతో కలిపి మొత్తంగా 14 వైద్య కళాశాలలు మాత్రమే ఉన్నాయని సీఎం జగన్ ప్రధాని నరేంద్రమోదీకి వివరించారు.

జిల్లాకు ఒక్కటి తగ్గకుండా మిగిలిన 12 కాలేజీలకు వీలైనంత త్వరగా అనుమతులు మంజూరు చేయాలని కోరుతున్నాన్నారు. ఈ కాలేజీలకు సంబంధించి కేంద్రం తగిన విధంగా సహాయపడాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. వైఎస్సార్ కడప జిల్లాలో స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు చేస్తామని ఏపీ పునర్విభజనచట్టంలో కేంద్రం హామీ ఇచ్చిందన్నారు.ఈ ప్లాంట్ నిలదొక్కుకోవాలంటే ఖనిజ కొరత లేకుండా ఏపీ ఎండీసీకి గనులు కేటాయించాలని సీఎం జగన్ ప్రధానికి విజ్ఞప్తి చేసారు.ఏపీ తెలంగాణ రాష్ట్రాలకు సంబంధించిన వివాదాలు ద్వైపాక్షిక అంశాలు పరిష్కారానికి నోచుకోలేదన్నారు.వీటిపై వెంటనే దృష్టి సారించాలని కోరుతున్నా మన్నారు. గతంలో ప్రస్తావించిన ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో పేర్కొన్న అంశాలపై కేంద్ర ఆర్థిక కార్యదర్శి నేతృత్వంలో ఒక కమిటీని ఏర్పాటు చేసారు.ఈ కమిటీ ఇప్పటికే పలు దఫాలుగా చర్చలు జరిపి కొంత పురోగతి సాధించిందన్నారు.కీలక అంశాలన్నీ ఇంకా పెండింగులోనే ఉన్నాయన్నారు.ఈ విషయాన్ని ప్రధాని దృష్టికి సీఎం జగన్ తీసుకుని వచ్చారు.2014-15 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రిసోర్స్ గ్యాప్ ఫండింగ్ కింద రూ.36.625 కోట్ల రూపాయలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం చెప్పింది.ఈ నిధులను వెంటనే విడుదలచేయాల్సిందిగా,సంబంధిత ప్రభుత్వ విధానాల ఆధారంగా ఈ నిధులు ఇవ్వాల్సిందిగా కోరుతున్నాన్నారు.గతంలో ఉన్న ప్రభుత్వం పరిమితికి మించి రుణాలు వాడిందన్న కారణంతో ఇప్పుడు రాష్ట్ర రుణాల పరిమితులపై ఆంక్షలు విధించారు.ఈ ప్రభుత్వం తప్పులేక పోయినప్పటికి నిబంధనల ప్రకారం ఇచ్చిన రుణపరిమితినికుడా తగ్గించారు.2021-22లో రూ.42,471 కోట్ల రుణపరిమితి కల్పించారు.తదుపరి కాలంలో రూ.17,923 కోట్లు తగ్గించారు. కోవిడ్ మహమ్మారి సృష్టించిన ఆర్థిక విపత్తు సమయంలో కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది.ఈ విషయంలో జోక్యం చేసుకుని సానుకూల నిర్ణయం తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాన్నారు,.దాదాపు గంటన్నర పాటు సిఎం జగన్, ప్రధాని మంత్రి నరేంద్రమోదీ మధ్య భేటీ జరిగింది.




కియా మోటార్స్ ప్రతినిధులను సత్కరిస్తున్న మంత్రి అమర్‌నాథ్

## మంత్రి అమర్నాధ్‌ను కలిసిన
# కియా మోటార్స్ ప్రతినిధులు

**విశాఖపట్నం, జూలై 5, ప్రభాతవార్త:** రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్‌ను కియా మోటార్స్ ప్రతినిధులు గురువారం స్థానిక సర్క్యూట్ హౌస్‌లో కలుసుకున్నారు. కియా మోటార్స్ కంపెనీ గడిచిన నాలుగు సంవత్సరాలలో 10లక్షల కార్ల ఉత్పత్తిని పూర్తి చేసుకున్న నేపథ్యంలో ఈనెల 13వ తేదీన అనంతపురంలో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమానికి మంత్రి అమర్నాధ్‌ను ఆహ్వానించారు కియా మోటార్స్ డాంగ్ లీ తదితరులు మంత్రి అమర్నాధ్‌తో మాట్లాడుతూ గడిచిన నాలుగు సంవత్సరాలలో తమ కంపెనీ ఎదుగుదలకు ప్రభుత్వం ఇచ్చిన సహాయ సహకారాలు కృతజ్ఞతలు తెలియజేశారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ సహకారంతో భారతదేశంలో కియా కంపెనీ ఆటోమోటివ్ మ్యానుఫ్యాక్చరింగ్ రంగంలో ఉన్నత శిఖరాలకు చేరుకుందని చెప్పారు. 13వ తేదీ జరిగే కార్యక్రమంలో కంపెనీ తయారు చేసిన 10లక్షల కారు విడుదల మంత్రి అమర్నాధ్ డాంగ్ లీ కోరారు.

# ఐటి పంజా

≫ 30 లక్షలవరకూ ఉంటుందన్న అంచనాలున్నాయి. వీటన్నింటి గణాంకాలు సేకరించిన ఆదాయపు పన్నుశాఖ అఫుడు ఈ రంగాలపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. వాటి ఆదాయపు పన్ను రిటర్నులను పరిశీలించి తద్వారా వాటికి నోటీసులు జారీచేయాలన్న నిర్ణయానికి వచ్చింది. అలాగే డిజైనర్ బ్రాండ్ దుస్తులవ్యాపారం కూడా వందల కోట్లలో ఉంది. ప్రభుత్వ కల్పించే ప్రోత్సాహకాలు అందుకుంటున్న ఈ వ్యాపార వేత్తలు పన్నులు ఎగవేతకు పాల్పడుతున్నట్లు కచ్చితమైన నిర్ధారణకు వచ్చిన ఐటీశాఖ వీటిపైనా సోదాలకు ఉపక్రమిస్తోంది. ఇక వైద్యవిద్య అంటేనే కోట్లరూపాయల్లో ఖర్చు. అందులోనూ పిజి సీట్ల వ్యాపారం సంగతి ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలే ఈ సీట్లను వాణిజ్యకరమయేదంలో పాలుపంచుకుంటున్నాయి. నిర్వహణ, మౌలిక వనరుల పెంపుకోసమే అభివృద్ధినిధులు రూపంలో తీసుకుంటున్నట్లు మేనేజ్‌మెంట్లు చెపుతున్నాయి.

# సుప్రీం నోటీసులు

≫ ఈ కేసు పూర్తి స్థాయి విచారణ ద్విసభ్య ధర్మాసనంతో చేపట్టాలో, త్రిసభ్య ధర్మాసనం చేపట్టాలో అదే రోజు నిర్ణయిస్తామని సుప్రీం కోర్టు వెల్లడించింది.

సిబిఐ, ఇడి కేసుల విచారణ సమాం తరంగా కొన సాగించవచ్చునని గతంలో హైదారా బాద్‌లని సిబిఐ కోర్టు తీర్పును ఇచ్చింది.దీనిపై 2021లో తెలంగాణా హైకోర్టు సిబిఐ చార్జీషీట్లు తీర్పు వెల్లడైన తరు వాతనే ఇడి కేసులు విచారణ చేపట్టాలని తీర్పు ఇచ్చింది.ఈ తీర్పుకు వ్యతిరేకంగా ఇడి సుప్రీం కోర్టును ఆశ్రయించింది. ఆ న్యాయ స్థానం కేసును విచారిస్తుంది.

## వారం - వర్జ్యం

6-7-2023 గురువారం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, ఆషాఢ మాసం, కృష్ణ పక్షం, కార్తి పునర్వసు
తదియ ఉ.10-29; శ్రవణం ఉ.07-11
తదుపరి ధనిష్ట తె.05-30
వర్జ్యం ఉ.10-54 ల 12-23
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఉద్యోగులకు పనివత్తిడి అధికం. భాగస్వామ్య వ్యాపారులకు సమస్యలు.

**వృషభం:** ఆరోగ్య సమస్యలుంటాయి. వ్యాపారులకు శ్రమ అధికంగా ఉంటుంది.

**మిథునం:** క్రయ-విక్రయాలు లాభదాయకం. రుణాలు తీరుస్తారు.

**కర్కాటకం:** శుభ కార్యాల్లో పాల్గొం టారు. మిత్రులను కలుసుకుంటారు.

**సింహం:** కొత్త విషయాలు తెలుసుకుం టారు. వృత్తి ఉద్యోగులకు బాగుంటుంది.

**కన్య:** మనోధైర్యంతో సమస్యలు ఎదుర్కొం టారు. ధార్మిక చింతన అలవడుతుంది.

**తుల:** ఉద్యోగులకు స్థాన చలనం. విద్యార్థులకు శ్రమ అధికం.

**వృశ్చికం:** ఉత్సాహంగా గడుస్తుంది. స్వల్ప ధన నష్టం. వ్యాపారులకు పోటీ అధికం.

**ధనుస్సు:** ఉద్యోగాభివృద్ధి తృప్తినిస్తుంది. ఉత్సాహంగా గడుస్తుంది.

**మకరం:** విదేశీ వస్తువులు కొనుగోలు చేస్తారు. కుటుంబంలో మనస్పర్థలు.

**కుంభం:** ప్రయాణాల్లో అప్రమత్తంగా ఉండండి. ఖర్చులు అధికం.

**మీనం:** దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించు కుంటారు. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి.

**- పాలకుర్తి సంతోష శర్మ,** విజయపురి కాలనీ, హైదరాబాద్



బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో భేటీ అయిన సిఎం జగన్

# కేంద్ర హోం మంత్రి అమిత్‌షాతో సిఎం జగన్ భేటీ

**విజయవాడ, జులై5,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో సిఎం జగన్ భేటీ అయ్యారు. ఈ రోజు విజయవాడ నుంచి ఆయన ప్రత్యేక విమానంలో ఢిల్లీ చేరుకున్నారు.అక్కడి విమానా శ్రయంలో సిఎం జగన్‌కు ఎంపీలు విజయసాయిరెడ్డి,మిథున్‌రెడ్డి స్వాగతం పలికారు.తరువాత ఆయన జనపథ్-1లోని తన నివాసగృహం చేరుకున్నారు. కొద్ది సేపు అందుబాటులో ఉన్న పార్టీ ఎంపీలతో సమావేశమయ్యారు. తరువాత కేంద్రమంత్రి అమిత్‌షా ఇంటికి చేరుకున్నారు.ఆయనతో 45 నిమిషాలు పాటు భేటీ అయ్యారు.ఈ సందర్భంలో ఇరువురి మధ్య రాష్ట్ర విభజనరశాలతో పాటు కీలక విషయాలపై బేటీ జరిగింది.అందిన సమాచారాన్ని అనుసరించి రాష్ట్రంలో దిశ చట్టం అమలుకు అనుగుణంగా అవసరమైన చర్యలకు కేంద్ర సహకారం ఇవ్వాలని సిఎం జగన్ అమిత్‌షాను అడిగారు.ఇందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం రూపొం దించిన బిల్లు, సంబందిత ప్రతిపాదనలను ఇప్పటికి కేంద్ర అంతరంగిక మంత్రిత్వశాఖ వద్ద పెండింగ్‌లో ఉన్నాయని సీఎం జగన్ కేంద్రమంత్రి అమిత్‌షాకు తెలిపారు. బిల్లు త్వరగా ఆమోదించాలని కోరారు.మహిళలపై జరుగుతున్న దాడుల నియంత్రించేందుకు నిర్దేశించిన చట్టానికి కేంద్రం అమలుకు అనుమతినిస్తే ఇటువంటి కేసులను నియంత్రించడం సులభతరం అవుతుందని సిఎం జగన్ అమిత్‌షాకు చెప్పినట్లు సమాచారం.ఈ అంశంతో పాటు రాష్ట్రానికి రావాల్సిన పెండింగ్ నిధులు,కేంద్రం నుంచి తమ ప్రభుత్వానికి ఆయా పథకాల విషయంలో కేంద్ర సహకారాన్ని కోరినట్లు సమాచారం. అమిత్‌షా, జగన్‌ల భేటీ సౌహార్ద్రవతావరణంలో జరిగినట్లు సమాచారం.

# బ్రాండ్ అంబాసిడర్

≫ఉన్నాయని, ఎకానమిని ముందుకు తీసుకెళ్లే బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కేవలం ధరలు పెరగడం వలనే పెట్టుబడిలు పెరిగి చేపలు, రొయ్యల సాగులో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గతంలో ఆక్వా రైతులకు విద్యుత్ తక్కువ ధరకే అందించామని, ప్రస్తుతం ఆ పరిస్థితి లేదన్నారు. ఆక్వా ఏపీకి అవసరమని, పక్క రాష్ట్రాల్లో వరి సాగు చేస్తున్నారని, మనం కూడా వరి సాగు చేస్తే కుదరదన్నారు. గతంలో తమ ప్రభుత్వంలో సొసైటీల ద్వారా రుణాలు అందించేవారమని, ప్రస్తుతం ఆ పరిస్థితి లేదన్నారు. నెల్లూరు జిల్లాలో టిడినికి మంచి ఆదరణ ఉందని, మంగళవారం 8 కిలోమీటర్లు నడిచేందుకు 7 గంటలు పట్టిందన్నారు. మహిళలు పెద్దఎత్తున బయటకు వచ్చి సమస్యలు చెప్పుకుంటున్నారన్నారు. జర్నలిస్టులకు సంక్షేమ నిధి, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్, ప్రత్యేక చట్టం గురించి పార్టీ ప్రజలతో మాట్లాడి నిర్ణయం ప్రకటిస్తామన్నారు. ఈ ముఖ్యమంత్రిలా ఊరికో హామీ నేను ఇవ్వను.. రక్షణ చట్టంపై స్టడీ చేయడం జరుగుతుందన్నారు. 2012 నుంచి నన్ను.. నా శ్రీమతి బ్రాహ్మణిని ట్రోల్ చేస్తున్నారని, వ్యక్తిగతంగా వెళ్తే బయపడతారనేది వైఎస్సార్సీ విధానం అన్నారు. కేవలం బకాయిల కారణంగానే ఆరోగ్యశ్రీ పనిచేయడం లేదన్నారు. మిగులు విద్యుత్‌లో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉండాలనేది చంద్రబాబు ఆలోచన అని, ఈ ప్రభుత్వం వచ్చాక 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిందన్నారు. చివరకు స్మార్ట్ మీటర్ల కొనుగోలులోనూ ఈ ప్రభుత్వం అవినీతికి పాల్పడుతుందన్నారు. ముఖ్యంగా రాష్ట్రానికి పరిశ్రమలు రావాలంటే విద్యుత్ ఛార్జీలు తక్కువగా ఉండాలి. ప్రస్తుతం రాష్ట్రంలో అధిక ఛార్జీల వలన ఆశించిన మేర పరిశ్రమలు రావడం లేదన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారిగా కుప్పంలో రెండు ఎకరాల భూమిని కొన్నామని, ఉద్యోగాల కోసమే పరిశ్రమలకు విలువైన భూములు ఇచ్చాం తప్ప ఈ ముఖ్యమంత్రిలా మా ఆస్తులు పెంచుకోలేదన్నారు. నేను తీసుకున్న నిర్ణయాలు తప్పుగా ఉంటే సరిదిద్దుకోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

### SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:05/07/23

DAY - SINGAM SERIES Dr No:194
1st Prize Rs.100000/- 489869
2nd Prize Rs.7000/- 95115
3rd Prize Rs.3500/-
05701 18049 20373 26414 47096
50082 51028 57674 76501 94474
4th Prize Rs.200/-
0167 0413 2266 3564 6117 6660 6899
7537 8077 8093
5th Prize Rs.100/-
0153 0686 1395 1764 2684 3809 4046
6207 6771 8023
6th Prize Rs.50/-
0042 1623 2651 4835 6394 7838 9174
0169 1728 2668 4881 6484 7865 9251
0331 1799 2891 4958 6504 7899 9268
0344 1929 2921 5126 6664 7925 9295
0393 1942 3605 5290 6950 8192 9377
0516 2036 3909 5325 7098 8419 9533
0597 2064 4238 5410 7122 8656 9650
0684 2157 4296 5642 7210 8782 9656
0970 2165 4328 5739 7250 8817 9705
1007 2239 4362 5855 7283 8836 9828
1056 2263 4570 5932 7546 8924
1246 2428 4572 5994 7547 8963
1275 2543 4626 6269 7652 8988
1550 2621 4638 6321 7662 8999
1607 2645 4729 6362 7687 9027

DAY - KUIL SERIES Dr No:194
1st Prize Rs.100000/- 287350
2nd Prize Rs.7000/- 90685
3rd Prize Rs.3500/-
10167 17079 24563 34750 40085
48580 63532 65318 71823 99959
4th Prize Rs.200/-
0115 1321 2173 3726 4870 5019 6825
6931 7117 9605
5th Prize Rs.100/-
1505 3428 3510 4592 5454 6073 6269
7610 7619 8938
6th Prize Rs.50/-
0023 1174 2743 4159 5967 7268 8820
0049 1518 2828 4198 5980 7468 8884
0091 1532 3034 4419 6162 7543 9158
0140 1585 3048 4444 6262 7625 9209
0296 1726 3073 4652 6393 7655 9226
0401 1884 3171 4909 6411 7856 9297
0413 1960 3229 5049 6420 7920 9585
0447 1964 3339 5126 6442 8131 9636
0486 1977 3347 5194 6635 8383 9754
0583 1990 3404 5466 6650 8427 9762
0602 2098 3423 5536 6679 8499
0781 2448 3472 5635 6700 8508
0856 2596 3561 5725 6874 8604
0972 2719 3676 5828 7070 8654
1074 2734 4158 5870 7176 8656

### ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:05/07/23

DAY - ROSA SERIES Dr No:194
1st Prize Rs.100000/- 592947
2nd Prize Rs.7000/- 72821
3rd Prize Rs.3500/-
11370 16274 23150 33530 47872
72670 80366 90453 98646 99297
4th Prize Rs.200/-
0910 1359 1405 1617 2678 2759 3262
3297 7597 9043
5th Prize Rs.100/-
0437 0660 2013 2863 4092 4952 6992
8700 9176 9972
6th Prize Rs.50/-
0110 1237 2681 4240 5508 7358 8685
0163 1437 2731 4322 5726 7443 8909
0223 1613 2897 4331 5743 7516 8942
0478 1762 2925 4364 5843 7663 8959
0514 1983 3072 4630 5992 7667 9010
0548 2033 3108 4704 6063 7677 9033
0694 2073 3148 4777 6118 7841 9039
0819 2099 3290 4838 6326 8138 9193
0837 2277 3306 4949 6436 8214 9265
0905 2280 3735 5010 6452 8320 9952
0913 2532 3739 5229 6485 8321
0958 2556 3955 5255 6525 8344
1153 2567 3964 5377 6727 8473
1155 2647 4035 5455 6818 8474
1218 2673 4214 5464 6854 8518

DAY - DEAR SERIES Dr No:194
1st Prize Rs.100000/- 617385
2nd Prize Rs.7000/- 10754
3rd Prize Rs.3500/-
10813 15192 17927 22278 41822
57745 77438 84103 91262 99970
4th Prize Rs.200/-
0200 0864 4891 5619 5971 6246 6616
8662 9492 9847
5th Prize Rs.100/-
0028 0074 3144 4954 5339 6923 8747
8781 9198 9551
6th Prize Rs.50/-
0027 1457 3138 4588 6350 7688 9152
0134 1577 3241 4834 6391 7766 9169
0211 1581 3243 4903 6661 7956 9254
0283 1613 3249 4961 6708 7971 9416
0284 1661 3291 4976 6733 8615 9455
0327 1857 3339 4994 6858 8657 9457
0665 2044 3400 4996 6912 8660 9506
0765 2083 3425 5109 6963 8685 9671
0803 2086 3450 5241 7114 8786 9684
0825 2162 3818 5501 7240 8811 9912
0872 2336 4005 5930 7328 8814
0943 2337 4053 5995 7434 8829
0947 2521 4201 6091 7561 8854
1205 2605 4343 6272 7603 8927
1260 2899 4479 6287 7677 9026

### THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:05/07/23

DAY - THANGAM SERIES Dr No:194
1st Prize Rs.100000/- 215803
2nd Prize Rs.7000/- 49521
3rd Prize Rs.3500/-
09419 12841 14772 18633 38617
38656 45120 75888 85286 94214
4th Prize Rs.200/-
0076 0724 0871 0924 2453 3454 4741
5669 6736 9170
5th Prize Rs.100/-
0196 2033 2355 2364 2493 2850 3956
4451 9092 9594
6th Prize Rs.50/-
0036 1858 3234 4992 6374 8308 9292
0114 2102 3236 5007 6404 8343 9323
0143 2185 3276 5264 6876 8386 9325
0459 2227 3280 5464 6886 8430 9371
0494 2278 3529 5474 7092 8500 9447
0673 2360 3777 5599 7181 8545 9480
1029 2458 3782 5629 7210 8675 9561
1048 2462 3926 5717 7305 8694 9843
1129 2511 3929 5720 7332 8746 9954
1256 2562 4016 5737 7399 9005 9995
1270 2606 4116 5845 7578 9028
1478 2892 4483 6121 7885 9033
1736 2930 4689 6130 8119 9175
1758 3188 4803 6255 8147 9218
1817 3215 4966 6314 8235 9256

DAY - VAIRAM SERIES Dr No:53
1st Prize Rs.50000/- 964972
2nd Prize Rs.7000/- 92836
3rd Prize Rs.3500/-
36561 40793 51243 53618 71714
82283 89722 95412 97125 99415
4th Prize Rs.200/-
0216 1525 2029 2806 2860 4707 5352
6562 7902 8656
5th Prize Rs.100/-
0963 3457 3470 4835 5529 7092 7280
8916 8978 9134
6th Prize Rs.50/-
0075 1139 2863 4915 6347 7455 9127
0150 1278 3017 4933 6402 7543 9220
0228 1508 3113 4955 6456 7585 9221
0268 1603 3185 5045 6550 7655 9263
0359 1668 3375 5370 6591 7688 9510
0381 1858 3467 5674 6595 7749 9530
0469 1917 3583 5727 6658 7806 9785
0526 1973 3774 5741 6741 7961 9821
0543 2065 3816 5822 6819 8117 9871
0578 2106 3833 5830 6924 8169 9952
0597 2152 4115 5867 7038 8444
0665 2359 4167 6036 7064 8670
0798 2405 4294 6138 7190 8674
0927 2682 4728 6318 7206 8798
1058 2824 4840 6345 7446 8813

### NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:05/07/23

DAY - NALLANERAM SERIES Dr No:194
1st Prize Rs.50000/- 514955
2nd Prize Rs.7000/- 27466
3rd Prize Rs.3500/-
00226 29867 32351 33007 42742
47024 51613 51924 78784 98132
4th Prize Rs.200/-
1396 2027 2324 2535 3291 5955 6010
6448 7960 8628
5th Prize Rs.100/-
1354 1466 2496 3411 4554 5387 6712
7911 8546 8688
6th Prize Rs.50/-
0006 1851 3270 4719 5829 7223 8456
0190 1917 3522 4722 5863 7311 8882
0352 1920 3688 4751 5866 7376 8940
0480 2110 3728 4940 5962 7411 9006
0912 2148 3996 5045 6383 7458 9302
1100 2262 4053 5046 6409 7624 9359
1129 2300 4184 5101 6443 7647 9659
1146 2611 4193 5104 6474 7669 9780
1332 2679 4204 5116 6547 7768 9812
1385 2757 4350 5124 6797 7914 9917
1601 2889 4423 5140 6850 8050
1632 2920 4469 5186 6920 8125
1786 2921 4513 5254 7035 8170
1817 2981 4582 5534 7073 8192
1829 3254 4659 5638 7126 8434

DAY - MANI SERIES Dr No:53
1st Prize Rs.50000/- 983574
2nd Prize Rs.7000/- 56247
3rd Prize Rs.3500/-
12979 16796 35594 39131 48259
49334 69107 72843 84525 90492
4th Prize Rs.200/-
0740 1912 2582 5992 6015 6101 7027
8271 8332 8950
5th Prize Rs.100/-
2200 2258 4076 5045 8384 8471 8893
9257 9311 9975
6th Prize Rs.50/-
0174 1609 3308 5252 6419 7661 9065
0198 1724 3338 5399 6564 7748 9132
0268 1798 3351 5448 6589 7820 9175
0351 2147 3362 5526 6667 7829 9219
0377 2252 3684 5778 6745 7863 9402
0520 2259 3800 5804 6978 8118 9468
0526 2319 4086 5816 7059 8200 9502
0710 2597 4400 5929 7105 8438 9850
0713 2621 4599 5970 7378 8482 9881
0905 2636 4650 6051 7409 8508 9988
0924 2904 4711 6137 7427 8649
1038 3033 4898 6251 7485 8662
1082 3099 4951 6332 7496 8699
1447 3202 5079 6339 7498 8851
1564 3266 5235 6349 7615 8964

### KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:05/07/23

DAY - KUMARAN SERIES Dr No:194
1st Prize Rs.50000/- 946813
2nd Prize Rs.7000/- 32285
3rd Prize Rs.3500/-
05175 13552 28373 42542 45262
62007 64368 68140 76650 88944
4th Prize Rs.200/-
0113 1200 1526 2504 2772 4604 6195
6336 7793 8002
5th Prize Rs.100/-
0597 2158 2283 4258 4323 5105 5338
5359 5896 8626
6th Prize Rs.50/-
0098 1498 3524 5535 7071 8692 9455
0112 1594 3564 5544 7174 8839 9500
0477 1663 3584 5679 7262 8874 9511
0512 1728 3632 5831 7276 8896 9639
0604 2057 3673 5956 7319 8898 9678
0764 2076 3694 6035 7475 8934 9679
0815 2143 3719 6219 7647 9132 9691
0848 2215 3781 6246 7739 9175 9697
1012 2335 4019 6318 7848 9192 9880
1016 2645 4062 6368 8041 9200 9910
1088 3117 4153 6404 8059 9273
1160 3181 4533 6449 8099 9337
1329 3182 4973 6729 8413 9410
1337 3372 5152 6744 8459 9414
1435 3478 5529 6993 8649 9436

DAY - VISHNU SERIES Dr No:194
1st Prize Rs.50000/- 748504
2nd Prize Rs.7000/- 57357
3rd Prize Rs.3500/-
17297 21411 23012 24970 62105
71678 72260 77276 82385 97076
4th Prize Rs.200/-
0666 1445 2439 4520 5202 6147 7301
7518 8265 8273
5th Prize Rs.100/-
0965 3515 4648 4752 5734 6256 6597
7350 7685 9550
6th Prize Rs.50/-
0033 1738 3185 4346 6358 7543 9265
0047 1907 3343 4406 6372 7591 9368
0092 1987 3437 4454 6482 7624 9397
0096 2018 3511 4488 6591 8007 9398
0103 2024 3656 4678 6924 8164 9468
0241 2074 3734 4896 7034 8279 9561
0409 2085 3774 5226 7053 8366 9617
0931 2489 3790 5277 7065 8472 9717
1076 2490 3799 5456 7093 8595 9738
1095 2551 3817 5522 7208 8678 9998
1107 2854 4007 5609 7306 8839
1448 2864 4032 5933 7373 8951
1524 2928 4069 5995 7394 8966
1702 2940 4108 6095 7410 9108
1703 3083 4146 6210 7536 9165

### SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:05/07/23

SWARNALAXMI SERIES Dr No:194
1st Prize Rs.50000/- 816263
2nd Prize Rs.7000/- 38100
3rd Prize Rs.3500/-
16855 27342 38944 49314 51685
62433 73107 84439 84910 95513
4th Prize Rs.200/-
1797 2225 2708 5240 5261 6264 6324
6488 6914 9760
5th Prize Rs.100/-
1004 1992 3890 4530 5573 7382 7460
7939 8733 9392
6th Prize Rs.50/-
0079 1742 3059 3855 6032 7181 9151
0158 1772 3092 4093 6219 7525 9168
0183 1833 3127 4103 6286 7583 9448
0204 2136 3132 4687 6347 7747 9467
0550 2264 3323 4711 6428 7795 9561
0574 2273 3463 4741 6536 8085 9622
0751 2483 3602 4764 6641 8256 9634
0870 2691 3622 5028 6661 8290 9678
0890 2729 3634 5201 6727 8297 9955
1082 2869 3653 5393 6753 8364 9997
1088 2906 3662 5483 6780 8394
1259 2911 3699 5493 6815 8534
1287 2933 3735 5551 6850 8964
1570 2991 3749 5568 6997 9098
1741 3034 3819 5570 7115 9150

DAY - LION SERIES Dr No:53
1st Prize Rs.50000/- 948665
2nd Prize Rs.7000/- 26815
3rd Prize Rs.3500/-
15206 15660 26356 37461 48113
59240 61748 72698 83446 94712
4th Prize Rs.200/-
0428 2057 2510 2638 2861 6943 7017
7500 8305 9498
5th Prize Rs.100/-
1505 2157 2229 2682 3942 4759 6594
7186 7504 9268
6th Prize Rs.50/-
0017 1698 3530 4528 6464 7525 8520
0143 1704 3615 4636 6491 7542 8678
0632 1909 3622 4672 6602 7785 8799
0681 2167 3707 4819 6715 7813 8828
0930 2180 3786 4912 6723 7855 8857
0960 2344 3832 4932 6921 7943 9018
1011 2547 3940 5235 6952 7981 9019
1044 2644 3969 5236 6953 8043 9074
1046 2709 3999 5627 6980 8065 9439
1239 2715 4088 5644 7065 8097 9958
1244 2808 4230 5947 7070 8129
1248 2923 4277 6138 7233 8332
1300 3070 4296 6257 7305 8396
1471 3124 4346 6305 7415 8430
1511 3521 4410 6384 7433 8515

# రాష్ట్రంలో ప్రజాస్వామ్యం నడుస్తోందా! లేక పోలీస్ రాజ్యమా?



పోలీస్ స్టేషన్ ముందు నిరసన తెలుపుతున్న ఎమ్మెల్యే, పిఎసి ఛైర్మెన్ పయ్యావుల కేశవ్

### న్యాయం కోసం రైతులు ఆందోళన చేస్తే కేసులు పెట్టి నేరస్తులుగా చిత్రీకరిస్తారా?

### ప్రభుత్వంపై మండిపడ్డ ఉరవకొండ ఎమ్మెల్యే, పిఎసి ఛైర్మెన్ పయ్యావుల కేశవ్

### రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలంటూ పోలీస్ స్టేషన్‌లో బైఠాయింపు

### శనివారంలోపు కేసు ఎత్తేయకుంటే జైల్‌భరో నిర్వహిస్తామని అల్టిమేటం

**ఉరవకొండ, జూలై 5 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజాస్వామ్యం నడుస్తోందో లేక పోలీస్ రాజ్యమో అర్థంకావడంలేదని బీమా పరిహారం మంజూరులో తమకు అన్యాయం జరిగిందని శాంతియుతంగా ఆందోళన చేసిన రైతులపై అక్రమ కేసులు పెట్టడం దారుణమని ఉరవకొండ ఎమ్మెల్యే, పిఎసి ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ ఆవేదన వ్యక్తం చేశారు. బీమా కోసం చిన్నముష్టూరు సచివాలయం ముందు జాతీయ రహదారిలో కూర్చొని మంగళవారం ఆందోళనలు చేసిన రైతులపై ఉరవకొండ పోలీసులు కేసు నమోదు చేయడాన్ని నిరశిస్తూ ఎమ్మెల్యే బుధవారం బాధిత రైతులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే అనంతపురం జిల్లా ఉరవకొండ పోలీస్ స్టేషన్ చేరుకొని రెండు గంటలపాటు బైటాయించి కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అంతకు ముందు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి పోలీస్ స్టేషన్ వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ వి.హరినాథ్, ఎస్ఐ టి.పి.వెంకటస్వామిను రైతులపై కేసులు ఎలా పెడతారని నిలదీశారు. కేసును ఎత్తివేయడమో లేక మాపై కూడా కేసులు పెట్టి జైలుకు పంపడమో చేయాలని రోజుకు 100 మంది అరెస్టు కావడానికి కూడా తాము సిద్దంగా ఉన్నామని స్పష్టం చేశారు. భయంకరమైన లా అండ్ ఆర్డర్ సమస్య వచ్చినపుడు కేసులు పెట్టడం సహజమని అంతేగాని ఇలా తమకు జరిగిన అన్యాయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవడానికి నిరసన తెలిపిన రైతులపై కాదన్నారు. మీరు సుమోటోగా పెట్టిన కేసు కాబట్టి వెంటనే ఉపసంహరించుకోవాలని పట్టుబట్టారు. దీంతో సీఐ ఎస్ఐలు ఎమ్మెల్యేను నచ్చుజెప్పే ప్రయత్నం చేసినా ఆయన కేసు ఎత్తివేయాలని డిమాండ్‌కు కట్టుబడటంతో తమ డీఎస్పీ యు.నరసింగప్పకు ఫోన్‌చేసి విషయాన్ని వివరించి ఎమ్మెల్యేతో ఫోన్లో మాట్లాడించారు. శనివారంవరకు గడువిస్తామని ఆలోపు కేసు ఎత్తివేయకుంటే జైల్ బరో నిర్వహిస్తామని అప్పుడు ఎంతమందిపై కేసులు పెట్టి జైలుకు పంపుతారో తేల్చుకుంటామని ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ అల్టిమేటం జారీ చేసి ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రేగటి నాగరాజు, వి.సుంకరత్నమ్మ, ఎన్.విజయభాస్కర్, నూతేటి వెంకటేశ్వర్లు, యర్రగుంట్ల వెంకటేశులు, నెట్టం రాంబాబు, మోపిడి గోవిందు, దేవినేని పురుషోత్తం, బి.సి.మారెన్న, సుభాష్ చంద్రబోస్, పి.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

**365 రోజులూ 30 పోలీస్ యాక్టును అమలు చేస్తారా:** భయంకరమైన శాంతి భద్రతల సమస్య ఉత్పన్నమైనపుడు 30 పోలీస్ యాక్ట్ అమలు చేస్తారని అయితే ప్రశాంతమైన ఉరవకొండ ప్రాంతంలో మాత్రం ఏడాదిలో 365 రోజులూ పోలీస్ యాక్ట్ అమలులో ఉందంటూ ప్రజాస్వామ్య దేశంలో రాజ్యాంగం కల్పించిన నిరసన తెలియజేసే హక్కును పోలీసులను అడ్డుపెట్టుకొని ప్రభుత్వం హరిస్తోందని ఎమ్మెల్యే, పిఎసి ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ వాపోయారు.

పోలీస్ స్టేషన్‌లో బైటాయింపు అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. గడిచిన 4 సంవత్సరాల కాలం నుండి 30 పోలీస్ యాక్ట్‌ను పొడగిస్తూ వస్తున్నారంటే రాష్ట్రంలో శాంతిభద్రలు లేవని ప్రభుత్వమే ఒప్పుకొంటోందన్నారు.

నిరసనకారులు ప్రజలు, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించినపుడు, కొట్లాడటానికి వచ్చినపుడు కేసులు పెట్టాలిగాని ప్రశాంతంగా న్యాయం కోసం అధికారుల కాళ్లు సైతం పట్టుకొని నిరసన తెలియజేసే వారిపై కేసులు పెట్టడం ఏంటి ప్రశ్నించారు.



## రేపు డయల్ యువర్ ఇఒ

**తిరుమల,జులై 5ప్రభాతవార్తప్రతినిధి:** దేశవిదేశాల నుండి తిరుమలకు వచ్చిన భక్తులు ఇక్కడ సౌకర్యాలు, సమస్యలపై సూచనలు, సలహాలతోబాటు ఫిర్యాదు చేయడానికి వీలుగా ప్రతినెలానిర్వహించే "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం (రేపు)శుక్రవారం ఉదయం జరుగుతుంది. ఉదయం 9గంటల నుండి 10గంటల వరకు తిరుమల అన్నమయ్యభవనంలో ఏర్పాటు చేసిన 0877--2263261 నంబర్‌కు భక్తులు ఫోన్‌చేసి నేరుగా ఇఒ ఏవి ధర్మారెడ్డికి తమ సమస్యలు తెలియజేయవచ్చు.

# ఆధునిక టెక్నాలజీతో పటిష్ట భద్రత



### దాడి జరిగితే తిప్పికొట్టేలా తర్ఫీదు

### ఆక్టోపస్ దళాలతో మాక్‌డ్రిల్‌లో డిఐజి అమ్మిరెడ్డి

**తిరుమల,జులై 5ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలోనే ప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ రోజువారీగా వస్తున్న లక్షలాదిమంది భక్తులకు,వెంకన్న ఆలయానికి రక్షణకల్పించడంలో ప్రత్యేక తర్ఫీదు పొందిన ఆక్టోపస్ బలగాలు నిరంతరం అప్రమత్తతో వ్యవహరిస్తున్నాయి. ఇదే సమయంలో ఆధునిక టెక్నాలజీని వినియోగించుకుని సంఘవిద్రోహులు దివ్యక్షేత్రం తిఉమలలో ఏదేని ప్రదేశంపై దాడిచేసినపుడు ఎలా తిప్పికొట్టాలి,భక్తులకు రక్షణ కల్పించాలని అనే దానిపై దృష్టి సారించి, బుధవారం దీనిపై మాక్‌డ్రిల్ నిర్వహించారు. తిరుమల ఆలయభద్రత, భక్తుల రక్షణకు సంబంధించి ప్రధాన అంశాలపై బుధవారం ఉదయం అనంతపురం రేంజ్ డిఐజి ఆర్ఎన్ అమ్మిరెడ్డి నేతృత్వంలో తిరుమల అదనపు ఎస్పి మునిరామయ్య, ఆక్టోపస్ డిఎస్పి నరసింహారావు, టిటిడి విజిఒ గిరిధర్, తిరుమల 1టౌన్ సిఐ పి.జగన్మోహన్‌రెడ్డి పర్యవేక్షణలో ఆక్టోపస్ బలగాలు శ్రీవారి ఆలయం, మహద్వారం ముందు ప్రాంతం,గొల్లమండపం, పద్మావతి విశ్రాంతి గృహం పరిసర ప్రాంతాల్లో ఆక్టోపస్ బలగాలు మాక్‌డ్రిల్ నిర్వహించారు. ఆధునిక టెక్నాలజీతో తిరుమలలో పటిష్టమైన భద్రతా వ్యవస్థ ఉందని, ఎలాంటి భద్రతాపరమైన సమస్యనైనా ఎదర్కొనేందుకు సిద్దంగా ఉన్నట్లు ఆక్టోపస్ అదనపు ఎస్పి నగేష్‌బాబు తెలిపారు. తిరుమలలో తరచుగా ఇలాంటి మాక్‌డ్రిల్స్ నిర్వహించడం వల్ల భద్రత లోపాలను అధిగమించవచ్చున్నారు. సంఘ విద్రహశక్తులను ఎదుర్కొనేటపుడు ఏ విభాగం కార్యక్రమాలు నిర్వహించాలని విషయంపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివ రించారు. ఈ కార్యక్రమంలో తిరుమల డిఎస్పి భాస్కర్‌రెడ్డి, టిటిడి విజిఒ గిరిధర్, అగ్నిమాపకవిభాగం అధికారి సుబ్రమణ్యంరెడ్డి, ఏవిఎస్ఒలు సతీష్, గిరిధర్, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.



## ఎస్వీ వేద పరిరక్షణ ట్రస్టుకు విరాళం

**తిరుమల,జులై 5ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహిస్తున్న అనేక పథకాలు,ట్రస్టులలో ఎస్వీవేదపరిరక్షణ ట్రస్టుకు 10,00,108లక్షల రూపాయలు విరాళంగా అందాయి. కర్నాటక బెంగుళూరుకు చెందిన ఎన్‌టి రంగరాజన్ ఈ విరాళాలను బుధవారం దాతలవిబాగం కార్యాలయంలో సూపరింటెండెంట్ ఈశ్వరయ్యకు చెక్కును అందజేశారు జాతీయ సంస్కృత వర్సిటీ ఆచార్యులు చక్రవర్తి రాఘవన్ పాల్గొన్నారు.

# ఎపిలో నంది నాటకోత్సవాలు



### ఎపిఎఫ్‌టివివిడిసి ఛైర్మన్ పోసాని కృష్ణమురళీ

**విజయవాడ,జూలై5,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో నాటకరంగాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ఏపీ ఫిల్మ్,టీవీ,డ్రామా డెవలప్‌మెంట్ సంస్థ(ఎపిఎఫ్‌టివి విడిసి) ఛైర్మన్ పోసాని కృష్ణ మురళీ తెలిపారు. నాటక కళాకారులను ప్రోత్సహించేందుకు నంది నాటక పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీల్లో పాల్గొనే ప్రదర్శనల్లో వినూత్న,ఆధునీక సామాజికంశాలతో కూడిన,చైతన్యపూరిత సామాజిక నాటికలకు మంచి ప్రోత్సహం ఉంటుందన్నారు. ఇందుకు సంబంధించి నోటిఫికేషన్‌ ఈ రోజు (బుధవారం) జారీ చేసేందుకు అన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఏపీ పౌరాణిక, పద్యనాటకాలను, సామాజిక నాటికలకు ఊపిరిపోసిందన్నారు. తెలుగునాట అనే చైతన్య ఉద్యమాలకు స్ఫూర్తిగా నిలిచిన సాంఘిక నాటకాలు గతంలో ప్రదర్శితమయినట్లు తెలిపారు. పద్యనాటకాలకు పూర్వ వైభవం తీసుకుని రావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పోసాని మీడియాతో మాట్లాడుతూ పద్య,సాంఘిక,నాటికలు,బాలల నాటికలు,యువత నాటికలకు సంబంధించి ఐదు విభాగాల్లో 73 అవార్డులు ఇస్తామన్నారు. నంది అవార్డులు కోసం పోటీ పడే వారు ఏఫీఎఫ్‌డీసీ వెబ్‌సైట్ ద్వారా నెల్లోపుగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎవ్వరైనా తమ దరఖాస్తును ఉప సంహరించుకోవడానికి వారం గడువు ఉంటుందన్నారు. నాటక సమాజాలు ఎక్కడ తమ నాటికలు,నాటకాలు ప్రదర్శించాలనుకుంటే అక్కడికే ఇందుకోసం నియమించిన జ్యూరీ వచి తిలకిస్తుందన్నారు. ప్రాథమిక పరిశీలనలో ఎంపికైన సమాజాలు వారం పాటు నాటికలను ప్రదర్శిస్తారన్నారు,విజేతలకు ఏడో రోజు అవార్డుల ప్రధానం ఉంటుందన్నారు. ఇతర రాష్ట్రాల్లోని తెలుగు నాటక సమాజాలు ఈ పోటీలకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు చిత్ర రంగాభివృద్ధికి ప్రభుత్వపరంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా నిర్మాతలు ఉచితంగా సినిమాలను తీసుకోవడానికి వీలు కల్పించినట్లు తెలిపారు. రాష్ట్రంలో చిత్రీకరణ చేసే సినిమా వారికి అన్ని విధాలుగా ప్రభుత్వ సహకరిస్తుం దన్నారు. ఈ విషయంలో ఏమైనా ఇబ్బందులుంటే ఏపీ సీఎం జగన్,తెలంగాణా సీఎం కేసిఆర్‌ల నడుమ చర్చలు జరిపించి వాటిని పరిష్కరిస్తా మన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ కమీషనర్ తుమ్మా విజయ కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

## ముస్లింల ఆత్మీయ సమావేశం

### పాల్గొన్న తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు వాసీం బేగ్



మాట్లాడుతున్న తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు హసీం బేగ్

**విజయవాడ,జులై 5,ప్రభాతవార్త:** కృష్ణాజిల్లా, మచిలీపట్నం పార్లమెంట్ ముస్లింల ఆత్మీయ సమావేశంలో తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు హసీం బేగ్ పాల్గొని ప్రసంగించారు. రెవిన్యూ కళ్యాణమండపంలో జరిగిన ఈ ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా పొలిట్ బ్యూరో సభ్యులు,మండలి మాజీ చైర్మన్ అహ్మద్ షరీఫ్, టిడిపి మైనార్టీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు మౌలాలి, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర,టిడిపి నాయకులు కొనకళ్ళ బుల్లయ్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా షరీఫ్‌ను మౌలాలీని తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు హసీం బేగ్ మర్యాదపూర్వకంగా కలిసి వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వాసుపత్రి మాజీ డైరెక్టర్ అబ్దుల్ అజీం,బందరు నియోజక వర్గ మైనార్టీ అధ్యక్షులు ఫిరోజ్,మచిలీపట్నం పార్లమెంటు నియోజక వర్గం ప్రచార కార్యదర్శి దాస్,పివి ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

**వాసీం ఇంటికి విచ్చేసిన శాసనమండలి మాజీ చైర్మన్**

మచిలీపట్నం, ఇంగ్లీష్‌పాలెంలోని గౌసియా మసీదులో ప్రార్ధనల కోసం మసీదుకు వచ్చిన మాజీ శాసనమండలి చైర్మన్ అహ్మద్ షరీఫ్ రాష్ట్ర తెలుగుయువత ఉపాధ్యక్షులు హసీం ఇంటికి విచ్చేయగా ఆయనను సాదరంగా హసీం బేగ్ ఆహ్వానించారు.

# మహిళలను కించపరిస్తే కఠిన చర్యలు



సెమినార్‌లో మాట్లాడుతున్న మహిళాకమిషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ

### ఎపి మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ

**విజయవాడ, జులై 5 , ప్రభాతవార్త ప్రతినిధి:** మహిళలను కించపరిచే రీతిలో సామాజిక మాధ్యమాల్లో పోస్టింగ్‌లు పెట్టేవారిని ఇకపై వదిలిపెట్టేది లేదని మహిళా కమిషన్ చైర్మన్, సీనియర్ న్యాయవాది వాసిరెడ్డి పద్మ స్పష్టం చేసారు. ప్రతి శుక్రవారం రాష్ట్రంలో మహిళా ఆత్మగౌరవ దినంగా అమలు చేస్తామన్నారు. విజయవాడలోని ఐలాపురం హోటల్ సమావేశ ప్రాంగణంలో ఎపి మహిళా కమీషన్ ఆధ్వర్యంలో సోషల్ మీడియాలో మహిళలపై వేధింపులు అనే అంశంపై సెమినార్‌ను నిర్వహించారు. ఈ సదస్సులో వాసిరెడ్డి పద్మ మాట్లాడుతూ సోషల్ మీడియాలో మహిళలపై అభ్యంతరకర పోస్టులు పెట్టడాన్ని ఖండిస్తున్నామన్నారు. రాష్ట్రంలో సోషల్ మీడియా రాతి యుగం కంటే హీనంగా మారిందన్నారు. మహిళలే మహిళలపై అసభ్యకర పోస్టులు పెడుతున్నారని, రాజకీయ కారణాలతో వారిని మరి కొందరు ప్రోత్సహించడం దారుణమన్నారు. మార్ఫింగ్ ఫోటోలు పెట్టి మహిళలను కించపరుస్తున్న వారి భరతం పట్టాలన్నారు. ఇలాంటి చర్యలను ప్రతి ఒక్కరు ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దేశ అత్యున్నత న్యాయస్థానం ఒక కేసు తీర్పును ఆధారంగా చేసుకొని సోషల్ మీడియాలో కొందరు రెచ్చిపోతున్నారన్నారు. ఇది మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. కొందరు ముసుగేసుకొని ఇష్టారీతిన మహిళలపై సైతం అసభ్యకరంగా పోస్ట్‌లు పెట్టడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి,బాలల హక్కుల సంస్థ చైర్మన్ అప్పారావు, రేషిమున్నీసా బేగం. విజయవాడ డిసిపి అజిత, విజయవాడ నగర డిప్యూటీ మేయర్లు శ్రీశైలజారెడ్డి, బెల్లం దుర్గా. రిటైర్డ్ ఐఎఎస్ ఉషాకుమారి, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ కరుణ కీర్తి, రాజ్యలక్ష్మి, సెర్ప్ డైరెక్టర్ విజయకుమారి,డాక్టర్ శారద,ఐద్వా రమాదేవి,సుప్రజ తదితరులు ఈ పాల్గొన్నారు.

**సెమినార్‌కు అనుమతించాలంటూ తెలుగుమహిళా, వీర మహిళలు ఆందోళన**

విజయవాడ ఐలాపురం హోటల్‌లో జరుగుతున్న మహిళలపై వేధింపులుపై సదస్సుకు తమను అనుమతించాలంటూ తెలుగు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత,కార్యకర్తలు,జనసేన వీరమహిళా నేతలు బయట ఆందోళన చేసారు. వారు ఈ సందర్భంలో పోలీసులతోను వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో విషయం తెలిసిన మహిళా కమీషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ ఆయా సంఘాలకు చెందిన నాయకులను లోపలిపిలిపించారు. మహిళలపై రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న పరిణామాలపై చర్యలు తీసుకోవాలని, సామాజిక మాధ్యమాల్లో అశ్లీల పోస్టుల విషయంలో అందరి విషయంలో ఒకే విధంగా స్పందించాలని కోరుతూ వంగలపూడి వనిత మహిళా కమీషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మకు వినతి పత్రం సమర్పించారు. వినతి పత్రం ఇవ్వడానికి వచ్చిన తమ పట్ల పోలీసుల ప్రవర్తనా తీరుపై మహిళా కమీషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మకు ఫిర్యాదు చేసారు. సెమినార్ అశ్లీల పోస్టులపైన రాజకీయాలకతీతంగా నిర్ణయం తీసుకుందని మహిళా కమీషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ ఆమెకు తెలిపారు. మహిళలంటే ఒకే రాజకీయ పక్షానికి చెంది ఉండరన్నారు. ఈ విషయంలో ఏ పార్టీ మహిళను కించపర్చినా స్పందిస్తామని మహిళా కమీషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ తెలిపారు.



## చంద్రయాన్ ప్రయోగానికి ఏర్పాట్లు ముమ్మరం

### మోసుకెళ్లేందుకు సిద్ధంగా భారత భారీ రాకెట్

**శ్రీహారికోట (తడ), జూలై 5 ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనలో ఇస్రో రూపొందించిన అతిపెద్ద రాకెట్లలో ఒకటైన ఎల్‌విఎం3 ఈ నెల 13న చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని మోసుకెళ్లనుంది. చంద్రునిపై పరిశోధనలకు ల్యాండర్, రోవర్‌తో కూడిన చంద్రయాన్-3ని ఇప్పటికే ఎల్‌విఎం3 రాకెట్ శీర్షభాగంలోని హీట్‌షీల్డ్‌లో భద్రపరిచారు. రాకెట్‌ను రెండవ ప్రయోగ వేదిక వద్దకు భద్రంగా తీసుకొచ్చి తుదిపరీక్షలు చేస్తున్నారు. ఈ నెల 13న భారీ రాకెట్ ద్వారా ప్రతిష్టాత్మక చంద్రయాన్-3 ప్రయోగం చేపట్టనున్నారు.

గత అనుభవాల దృష్ట్యా ఈ సారి జాబిల్లిపైకి విభిన్న పరిశోధనలు ధ్యేయంగా ఈ ఉపగ్రహాన్ని రూపొందించారు. ఇందుకు తగ్గట్లే ఎల్‌విఎం3 రాకెట్ వరుస విజయాలతో ఉంది. ఈ ఉత్సాహంతోనే ఇస్రో శాస్త్రవేత్తలు షార్‌లో రాకెట్ ప్రయోగం ఏర్పాట్లలో పాలుపంచుకుంటున్నారు.

# మొదటిఘాట్‌లో ప్రమాదాల నివారణపై భక్తులకు అవగాహన

### అనంతపురం రేంజి డిఐజి అమ్మిరెడ్డి

**తిరుమల, జులై 5ప్రభాతవార్త ప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం దేశంనలుమూలలనుంచి భక్తులు తమతమ వాహనాల్లో,ట్యాక్సీ ల్లో తిరుమలకు వస్తున్నారని, తిరుగు ప్రయాణంలో మొదటిఘాట్‌లో ప్రమాదకర మలుపుల వద్ద అప్రమత్తంగా ఉండాల్సిన విషయంపై అవగాహన కల్పిస్తున్నామని అనంతపురం రేంజి డిఐజి ఆర్ఎన్ అమ్మిరెడ్డి తెలిపారు.

మొదటిఘాట్‌లో తిరుపతికి దిగే సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న 7ప్రాంతాలను గుర్తించి, అక్కడ పోలీసులను, టిటిడి విజిలెన్స్ సిబ్బందిని నియమించి సమన్వయంతో వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రమాదాల నివారణకు అన్ని రకాల చర్యలు తీసుకున్నామని, ముందస్తుగా వాహనాలు నడిపే డ్రైవర్లు, భక్తులకు సూచనలు చేస్తున్నారన్నారు. దీనివల్ల ప్రమాదాలు తగ్గుముఖం పట్టాయన్నారు. బుధవారం ఉదయం తిరుమలకు వచ్చిన డిఐజి అమ్మిరెడ్డి ఉదయం ఆలయం వద్దకు చేరుకుని విఐపి బ్రేక్ దర్శనంలో ఇష్టదైవమ్ వెంకన్నను దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. డిఐజి అమ్మిరెడ్డి వెంట తిరుమల సిఐ పి.జగన్మోహన్‌రెడ్డి ఉన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ సిఫార్సు టిక్కెట్లు బ్లాక్‌లో

### విఐపి బ్రేక్ రూ.36 వేలకు విక్రయం

**తిరుమల,జులై 5ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి సామాన్యభక్తులు ఎంతో ఉబలాటపడుతుంటారు. స్వామివారి దర్శనం మరింత దగ్గరగా చేసుకునే వీలు కలిగితే తమకు మరింత ఆనందం కలుగుతుందని భక్తులు భావిస్తారు. దీన్ని ఆసరాగా తీసుకుంటున్న కొందరు దళారులు సామాన్యభక్తులను పలు రకాలుగా నమ్మించి మోసం చేస్తున్నారు. తాజాగా ఏకంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ సిఫార్సు లేఖపై 6విఐపి బ్రేక్ దర్శనాలు జారీచేయించుకున్న దళారీ శంకర్ ఆ టిక్కెట్లను 6మందికి 36వేల రూపాయలకు హైదరాబాద్ భక్తులకు విక్రయించారు. దీనిపై టిటిడి విజిలెన్స్ వింగ్‌కు అనుమానం రావడంతో ఆరా తీయగా భక్తులు అధికమొత్తం చెల్లించి బ్లాక్‌లో బ్రేక్ దర్శనాల టిక్కెట్లు కొన్నట్లు తెలిపారు. దీనిపై భక్తుల నుంచి ఫిర్యాదు తీసుకున్న విజిలెన్స్ అధికారలు తదుపరి చర్యలకు తిరుమల 2టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

### తెలుగు సంస్కృతి, భాష పరిరక్షణకు

## ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయం

### మెల్‌బోర్న్‌లో ఘనంగా ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు

### విక్టోరియా రాష్ట్ర ప్రీమియర్ (సిఎం) ప్రత్యేక లేఖ విడుదల

**అమరావతి, జూలై 5, ప్రభాతవార్త ప్రతినిధి:** మెల్‌బోర్న్‌లో ఎన్టీఆర్ శతజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.. నందమూరి కటుంబ సభ్యుల సమక్షంలో విక్టోరియా పార్లమెంట్‌లో రాష్ట్రపార్లమెంట్ ప్రతినిధులు ఎన్టీఆర్‌కు ఘనంగా నివాళులర్పించారు.. దీనికి కొనసాగింపుగా బుధవారం రాష్ట్ర ప్రీమియర్ (ముఖ్యమంత్రి) డానియల్ ఆండ్ర్యూస్ ప్రత్యేకంగా తెలుగువారి గొప్పతనాన్ని, ఎన్టీఆర్ విస్తృత విజయాలను, గొప్పతనాన్నిప్రస్తావించారు. నందమూరి తారకరామారావు శతజయంతి ఉత్సవాల సందర్భంగా భారతీయ వారసత్వపు విక్టోరియన్లకు ముఖ్యంగా మన రాష్ట్రాన్ని ఇల్లు అని పిలుచుకునే చాలా మంది తెలుగు మాట్లాడేవారికి శుభాకాంక్షలు అని తెలిపారు. భారతదేశ చరిత్రపై ఎన్టీఆర్ ప్రభావం చాలా ముఖ్యమైందని అన్నారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు,భాషా పరిరక్షణకు ఆయన చేసిన అంకితభావం నేటికీ ప్రశంసనీయమని పేర్కొన్నారు. సినిమాతోపాటు రాజకీయాల్లోనూ కొత్త పుంతలు తొక్కారన్నారు.. జీవితంలో చాలా మంది పదవీ విరమణ వైపు ఆలోచనలు పడే సమయంలో ఎన్టీఆర్ అందుకు బదులుగా తెలుగు ప్రజల కోసం ప్రచారం చేస్తూ కొత్త మార్గంలో బయలుదేరారని అన్నారు.. ఆయన శాశ్వత వారసత్వం, సాధికారత, ఐక్యత, గర్వం నేడు తెలుగును ప్రపంచ వ్యాప్తంగా 96 మిలియన్ల మంది ప్రజలు మాట్లాడుతున్నారని, ఇది ప్రపంచంలోనే అత్యధికంగా మాట్లాడే 14వ స్థానిక భాషగా నిలిచిందన్నారు. తెలుగు ప్రజల పట్ల ఆయనకున్న ప్రేమ, మరియు సేవ, న్యాయవాదం విశేషమైందని కొనియాడారు. అందుకే తాము ఎన్టీఆర్ జీవితం, అనేక విషయాలను ప్రతిబింభిస్తున్నపుడు, మా రాష్ట్రాన్ని మరింత బలమైన, సరసమైన, మెరుగైన ప్రదేశంగా మార్చటానికి మీరు చేసే ప్రతిదానికీ మేం విక్టోరియా భారతీయ సమాజానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు.

## పోలవరం ఇక పూర్తి కాదనే స్థితికి తీసుకొచ్చారు

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ



**విజయవాడ,జూలై 5,ప్రభాతవార్త ప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టు ఇక పూర్తి కాదనే స్థితికి ప్రజలను తీసుకొచ్చారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ,మాజీ ఎంఎల్‌ఏ కె.రామకృష్ణ ఏపీ ప్రభుత్వంపై ఆరోపణలు చేసారు. పోలవరం నిర్మాణం చేస్తున్న వారే నష్టం జరిగిందని చెప్తున్నారన్నారు. విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ పోలవరం నిర్మాణానికి కేంద్రం పూర్తి నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేసారు. సంవత్సరానికి రూ.15వేల కోట్లు చొప్పున విడుదల చేసిఉంటే ఈ పాటికే పోలవరం పూర్తయ్యేదన్నారు. ఇప్పుడు కేంద్రమే పూర్తి బాధ్యత తీసుకుని, పోలవరం పూర్తి చేయాలని కోరారు. అమూల్ కంపెనీకి విజయ ఆస్తులు ఎందుకు దోచిపెడుతున్నారంటూ ఆరోపించారు. ఈ విషయంలో రైతు సంఘాల ఉద్యమానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. ప్రస్తుతం ఢిల్లీలో ఉన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తాను ఏయే అంశాలపై మాట్లాడింది ప్రజలకు స్పష్టతను ఇవ్వాలన్నారు. ప్రధాని, హోం మంత్రిలను కలిసి ఏం మాట్లాడారో వివరణ ఇవ్వాలని డిమాండ్ చేసారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి సహకారం సక్రమంగా రావడం లేదన్నారు. సీఎంరమేష్,సత్యకుమార్ వంటి బిజెపి నేతలు రాష్ట్ర అధ్యక్ష పదవిని ఆశించి భంగపడ్డారన్నారు. వారిని కాదని దగ్గుబాటి పురంద్రేశ్వరికి ఇచ్చారన్నారు. ఎవ్వరు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులైనా ప్రజల్లో స్పందన ఉండదన్నారు. ఆ పార్టీకి ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. సోము వీర్రాజు బిజెపి అధ్యక్షుడిగా చేసి ప్రజల్లో నెగిటివిటి తెచ్చుకున్నారన్నారు. చంద్రబాబు బిజెపితో పొత్తుకు తెగ ఆరాట పడుతున్నాడన్నారు. అలా చేస్తే చంద్రబాబు తీవ్ర ప్రజా వ్యతిరేకతను ఎదుర్కోక తప్పదన్నారు. వచ్చే ఎన్నికల్లో వామపక్ష పార్టీలు కలిసి పనిచేస్తాయన్నారు. బిజెపితో కలిసి సాగాలనేకునే వారితో తమ పొత్తు ఉండదని స్పష్టం చేసారు.

6-7Pg4 :Layout 1 7/6/23 12:18 AM Page 1



వార్త

ధనికులను నాశనం చేసి
పేదలను బాగుచేయలేము.
- అబ్రహాం లింకన్

## 'కల్తీ'కి కాపలాదారులెవరు?

ధర్మాధర్మాలు తెలియవని కాదు. మొదటిది వంటబట్టడం లేదు. రెండోది విడిచిపెట్టడం లేదన్నట్లుగా ఉంది కల్తీ విషయంలో పాలక పెద్దలు అనుసరిస్తున్న వైఖరి. కల్తీవల్ల జరుగుతున్న కష్టనష్టాల గూర్చి పాలకులకు తెలియందికాదు. దేశవ్యాప్తంగా ఏటా లక్షలాది మంది ఈ కల్తీ కారణంగానే కోట్లాది మంది రోగపీడితులు అవుతున్నారు. యేదాది లక్షలాది మంది అసువులు బాస్తున్నారు. మరికొందరు ఏళ్లతరబడి మంచానికే పరిమితమై కృంగికృశించి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. అయినా ఎందుకోమో కానీ ఈ కల్తీని అరికట్టే విషయంలో పాలకులు సమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నారనే విమర్శలు ఏనాటి నుంచో ఎదుర్కొంటున్నారు. ఫలితంగా కల్తీ పొగమంచులా విస్తరించిపోతున్నది. తినే పప్పులో కల్తీ, ఉప్పులో కల్తీ,నూనెలో కల్తీ, కారంలో కల్తీ, చివరకు ప్రాణాపాయస్థితి నుంచి కాపాడే అత్యవసర మందుల్లో కల్తీ. అదే కాదు పౌష్టికాహారంగా వయసుతో ప్రమేయం లేకుండా పసిపిల్లల నుండి వృద్ధుల వరకు సేవించే పాలల్లో కల్తీ. ఇదీఅదీ అనకుండా మొత్తం కల్తీమయమై పోతున్నది. మొన్న హైదరాబాద్ నేరేడ్‌మెట్ పోలీసు స్టేషన్ పరిధిలో పందుల మాంసం, కొవ్వుతో నూనె తయారుచేసి మార్కెట్లో విక్రయిస్తున్న ముఠా పట్టుబడింది. దాదాపు రెండుమూడేళ్లుగా ఆ ముఠా ఈ వ్యాపారం చేస్తూ కొన్ని హోటల్స్‌కు, మరికొన్ని దుకాణాలకు తక్కువ ధరకు అమ్ముతున్న విషయం వెలుగుచూసింది. అంతకుముందు పిల్లలు తినే చాక్లెట్లలో, తినుబండారాల్లో కల్తీ జరుగుతున్న విషయం కూడా వెలుగు చూసింది. నీళ్లలో జరుగుతున్న కల్తీ గురించి ప్రత్యేకంగా చర్చించాల్సిన పనిలేదు. రానురాను ఈకల్తీ మనిషి మనుగడకే ప్రమాదం వాటిల్లే సూచనలు కన్పిస్తున్నాయి. కల్తీ ఇంత ప్రమాదకరంగా మారుతున్నా, అంతటా వ్యాపిస్తున్నా అడిగేవారు, అడ్డగించేవారు కరవైపోతున్నారేమోననిపిస్తున్నది. ఒకరకంగా చెప్పాలంటే అవినీతికి, కల్తీకి అవినాభావ సంబంధం ఉంది. ఒకటి విడిచి మరొకటి ఉండదు. అందుకే పెరుగుతున్న అవినీతికి రెట్టింపు స్థాయిలో కల్తీ జరుగుతున్నది. కల్తీని అరికట్టేందుకు పటిష్టమైన చట్టాలే చేశారు. ఆ చట్టాలు అమలు చేసి కల్తీ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకునేందుకు కోట్లాది రూపాయల ప్రజాధనం వెచ్చించి దేశవ్యాప్తంగా వేలసంఖ్యలో అధికారులను నియమించారు. సదరు చట్టాలు కానీ, ఆ అధికారులు కానీ ఈ కల్తీని నిరోధించలేకపోతున్నారు. దేశంలో విలయతాండవం చేస్తున్నా పాలకులు అవసరం మేరకు శ్రద్ధ తీసుకొని చర్యలు చేపట్టలేకపోతున్నారు. జనం కన్నీరు తుడవడానికి తమ ఉనికిని గుర్తుచేయడానికి మొక్కుబడిగా దాడులు చేస్తున్నారే తప్ప ప్రజల ప్రాణాలతో ఆటలాడుకుంటున్న ఈ కల్తీని నిరోధించేందుకు నిర్మాణాత్మకమైన, పటిష్టమైన చర్యలు చేపట్టి పునరావృతం కాకుండా చేయలేకపోతున్నారు. ఈ కల్తీ ఎక్కడో మూడోకంటికి తెలియకుండా ప్రజలకు చేరుకుంటున్నదంటే అదేమీలేదు. ఇందులో రహస్యమేమీలేదు. పరిశోధించి పరిశీలించి [illegible] పట్టుకోవాల్సిన పని అంతకంటే లేదు. కల్తీ అమ్మకాలు రహస్యంగా కూడా జరగడం లేదు. ఇందులో దొంగచాటు అనేదే లేదు. పబ్లిక్‌గా ప్రదర్శించి అమ్ముకుంటున్నారు. ఎక్కడో మారుమూల గ్రామాల్లో జరగడం లేదు. ఇక్కడా అక్కడా అనికాదు లేకుండా దేశంలోని అన్ని పట్టణాల్లోనూ, నగరాల్లోనూ చివరకు కేంద్రమంత్రులు, ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు, సీనియర్ అధికారులు కొలువై ఉండే రాజధాని నగరాల్లో సైతం ఈ కల్తీ నిరాటంకంగా జరుగుతున్నది. అమాయక ప్రజలు నిలువుదోపిడీకి గురవుతున్నారు. క్షయ, కేన్సర్, కిడ్నీ వ్యాధులు లాంటి రోగాలకు గురై కోలుకోలేక ఆర్థికంగా చితికిపోయి కృంగికృశిస్తున్నారు. కల్తీవ్యాపారులను పట్టుకుంటూనే ఉన్నారు. కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయినా ఇది ఆగడం లేదు. అంతకంతకు పెరుగుతూనే ఉన్నది. నిరుపేదల నుండి కోటీశ్వరులు నిత్యం వాడే కాఫీ, టీ పొడుల్లో పెద్దఎత్తున కల్తీ జరుగుతున్నట్లు సమాచారం. భారత్‌లో కాఫీ,టీపొడి దాదాపు నలభై, యాభైకోట్ల కిలోలకుపైగా వాడుతుండగా తెలుగు రాష్ట్రాల్లో మూడునాలుగు కోట్లకుపైగా వినియోగిస్తున్నట్లు అధికారవర్గాల అంచనాను బట్టి తెలుస్తున్నది. ఇందులో భారీఎత్తున కల్తీ జరుగుతున్నది. జీడిమామిడికాయల పైపొరతోపాటు ఆకులను ఎండబెట్టి పొడిచేసి కలుపుతున్నారు. జీడిమామిడితోటలు విస్తారంగా ఉండే ఉత్తరకోస్తా ప్రాంతాల్లో ఈ కల్తీ కార్య క్రమం ఒక కుటీర పరిశ్రమగా వర్ధిల్లుతున్నది. దీనికితోడు ఇష్టానుసారంగా తూకం బాగా పెరిగేందుకు ఏకంగా ఇనుపరజను కలుపుతున్నారు. అసోం తదితర ప్రాంతాల నుంచి వచ్చే టీ పొడుల్లో క్యాష్యూహస్క్ కలుపుతున్నారు. ఇంకొన్ని ప్రాంతాల్లో హోటళ్లలో వాడేసిన టీపొడిని సేకరించి అందులో నాలుగోవంతు కొత్తపొడిని కలిపి ఇనుపరజను జోడించి అమ్ముకుంటున్నారు.ఇవేవీ కొత్త విషయాలు కాదు. అప్పుడప్పుడు అధికారులు చేసినదాడుల్లో బయటపడు తూనే ఉన్నాయి.ఇలాంటి పొడులు వాడితే తొలిదశలో అజీర్ణ సమస్యతో ప్రారంభమై క్రమంగా అల్సర్‌గామారి తుదిదశలో కేన్సర్‌కు దారితీసేప్రమాదం ఉందని డాక్టర్లే చెబుతున్నారు.కారం పొడిలో రంపంపొట్టు, కందిపొట్టు కలుపుతున్నారు.నూనెల్లో కల్తీ తారా స్థాయికి చేరింది. అసలు స్వచ్ఛమైన కల్తీలేని నూనెదొరకడం అసాధ్యంగా మారిపోయింది.రానురాను ఈ కల్తీ మానవజీవనానికి ప్రశ్నార్థకంగా పరిణమిస్తున్నది. పాలకులు రాజకీయాలకు అతీతంగా కల్తీని అరికట్టేందుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాలి.

యుద్ధకాలంలోనైనా, శాంతి సమయంలోనైనా ప్రభుత్వ ఆశయం ఒక్కటే కావాలి.



విలియం హెన్రీ బ్యారన్

ఇద్దరితోగాని, ముగ్గురితో గాని యదార్థాన్ని గురించి ధైర్యంగా చెప్పలేనివారు బానిసల వంటివారు.



లోవెల్

## ప్రజావాక్కు



### ఎత్తులు పైఎత్తులు

**అధికార** రాజకీయాలు కూడా సినిమా డైలాగుల స్థాయిలో మాట్లాడటానికి అనువుగా తయారయ్యాయి. నిన్న మహారాష్ట్రలోఅజిత్‌పవార్,ఆయన చీల్చిన ఎన్సీపిపార్టీకి చెందిన తొమ్మిది మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. 2019లో ప్రజలు తీర్పు ఇచ్చిన పిమ్మట నాలుగేళ్లలో మహారాష్ట్రలో ఏర్పడిన మూడు ప్రత్యర్థి ప్రభుత్వాలు మంత్రివర్గాల్లోనూ అజిత్ పవార్ డిప్యూటీ సిఎంగా మూడు ప్రమాణ స్వీకారాల ద్వారా కొనసాగడం ఆధునిక రాజకీయ స్థితికి దర్పణం. గోడ దూకుళ్లను పై లెవెల్‌కి తీసుకెళ్లిన ఘట్టం. మొదట స్నేహం చేసిన బిజెపిని దూరం పెట్టి అంతదాకా ప్రత్యర్థిగా ఉన్న ఎన్‌సిపితో శివసేన చేతులు కలిపింది. అప్పుడు ఎన్‌సిపి నుండి అజిత్ పవార్ బిజెపితో చేతులు కలిపి కొన్ని రోజుల ప్రభుత్వం ఏర్పడటానికి సహకరించాడు. తర్వాత శివసేన ప్రభుత్వంలోకి వచ్చినా డిప్యూటీ సిఎంగా కొనసాగాడు. ఈ చీల్చివేతలు ప్రజాస్వామ్యసంప్రదాయానికి కూల్చివేతలు. నేతల పార్టీల ఎత్తులూ పై ఎత్తులూ ఎలా ఉన్నా చిత్తయ్యేది ప్రజాభిప్రాయం.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### పెండింగ్‌లో బిల్లులు

**ఉద్యోగ,** ఉపాధ్యాయుల వేతన బిల్లులు తప్ప మరేరకమైన సప్లిమెంటరీ బిల్లులు, జిపిఎఫ్, టిఎస్‌జిఎల్, సరెండర్‌లీవ్, మెడికల్ బిల్లులు నెలల తరబడి పెండింగ్‌లో ఉంటున్నాయి. ఉపాధ్యాయులు, ఉద్యోగులు వైద్య అవసరాల కోసం, గృహ నిర్మాణం కొరకు పిల్లల చదువుకు, వివాహాలకు, ఇతరత్రా అవసరాలకు పొదుపు చేసుకునే జిపిఎఫ్,టిఎస్‌జిఎల్‌ఐ నుండి లోన్లు తీసుకోవాలనుకున్నా నెలలతరబడి జాప్యం జరిగి సరైన సమయంలో సొమ్ము అందక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన హెల్త్‌కార్డులు సక్రమంగా అమలుకు నోచుకోవడం లేదు.

-కె. సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### అవగాహన అవసరం

**కేంద్ర** ప్రభుత్వఆస్పత్రుల్లోని కొందరు వైద్యులు రోగులకు బ్రాండెడ్ మందులు రాస్తున్న దృష్టాంతాల నేపథ్యంలో వీటికి బదులు చౌకగా లభించే జనరిక్ మందులనే రాయాలని కేంద్ర ప్రభుత్వం హెచ్చరిక జారీ చేయడంతోపాటుగా ఆస్పత్రుల ప్రాంగణాలకుమెడికల్ రిప్రజెంటేటివ్‌ల రాకపోకలను పూర్తిగా తగ్గించేలా చూడాలని సూచించడం చాలా హర్షణీయం. దీనివలనరోగులపై ఆర్థికభారం తగ్గుతుంది.

-మోహన్‌రావు, శ్రీకాకుళంజిల్లా

### ఇంధన పొదుపు అవసరం

**సహజ** వనరుల లభ్యత తగ్గుముఖం పడుతున్న వేళ దేశ ఆర్థిక ప్రగతికి ప్రధాన మూలమైన ఇంధనాన్ని ఆదా చేయాలి. ఇంధనాలు అమూల్యమైనవి. ఆ వనరులను కాపాడుకోవడం మన బాధ్యత. వృధా చేసినందువల్ల అటు డబ్బుదండగ. ఇటు ఇంధనానికి కొరత వచ్చే ప్రమాదం ఉంది. ఈ రెండింటిని మించిన మరో జటిలసమస్య పొంచిఉంది. అదే వాతావరణ కాలుష్యం. ఇంధనాలనుఅతిగా ఖర్చుపెట్టడం వల్ల మొక్కలు, జంతువులు, ఇతర సహజ వనరులన్నీ దెబ్బతింటాయి. చెట్లు, జంతువులే లేకపోతే మానవ మనుగడే ప్రశ్నార్థకం అవుతుంది. నదీనదాలు ఎండిపోవడం, ఓజోన్‌పొరకు మరింత చిల్లులు పడటం లాంటి అనర్థాలతో కష్టాల ఊబిలో కూరుకుపోయినట్లవుతుంది మన పని.వాతావరణ కాలుష్యంఅతివృష్టి, అనావృష్టి, భూకంపాలు, మితిమీరిన ఎండలు లాంటి ప్రమాదాలు, ప్రకృతి వైపరీత్యాలన్నింటికీ కారణమవుతుంది. కనుక ఇంధనాన్ని పొదుపు చేయడం మన కనీస కర్తవ్యంగా భావించాలి.

-పి. బాలాజీరావు, హనుమకొండ

### ఉపాధి కల్పించాలి

**తెలంగాణ** రాష్ట్రంలోని కేజి టు పిజి విద్యాసంస్థలలో విద్యాబోధన చేయడానికిగాను అంధులైన నిరుద్యోగ పట్టభద్రులను, సబ్జెక్టులపై పట్టు కలిగిన వారిని, వివిధ రకాల బోధన శిక్షణ, బిఈడి పొందినవారిని ఉన్నత విద్యఅభ్యసించినవారిని, అండర్ గ్రాడ్యుయేషన్, పోస్టుగ్రాడ్యుయేషన్ పరిశోధక విద్య, పిహెచ్‌డి పట్టభద్రులకు నిరుద్యోగ నిర్మూలనకోసం ఉపాధి కల్పించడంలో భాగంగా ప్రతి విద్యాసంస్థలలో ప్రతి వంద నియామకాలలో వికలాంగులైన అంధబోధకులకు అవకాశాలు కల్పించాలి. వైకల్యం శరీరాలకి కానీ నైపుణ్యానికి కాదు అని గుర్తించాలి.

-రాపాక రవీందర్, జనగాం

### తెలంగాణ ఏ ఒక్కరిదో కాదు

**ఎన్నికల్లో** గెలిచినా,గెలవకపోయినా అధికారంలోకి వచ్చినా రాకపోయినా వివిధపార్టీలకు చెందిన నాయకులు రాష్ట్రాల్లో పర్యటిస్తూ ప్రచారం చేసుకుంటారు.అది వారి జన్మహక్కు. అయితే రాష్ట్ర నాయకులు కొందరు వీరి పర్యటనలను విమర్శిస్తున్నారు. జాతీయనేతలు రాష్ట్రంలో అడుగు పెట్టకూడదన్నట్టుగా మట్లాడుతున్నారు. కెసిఆర్ మహారాష్ట్రకు వెళుతూబిఆర్ఎస్‌కు ప్రచారం చేసుకుంటున్నట్టుగానే వివిధ పార్టీలకు చెందిన జాతీయ నేతలు కూడా తెలంగాణకు వస్తూ తమ పార్టీలకు ప్రచారం చేసుకుంటున్నారు.

-రాశి, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# నేతన్నలను పట్టించుకోని పాలకులు!

**ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే రాజకీయ పార్టీలకు చేనేత కార్మికులు, చేనేత కులాలు గుర్తుకువస్తాయి. గెలిచిన తర్వాత పేరుకి మాత్రమే ఏదో ఒక పథకం ప్రవేశపెట్టి మమ అనిపిస్తారు. ఇన్ని కోట్లు ఇచ్చాం, అన్ని కోట్లుఇచ్చాం అనిలెక్కలు చెప్పేస్తారు. నిజంగా నేత నేసే కార్మికులకు ఆ పథకం అందినా అందకపోయినా పట్టించుకోరు. రాజకీయ పార్టీలకుగాని, ప్రభుత్వాలకుగాని చిత్తశుద్ధి ఉంటే ఒక్క నెలరోజుల స్పెషల్‌డ్రైవ్ ద్వారా చేనేత కార్మికులను శాస్త్రీయంగా లెక్కించవచ్చు. చేనేతసహకార వంటి సంబంధితశాఖల అధికారులు మండలాలవారీగా ప్రతి చేనేత కార్మికుని ఇంటికి, ప్రతి సొసైటీకి, ప్రతిచేనేత షెడ్డువద్దకు వెళ్లి మగ్గాలను ప్రత్యక్షంగా పరిశీలించి, ఆ మగ్గాలను నేసే స్త్రీ, పురుష కార్మికులను గుర్తించాలి. అలాగే పడుగుల సాగుల వద్దకు, ఆసుల వద్దకు వెళ్లి అక్కడ పనిచేసే కార్మికులను గుర్తించాలి. చేనేత కార్మికులుగా వారికి అధికారికంగా ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలి. ఆ కార్డులద్వారా వారు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకాలను పొందే అవకాశం కల్పించాలి.**



శిరందాసు నాగార్జున
సీనియర్ జర్నలిస్టు

దేశంలో చేనేత రంగం తర్వాత అత్యంత ప్రాధాన్యం కలిగి అత్యధిక మందికి ఉపాధి కల్పించేది చేనేత రంగం. స్వాతంత్య్రోద్యమంలో కూడా ఈ రంగం కీలకపాత్ర పోషించింది. భారతీయ చేనేత వస్త్రాలకు ప్రపంచవ్యాప్తంగా మంచి డిమాండ్ ఉంది. చేనేత అనేది ఎంతో కళాత్మకమైనది. మనదేశ ఆర్థిక వ్యవస్థ బలపడటంలో కీలకపాత్ర పోషిస్తోంది. అయితే ప్రభుత్వాలు మాత్రం ఈ రంగం అభివృద్ధికి తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదు. దేశానికి స్వాతంత్య్రం వచ్చిన తర్వాత కేంద్రంలో, రాష్ట్రంలో అనేక ప్రభుత్వాలు మారాయి.కానీ దేశంలో రాష్ట్రంలో ఎన్ని చేనేత మగ్గాలు ఉన్నాయో, ఎంతమంది చేనేత కళాకారులు లేక కార్మికులు ఉన్నారో లెక్కలు తేల్చలేకపోయాయి. ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే అన్ని రాజకీయ పార్టీలకు చేనేత వర్గాలు గుర్తుకు వస్తాయి. ఆ సమయంలో ఎక్కడలేని ప్రేమ ఒలకపోస్తాయి. అవి చేస్తాం, ఇవి చేస్తాం అని హామీలపై హామీలు ఇస్తారు. అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం చిత్తశుద్ధిని ప్రదర్శించవు. తూతూ మంత్రంగా ఆకర్షణీయమైన పథకాలు ప్రవేశపెట్టి చేతులు దులుపుకుంటాయి. ఆంధ్రప్రదేశ్‌లో చేనేత మగ్గం చేసే కార్మికులు దాదాపు మూడు లక్షల మంది వరకు ఉన్నారు. దేశంలో అత్యధిక మంది చేనేత రంగంపై జీవిస్తున్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారమే ఆంధ్రప్రదేశ్‌లో చేనేత సహకార సంఘం సభ్యులు 2,00,310 మంది ఉన్నారు. సహకార సంఘాలలో లేని కార్మికులు 1,58,902 మంది ఉన్నారు. అంటే మొత్తం దాదాపు 3.60 లక్షల మంది ఉన్నారు. సహకార సంఘాల్లో ఓ లక్ష మంది బోగస్ సభ్యులు ఉన్నా 2.60 లక్షల మంది చేనేత కార్మికులు ఉంటారు. వైఎస్ఆర్ నేతన్న నేస్తం పథకం కింద 81,700 మంది మాత్రమే లబ్ధిపొందుతున్నారు. లక్ష మందికిపైగా కార్మికులకు ఈ పథకం అందడం లేదు. ఈ పథకం వర్తించడానికి రూపొందించిన నిబంధనలు కూడా చాలా విచిత్రంగా ఉన్నాయి. సొంత ఇల్లు లేక అద్దెకు ఉండే ఇంట్లో మగ్గం ఉన్న కార్మికులకు మాత్రమే ఈ పథకాన్ని వర్తింపచేశారు. ఇల్లు లేక మగ్గం పట్టేంత ఇంటికి అద్దె చెల్లించలేక మగ్గాల షెడ్లలో నేత నేసే నిజమైన చేనేత కార్మికులకు మాత్రం ఈ పథకం వర్తించడం లేదు. వారు ఈ పథకం కింద లబ్ధిపొందలేకపోతున్నారు. ప్రభుత్వం దృష్టిలో వారు చేనేత కార్మికులు కారు. చేనేత కార్మికులను శాస్త్రీయంగా గుర్తించే విధానాన్ని ఏ ప్రభుత్వం అనుసరించలేదు. ఆ ఆలోచన కూడా ఏప్రభుత్వం చేయలేదు. ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే రాజకీయ పార్టీలకు చేనేత కార్మికులు, చేనేత కులాలు గుర్తుకువస్తాయి. గెలిచిన తర్వాత పేరుకి మాత్రమే ఏదో



ఒక పథకం ప్రవేశపెట్టి మమ అనిపిస్తారు. ఇన్ని కోట్లు ఇచ్చాం, అన్ని కోట్లు ఇచ్చాం అని లెక్కలు చెప్పేస్తారు. నిజంగా నేత నేసే కార్మికులకు ఆ పథకం అందినా అందకపోయినా పట్టించుకోరు. రాజకీయ పార్టీలకు గాని, ప్రభుత్వాలకు గాని చిత్తశుద్ధి ఉంటే ఒక్క నెల రోజుల స్పెషల్‌డ్రైవ్ ద్వారా చేనేత కార్మికులను శాస్త్రీయంగా లెక్కించవచ్చు. చేనేత సహకార వంటి సంబంధిత శాఖల అధికారులు మండలాల వారీగా ప్రతి చేనేత కార్మికుని ఇంటికి, ప్రతి సొసైటీకి, ప్రతిచేనేత షెడ్డు వద్దకు వెళ్లి మగ్గాలను ప్రత్యక్షంగా పరిశీలించి, ఆ మగ్గాలను నేసే స్త్రీ, పురుష కార్మికులను గుర్తించాలి. అలాగే పడుగుల సాగుల వద్దకు, ఆసుల వద్దకు వెళ్లి అక్కడ పనిచేసే కార్మికులను గుర్తించాలి. చేనేత కార్మికులుగా వారికి అధికారికంగా ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలి. ఆ కార్డుల ద్వారా వారు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకాలను పొందే అవకాశం కల్పించాలి. ఈ విధంగా లెక్క తేల్చి, వారికి గుర్తింపు కార్డులు ఇచ్చిన నాడే వారికి న్యాయం చేసినవారవుతారు. ఏ ప్రభుత్వం అయిన ఈ పద్ధతిని పక్కాగా అనుసరించవలసిన అవసరం ఉంది. గతంలో కేంద్ర ప్రభుత్వం సర్వే సంస్థ ద్వారా సర్వే చేయించి కొంతమందికి కార్డులు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా హ్యాండ్‌లూమ్ శాఖ ద్వారా గుర్తింపు కార్డులు ఇచ్చింది. కానీ ఇప్పుడు వారికి పథకాలు వర్తించడం లేదు. అంటే ప్రభుత్వం కార్డులు ఇచ్చినా ప్రయోజనం లేకుండాపోయింది. ఇక పథకాల విషయానికివస్తే ప్రభుత్వం మారినప్పుడల్లా వారి పేర్లతో పథకాలు ప్రవేశపెడతారు. పాత పథకాలు రద్దు చేస్తారు. వారికి ఏ పథకాలు ఉపయోగపడతాయో ఆలోచన చేయరు. పాఠశాలలు పిల్లలకు చేనేత వస్త్రాలతో తయారు చేసిన యూనిఫాం ఇవ్వవలసిన పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయడంలేదు. కేంద్ర ప్రభుత్వం 2014 తర్వాత నేషనల్ హ్యాండ్లూమ్ బోర్డు, హోంఫర్ వర్క్‌షెడ్, మార్కెటింగ్ ఇన్సెంటివ్, చేనేత కార్మికులకు ఎంతో ప్రయోజనకరమైన మహాత్మాగాంధీ బంకర్ బీమావంటి పథకాలను రద్దుచేసింది. దేశంలో నూలు ఉత్పత్తి చేసే స్పిన్నింగ్ మిల్లులు 40 శాతం చిలప నూలును గతంలో చేనేత అవసరాల కోసం సరఫరా చేసేవారు. ఇప్పుడు దాన్ని 15 శాతానికి తగ్గించారు. దీంతో నూలు ధరలు పెరిగాయి. ముడిసరుకు అందుబాటులో లేకపోవడంతో చేనేత వృత్తికి తీరని అన్యాయం జరుగుతోంది. లక్షలాది మంది జీవిస్తున్న చేతివృత్తి ద్వారా తయారయ్యే చేనేత వస్త్రాలపై కేంద్రం ఐదు శాతం జిఎస్టీ విధించడం అత్యంత దారుణం. అంతేకాకుండా చేనేతకు ఉపయోగించే నూలుకు వేసే రంగులు, రసాయనాలపై 18 శాతం జిఎస్టీ విధించారు. చేనేతపై జిఎస్టీ రద్దు చేయాలని, రద్దు చేసిన చేనేతకు సంబంధించిన పథకాలను పునరుద్ధరించాలని, చేనేత వృత్తి చేస్తూ 80 సంవత్సరాలుపైబడి మరణించిన చేనేత కార్మికుల కుటుంబాలకు కేంద్ర మత్స్యకారులకు ఇచ్చే విధంగానే ఐదు లక్షల రూపాయల బీమా వర్తింపచేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. చేనేతను జౌళి రంగం నుంచి విడగొట్టాలని చేనేతకు బడ్జెట్‌లో యేటా కేంద్రం రూ.ఐదువేల కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం రూ.2వేల కోట్లు కేటాయించాలని, స్పిన్నింగ్ మిల్లులు చేనేతకు ఉపయోగించే నూలుని 50 శాతం ఉత్పత్తి చేయాలని, 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇవ్వాలని వారు కోరుతున్నారు. చేనేత సమస్యలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకు వెళ్లి,వాటి పరిష్కారంకోసం చీరాలలో భారీప్రదర్శన,బహిరంగసభ నిర్వహించాలని చేనేత ఐక్యకార్యాచరణ కమిటీ నిర్ణయించింది.●

# చికిత్సకాదు నివారణే ప్రధానం

**ఎస్.కిష్టయ్య**

పశువుల, జంతువుల నుండి మానవాళికి వ్యాప్తి చెందే వ్యాధులను 'జునోటిక్ వ్యాధులు' అంటారు. ఈవ్యాధి కారకాలు సూక్ష్మజీవి, సూక్ష్మాతి సూక్ష్మజీవులు (వైరస్), పరాన్న జీవులు( ప్యారసైట్స్ )లు ఏమైనా కావచ్చు.ఈ వ్యాధుల గురించి మానవాళి తెలుసుకునేందుకు, తీసుకునే జాగ్రత్తల గురించి అప్రమత్తంగా ఉండేందుకు 1885 జులై 6న 'లూయిపాశ్చర్' అనే శాస్త్రవేత్త మొట్టమొదటిసారిగా పిచ్చికుక్క కాటుకు గురైన బాలునికి, వ్యాధి రాకుండా వ్యాధి నిరోధక టీకా మందును, విజయవంతంగా ఇచ్చిన నేపథ్యంలో జులై 6న జూనోసిస్ డేగా జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. జంతు సాంక్రమిత వ్యాధులలో బ్రుసెల్లోసిస్, జపనీస్ ఎన్సిఫిలైటిస్, రేబిస్, దొమ్మరోగం, హైడాటిడోదిస్, అనే వ్యాధులు ముఖ్యమైనవి. బ్రూసెల్లోసిస్ వ్యాధిని పశువుల్లో అకాల ప్రసవం అని, మనుషుల్లో మాల్టా ఫీవర్ అని పిలుస్తారు. ఇది అంటువ్యాధి. ఇది అన్ని పశువులను, పశువుల నుండి మనుషులకు వస్తుంది. బ్రుసెల్ల అనేది సూక్ష్మజీవి. ఇవి పశువుల్లో గర్భాశయంలో పెరిగి కోడెల ద్వారా, ఇతర పశువులకు సంక్రమిస్తుంది. మనుషులకు పాలు, వెన్న, మాంసపు ఉత్పత్తుల ద్వారా వ్యాపిస్తుంది. ఇది ఎక్కువగా పశువులతో సమేతంగా ఉండే పశువుల కాపరులకు, పశువైద్యులకు, సిబ్బందికి గర్భస్రావ పదార్థాల ద్వారా వ్యాపిస్తుంది. ఈ వ్యాధి సోకిన పశువుల్లో గర్భస్రావం జరుగుతుంది. ఈ వ్యాధి వలన మనుషులలో జ్వరం వస్తుంది. కీళ్లనొప్పులు, వృషణాల వాపు, వంధ్యత్వము ఉంటాయి. రేబిస్ వ్యాధిని 'పిచ్చి కుక్క కాటువ్యాధి' అని పిలుస్తారు. పిచ్చికుక్క మనుషులను, పశువులను కరవడం వల్ల ఈ వ్యాధి సంక్రమిస్తుంది. ఈ వ్యాధి 'రాబ్డో జాతి'కి చెందిన వైరస్ వలన వస్తుంది. ఈ వైరస్ గబ్బిలాలలో వృద్ధిచెంది వాటి ద్వారా అడవి జంతువుల నుండి నక్కలకు, కుక్కలకు సంక్రమించి అవి పిచ్చిగా మారి వాటికి ఎదురు వచ్చిన పశువులు, మనుషులను కరచినప్పుడు మాత్రమే వారికి సోకుతుంది. ఈ వ్యాధి సోకిన కుక్కల నోటి నుండి చొంగ కారడం, నాలుక బయట పెట్టడం, మతిలేక తిరగడం, కనబడిన వస్తువులను మనుషులను, పశువులను కరవడం, అరవడం మొదలగు లక్షణాలు లేదా కొన్ని కుక్కలు తిండిలేక



నిశ్శబ్దంగా పడుకొని ఉంటాయి. ఈ వ్యాధి సోకిన కుక్కలు వారం రోజుల్లో చనిపోతాయి. వ్యాధి లక్షణాలు 10 రోజుల నుండి 10 సంవత్సరాలలో ఎప్పుడైనా కనబడవచ్చు. వ్యాధి సోకిన మనుషులు నీరును చూసి భయపడడం, గొంతు కండరాలు బిగుసుకుపోవడం, శరీర కండరముల విపరీతంగా నొప్పి కలగడం, అరవడం ఇలాంటి లక్షణాలు కాకుండా, మరణించడం జరుగుతుంది. ఈ వ్యాధికి చికిత్సదు. నివారణ ఒక్కటే మార్గం. జపనీస్ ఎన్‌సెపలైటిస్ ఈవ్యాధిని 'మెదడువాపు' అని కూడా అంటారు. ఇది దోమకాటు ద్వారా మనుషులకు సంక్రమిస్తుంది. పందులలో, కొంగలలో ఈ వ్యాధి కారకం అభివృద్ధి చెందుతుంది. ఇది 'ఆర్బోజాతి'కి చెందిన వైరస్ వల్ల వస్తుంది. ఈ వైరస్ పందులలో, కొంగలలో వృద్ధిచెంది వీటిని దోమలు కుట్టినప్పుడు, వాటి రక్తంతోపాటు వైరస్ దోమలోకి ప్రవేశించి తర్వాత మనుషులకు కుట్టినప్పుడు సోకుతుంది. సాధారణంగా మూడు నుండి 12 సంవత్సరాల మధ్య గల పిల్లలు వ్యాధికి గురి అవుతారు. ఇది ఎక్కువగా దోమలు వృద్ధి చెందే కాలంలో సంభవిస్తుంది. వ్యాధి సోకినప్పుడు మనుషులలో వారి ప్రవర్తన ప్రవృత్తిలో తీవ్ర మార్పులు సంభవిస్తాయి. తీవ్ర జ్వరం, తల నొప్పి ఉంటుంది. వాంతులు, మెడనొప్పి, మెలికలు తిరగడం, మగత వంటి లక్షణాలు ఉంటాయి. ఈ వ్యాధికి చికిత్సలేదు. నివారణ ఒక్కటే మార్గం. ఆంత్రాక్స్ ఈ వ్యాధిని 'దోమరోగం' అంటారు. ఇది పశువుల వ్యర్థ పదార్థాల నుండి పశువు ఉత్పత్తుల నుండి వస్తుంది. ఇది ఎక్కువగా పశువుల కాపరులు, గొర్రెల కాపరులు, పశువుల తోలుపరిశ్రమలలో పనిచేసే వారిలో కనబడుతుంది. ఇవి బేసిల్లస్ ఆంత్రాసిస్ వల్ల వస్తుంది. గాలి ద్వారా తొందరగా వ్యాపిస్తుంది. ఈ వ్యాధి సోకిన పశువులలో జ్వరం తీవ్రత పెరిగి నోటి నుండి, మలద్వారం నుండి రక్తం స్రవించి 24గంటల్లో చనిపోవడం జరుగుతుంది. హైడాటిడోసిస్ ఈ వ్యాధి ఏకైనోకోకస్ అను వైరస్‌వల్ల వస్తుంది. ఇది కుక్క ల్లోని చిన్న ప్రేవులలో ఉండి, వాటి గుడ్లు మలవిసర్జన ద్వారా బయటకు వస్తుంది. కుక్కల ద్వారా ఈ వ్యాధి మనుషులు సోకే ప్రమాదం ఉంది. ఈ వ్యాధిసోకితే మెదడు, కాలేయం, ఊపిరి తిత్తులలో కాయల రూపంలో పెరుగుతాయి. ఈ వ్యాధి మనిషి శరీర ప్రక్రియలకు అడ్డుగాఉండి మనిషి పెరుగుదలను క్షీణింప చేస్తుంది. ఇది కుక్కల మలం ద్వారా వ్యాపి చెందుతుంది. కనుక పరిశుభ్రతను పాటించాలి. పెంపుడు కుక్కలకు పరీక్ష చేసి క్రమం తప్పకుండా

# ఆర్టీఐ చట్టం అమలు పటిష్టం చేయాలి

**డాక్టర్ పి.ఎస్.చారి**

సమాచార హక్కు అనేది 2005లో చేసిన భారత పార్లమెంటు చట్టం. ఇది పౌరుల సమాచార హక్కుకు సంబంధించిన నియమాలు, విధానాలను నిర్దేశిస్తుంది. ఇది పూర్వపు సమాచారస్వేచ్ఛ చట్టం 2002 స్థానంలో తెచ్చారు. ఆర్‌టిఐచట్టం నిబంధనల ప్రకారం భారతదేశంలోని ఏ పౌరుడైనా పబ్లిక్ ఆథారిటీ నుండి సమాచారాన్ని అభ్యర్థించవచ్చు. దీనికి త్వరితగతిన లేదా ముప్ఫైరోజులలోపు సమాధానం ఇవ్వాలి. దరఖాస్తుదారు స్వేచ్ఛకు సంబంధించిన అంశం విషయంలో 48 గంటల్లో సమాచారాన్ని అందించాలి. పౌరుల అధికారికంగా సమాచారం కోసం అభ్యర్థించడానికి అవసరమయ్యేలా ప్రతి పబ్లిక్ ఆథారిటీ విస్తృత వ్యాప్తి కోసం వారి రికార్డులను కంప్యూటరీకరించాలని, నిర్దిష్ట వర్గాల సమాచారాన్ని ముందస్తుగా ప్రచురించాలని చట్టం పేర్కొంటుంది. సెప్టెంబర్ 20, 2020న అశ్వినీ కె.సింగ్ కేసులో సమాచార హక్కు ప్రాథమిక హక్కు అని నిర్ధారించబడింది. సమాచార హక్కు చట్టం 2005 లక్ష్యాలు ప్రతి పబ్లిక్ ఆథారిటీ పనిలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని ప్రోత్సహించడం. ఈచట్టం మొత్తం భారత దేశానికి వర్తిస్తుంది. ఇది కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థతో సహా అన్ని రాజ్యాంగ అధికారాలను కవర్ చేస్తుంది. పార్లమెంటులో లేదా రాష్ట్ర శాసనసభ చట్టం ద్వారా స్థాపించబడిన ఏదైనా సంస్థ, ప్రైవేట్ సంస్థలు ఈ చట్టం పరిధిలోకి రావు. సర్బజిత్ రాయ్ వర్సెస్ ఢిల్లీ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ నిర్ణయంలో ప్రైవేటీకరించబడిన ప్రజాప్రయోజనం కలిగిన కంపెనీలు ఆర్‌టిఐ పరిధిలోకి వస్తాయని కేంద్ర సమాచార కమిషన్ కూడా పునరుద్ఘాటించింది. రాజకీయ పార్టీలు ప్రజా అధికారాలనీ, సమాచార హక్కు చట్టం ప్రకారం పౌరులకు జవాబుదారీగా ఉంటాయని కేంద్ర సమాచార కమిషన్ (సీఐసీ) పేర్కొంది. 2013 ఆగస్టులో ప్రభుత్వం సమాచార హక్కు (సవరణ)బిల్లును ప్రవేశపెట్టింది. ఇది చట్టం పరిధి నుండి రాజకీయ పార్టీలను తొలగిస్తుంది. ప్రస్తుతం ఏ పార్టీలు ఆర్టీఐ చట్టం కింద లేవు. అన్ని రాజకీయ పార్టీలను దాని పరిధిలోకి తీసుకురావడానికి కేసునమోదు చేయబడింది. సమాచార హక్కు చట్టం 2019జులై 25, 2019న ఆమోదించబడింది. కేంద్రం, రాష్ట్రాల్లోని సమాచార కమిషనర్ల సేవా నిబంధనలు షరతులను సవరించింది.సమాచార కమిషన్లస్వతంత్ర ప్రతిపత్తిని నీరుగార్చడమేనని విమర్శించారు. భారత ప్రధాన న్యాయమూర్తి కార్యాలయాన్ని సమాచార హక్కుచట్టం పరిధిలోకి తెస్తూ ఢిల్లీ హైకోర్టు నిర్ణయాన్ని 13 నవంబర్ 2019న భారత సుప్రీంకోర్టు సమర్థించింది. ఈ చట్టం ప్రయోజనాలు చూస్తే దేశంలోని సామాన్యులు చొరవ ద్వారా ఏదైనా సమాచారం గురించి తెలియచేయడానికి పూర్తి హక్కులనుపొందడం. సమయ పరిరక్షణ, సమాచార రక్షణ, బాధ్యతాయుతమైన అధికారి ద్వారా సమాచారాన్ని పొందడం, అవినీతికి అవకాశాలు తగ్గడం లాంటివి చెప్పుకోవచ్చు. ఆర్‌టిఐ ప్రతికూలతలు చూస్తే తప్పుడు సమాచారాన్ని పొందడం, వివిధ స్థాయిల్లోని వివిధ అధికారుల నుండి




ఆకస్మిక సమాచారం ఆడగడంపై కేసులు నమోదు చేయడం, ప్రక్రియను నిర్వహించడం అధికారులకు అదనపు భారం, మినహాయించబడిన సంస్థలు ఆర్‌టిఐ రూపంలో ఎక్కువగా ఉండడం మొదలైనవి. చట్టం పనితీరు చూస్తే ఆర్‌టిఐ అభ్యర్థనలు తిరస్కరించబడటమే కాక అధికార వ్యవస్థలు లక్షలాది అభ్యర్థలనతో కూరుకుపోవడంతో ప్రభుత్వాన్ని పారదర్శకంగా జవాబుదారీగా చేయాలనే సమాచార హక్కుచట్టం అసలు ఉద్దేశం కుంటుపడుతుందని మేధావులు వాదిస్తున్నారు. ఢిల్లీలోని సమాచార కమిషనర్‌లకు చేసిన ఆర్‌టిఐ అప్పీళ్లలో 60శాతం అప్పీళ్లు టైప్ చేయకపోవడం లేదా ఇంగ్లీషులో రాయకపోవడం లేదా జతచేసిన పేపర్‌ల లేక తేదీల జాబితా లేకపోవడం వంటి వివిధ కారణాలతో తిరస్కరించబడ్డాయి. చాలామంది పౌరులు తమ ఆర్‌టిఐలను ఫైల్ చేయడానికి ఎన్‌జిఓలు, ఆర్‌టిఐ కార్యకర్తలు లేదా న్యాయవాదులను సంప్రదించవలసి వస్తుంది. బీహార్, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, కేరళ, సమాచార హక్కు చట్టం 2005 కింద సంవత్సరానికి గరిష్ట సగటు దరఖాస్తులను స్వీకరించిన మొదటి ఐదు భారతీయ రాష్ట్రాలు. బీహార్ రాష్ట్ర సమాచార కమిషన్ దాని పనితీరును గణనీయంగా మెరుగుపరిచింది. 2022లో కోరిన సమాచారంలో 67 శాతం అందించినది. మహారాష్ట్రలో అత్యధికంగా ఒక లక్ష సమాచార హక్కు అప్పీళ్లు,ఫిర్యాదులు బ్యాక్‌లాగ్ ఉంది. గుజరాత్ సమాచార కమిషన్ గత రెండేళ్లలో ఆర్‌టిఐ చట్టం కింద దరఖాస్తులను దాఖలు చేయకుండా తొమ్మిది మంది దరఖాస్తుదారులను బ్లాక్‌లిస్ట్ చేసి నిషేధించింది. అలాగే 44 శాతం సమాచార కమిషనర్ల కొరత, అవగాహన లేకపోవడం, దేశంలోని అత్యధిక జనాభాలో పేదల అక్షరాస్యత అవగాహన లేకపోవడం వల్ల ప్రజాప్రయోజనాలను నిర్ధారించడం కోసం వచ్చిన ఆర్‌టిఐ పేలవమైన నిర్వాహనతో ఉంది. ఇటీవల సత్కార్ నాగ్రిక్ సంగతన్(ఎస్ఎన్ఎస్) ఆర్‌టిఐ చట్టం 2021-22 కింద ప్రతిస్పందన నివేదికను విడుదల చేసింది. ఇది తమిళనాడు ఆర్‌టిఐ ప్రతిస్పందనలో అత్యంత అధ్వాన్నంగా ఉందని, కోరిన సమాచారంలో 14 శాతం మాత్రమే అందించిందని చూపిస్తుంది. అడిగిన సమాచారంలో 23శాతం షేర్ చేసుకుంటూ మహారాష్ట్ర రెండోస్థానంలో ఉంది. ఈ మదింపులో భాగంగా దాఖలైన ఆర్టీఐ దరఖాస్తులకు 10రాష్ట్రాలు మాత్రమే పూర్తి సమాచారాన్ని అందించాయి.వీటిలో ఆంధ్రప్రదేశ్, హర్యానా,జార్ఖండ్, ఈశాన్య రాష్ట్రాలు సిక్కిం, నాగాలాండ్, త్రిపుర ఉన్నాయి. ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ తమకు అందిన అప్పీళ్లు లేదా ఫిర్యాదులలో దాదాపు 40శాతం తిరిగి వచ్చాయి. 18 మంది సమాచార కమిషనర్లలో 11 మంది ఎటువంటి ఉత్తర్వులు జారీచేయకుండానే అప్పీళ్లు లేదా ఫిర్యాదులను తిరిగి ఇచ్చినట్లు అంచనా. ఈ చట్టం సమర్థవంతమైన అమలు కోసం ప్రభుత్వ సంస్థలు తమ వెబ్‌సైట్లలో బహిర్గతం చేయదగిన మొత్తం సమాచారాన్ని ఉంచాలి. నకిలీ కేసులను తొలగించడానికి ఒక వ్యవస్థను ఏర్పాటుచేయాలి. పిటిషన్ దాఖలు చేయడానికి కారణాన్ని తెలుసుకునే నిబంధనను ప్రవేశపెట్టడం ద్వారా ఆర్‌టిఐ దుర్వినియోగాన్ని నిరోధించవచ్చు. సమాచార కమిషన్ విలువైన సమయాన్ని వృధా చేసినందుకు జరిమానా విధించే నిబంధన ఉండాలి. సమాచార హక్కుచట్టం పరిధిలోని గోప్యత హక్కుతో సమతుల్యత కలిగిఉండాలి. సంబంధిత స్థానిక ప్రాంతాల్లో ప్రాం తీయ భాషల్లో రేడియో, టెలివిజన్, ప్రింట్ మీడియా ద్వారా అవ గాహన ప్రచారాలను ప్రారంభించడం ద్వారా ప్రజల్లో అవగాహన పెంచడం సాధ్యమవుతుంది. ●

# వైట్‌హౌస్‌లో కొకైన్ కలకలం!



**వాషింగ్టన్, జులై 5:** అమెరికాలోని వైట్‌హౌస్‌లో అధికారులు కొకైన్ (మాదకద్రవ్యం)ను గుర్తించారు. ఓ తెల్లటి పదార్థాన్ని అధికారులు గుర్తించారు. సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లకు ఆ పౌడర్ లభ్యమయిందని సమాచారం. వైట్‌హౌస్‌లోని వెస్ట్ వింగ్ ప్రాంతంలో దీనిని సీజ్ చేశారు. అనంతరం ఆ కాంప్లెక్స్‌లో ఉన్న వారిని మరో ప్రదేశానికి తరలించారు. అయితే కొకైన్‌ను గుర్తించిన సమయంలో వైట్‌హౌస్‌లో అమెరికా అధ్యక్షుడు బైడెన్ లేరు. ప్రస్తుతం ఆయన తన వీకెండ్‌ను క్యాంప్ డేవిడ్‌లో ఎంజాయ్ చేస్తున్నారు. ఫైర్ అండ్ ఎమర్జెన్సీ సర్వీసు సిబ్బంది ఆ తెల్లటి పౌడర్‌ను పలు విధాలుగా పరీక్షించారు. ప్రాథమిక పరీక్షలో అది పౌడర్ కొకైన్ అని గుర్తించారు. ఆ తెల్లటి పౌడర్ ప్యాకెట్ గురించి మరింతగా తెలుసుకునేందుకు టెస్టింగ్ కోసం ల్యాబ్‌కు పంపించారు. మరోవైపు ఆ పౌడర్ వైట్‌హౌస్‌లోకి ఎలా చేరిందనే దానిపై సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు దర్యాప్తు ముమ్మరం చేశారు. వైట్‌హౌస్ వెస్ట్ వింగ్ అనేది అధ్యక్ష భవనానికి సమీపంలో ఉంటుంది. కేబినెట్ రూమ్, ఓవల్ ఆఫీస్, ప్రెస్ రూమ్‌లు కూడా అక్కడే ఉంటాయి. వెస్ట్‌వింగ్ వద్దకు రోజూ ప్రభుత్వ పనుల కోసం వందల సంఖ్యలో జనం వస్తుంటారు.

## ఇడి అధికారాలను అదుపు చేయకపోతే

### సుప్రీంకోర్టులో హరీశ్ సాల్వే కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, జులై 5:** మనీలాండరింగ్ కేసుల్లో దర్యాప్తు చేసేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులకు అసాధారణ అధికారాలు కట్టబెట్టారని సీనియర్ న్యాయవాది హరీశ్ సాల్వే అన్నారు. వాటిని అదుపుచేయకపోతే దేశంలో ఎవరికీ భద్రత ఉండదని వాదించారు. గురుగావ్‌కు చెందిన ఎం3ఎం కంపెనీ మనీలాండరింగ్ కేసుకు సంబంధించిన పిటిషన్లపై సుప్రీంకోర్టు బుధవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా కంపెనీ తరపున వాదనలు వినిపించిన న్యాయవాది సాల్వే, ఈడీ అధికారాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. 'మనదేశంలో ఈడీకి అసాధారణమైన అధికారాలను ఇచ్చారు. కోర్టు వాటిని అదుపుచేయలేకపోతే, దేశంలో ఎవరూ భద్రంగా ఉండలేరు. ఈ కేసులో ఎలా అరెస్టు చేశారో చూడండి. విచారణకు సహకరించినా అధికారులు అరెస్టు చేశారు. ఇది పూర్తిగా హక్కుల ఉల్లంఘనే. ముందస్తు బెయిల్ షరతులను ఉల్లంఘించినట్లు ఎక్కడా ఆధారాల్లేవ్. అయినా ఈడీ ఇలా దారుణంగా వ్యవహరించి అరెస్టుకు పాల్పడింది' అని సాల్వే కోర్టుకు విన్నవించారు. ఓ అవినీతికి సంబంధించిన మనీలాండరింగ్‌కేసులో ఎం3ఎం డైరెక్టర్లు బసంత్ బన్సాల్, పంకజ్ బన్సాల్‌పై ఈడీ అధికారులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలోనే జూన్ 1వ తేదీన ఈడీ అధికారులు ఎం3ఎం గ్రూప్, బన్సాల్ సోదరుల ఇళ్లు, కార్యాలయాల్లో సోదాలు జరిపారు. దీంతో బన్సాల్ సోదరులు జూన్ 9న పంజాబ్, హరియాణా హైకోర్టును ఆశ్రయించగా, జులై 5 వరకు వారికి అరెస్టు నుంచి మధ్యంతర రక్షణ కల్పించింది. అయితే జూన్ 14న వారిని ఈడీ అరెస్టు చేసి పంచకులలోని పిఎంఎల్ఎ కోర్టులో హాజరుపర్చింది. దీంతో న్యాయస్థానం వారికి ఐదు రోజుల కస్టడీ విధించింది. ఈ కస్టడీని సవాల్ చేస్తూ వారు ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించగా, ఇందులో జోక్యం చేసుకునేందుకు న్యాయస్థానం నిరాకరించింది. దీంతో బన్సాల్ సోదరులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై సర్వోన్నత న్యాయస్థానం బుధవారం విచారణ జరిపింది. బన్సాల్ సోదరుల తరపున హరీశ్ సాల్వే వాదనలు వినిపించారు. వీరి వాదనలు విన్న సుప్రీంకోర్టు ధర్మాసనం, బన్సాల్ సోదరులు ముందస్తు బెయిల్ కోసం పంజాబ్, హరియాణా హైకోర్టుకు వెళ్లేందుకు అనుమతులు ఇచ్చింది. అనంతరం వీరి పిటిషన్లను కోర్టు కొట్టేసింది.

## యోగి సిఎం అయినా సోదరి గరీబే!

### ఉత్తరాఖండ్‌లో చిన్న టీదుకాణంతో నివసిస్తున్న శశిపాయల్



**డెహ్రాడూన్, జులై 5:** తన సోదరుడు ఉత్తరప్రదేశ్‌రాష్ట్రానికిముఖ్యమంత్రి అయినా కూడా తాను మాత్రం నిరాడంబర జీవితం గడుపుతోంది యుపిసిఎం సోదరి శశిపాయల్. ఉత్తరాఖండ్‌లోని ఒక దేవాలయం సమీపంలో చిన్న టీకొట్టు నడుపుకుంటూ జీవనం సాగిస్తోంది. ప్రతి ఏటా రాఖీ పండుగరోజున మాత్రం తన సోదరుడికి రాఖీని పంపిస్తానని చెపుతోంది. శశిసింగ్‌పాయల్ అత్యంత సాదాజీవితం గడుపుతున్న వైనాన్ని ఒకరు నెట్‌లో వైరల్‌చేసారు. ఆదిత్యనాథ్ సొంతరాష్ట్రం ఉత్తరాఖండ్‌లోని ఫౌరీ గర్వాల్‌లోని మాతా భువనేశ్వరి ఆలయ సమీపంలో శశిపాయల్ టీ దుకాణం నడుపుకుంటున్నది. ఈ ఆలయానికి వెళ్లేందుకు రెండుకిలోమీటర్లముందే వాహనాలునిలిపి కాలినడకన చేరుకోవాలి. ఆలాంటిప్రాంతంలో ఆమె ఒక చిన్న టీ దుకాణం నడుపుతోంది. యుపి మాజీ ఎమ్మెల్యే దినేశ్‌చౌదరి శశిపాయల్ వీడియోను తన ట్విట్టర్‌ఖాతాలో షేర్‌చేసారు. తమ్ముడు సిఎం అయినా ఆమెలో ఎంతమాత్రం గర్వంలేదన్నారు. చాలామంది యాత్రీకులకు ఆమె సీఎం సోదరి అన్న సంగతి కూడా తెలియదన్నారు. సీఎం యోగి ఆదిత్యనాథ్ తల్లితండ్రులకు ఏడుగురు సంతానం. వీరిలో శశిపాయల్ అందరికంటే పెద్ద. యోగి ఐదో సంతానం. యోగి సన్యాసం తీసుకునేవరకూ కుటుంబంతోనే ఉన్నారు. 1994లో సన్యసించిన ఆయన అప్పటినుంచి కుటుంబానికి దూరంగా ఉన్నారు. కొఠార్‌గ్రామానికి చెందిన పురాన్‌సింగ్‌ను శశివివాహం చేసుకుని అక్కడే స్థిరపడ్డారు. రక్షాబంధన్‌రోజున ప్రతి ఏటా తన సోదరుడికి రాఖీ పంపిస్తానని శశి తెలిపారు.



## కాంగ్రెస్‌లో చేరిన ఆదిపురుష్ హనుమాన్

**ముంబయి, జులై 5:** వివాదాలకు కేంద్రబిందువుగా మారిన బాలివుడ్‌సినిమా ఆదిపురుష్‌లో హనుమాన్‌పాత్రలో నటించిన విక్రమ్ మస్తాల్ కాంగ్రెస్ పార్టీలో చేరి రాజకీయాల్లో అరంగేట్రంచేసారు. ఈసినిమాలో విక్రమ్‌పేరు భజరంగ్. ఆయన స్వస్థలం మధ్యప్రదేశ్. మధ్యప్రదేశ్ బాడీ బిల్డర్‌గా మస్తాల్‌పేరుపొందాడు. అందుకే పాన్ ఇండియా సినిమా ఆదిపురుష్‌లో శక్తివంతమైన అహనుమాన్‌పాత్రకు ఎంపికచేసారు. ఏడాదిచివరిలో మధ్యప్రదేశ్‌లోఎన్నికలు జరగనున్నాయి. అక్కడ ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ వైపు విక్రమ్‌మస్తాల్ మొగ్గుచూపించాడు. మాజీ సిఎం ప్రస్తుత పిసిసిచీఫ్ కమల్‌నాథ్ సమక్షంలో హస్తం పార్టీ కండువా కప్పుకున్నారు. కాంగ్రెస్‌పార్టీ విధానాలు, సిద్ధాంతాలునచ్చి తాను ఆపార్టీలోచేరినట్లు వెల్లడించారు. కమల్‌నాథ్ అభివృద్ధి తనను రాజకీయాల్లోకిప్రోత్సహించిందన్నారు. దేశాన్ని అభివృద్ధిచేసేది కాంగ్రెస్ పార్టీయేనని బలంగా నమ్మి ఆపార్టీలోచేరినట్లు తెలిపారు. ఏడాది చివరిలో జరిగే మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని, తనతోపాటు రాష్ట్రంలో అనేకమంది హస్తంవైపు చూస్తున్నారని విక్రమ్‌మస్తాల్ వెల్లడించారు.



## ఆదివాసి యువకుడిపై మూత్ర విసర్జన ఘటన

### నిందితుడిపై ఎన్ఎస్ఎ కింద కేసు నమోదు

**భోపాల్, జులై 5:** ఆదివాసి యువకుడిపై ఓ వ్యక్తి మూత్ర విసర్జన చేసిన ఘటన మధ్యప్రదేశ్ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపింది. ఈ ఘటన వివాదాస్పదం కావడంతో శరవేగంగా గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు, బుధవారం తెల్లవారుజామున నిందితుడిని అరెస్టు చేశారు. జాతీయ భద్రతా చట్టం (ఎన్ఎస్ఎ) కింద అతడిపై కేసు నమోదు చేశారు. మధ్యప్రదేశ్‌లోని సీధీ జిల్లాలో మూడు నెలల కిందట ఈ ఘటన చోటు చేసుకుంది. కారణమేంటో తెలియదు గానీ, ఓ వ్యక్తి ఆదివాసి యువకుడిపై మూత్ర విసర్జనకు పాల్పడ్డారు. ఇటీవల ఈ విడియో వైరల్ కావడంతో రాష్ట్రంలో రాజకీయ వివాదం నెలకొంది. దీనిపై మధ్య ప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ స్పందిస్తూ, నిందితుడిని అరెస్టు చేసి జాతీయ భద్రతా చట్టం కింద కఠినచర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఈ క్రమంలోనే కేసు నమోదు చేసిన పోలీసులు విడియోలో ఉన్న నిందితుడిని ప్రవేశ్ శుక్లాగా గుర్తించారు. అతడు పరారీలో ఉండగా, శుక్లా పట్టుకునేందుకు బృందాలను ఏర్పాటు చేశారు.

## తీస్ హజారి కోర్టులో న్యాయవాది కాల్పులు



**న్యూఢిల్లీ,జులై 5:** దేశరాజధానిలోని తీస్‌హజారి కోర్టు పశ్చిమ విభాగంలో న్యాయవాదులే కాల్పులకు తెగబడ్డారు. పార్కింగ్ ఛాంబర్లపరంగా చెలరేగిన వివాదం చివరకు కాల్పులకు దారితీసింది. ఈ సంఘటనతో న్యాయవాదులమధ్య రెండు చీలికలు ఏర్పడ్డాయి. మనిష్‌శర్మ అనే న్యాయవాది తనవద్ద ఉన్న పిస్టల్‌తో కాల్పులు జరిపినట్లు తేలింది. ఈ న్యాయవాది తీస్‌హజారి కోర్టులోని న్యాయవాదుల సంఘానికి సీనియర్ వైస్‌ప్రెసిడెంట్‌గా ఉన్నారు. తనతో ఉన్న కార్యదర్శి అతుల్‌శర్మతో తనకు కేటాయించిన ఛాంబర్, పార్కింగ్ అంశాలపై వివాదం చెలరేగి ఆతర్వాత కాల్పులకు దారితీసింది. బార్‌కౌన్సిల్ ఢిల్లీఛైర్మన్ కెకె మనన్ ఈ సంఘటనను తీవ్రంగా ఖండించారు. సమగ్ర విచారణ జరుపుతామని, ఆయుధాలకు లైసెన్స్ ఉన్నదీ లేనిదీ కూడా విచారణచేస్తామని తెలిపారు. లైసెన్సులు ఉన్న ఆయుధాలే అయినా కూడా ఏ ఒక్క న్యాయవాది లేదా ఏ ఒక్కరు కూడా కోర్టు ప్రాంగణంలోనికి తుపాకులతో ప్రవేశించకూడదని నిబంధనలున్నాయన్నారు. అలాగే మనిష్‌శర్మ లైసెన్సును సస్పెండ్‌చేస్తున్నట్లు ఢిల్లీ బార్‌కౌన్సిల్ వెల్లడించింది. ఢిల్లీ జాయింట్ సిపి సెంట్రల్ రేంజ్ పర్మసిత్యా మాట్లాడుతూ అన్నికోణాల్లోను దర్యాప్తుచేస్తామని, ఎవ్వరినీ ఇప్పటివరకూ అదుపులోకి తీసుకోలేదని తెలిపారు. కోర్టు ఆవరణలోనికి ఆయుధాలు ఎలా వచ్చాయన్న అంశంపై ముందు ఆరాతీస్తున్నట్లు తెలిపారు. గతంలోజరిగిన సంఘటనల్లో కనీసం ఇద్దరు తీవ్రగాయాలపాలయ్యారు. వీరిలో ఒక మహిళ కూడా ఉంది. ఢిల్లీలోని సాకేత్ కోర్టులో ఈసంఘటన చోటుచేసుకుంది. ఢిల్లీపోలీస్, క్రైమ్‌బ్రాంచ్ ఇందుకు సంబంధించి కాల్పులు జరిపిన నిందితుడిని సాకేత్ కోర్టు ఆవరణలోనే అరెస్టుచేసారు. అయితే తీవ్రంగా గాయపడిన మహిళ అనేక మోసం చేసిన కేసులు ఉన్నాయని, కాల్పులుజరిపిన రాజేంద్రఝూ సాకేత్‌కోర్టులో న్యాయవాది అనికాల్పులుజరిపిన సమయంలో న్యాయవాది యూనిఫాంలోనే ఉన్నాడని పోలీసులు



# నాకు ముఖ్యమంత్రి కావాలన్న లక్ష్యం ఉంది

## 83 యేళ్ల మీరు ఎందుకు సెలవు తీసుకోరు?

### తన వర్గ ఎమ్మెల్యేల భేటీలో ప్రశ్నించిన అజిత్

**ముంబయి,జులై 5:** మహారాజకీయాల్లో రోజుకో పరిణామం చొప్పున శరవేగంగా మారుతున్న సంఘటనలు తీవ్ర ఉత్కంఠకు దారితీస్తున్నాయి. అగ్రనేతలు ఇరువురూ కూడా వేరువేరు సమావేశాలునిర్వహించి ఎవ్వరూ భయపడాల్సిన పనిలేదని చెప్పుకుంటున్నారు. ఇందులోభాగంగా ఎన్సీపీ అధినేత శరద్‌పవార్‌పై తిరుగుబాటుచేసి డిప్యూటిసిఎం పోస్టు సాధించిన అజిత్‌పవార్‌తనకు ముఖ్యమంత్రి కావాలన్న లక్ష్యం ఉందని ప్రకటించారు. ఉపముఖ్యమంత్రి అజిత్‌ఫవార్‌నిర్వహించిన సమావేశానికి 29 మంది ఎమ్మెల్యేలు, ఐదుగురు ఎమ్మెల్సీలు హాజరయ్యారు. అలాగే శరద్‌పవార్ నిర్వహించిన సమావేశానికి 14 మంది ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎమ్మెల్సీలు హాజరుకావడం గమనార్హం. అందువల్ల బలం బలగం మాకే ఉందని చెపుతూ పార్టీపేరు, గుర్తు తమకే కేటాయించాలని,శరద్‌పవార్‌ను ఎన్సీపీ అధ్యక్షపదవినుంచి తొలగించినట్లు కూడా అజిత్‌ఫవార్‌పేర్కొంటూ లేఖలురాయడం సంచలనం కలిగించింది. సభ లో అజిత్ పవార్ మాట్లాడుతూ శరద్‌పవార్ మానేత, గురువు, మాదేవుడు, అందులో మరో ప్రశ్నేలేదని, ఆయన ఆశీర్వాదలు కోరుకుంటున్నామని, కానీ ప్రస్తుతం దేశంలో జరుగుతున్న రాజకీయాలన్నీ మీరుచూస్తూనే ఉన్నారని ఎమ్మెల్యేలకు వివరించారు. ఎస్సీ,ఎస్టీ ఒబిసి మైనార్టీలకోసం పని చేయాలని లక్ష్యం నిర్దేశించామని, 2004లో కాంగ్రెస్‌కంటే ఎక్కువ సీట్లు వచ్చాయని, సిఎం పదవి ఇచ్చే అవకాశం ఎ న్సీపికి వచ్చినా అప్పుడు వదిలేసామని, రాష్ట్ర సంక్షేమం కోసం కొన్ని ప్రణాళికలు నాకు ఉన్నాయని అజిత్ వివరించారు. నాకు ముఖ్యమంత్రి కావాలన్న లక్ష్యం ఉందని, బిజెపిలో నేతలు 75 ఏళ్లకే రాజకీయాలనుంచి నిష్క్రమిస్తున్నారని, 83 ఏళ్ల ఉన్న శరద్ పవార్ ను ఉద్దేశిస్తూ పరోక్ష వ్యా ఖ్యలు చేసారు. రాష్ట్రప్రయోజనాలకోసం పార్టీ స్థాపించామని, రాష్ట్రానికి ఒక బలమైన నాయకుడు కావాలని, శరద్‌పవారే మాకు స్ఫూర్తి అని అజిత్ అన్నారు. అంతకుముందు ఎన్సీపీ ఎంపి కేంద్ర మాజీ మంత్రి ప్రఫుల్‌పటేల్‌మాట్లాడుతూ మేం చేస్తున్న పనికి మమ్మల్ని ఆశీర్వదించాలనికోరారు. శివసేనతో పొత్తులకు ముందు బిజెపితో ఎన్సీపీ ఐదుసార్లు సమావేశాలు జరిపిందని అజిత్ పవార్ అన్నారు. 2019 రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల తర్వాత శివసేన, బిజెపి విడిపోయాయని, ఆసమయంలో బిజెపితో కలిసి ప్రభుత్వం ఏర్పాటుకు శరద్‌పవార్ నాయకత్వంలోని మా ఎన్సీపీ బిజెపి నేతలతో ఐదుసార్లు సమావేశాలు నిర్వహించిందని, తర్వాతేమయిందో తెలియదు కానీ బిజెపితో పొత్తులేదని, శివసేనతో కలిసి వెళుతున్నామని నాకు చెప్పారని శరద్‌పవార్‌పై కుమారుడు అజిత్ ధ్వమజెత్తారు. గత ఏడాదిశివసేనలో ఏక్‌నాథ్‌షిండే తిరుగుబాటుచేసినపుడు కూడా బిజెపితో చేతులు కలపాలని ఎన్సీపీలోని ఎమ్మెల్యేంతా కోరారని,అందరి సంతకాలుకూడా సేకరించామని, తమ అభిప్రాయానికి మద్దతు తెలపాలని శరద్‌పవార్‌ను కోరామని, ఇందుకోసం ఒక కమిటీని కూడా ఏర్పాటుచేసామని అప్పుడు కూడా శరద్‌పవార్ అంగీకరించినట్లే కనిపించి బిజెపితో ఫోన్‌లో మాట్లాడమని చెప్పారు. మళ్లీ వెనుకంజవేసారని అన్నారు. ఇదంతా నిజంకాదని శరద్‌పవార్ చెప్పగలరా ఆనాడు సంతకాలుచేసిన కాపీలు నావద్దే ఉన్నాయని అజిత్‌వెల్లడించారు. అయితే ఇపుడు జరిగిన రాజకీయాల్లో తనను విలన్‌గా చూపిస్తున్నారన్నారు. ఇక తాజాగా బలప్రదర్శనల పరంగా చూస్తే ఎంఇటి బాంద్రాలో అజిత్‌పవార్ వర్గం ప్రత్యేకంగా భేటీ అయింది. ఎన్సీపీ ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పార్టీ జిల్లా అధ్యక్షులు రాష్ట్రనాయకులు హాజరయ్యారు. 29 మంది ఎమ్మెల్యేలు, ఐదుగురు ఎమ్మెల్సీలు వచ్చారు. మరోవైపు ముంబయిలోని వైబిచవాన్ ఆడిటోరియంలో శరద్‌పవార్ వర్గం ఏర్పాటుచేసిన సమావేశానికి 14 మంది పార్టీ ఎమ్మెల్యేలతోపాటు స్వతంత్ర ఎమ్మెల్యే ఇద్దరు ఎమ్మెల్సీలు, నలుగురు ఎంపిలు హాజరై తమ మద్దతు తెలిపారు. మరో పదిమంది ఎమ్మెల్యేలు మాత్రం ఉభయుల సమావేశాలకు దూరంగా ఉన్నారు. ఎన్సీపీకి మొత్తం 53 మంది ఎమ్మెల్యేలుంటే రెండుగా చీలిపోయారు. ఇక పార్టీగుర్తు, పేరును తమకే కేటాయిం చాలంటూ ఎన్సీపీ అజిత్‌వర్గం ఎన్నికల సంఘానికి దరఖాస్తు చేసింది. తమకు మద్దతుగా 40 మంది ఎమ్మెల్యే లున్నారని, ఎంపిల అఫిడవిట్లను ఈసీకి సమర్పించింది. పార్టీపేరుతోపాటు ఎన్నికల గుర్తును తమ వర్గానికి కేటాయించాలని అజిత్‌వర్గం ఎన్నికల సంఘాన్ని అభ్యర్థించింది.



## పెచ్చుమీరుతున్న తుపాకీ సంస్కృతి రూపుమాపాల్సిందే

### స్వాతంత్ర్య దినోత్సవ సందేశంలో అమెరికా అధ్యక్షుడు జోబైడెన్

**వాషింగ్టన్,జులై 5:** అమెరికా దేశవ్యాప్తంగా జులై4న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వాషింగ్టన్‌లోజరిగిన కార్యక్రమంలో అధ్యక్షుడు జోబైడెన్ మాట్లాడుతూ అమెరికాలో పెచ్చుమీరుతున్న గన్ సంస్కృతిని అరికట్టాల్సిన అవసరం ఎంతో ఉందని పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు ఒక పక్క జరుగుతుంటే మరోపక్క ఫిలడెల్ఫియాలో కాల్పులుజరిగి ఐదుగురు చని పోయారు. అలాగే మరోచోట టెక్సాస్‌లోని ఫోర్ట్‌వర్త్‌లో కూడా ముగ్గురు చనిపోయారు. మరో ఎనిమిది మంది గాయపడ్డారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజునే దేశంలో అనేక చోట్ల గన్‌పేలుళ్ల సంభవించాయి. మిచిగాన్‌లోని లాన్సింగ్‌లో ఐదుగురు గాయపడ్డారు. ఛార్లెట్టీలో నలుగురు తీవ్ర గాయాల పాలయ్యారని పోలీసులు వెల్లడించారు.ఓహియోలోని ఆక్రాన్‌లో కూడా మరోచోట కాల్పులుజరిగాయి. దేశం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న తరుణంలో గన్‌కల్చర్‌కు చరమగీతం పాడాలని అధ్యక్షుడు జో బైడెన్ పిలుపునిచ్చారు. ఎంతోపవిత్రమైన స్వాతంత్ర్య దినోత్సవం రోజున అమెరికాలో ఇలా కాల్పుల ఘటనలు జరగడం దురదృష్టకరమన్నారు. గత ఏడాది అమెరికా మొత్తంగాచూస్తే 44 వేల మంది ఇలా తూటాలకు బలయ్యారు. 24వేలమంది వీరిలో కేవలం ఆత్మహత్యల వల్లనే చనిపోయినట్లు అధికారులు చెపుతున్నారు. మహమ్మారి తరహాలో ఈ గన్ సంస్కృతి విస్తరిస్తోందని, ఖచ్చితంగా కట్టడి చేయాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు.

## 83 యేళ్ల 'యుద్ధ వీరుడి' కి అండగా ఉందాం రండి

### ఎన్సీపి నేతలకు సుప్రియ పిలుపు



**ముంబయి, జులై5:** నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రాజకీయ కురువృద్ధుడు, 83 ఏళ్ల యుద్ధ వీరుడు శరద్‌పవార్‌కు అండగా నిలిచేందుకు తరలిరావాలంటూ పార్టీ నేతలు, శ్రేణులకు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుప్రియా సూలె పిలుపునిచ్చారు. పార్టీలో తిరుగుబాటు నేపథ్యంలో శరద్‌పవార్‌కు మద్దతుగా నిలబడి పార్టీ బలాన్ని చాటే సమయం వచ్చిందని చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల్లో పార్టీకి, కార్యకర్తలకు సరైన దిశానిర్దేశం చేయడానికే శరద్ పవార్ పార్టీ సమావేశం ఏర్పాటు చేశారని తెలిపారు. ఆఫీస్ బేరర్లు, పార్టీ వర్కర్లు పెద్ద సంఖ్యలో ఈ సమావేశానికి హాజరు కావాలని సుప్రియ అభ్యర్థించారు. ఈ మేరకు పార్టీ శ్రేణులను ఉద్దేశించి సుప్రియా సూలె ఓ వీడియో సందేశాన్ని ట్విటర్‌లో విడుదల చేశారు. ఎన్సీపి సీనియర్ నేత, శరద్‌పవార్ అన్న కుమారుడు అజిత్ పవార్ పార్టీపై తిరుగుబాటు చేసిన విషయం తెలిసిందే. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రఫుల్ పటేల్ మరో ఎనిమిది మంది ఎమ్మెల్యేలతో అజిత్ షిండేబిజెపి ప్రభుత్వానికి మద్దతు పలికారు. వెనువెంటనే మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం కూడా చేశారు. ఈ క్రమంలో పార్టీపై పట్టు కోసం మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌కు రెండు వర్గాలు లేఖలు రాశాయి. తాజాగా పార్టీ నేతలంతా తమ వెంటే ఉన్నారని నిరూపించుకునేందుకు రెండు వర్గాల నేతలు పార్టీ సమావేశానికి పిలుపునిచ్చారు. ఈ క్రమంలోనే శరద్‌పవార్‌కు అండగా ఉందాం రమ్మంటూ పార్టీ శ్రేణులను సుప్రియా సూలె అభ్యర్థించారు. బిజెపిలో నేతలు 75 ఏళ్లకే పదవీ విరమణ తీసుకుంటారని, మీకు 83 ఏళ్లున్నాయి. మీరు రిటైర్ అవుతున్నారా? లేదా? చెప్పాలని ఎన్సీపి అధినేత శరద్‌పవార్‌ను అజిత్ పవార్ ప్రశ్నించారు. అజిత్ వ్యాఖ్యలపై ఎంపి సుప్రియా సూలే ఘాటుగా స్పందించారు. సైరస్ పూనావాలా వయసు 84 అని, ఇప్పటికి ఆయన పనిచేస్తున్నారని, అమితాబ్ బచ్చన్ 82 ఏళ్ల వయసులోను నడటిస్తున్నారని కౌంటర్ ఇచ్చారు. ఇక శరద్‌పవార్ తనకు మాత్రమే తండ్రి కాదని, ఎన్సీపి కార్యకర్తలందరికీ తండ్రిలాంటివాడు అని అన్నారు. నీకు కావాల్సిన వారి మీద మాటల దాడి చేసుకో, కానీ నా తండ్రిపై కాదని మండిపడ్డారు. ఎన్సీపీని అవినీతి పార్టీ అంటూ బిజెపి విమర్శలు చేసిందని, ఇప్పుడు తమ పార్టీలోని ఓ వర్గంతో ఎలా జత కట్టిందని ప్రశ్నించారు. తన మద్దతుదారులతో భేటీ సందర్భంగా శరద్‌పవార్ మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో ప్రజాస్వామ్యం లేదని, ఓపెన్ కమ్యూనికేషన్ లేదని సామాన్యుడి మనోభావాలను అర్థం చేసుకోవాలంటే మైదానంలోకి వెళ్లాలని మండిపడ్డారు. ప్రధాని అంటే దేశానికి ప్రాతినిథ్యం వహించాలని, కానీ ఒక పార్టీకి కాదని విమర్శించారు. ఎన్సీపీ నేతలపై కేసులు ఉంటే ప్రభుత్వంలో ఎలా చేర్చుకున్నారని ప్రశ్నించారు. పివి నరిసింహారావు, మన్మోహన్ హయంలో ఎంపిలు తమ నియోజకవర్గ సమస్యలపై సమావేశాల్లో మాట్లాడేవారని ఇప్పుడు అలాంటిదేమీ లేదన్నారు. సంప్రదింపులు లేకుండానే నిర్ణయాలు జరిగిపోతున్నాయని, ఇది అప్రజాస్వామికమన్నారు. పార్టీ గుర్తును ఎవరూ లాక్కోలేరని, నాయకులు, కార్యకర్తలు దాని గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. మీరు నన్ను గురువు అంటున్నారు. నేనే మీకు స్ఫూర్తి అంటున్నారు. అలాంటప్పుడు తనను ఎలా నిర్లక్ష్యం చేశారని నిలదీశారు.

## అమెరికాలో పోలీసు దాష్టీకం - మహిళను కిందపడేసి కాలితో అదిమిపట్టి దాడి చేసిన పోలీస్



**వాషింగ్టన్, జులై 5:** అగ్రరాజ్యం అమెరికాలో మరోసారి జార్జ్ ఫ్లాయిడ్ తరహా ఘటన చోటుచేసుకుంది. భర్త అరెస్టును వీడియో తీసిన ఓ మహిళపై పోలీసులు దుర్మార్గంగా ప్రవర్తించారు. ఆమె ఫోన్ లాక్కుని నేలపైకి తోసి, మోకాలితో అదిమిపట్టి దాడి చేశారు. అంతటితో ఆగకుండా ఆమె కళ్లలో పెప్పర్‌స్ప్రే కొట్టారు. ఈ దిగ్భ్రాంతికర ఘటన కాలిఫోర్నియాలో చోటుచేసుకుంది. లాస్‌ఏంజిల్స్‌లోని లాంకాస్టర్ ప్రాంతంలో వింకో గ్రాసరీ స్టోర్ బయట జూన్ 24న ఘటన చోటుచేసుకుంది. ఈ స్టోర్‌లో దొంగతనం చేశారన్న ఆరోపణలతో ఓ నల్లజాతి దంపతులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే తమను తప్పుడు కేసులో ఇరికించారని ఆ జంట ఆరోపించింది. ఈ క్రమంలోనే భర్త చేతికి పోలీసులు సంకెళ్లు వేస్తుండగా ఆ తతంగాన్ని ఆయన భార్య తన ఫోన్లో రికార్డ్ చేసింది. ఇది చూసిన ఓ పోలీస్ అధికారి వెంటనే ఆమె వద్దకు దూసుకెళ్లి ఆమె చేతిలోని ఫోన్‌ను లాక్కుని ఆమెను లాక్కెళ్లి నేలపైకి తోసేశాడు. ఆమె ఎక్కడికీ వెళ్లకుండా మోకాలితో అదిమిపట్టి దారుణంగా ప్రవర్తించాడు. ఆ తర్వాత తన వద్ద ఉన్న పెప్పర్ స్ప్రేను ఆమె కళ్లల్లో కొట్టారు. దీంతో తీవ్ర మంటతో ఆమె విల విలలాడింది. కళ్లముందే తన భార్యను హింసించడం చూసి ఆవేదనకు గురై ఆమె భర్త ఆమెను ఏం చేయొద్దు ఆమె క్యాన్సర్‌తో బాధపడుతుంది అంటూ పోలీసులను ప్రాధేయపడ్డాడు. ఈ ఘటనను స్థానికులు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో ఇది కాస్త వైరల్ అయింది. దీనిపై లాస్‌ఏంజిల్స్ కౌంటీ షెరిఫ్ విభాగం ఓ ప్రకటన విడుదల చేసింది. ఘటనపై ప్రస్తుతం దర్యాప్తు జరుగుతోందని, అందువల్ల దీనిపై ఇప్పుడు ఎలాంటి స్పష్టతనివ్వలేమని తెలిపింది. పోలీసులు ప్రజలను ఎప్పుడూ గౌరవించాలి. వారితో మర్యాదగా వ్యవహరించాలి. ఈ నిబంధనలను పాటించని సిబ్బందిపై మేం తప్పక చర్యలు తీసుకుంటాం. ఈ ఘటనలో పారదర్శకంగాఉండేందుకు సదరు పోలీస్ అధికారి బాడీక్యామ్ వీడియోను కూడా విడుదల చేశాం అని కౌంటీ షెరిఫ్ విభాగం వెల్లడించింది. కొన్ని కారణాల దృష్ట్యా ఘటనకు పాల్పడిన పోలీసు అధికారుల వివరాలను బయటపెట్టలేదు. అయితే వారిని ప్రస్తుతానికి ఫీల్డ్ విధుల నుంచి తప్పించి దర్యాప్తు జరుపుతున్నట్లు అధికారులు వెల్లడించారు. కాగా 2020లో మినియాపోలీస్ నగరంలో పోలీసుల కర్కశత్వానికి ఆఫ్రో, అమెరికన్ జార్జ్ ఫ్లాయిడ్ మరణించిన విషయం తెలిసిందే. కస్టడీలో ఉన్న అతడిపై ఓ పోలీసు దాడి చేసిన అతడి మెడను మోకాలితో అదిమిపట్టాడు. దీంతో ఊపిరాడక జార్జ్ మృతిచెందాడు. ఈ ఘటన అప్పట్లో సంచలనం సృష్టించింది. ఫ్లాయిడ్ మరణానికి జాతి వివక్షే కారణమని పెద్ద ఎత్తున విమర్శలు వ్యక్తమయ్యాయి.

## జపొరిజియా అణువిద్యుత్ కేంద్రంలో పేలుళ్లకు రష్యా కుట్ర!

**కీవ్, జులై5:** ఐరోపాలోనే అతిపెద్ద అణువిద్యుత్ కేంద్రమైన జపొరిజియాలో పేలుళ్లను జరిపేందుకు రష్యా దళాలు ప్రయత్నిస్తున్నాయని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఆరోపించారు. అణు రియాక్టర్‌కు అత్యంత సమీపంలోనే పేలుడు పదార్థాలను అమర్చాయని వెల్లడించారు. నీపర్ నది ఒడ్డున ఉన్న ఈ నగరం ప్రస్తుతం రష్యా దళాల ఆధీనంలో ఉన్న విషయం తెలిసిందే. ఇక్కడి అణుకేంద్రంలో పేలుడు పదార్థాలను పోలిన వస్తువులను ప్లాంట్ పైకప్పునకు అమర్చినట్లు ఓ ఆంగ్లపత్రిక కథనాన్ని ఉటంకిస్తూ జెలెన్‌స్కీ పేర్కొన్నారు. వీటిని పవర్ యూనిట్లకు అత్యంత సమీపంలోనే అమర్చారన్నారు. ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగా తాను ఈ విషయం చెబుతున్నట్లు వెల్లడించారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్‌తో భేటీ అనంతరం ఈ వ్యాఖ్యలు చేశారు. ఆ ప్లాంట్‌కు పొంచి ఉన్న అతిపెద్ద ముప్పు రష్యానే అని జెలెన్‌స్కీ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అణుకేంద్రం నుంచి రేడియేషన్‌ను లీక్ చేసే ముప్పు కూడా పొంచి ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు ఉక్రెయిన్ సైన్యం కూడా ఇటువంటి ప్రకటనే చేసింది. అణుప్లాంట్‌లోని మూడు, నాలుగు రియాక్టర్ల లోని పైభాగంలో పేలుడు పదార్థాలు అమర్చినట్లు వెల్లడించింది. భవిష్యత్తు ఈ పరిణామాలను ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉండాలని హెచ్చరించింది. ఈ అణు రియాక్టర్లను వారే ధ్వంసం చేస్తారు.





# కనివిని ఎరుగని రీతిలో ఆడుదాం ఆంధ్రా క్రీడలు : మంత్రి రోజా

**తిరుపతి (క్రీడా), జులై 5 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామీణ క్రీడలను ప్రోత్సహించి, యువత ప్రతిభను వెలికి తీసి రాష్ట్ర, దేశ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో రాష్ట్రంలో ఆడుదాం ఆంధ్రా క్రీడలు గాంధీ జయంతి అక్టోబర్ 2న ప్రారంభించనున్నామని రాష్ట్ర యువజన క్రీడలు, సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి ఆర్కె రోజా అన్నారు. బుధవారం సాయంత్రం స్థానిక గ్రాండ్‌రిట్జ్ హోటల్ నందు యూత్ సర్వీసెస్ అండ్ స్పోర్ట్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ వాణి మోహన్, ఎండి హర్షవర్ధన్, సెట్విన్ సిఇఓ మురళికృష్ణ, చీఫ్ కోచ్‌లతో పర్యాటక శాఖ మంత్రి ఆడుదాం ఆంధ్రా క్రీడల నిర్వహణ పై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రమంతా ప్రతి సచివాలయ స్థాయిలో 17 సంవత్సరాల వయస్సుపై బడిన యువతకు క్రికెట్, బాడ్మింటన్, వాలీబాల్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో క్రీడల్లో అవకాశం కల్పించి అక్కడి నుండి మండల, అసెంబ్లీ, జిల్లా రాష్ట్ర స్థాయిల్లో ఎంపిక జరిగి ప్రతిభ కనబరిచిన వారికి రూ. 12 కోట్లతో నగదు బహుమతులు ప్రధమ, ద్వితియ, తృతియ స్థానాల్లో గెలుపొందిన క్రీడా కారులకు అందించనున్నామని ఆ మేరకు జిల్లా స్థాయి కలెక్టర్ల అధ్యక్షతన కమిటీలు ఏర్పాటు కావాలని అన్నారు. 46 రోజులు పాటు జరిగే ఈ క్రీడా పోటీలు 2,99,000 జరగనున్నాయని అన్నారు. మరో రూ. 42 కోట్లతో క్రీడాకారులకు క్రీడా కిట్స్ అందించాలని అన్నారు. క్రీడల్లో పాల్గొనడానికి యువ కోసం ప్రత్యేక యాప్ తయారు చేసి నమోదు చేసుకునేలా చూడాలని అన్నారు. క్రీడల్లో మాజీ క్రీడాకారులు, ప్రతిభావంతులు, అంబాస్టర్లు పాల్గొనేలా చూడాలని అన్నారు. క్రీడల నిర్వహణకు ప్రభుత్వ పాఠశాలలు క్రీడామైదానాలు సిద్ధం చేయాలని, ప్రభుత్వం పాఠశాల ఫిసికల్ డైరెక్టర్లు, భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహణ వుండాలని అన్నారు. చెన్నై ఐపిఎల్ లాగా ఆంధ్రా ఐపిఎల్‌క్రీడాకారులను తయారు చేయడానికి, విశాఖ, తిరుపతి, మంగళగిరి, రాజమంత్రి ప్రాంతాల్లో 20 ఎకరాలలో క్రికెట్ స్టేడియంలను ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమీక్షలో క్రీడల చీఫ్ కోచ్‌లు బాలాజీ, సయ్యద్ సాహెబ్, వివిధ క్రీడల కోచ్‌లు, ఆర్కియాలజీ ఎడి శివకుమార్ పాల్గొన్నారు.

# జగన్‌మోహన్‌రెడ్డిని ఏ విషయంలో ఆదర్శంగా తీసుకోవాలి?

## -మంత్రి రోజాకు జనసేన తిరుపతి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కిరణ్‌రాయల్ ప్రశ్న

**తిరుపతి ప్రెస్‌క్లబ్,జూలై 5 ప్రభాతవార్త:** నిన్నటి రోజున చిత్తూరులో "అమూల్" డైరీ శంకుస్థాపన కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి ఆర్‌కె.రోజా మాట్లాడుతూ సిఎం జగన్ ఇన్స్పిరేషన్ స్టార్ అని,జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ఇమిటేషన్ స్టారని వ్యాఖ్యానించడాన్ని జనసేన తిరుపతి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కిరణ్‌రాయల్ తప్పుపట్టారు.ఈ మేరకు బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన జనసైనికులతో కలిసి జగన్ దేనికి ఇన్స్పిరేషన్,అమూల్ బేబీ జగన్ అనే ప్లకార్డులను మీడియా ముందు ప్రదర్శించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గంజాయి సప్లై చేస్తూ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసినందుకా,భార్య కోసం బాబాయిని లేపేసినందుకా,మద్యపాన నిషేధం చేస్తానని చేయకుండా లక్షల కోట్లు దోచుకున్నందుకా,కోడి కత్తి డ్రామా ఆడినందుకా,మూడు వేల మంది కౌలు రైతులు ఆత్మహత్య చేసుకున్నందుకా,మహిళలపై జరుగుతున్న హత్యలు,అత్యాచారాలు అరికట్టనందుకా,రాష్ట్రంలో ల్యాండ్, శాండ్,వైన్,మైన్, ఎర్రచందనం అక్రమ రవాణాలో లక్షల కోట్లు దోచుకున్నందుకా,విద్యుత్ ఛార్జీలు,బస్ ఛార్జీలు పెంచినందుకా? దేనిని చూసి పవన్‌కళ్యాణ్ జగన్‌ను చూసి ఆదర్శంగా తీసుకోవాలని మంత్రి రోజాను సూటిగా ప్రశ్నించారు.జగన్ పాలనంతా అవినీతి,అరాచకం,అక్రమ కేసులు,భూకబ్జాలు ఇవే కదా.ఆయన పాలన చూసి ఇతర రాష్ట్రాల ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు.ఎన్ని కోట్లు లంచంగా తీసుకుని అమూల్ సంస్థకు విజయా డైరీని లీజుకు ఇచ్చారో రోజా చెప్పాలన్నారు.చంద్రబాబునాయుడి పాల డైరీని ముట్టడిస్తామని చెప్పే నువ్వు..మంత్రి పెద్దిరెడ్డికి చెందిన శివశక్తి డైరీపై ముట్టడి చేసే దమ్ముందా అంటూ ఛాలెంజ్ విసిరారు.మీకు దమ్ముంటే 175 నియోజకవర్గాల్లో రోడ్లు వేయాలని,రాష్ట్ర వ్యాప్తంగా మద్యపాన నిషేధం అమలు చేయాలని అప్పుడే మీది దమ్మున్న ప్రభుత్వమని మేము అంగీకరిస్తామన్నారు.జగన్‌కు చాక్లెట్లు ఇచ్చిన నీకు నగరి ప్రజలు బిస్కట్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు.6 నెలల తరువాత జబర్దస్త్ షోకు రెడీగా ఉండు అని రోజాకు సలహా ఇచ్చారు.ఇకనైనా మాట్లాడే ముందు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని,లేకుంటే మా అధినేత చెప్పినట్లు మీ బతుకుల గురించి మేము మాట్లాడితే..మీ చెవల్లో నుండి రక్తాలు కారుతాయని హెచ్చరించారు.సమావేశంలో జనసైనికులు రాజారెడ్డి,ముక్కు సత్యవంతుడు,హేమకుమార్,కొండా రాజమోహన్,మనోజ్,తదితరులు పాల్గొన్నారు.

# భారీగా అక్రమ బంగారం, విదేశీ సిగరెట్లు పట్టివేత

**శంషాబాద్ జులై5,ప్రభాతవార్త:**రాజీవ్‌గాంధీ అంతర్జాతీయవిమానాశ్రయంలో బుధ వారం కోటి 37లక్షల విలువైన రెండు కిలోల 279 గ్రాముల బంగారాన్ని కస్టమ్స్ అధికారులు సీజ్‌చేశారు.ప్రయాణికుడు అక్రమంగా తరలిస్తున్న బంగారాన్ని గుర్తిం చిన కస్టమ్స్ అధికారులు దానిని స్వాధీనం చేసుకొని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.నిందితులుచాకచాక్యంగా అండర్ వేర్‌లో బంగారం దాచి తరలిస్తు న్నట్లు కస్టమ్స్ అధికారులు గుర్తించారు.మరో కేసులో విదేశీ సిగరెట్లను అక్రమంగా తరలిస్తున్న ముఠాను కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు. ముగ్గురు నిందితులను అరెస్టుచేసి వారివద్ద లక్షకుపైగా విదేశీ సిగరెట్లు స్వాధీనం చేసుకున్నారు. కాంబోడి యాకు చెందిన స్మగ్లర్లు విదేశీ సిగరేట్లను హైదరాబాద్‌కు తరలిస్తూ పట్టుబడ్డారు.



బిక్షగాడిని హత్య చేసిన నిందితుడికి జీవిత ఖైదు శిక్ష పడేలా చేసిన పోలీసులతో పాటు ఎపిపి ని సన్మానిస్తున్న కొత్వాల్ ఆనంద్

# బండి సంజయ్ మార్పు ఎందుకు?

## కెసిఆర్‌తో సౌమ్యంగా ఉండి సఖ్యత నెరపడానికా?

## టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్

**హైదరాబాద్, జులై 5 ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న బండి సం జయ్‌ను తప్పించి కిషన్‌రెడ్డిని అధ్యక్షుడిగా చేయడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమి టని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ ప్రశ్నించారు. గాంధీభవన్‌లో ఏర్పా టు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి అధ్యక్షుడిగా నియమించి కెసిఆర్‌తో సౌమ్యంగా ఉండి సఖ్యత నెరవేర్చడానికా అంటూప్రశ్నించారు. డబ్బు వసూళ్లు కూడా బండి సంజయ్ మార్చడానికా అన్నారు. పుస్తులు అమ్మి నామినేషన్ వేసిన బండిసంజయ్ వందల కోట్లరూపాయల ప్రకట నలుఎలా ఇచ్చారని బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు స్వయంగా ప్రశ్నించడం అనేక అనుమానాలకు తావిస్తుందన్నారు. ప్రజాసంగ్రామ యాత్ర పేరుతో రూ.500 కోట్ల రూపాయలు వసూలు చేశారని వార్తలు వస్తున్నాయని, ఈ వసూళ్లు బిజెపి అధిష్టాంన కనుసన్నలలో జరిగాయా అన్నది తేలాలి అన్నారు. తెలంగాణలో బిజెపి వ్యవహారాలు నడిపంఇంచిన మోడి, అమిత్ షా, నడ్డాల వైఫల్యానికి బండి సం జయ్ మార్పు నిదర్శనం అన్నారు. బిజెపి ప్రచార బాధ్యుడిగా నియమించిన ఈటల రాజేందర్‌తో బిజెపికి ఒరిగేది ఏమీ లేదన్నారు.

# పెండింగ్‌లో ఉన్న జీతాలు వెంటనే విడుదల చేయాలి : ఏఐటీయూసీ

**నగరి, జూలై 5 ప్రభాతవార్త:** జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో పని చేసే గ్రీన్ అంబాసిడర్(క్లాప్ మిత్ర) కార్మికులకు పెండింగ్‌లో ఉన్న సుమారు 20 నెలల జీతాలను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం.680 ప్రకారం పది వేల రూపాయలు జీతం ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య డిమాండ్ చేశారు. చిత్తూరు జిల్లా గ్రీన్ అంబాసిడర్ వర్కర్స్ యూనియన్ జిల్లా సమితి సమావేశం బుధవారం నగరి ఏఐటీయూసీ కార్యాలయంలోఆ యూనియన్ కార్యదర్శి గోవిందస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్య పనులు చేస్తూ గ్రామ ప్రజలను అనారోగ్యానికి గురి కాకుండా కాపాడుతూ చెత్తాచదారం పారిశుద్య పనులు చేస్తున్న కార్మికులకు 20 నెలల పెండింగ్ ఉన్న జీతాలు వెంటనే రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో పారిశుధ్య పనులు ఎస్సీ, ఎస్టీ కార్మికులు పని చేస్తున్నారని, దుమ్ము ధూళిలో పని చేస్తూ కార్మికులకు జీతాలు రాకపోయినా గ్రామ ప్రజలు ఆరోగ్యం కోసం నిరంతరం పని చేస్తున్నారు. కావున వెంటనే పెండింగ్‌లోఉన్న 20 నెలల జీతాలు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో ఏఐటీయూసీ నగరి పట్టణ నాయకులు వేలన్, శేఖర్, బాషా, గ్రీన్ అంబాసిడర్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోవిందస్వామి, యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేంద్ర, ఉపాధ్యక్షులు ఏసుపాదం, కృష్ణయ్య, గిరి, మురళి, దేశప్ప, జిల్లానాయకులు, అన్ని మండలాల నుంచి పాల్గొన్నారు.

# ఐదవ షెడ్యూల్‌లోకి ములుగు జిల్లాలోని 23 గ్రామాలు:హైకోర్టు

**హైదరాబాద్, జులై 5, ప్రభాతవార్త :** ఆదివాసీ గ్రామాలను ఐదవ షెడ్యూల్ పరిధిలోకి వస్తాయని హైకోర్టు కీలక తీర్పునిచ్చింది. దీంతో ఆదివాసీల 75 ఏళన పాటు నిర్వహించిన పోరాటానికి ఫలితం దక్కినట్లయింది. రాష్ట్రంలోని ములుగు జిల్లా మంగపేట్ మండలంలోని 23 గ్రామాలు రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ పరిధిలోకి వస్తాయని ధర్మాసనం స్పష్టం చేసింది. చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్ బుధవారం దీనిపై తీర్పునిచ్చారు. ఆదివాసీల పోరాటానికి అనుకూలం హైకోర్టు ధర్మాసనం తీర్పును వెలువరించింది.రాజ్యాంగ పరిధిలోని ఐదవ షెడ్యూల్ పరిధి లోకి మంగపేట్ మండలంలోని 23గ్రామాలురావని ఆదివాసీయేతర రాజకీయ నేత లు హైకోర్టును ఆశ్రయించగా ఆదివాసీలకు అనుకూలంగా తీర్పు వచ్చింది.

# నిబంధనలు అతిక్రమించిన.. 8 బ్యాంకులకు రిజర్వ్ బ్యాంక్ షాక్

## మహేశ్ కోపరేటివ్ బ్యాంక్‌కు రూ.65 లక్షల పెనాల్టీ

**హైదరాబాద్, జులై 5, ప్రభాతవార్త:** రిజర్వ్ బ్యాంక్ దేశంలోని 8 బ్యాంకులకు ఒకేసారి భారీ షాక్ ఇచ్చింది. నిబంధనలు అతిక్రమించినట్లు గుర్తించి వాటికి భారీగా పెనాల్టీలు వేసింది. ఈ జాబితాలో తెలుగు రాష్ట్రాలకు సేవలు అందిస్తున్న ఆంధ్రప్రదేశ్ మహేశ్ కోపరేటివ్ బ్యాంక్‌తో పాటు, టెక్స్టైల్స్ ట్రేడర్స్ కోపరేటివ్ బ్యాంక్, ఉజ్జైన్ నాగరిక్ సహకారి బ్యాంక్, పానిహటి కోపరేటివ్ బ్యాంక్, బెర్హంపూర్ కోపరేటివ్ బ్యాంక్, సోలాపూర్ సిద్దేశ్వర కోపరేటివ్ బ్యాంక్, ఉత్తరప్రదేవ్ కోపరేటివ్ బ్యాంక్, ఉత్తరపర కోపరేటివ్ బ్యాంక్ ఉన్నాయి. సైబర్ సెక్యూరిటీ నిబంధనలను అతిక్రమించినందుకు గాను ఆంధ్రప్రదేశ్ మహేశ్ కోపరేటివ్ బ్యాంక్‌కు 65 లక్షల రూపాయల మేర పెనాల్టీ విధించింది. 2022 జనవరి నెలో హ్యాకర్లు బ్యాంక్ నుండి 12.48 కోట్ల రూపాయలను కొట్టేసిన విషయం తెలిసిందే. బ్యాంకు తప్పిదం వల్లే ఈ దోపిడీ జరిగినట్లు సైబర్ సెక్యూరిటీ పోలీసులు గుర్తించారు. దీంతో బ్యాంకుపై భారీ పెనాల్టీ వేసింది. అలాగే డిపాజిట్లపై వడ్డీ రేటు నిబంధ నలను ఉల్లంఘించినందున టెక్స్టైల్ ట్రేడర్స్ కోపరేటివ్ బ్యాంక్‌కు 4.5 లక్ష రూపాయలు, ఉత్తరపర కోపరేటివ్ బ్యాంక్‌కు 2.5 లక్షల రూపాయలు, కెవైసీ నిబంధనలు అతిక్రమణ నేపథ్యంలో సోలాపూర్ సిద్దేశ్వర్ సహకారి బ్యాంకుకు 1.5 లక్షల రూపాయలు, బెర్హంపూర్ కోపరేటివ్ అర్బన్ బ్యాంకుకు 1లక్ష రూపాయలు, యూసీబీలు, కేవైసీ సంబంధిత నిబంధనలను అతిక్రమించినందున పనిహటి కోపరేటివ్ బ్యాంకుకు 2.5 లక్షల రూపాయలు, ఉత్తరప్రదేశ్ కోపరేటివ్ బ్యాంక్‌కు 26 లక్షల రూపాయలు జరిమానాను విధించింది.

# మేడారం జాతరకు రూ.75 కోట్లతో ప్రతిపాదనలు

**హైదరాబాద్, జులై 5, ప్రభాతవార్త:** వచ్చే ఏడాది ఫిబ్రవరిలో నిర్వహించనున్న మేడారం సమ్మక్క, సారలమ్మ జాతర నిర్వహణకు 75 కోట్ల రూపాయలతో రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందాయి. గత ఏడాది కూడా మేడారం జాతరకు రాష్ట్ర ప్రభుత్వం 75 కోట్ల రూపాయలను కేటాయించింది. అలాగే వచ్చే జాతరకు సంబంధించి మేడారంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు, మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ఈ మొత్తం అవసరమని జిల్లా యంత్రాంగం ప్రతిపాదించింది. భక్తులకు తాగు నీరు, పారిశుద్ధ్య కార్యక్రమాల నిమిత్తం అత్యధికంగా 14.74 కోట్ల రూపాయలు, శాంతి భద్రతల పరిరక్షణ, భద్రతా ఏర్పాట్లను మెరుగుపరచేందుకు 10.50 కోట్ల రూపాయలు, గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ విభాగానికి 8.28 కోట్ల రూపాయలు, జిల్లా పంచాయితీ అధికారి 7.85 కోట్ల రూపాయలు, నీటి పారుదల శాఖ 6.11 కోట్ల రూపాయలు, రెవెన్యూ 5.25 కోట్ల రూపాయలు పంచాయితీరాజ్ శాఖ 4.35 కోట్ల రూపాయలు, విద్యుత్ శాఖ నుండి 4 కోట్ల రూపాయలు, రోడ్లు, భవనాల వాఖ నుండి 2.80 కోట్ల రూపాయలు, ఆర్టీసీ 2.25 కోట్ల రూపాయలు, రెవెన్యూ శాఖ 1.50 కోట్ల రూపా యలు, వైద్య, ఆరోగ్య శాఖ 1 కోటి రూపాయలు, సమాచార, పౌరసంబంధాల శాఖ 50లక్షల రూపాయలు, పర్యాటకశాఖ 50 లక్షల రూపాయలు, పశు సంవర్ధక శాఖ 30లక్షల రూపాయలు, మత్స్య శాఖ 24 లక్షల రూపాయలు, ఐసిడిఎస్ 23 లక్షల రూపాయలు, అగ్నిమాపక శాఖ 20 లక్షల రూపాయలు, అటవీశాఖ 20 లక్షల రూపాయలు, ఎక్సైజ్ శాఖ 20 లక్షల రూపాయలను ప్రతిపాదించాయి.

# సమాచార చట్టం కమిషనర్ల నియామకంపై హైకోర్టు అసంతృప్తి

**హైదరాబాద్, జులై 5, ప్రభాతవార్త:**సమాచార కమిషనర్ల నియామకాల్లో జరుగు తున్న జాప్యంపై హైకోర్టు ధర్మాసనం అసంతృప్తి వ్యక్తం చేసింది. సమాచార హక్కు చట్టం కమిషన్, హ్యూమన్ రైట్స్ కమిషన్ వంటివాటిని ఖాళీగా ఎందుకు పెడుతు న్నారని రాష్ట్ర ప్రభుత్వాన్ని తప్పుపట్టింది. ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ దాఖలు చేసిన పిల్‌పై బుధవారం హైకోర్టు విచారణను చేపట్టింది. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ అడ్వకేట్ జనరల్ ప్రసాద్ సమాచార హక్కు చట్టం కమిషనర్ల నియామ కానికి సంబంధించి నోటిఫికేషన్ జారీ చేశామని ధర్మాసనం దృష్టికి తెచ్చారు. ఈ నోటిఫికేషన్‌కు అగస్టు 4వ తేదీ వరకూ గడువు ఉందని తెలిపారు. దీనిపై ధర్మా సనం స్పందిస్తూ ఆర్టీఐ, హెచ్‌ఆర్సీ తదితర వాటికి సంబంధించిన నియామకాల విషయంలో జాప్యం సరికాదని వ్యాఖ్యానించింది. సమాచార కమిషనర్లు లేని పరిస్థితి తలెత్తవద్దని స్పష్టం చేసింది. ఈ నియామకంపై విచారణను అగస్టు 23కు వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు పేర్కొంది.

# సిఆర్పీఎఫ్ భూమిలో నివాసితులకు అంతరాయం కలిగించొద్దు: హైకోర్టు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జులై5:** మియాపూర్ సీఆర్పీఎఫ్‌కు కేటాయించిన భూమిలో నివాసితులకు అంతరాయం కలిగించొద్దని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. మియాపూర్‌లో 40 ఎకరాల భూమిని ప్రభుత్వం ఇటీవల సిఆర్పీఎఫ్‌కు కేటాయించింది. ఈ నేపథ్యంలో ఈ భూమిలో 40 ఏళ్లుగా నివసి స్తున్న పేదలను ఖాళీ చేయించవద్దని పిల్ దాఖలైంది. వాదనలు విన్న ధర్మా సనం ఆగస్టు 23లోగా కౌంటర్లు దాఖలు చేయాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. అప్పటి దాకా నివాసితులకు అంతరాయం కలిగించొద్దని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

# నిందితుడికి జీవిత ఖైదు శిక్ష పడేలా చేసిన పోలీసులకు సన్మానం

**హైదరాబాద్, జులై 5, ప్రభాతవార్త:** నాంపల్లి, హబీబ్‌నగర్, బంజారాహిల్స్‌లలో నాలుగేళ్ల క్రితం రోడ్డుపై నిద్రపోతున్న ముగ్గురు బిక్షగాళ్లను తలపై బండరాయితో మోది దారుణంగా హత్య చేసిన కేసులో మహమ్మద్ ఖాదర్ (46) అనే వ్యక్తిని వెంటనే అరెస్టు చేయడంతో పాటు అతనికి కోర్టులో జీవిత ఖైదు శిక్ష పడే లా చేసిన అప్పటి నాంపల్లి ఇన్‌స్పెక్టర్ ఖలీల్ పాషా బంజారాహిల్స్, హబీబ్‌నగర్ ఇన్‌స్పెక్టర్లు నరేందర్, సైదాబాబులతో పాటు కానిస్టేబుళ్లు మహమ్మద్ హసీబ్ అహ్మద్, శివాజీ, షేక్ ఖధీర్, గణేష్, సాయిప్రసాద్, భానుచందర్, నాలుగవ ఎంఎస్‌జె కోర్టులో అసి స్టెంట్‌పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీవాణిలను కొత్వాల్ ఆనంద్ బుధవారం బంజారా హిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌రూంలో తన ఛాంబర్‌లో ఘనంగా సత్కరించారు. 2019 డిసెంబర్, జనవరి నెలల్లో ఈ మూడు హత్యలు జరిగాయి. ఈ హత్యలు అప్పట్లో సంచలనాలు రేపాయి. ఈ హత్యలను ఒకే వ్యక్తి చేయగా అతను సైకోగా తేలింది. చివరకు అతన్ని అరెస్టు చేసి కోర్టులో ఛార్జిషీటు దాఖలు చేయగా దీనిని విచారించిన నాంపల్లి నాలుగవ ఎంఎస్‌జె కోర్టు ఐదురోజుల క్రితం నిందితుడికి జీవిత ఖైదు శిక్ష విధించింది. ఈ నేపథ్యంలో పోలీ సులతో పాటు ఎపిపిని కొత్వాల్ ఆనంద్ సన్మానించడంతో పాటు అందరిని అభినందించారు.

# నరేంద్ర మోడీ బిసిలకు ఇప్పటి వరకు ఏం చేయలేదు

## కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు

**హైదరాబాద్, జులై 5 ప్రభాతవార్త:** ప్రధానిమోడడి బిసిలకు ఇప్పటి వరకు ఏం చేయలేదని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు పేర్కొన్నారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో ఇందిరాగాంధీ పేదలకు ఇచ్చిన భూములను బిఆర్ఎస్ ప్రభుత్వం లాక్కుంటుందన్నాఉ. బిసి జనగణన చేపడామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ హామి ఇచ్చారన్నారు. కెసిఆర్ విఆర్ఓ వ్యవస్థను రద్దు చేసి తహాశీల్దార్‌కు పని లేకుండా చేశారన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఇన్‌చార్జి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



**అనంతపురం, జులై 5 ప్రభాతవార్త బ్యూరో** ఈ నెల 8న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కళ్యాణదుర్గం పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లను మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సీఎం టూర్ కోఆర్డినేటర్ తలశీల రఘురామ్, మంత్రి ఉషాశ్రీచరణ్, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, కలెక్టర్ ఎం.గౌతమి, ఎస్పీ శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలని కోరారు. ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని సూచించారు.

# నేడు-రేపు తెలుగు రాష్ట్రాల్లో తిరిగే మరికొన్ని రైళ్లు రద్దు

**గుంతకల్లు రైల్వే, జులై 5 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్‌లోని, దక్షిణ మధ్య రైల్వే గుంటూరు డివిజన్‌లో జరుగుతున్న రైల్వే మౌలిక సదుపాయాల కల్పన పనుల కారణంగా ఈ నెల 06, 07 తేదీల్లో గురు, శుక్రవారాల్లో రెండు రోజులపాటు మరికొన్ని రైళ్లను కూడా రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపారు. గుంటూరు నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 17251 ఎక్స్‌ప్రెస్‌ను, గుంటూరు నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 17261ను, మచిలీపట్నం నుంచి ధర్మవరం వెళ్లే నెంబర్ 17215 కొండవీడు ఎక్స్‌ప్రెస్‌ను, సికింద్రాబాద్ నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17254 డెమోఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 6న రద్దు చేశారు. అలాగే ఈ నెల 07న, కాచిగూడ నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17252 ఎక్స్‌ప్రెస్‌ను, తిరుపతి నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17262 ఎక్స్‌ప్రెస్‌ను, ధర్మవరం నుంచి మచిలీపట్నం వెళ్లే నెంబర్ 17216 కొండవీడు ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 07న దక్షిణ మ ధ్య రైల్వే రద్దు చేసింది.

# అర్యణ్యరోదనలేనా!

>> తాయా? అని కూడ ప్రశ్నించిందన్నారు. జాతిగర్వపడే ప్రాజెక్టు నిలిచిపోవటం మంచిదికాదని పిపిఏ నెత్తినోరు కొట్టుకుని చెప్పిందన్నారు.. కానీ సిఎంగా ఉన్న జగన్ మూర్ఖత్వంతో తాను అనుకున్నదే చేశారన్నారు..పోలవంలోని పవర్ ప్రాజెక్టును కొట్టేయాలన్న దుర్మార్గపు ఆలోచనతో స్పిల్‌వే పనులు, ఈసీఆర్‌ఎఫ్ డ్యామ్ పనులు చేస్తున్న సంస్థలను వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం ప్రీక్లోజర్‌లోపెట్టిందన్నారు.. కేంద్ర మాజీ మంత్రి అల్లుడు, ఒక ఐఎఎస్ అధికారి సమక్షంలో జగన్‌రెడ్డి పోలవరం ప్రాజక్టు నిర్మాణంలో ఉన్న సంస్థను వెయ్యికోట్లు డిమాండ్ చేశారన్నారు.. తన తండ్రి చనిపోయిన తరుణంలోనే జగన్‌రెడ్డి ఇలా అడగటంపై చాలా మంది నివ్వెర పోయారన్నారు. తర్వాత కిరణ్ కుమార్‌రెడ్డి సిఎం అయ్యాక ప్రాజెక్టు వ్యయం రూ.2వేల కోట్లు పెంచి, మరలా టెండర్లు పిలిచారని అన్నారు. జగన్‌రెడ్డి పవర్‌ప్రాజెక్టును కొట్టేయాలని చూసి నిర్మాణ సంస్థలను భయపెట్టి, పనులు ఆగిపోయేలా చేయటం వల్లే ప్రాజెక్టు వ్యయం రూ.2వేల కోట్లు పెరిగిందన్నారు.

**రివర్స్ టెండరింగ్ డ్రామా:**

జగన్‌రెడ్డి ఆడిన రివర్స్ టెండరింగ్ డ్రామాతో, ఆయన అనుకున్న సంస్థకు రూ,3,500 కోట్లు ఎక్కువకు పనులు కట్టబెట్టారన్నారు. 2020 ఆగస్టులో వరదలకు డయాఫ్రమ్ వాల్ కొట్టుకుపోతే, సెంట్రల్ వాటర్ కమిషన్, పీపీఏ చెప్పేవరకు జగన్‌రెడ్డి నిద్రపోయారని విమర్శించారు.. జగన్ ఆడిని రివర్స్ టెండరింగ్ డ్రామాలతో ఒకే ఏజన్సీకి ఒకే టెండర్‌ను కట్టబెట్టారని అన్నారు. రూ.2వేల కోట్లు ఆదాచేస్తున్నామని చెప్పి. రూ.3,500 కోట్లు ఎక్కువ కోట్ చేసిన సంస్థకు పనులు కట్టబెట్టారని దుయ్యబట్టారు. ఆ సంస్థకు ప్రాజెక్టు నిర్మాణంలో ఎలాంటి అనుభవం లేదని, అనుభవంలేని సంస్థ నిర్వాకంతో పోలవరం ప్రాజెక్టులో టిడిపి ప్రభుత్వం నిర్మించిన డయాఫ్రమ్‌వాల్ 2029 ఆగస్టులో గోదావరిలో వచ్చిన వరదలకు కొట్టుకుపోయిందన్నారు.. సెంట్రల్ వాటర్ కమిషన్, పోలవరం ప్రాజెక్టు అథారిటీ గుర్తించేవరక జగన్‌రెడ్డిగానీ, బుల్లెట్లు దింపుతానని వీరంగం వేసి అప్పటి రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి ఎవరూ గుర్తించేలేదని అన్నారు.. కమీషన్ల కోసం కక్కుర్తితో పోలవరం ప్రాజెక్టును, దానిలోని జలవిద్యుత్ ప్రాజెక్టును పూర్తిగా నాశనంచేశారన్నారు. పీపీఏ, కేంద్రప్రభుత్వం చెప్పినా వినకుండా జగన్‌రెడ్డి మూర్ఖంగా ముందుకెళ్లి కొత్తగా పనులు అప్పగించిన సంస్థ 15 నెలల వరకు ప్రాజెక్టు ప్రాంతంలో ఎలాంటి పనులు మొదలుపెట్టలేదన్నారు..అసలు రాష్ట్రంలో ఇరిగేషన్ శాఖ మంత్రి అంబటి ఎక్కడున్నారని అన్నారు. పులిచింతల డ్యామ్ కొట్టుకుపోతే, ఏడాదిన్నర నుంచి దాన్ని బిగించలేని అసమర్థుడు అంబటి అని విమర్శించారు.. పులిచింతల డ్యామ్‌కు గేట్ పెట్టకపోవటానికి కారణం ఇసుక తవ్వకాల కోసమే అన్నారు. గుండ్లకమ్మప్రాజెక్టుకు కూడ అందుకే గేట్ పెట్టలేదని దుయ్యబట్టారు. అన్నమయ్య ప్రాజెక్టు డ్యామ్ కొట్టుకుపోతే సిఎం ఏం చేశారని, కడపజిల్లాలోని ప్రజలకే న్యాయం చేయలేని సిఎం రాష్ట్రానికి ఏం చేస్తారని అన్నారు. అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయినదు కేంద్ర మంత్రి షెకావత్ ఎపి ప్రభుత్వానికి చీవాట్లు పెట్టారని దేవినేని గుర్తుచేశారు. జగన్ నిర్వాకంతో ఇపుడు పోలవరంలో కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మించాలని కేంద్ర ఆలోచిస్తోందని అన్నారు. పోలవరం ద్రోహులుగా జగన్‌రెడ్డి, ఆయన పార్టీనేతలు చరిత్రలో నిలిచిపోతారన్నారు.

ఎపి అంటే 'అమరావతి', 'పోలవరం'..అని భావించి చంద్రబాబు ఈ రెండు నిర్మాణాలను శరవేగంగా జరిగేలా చూశారన్నారు.. రాజధాని అమరావతిని, పోలవరంను ఆయన రెండు కళ్లుగా భావించి వాటినిర్మాణాలు పూర్తయితే రాష్ట్రరూపురేఖలు మారిపోతాయని శ్రమించారని, కానీ జగన్ ప్రభుత్వం ఆ ఆశల్ని అడియాశలుగా మార్చి, రాష్ట్రాన్ని నాశనం చేసిందన్నారు. జగన్‌పాలనలో పోలవరం నిర్వాసితుల ఆర్తనాదాలు అరణ్య రోదనగానే మిగిలిపోయాయని అన్నారు.

# శరద్ పవార్ తొలగింపు

>> గుర్తించి ధృవీకరణ ఇవ్వాలని కోరారు. తమకు మెజార్టీ ఎమ్మెల్యేల మద్దతున్నదని, 29 మంది ఎమ్మెల్యేలు, ఐదుగురుఎమ్మెల్సీలు తమవైపే ఉన్నందున తమదే అసలు సిసలైన ఎన్సీపీ అని అజిత్ వెల్లడించారు. పార్టీని స్థాపించిన ఆద్యుడు శరద్‌పవార్‌ను పార్టీనుంచి తొలగించడం ఇపుడు మహారాజకీయాల్లో సంచలనం కలిగించింది. అయితే శరద్‌పవార్ మాత్రం ఇవేమీ తాను లెక్కచేయనని, పార్టీ ఎన్నికల గుర్తులు కూడా తమకే చెందుతాయన్నారు. తన మద్దతుదారులతో మాట్లాడుతూ ఎన్నికల గుర్తు పోతుందన్న ఆందోళన వద్దని భరోసా ఇచ్చారు. ఇపుడు ఎంతమంది ఎమ్మెల్యేలు తమతో ఉన్నారన్నదే చర్చనడుస్తోందని, అయితే తానేమీ ఈ విషయాలపైశ్రద్ధపెట్టలేదని, గతంలో మాకు 68 మంది ఎమ్మెల్యేలున్నారని, తాను కొంతకాలం బయటకు వెళ్లడంతో 62 మంది తమను వీడివెళ్లిపోయారని ఆసమయంలో నావద్ద కేవలం ఆరుగరు మాత్రమే ఉన్నారని శరద్‌పవార్ గుర్తుచేసారు. ఎన్నికల్లో 62 మంది ఫిరాయింపుదారుల్లో కేవలం నలుగురు మాత్రమే వెనక్కిరాగలిగారని, మేం ఎన్నికల్లో కొత్తముఖాలతో గెలిచామని శరద్‌పవార్‌పేర్కొన్నారు. ఎవరైనాసరే రెబెల్ వర్గం తమ గుర్తును లాగేసుకుంటుందని భావిస్తుంటే నేను ఒక్కటే చెపుతున్నానని, పార్టీ గుర్తు మాతోనే ఉంటుందని, ఎక్కడికీ పోదని అన్నారు. పార్టీ కార్యకర్తలు ఎలాంటి ఆందోళన చెందనవసరం లేదని, నేనుసైతం గతంలో అనేక గుర్తులపై వేరువేరు ఎన్నికల్లో పోటీచేసిన అంశాన్ని శరద్‌పవార్ గుర్తుచేసారు.

# 4 రాష్ట్రాల పర్యటన

>> ప్రారంభిస్తారు.6760 కోట్ల ఖర్చుతో ఈ ప్రాజెక్టునిర్మించారు. వారణాసి బిహెచ్‌యు క్యాంపస్‌లో పెట్రోకెమికల్స్ ఇంజనీరింగ్ టెక్నాలజీ వృత్తిశిక్షన కేంద్రాన్ని సందరిశస్తారు. కర్సా రా గ్రామంలో సింధౌరా పోలీస్‌స్టేషన్ క్వార్టర్లు, ఇతర వసతుల కేంద్రాన్ని ప్రారంభిస్తారు. ఇక 8వ తేదీ ప్రధానిమోడీ తెలంగాణలోని వరంగల్‌కు చేరుకుంటారు. అక్కడ జరిగే బహిరంగ కార్యక్రమాల్లో పాల్గొని వివిధప్రాజెక్టులకు శంకుస్థాపనచేస్తారు. తెలంగాణలో 6100 విలువైన ప్రాజెక్టులకు భూమిపూజచేస్తారు. హైవే ప్రాజెక్టులే 5550కోట్లవరకూ ఉన్నాయి. కరీంనగర్ వరంగల్‌సెక్షన్ ఆధునీకరణ, రెండునుంచి నాలుగులేన్ల రహదారిగా మార్పునిర్మాణపనులను ప్రార:బిస్తారు. ఖాజీపేట్‌లో రైల్వే ఉత్పత్తియూనిట్‌కు శంకుస్థాపనచేస్తారు. సాయంత్రం 4.15 గంటలకు ప్రధానిమోడీ రాజస్థాన్‌లోని బికనీర్‌కు చేరుకుని 24,300 కోట్లతో రూపొందించిన అభివృద్ధిప్రాజెక్టులను ప్రారంభిస్తారని ప్రధాని కార్యాలయం ప్రకటించింది.

# నాంపల్లి నియోజకవర్గం బోగస్ ఓట్లపై ఎన్నికల కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నేతలు

**హైదరాబాద్, జులై 5 ప్రభాతవార్త:** హైదరాబాద్ జిల్లా పరిధిలోకి వచ్చే నాంపల్లి నియోజకవర్గంలో బోగస్ ఓట్లపై రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్‌కు కాంగ్రెస్ నేతలు ఫిర్యాదు చేశారు. బుధవారం నాంపల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ ఫిరోజ్ ఖాన్, టిపిసిసి ఉపాధ్యక్షులు నిరంజన్,కాంగ్రెస్ ఫిషర్‌మెన్ కమిటీ చైర్మన్ మెట్టు సాయికుమార్ బృందం వికాస్‌రాజ్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. నాంపల్లి నియోజక వర్గంలో నమోదైన బోగస్ ఓట్లపై వెంటనే విచారణ చేసి తొలగించాలని డిమాండ్ చేశారు.



# చంద్రబాబు మూసేస్తాడు... జగన్ పునరుద్ధరిస్తారు

## ఎంపీ విజయసాయిరెడ్డి

విశాఖపట్నం, జూలై 5, ప్రభాతవార్త

తమ స్వార్థ ప్రయోజనాలు కోసం గత తెలుగుదేశం పాలకులు నిర్లక్ష్యం చేసి మూసివేసిన వాటిని తిరిగి ప్రాణం పోసీ సీఎం జగన్ పునరుద్ధిరిస్తున్నారని రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. సోషల్ మీడియా వేదికగా బుధవారం ఆయన పలు అంశాలు వెల్లడించారు. ప్రజలకు ఆరోగ్యపరంగా ఎంతగానో ప్రయోజనం చేకుర్చే 108అంబులెన్స్ లు చిత్తూరు డెయిరీని చంద్రబాబు మూసివేస్తే వాటిని జగన్మోహన్‌రెడ్డి తిరిగి పునరుద్ధరించారని అన్నారు. కొంతమంది రైతు వ్యతిరేకులు 2003లో టీడీపీ హయాంలో హెరిటేజ్ డెయిరీ ప్లాంట్ యాజమాన్యానికి లబ్ధిచేకూర్చేందుకు మూసివేసిన చిత్తూరు డెయిరీ పరిశ్రమను పునరుద్ధరించడం వల్ల ప్రయోజనం ఏయిటని అవగాహన లేమితో అడుగుతున్నారని అన్నారు. అక్కడ అమూల్ సంస్థ 380కోట్లు పెట్టుబడితో భారతదేశంలోనే అతిపెద్ద ఐస్క్రీం తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేస్తోందని తద్వారా 5వేల మందికి ప్రత్యక్ష ఉద్యోగాలు 2లక్షల మందికి పరోక్ష ఉపాధి 25లక్షల మిగతా 11లో

### 25వ వార్డులో జీవీఎంసీ స్కూల్‌లో

# అదనపు అంతస్తుకు శంకుస్థాపన



విశాఖపట్నం, జూలై 5, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం 25వ వార్డు మధురనగర్ హైస్కూల్ 36లక్షల రూపాయల వ్యయంతో అదనపు అంతస్తు (2వ అంతస్తు) భవనం నిర్మాణంకు సంబంధించి శంకుస్థాపన కార్యరకమం 25వ వార్డు కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ మెంబర్ సారిపిల్లి గోవింద్ ఆధ్వర్యంలో మిగతా 11లో

# సంక్షేమ పథకాల అమలే సర్కారు పనితీరుకి కొలమానం



11లో

## డిప్యూటీ సీఎంతో అవురువాడ గ్రామస్తులు



# మంత్రి అమర్నాథ్‌ని కలిసిన కియా మోటార్స్ ప్రతినిధులు





11లో

### రోడ్డు ప్రమాదాల నియంత్రణ

# బాధ్యత అందరిది

## నగర పోలీస్ కమిషనర్ త్రివిక్రమవర్మ



(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

విశాఖను ప్రమాద రహిత నగరంలో తీర్చిదిద్దడానికి పోలీస్ కమిషనర్ త్రివిక్రమవర్మ కంకణం కట్టుకున్నారు. నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్, రోడ్డుప్రమాదాలను దృష్టిలోఉంచుకుని వాటిని తగ్గించాలనే ఉద్దేశ్యంతో ట్రాఫిక్ నియంత్రణ పరికరాలను అందుబాటులోకి మిగతా 11లో

### ఉమ్మడి విశాఖ జిల్లాలో తరచూ జరుగుతున్న ఫార్మా ప్రమాదాలపై

# హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

## టీడీపీ ఉత్తరాంధ్ర ఇన్‌చార్జి బుద్ధా వెంకన్న



విశాఖపట్నం, జూలై 5, ప్రభాతవార్త

విశాఖ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం టీడీపీ ఉత్తరాంధ్ర ఇన్‌చార్జి బుద్ధా వెంకన్న మాట్లాడుతూ ఉమ్మడి విశాఖ జిల్లాలో తరచూ జరుగుతోన్న ఫార్మా ప్రమాదాలపై హైకోర్టు సిటింగ్ జడ్జితో విచారణ జరిపించాలి ఫార్మా కంపెనీలతో నెల మామూళ్ల ఒప్పందం పెట్టుకుని ప్రభుత్వంలోని పెద్దలు ప్రజల ప్రాణాలతో ఆడు కుంటు న్నారు. ఫార్మా కంపెనీలతో నెల మామూళ్ల ఒప్పందం పెట్టుకుని ప్రభుత్వంలోని పెద్దలు ప్రజల ప్రాణాలతో ఆడుకుంటు న్నారు. ప్రమాదానికి గురైన సాహితీ కంపెనీకి సీలు వేశారేగాని యజమానులను అరెస్టు చేయలేదు. భద్రతా ప్రమాణాలను పూర్తిగా పాంటించాల్సిన బాధ్యత కంపెనీలపై వుంది. మంత్రి అమర్నాథ్ ఎందుకు మాట్లాడటం లేదు. సాహితీ కంపెనీలతో మీకు వున్న ముడుపుల ఒప్పందం ఏంటి,అని ప్రశ్నించారు. మృతుల కుటుంబాలకుకోటి రూపాయలు ప్రకటించాలి ఫార్మా ప్రమాదంలో మిగతా 11లో

# పశ్చిమ నియోజకవర్గంలో కోట్ల రూపాయలతో మౌలిక సదుపాయాల కల్పన

## వికలాంగులకు వీల్ చైర్లు అందజేత





విశాఖపట్నం, జూలై 5, ప్రభాతవార్త

59వ వార్డు హిమాచల్ నగర్‌లో బుధవారం సాయంత్రం రూ.10లక్షలతో రహదారి నిర్మాణానికి ఏపిఎంఎస్ఎంఈడిసి ఛైర్మన్, పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే కోట్ల రూపాయలు వెచ్చించి రహదారులు కాలువలు, కల్వర్టులు నిర్మించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో నియోజకవర్గంలో మరిన్న అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. మతాలకు కులాలకు అతీతంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పరిపాలనసాగిస్తున్నారని అన్నారు. ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకువస్తే దాని పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం ఆడారి ఆనంద్‌కుమార్ తన సొంత నిధులతో ఇద్దరు మిగతా 11లో

# టిడ్కో ఇండ్లను పరిశీలించిన జివిఎంసీ కమిషనర్



విశాఖపట్నం, జూలై 5, ప్రభాతవార్త

విశాఖపట్నం, నగర పాలక సంస్థ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా బుధవారం 5వ జోన్ 45వ వార్డు పరిధిలోని తాటిచెట్ల పాలెం ఎ ఎస్ ఆర్ కాలనీలోని టిడ్కో ఇండ్లను కార్పొరేటర్ కంపా హనుక్ తో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో నిర్మించిన 280టిడ్కో ఇండ్ల నిర్మాణం పూర్తయిందని ఇండ్ల చుట్టూ సిసి రోడ్డు నిర్మాణం తాగునీటి పైప్ లైన్లు పనులు చేపట్టవలసి ఉందని 15రోజుల్లో పనులు పూర్తయ్యేలా చూడాలని టిడ్కో హౌసింగ్ కార్యనిర్వాహక ఇంజనీరును ఆదేశించారు లబ్ధిదారుల జాబితా ప్రకారం ఇల్లు అందంచేందుకు సిద్ధంగా ఉండాలని ప్రాజెక్టు డైరెక్టర్ (యుసిడి) పాపునాయుడును ఆదేశించారు. పరిసరాలలో గ్రీనరీ విద్యుత్ దీపాలు ఏర్పాట్లు భూగర్భ డ్రైనేజీ మొదలైనవి పరిశీలించి అధికారులకు కొన్ని సూచనలు చేశారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ ఆర్ జి వి కృష్ణ ఎ పి డి పద్మావతి, టిడ్కో హౌసింగ్ కార్యనిర్వాహక ఇంజనీర్ సహాయకి ఇంజనీరు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న లేఅవుట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



10లో

### 51వ వార్డు అభివృద్ధి పనులకు

# శంకుస్థాపన చేసిన కెకె రాజు



విశాఖపట్నం, జూలై 5, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం 51వ వార్డులో మాధవధార వుడా క్వార్టర్స్ వద్ద 20లక్షల రూపాయల వ్యయంతో డ్రైన్లు, రోడ్డులు నిర్మాణం 108629120 లక్షల మిగతా 11లో

### డిజైన్ థింకింగ్ అంశంపై

# 7,8తేదీల్లో జాతీయ సదస్సు

## ఏయూ అంబుద్కర్ చైర్, ట్రాన్స్ డిపిప్లీనరీ రీసెర్చ్ హబ్‌ల ఆధ్వర్యంలో హాజరు కానున్న కేంద్ర సామాజిక న్యాయ, సాధికారత శాఖ సహాయ మంత్రి నారాయణస్వామి




11లో

### గంజాయి రవాణాపై

# టాస్క్‌ఫోర్స్ ఉక్కుపాదం

## రైల్వే న్యూకాలనీ ప్రాంతంలో నిఘా -నిందితుల్లో ఒకరిపై జె.మాడుగుల పిఎస్‌లో నకిలీ మావోయిస్టు కేసు -16కేజిల గంజాయి, కారు స్వాధీనం

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

విశాఖ నగరంలో గంజాయి, మత్తుమందులు, డ్రగ్స్ నియంత్రణపై పోలీస్ కమిషనర్ సిఎం త్రివిక్రమ వర్మ దృష్టి సారించారు. గంజాయి, మత్తుమందుల రవాణా, విక్రయం, వినియోగంపై ఉక్కుపాదం మోపాలని మిగతా 11లో



### పాయకరావుపేట-3 సచివాలయంలో
## జగనన్న సురక్షకు హాజరైన ఎమ్మెల్యేగొల్ల



పాయకరావుపేట, జూలై 5 ప్రభాతవార్త

జగనన్న సురక్షాపథకంద్వారా ప్రభుత్వం నేరుగా ప్రజల వద్దకు వెళ్ళి సమస్యలు పరిష్కరిస్తుందని ఎమ్మెల్యే గొల్లబాబూరావు అన్నారు. పాయకరావుపేట సచివాలయం-3లో జగనన్న సురక్షకార్యక్రమంలో ఎమ్మెల్యేగొల్లబాబూరావు పాల్గొని ప్రసంగించారు. నిరుపేదలకు అండగా ఉన్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అని కొనియాడారు. రాజకీయచరిత్రలో ఇన్ని సంక్షేమకార్యక్రమాలు ప్రవేశపెట్టిన ప్రభుత్వం ఏదీలేదన్నారు. మేనిఫెస్టోలో పెట్టిన హామీలు వైఎస్‌జగన్ అమలుచేసి పేదలకు అండగా నిలబడ్డారని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే చేతులమీదుగా 476దృవపత్రాలు లబ్ధిదారులకు అందచేసారు. ఇందులో కులదృవపత్రాలు 244, ఆదాయదృవపత్రాలు 233, రైస్‌కార్డు1 ఎమ్ఎంసి 1 అందచేసారు. ఈకార్యక్రమంలో తహసిల్దార్ జయప్రకాష్, పంచాయితీ ఈవో చంద్రశేఖర్, విశాఖతూర్పుఉమ్మడిజిల్లాల వ్యవసాయసలహామండలి చైర్మన్ చిక్కాలరామారావు, వైసిపిఅనకాపల్లిజిల్లా ప్రచారవింగ్ అధ్యక్షులు దగ్గుపల్లిసాయిబాబా, మార్కెట్‌యార్డువైస్‌చైర్మన్ గూటూరుశ్రీనివాస్, వైసిపినాయకులు ధనిశెట్టిబాబూరావు, గారాప్రసాద్, రాజేష్‌ఖన్నా, ధనిశెట్టిబుజ్జి, జగతాశ్రీను, కేశనకుర్తిసత్తిబాబు, దోమాడసుందర్రావు దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 2024 ఎన్నికల్లో బిజెపి మద్దుతిచ్చేపార్టీ రాష్ట్రంలో అధికారంలోనికి రావడం ఖాయం
### బిజెపినాయకులు తోటనగేష్



పాయకరావుపేట, జూలై 5 ప్రభాతవార్త

2024ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో బిజెపి మద్దతు ఇచ్చే పార్టీనే అధికారంలోనికి వస్తుందని బిజెపి మాజీరాష్ట్రకార్యవర్గసభ్యులు తోటనగేష్ జోస్యం చెప్పారు. 2014అప్పటి ఎన్నికల్లో బిజెపి మద్దతుతో టిడిపి అధికారంలోనికి వచ్చిందని 2019లో బిజెపి పరోక్షంగా వైసిపికి మద్దతు తెలపడంవల్లే వైసిపి అధికారంలోనికి వచ్చిందని ఇప్పుడు 2024లో కూడా బిజెపి మద్దతు ఇచ్చే పార్టీ అధికారంలోనికి వస్తుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌పై బిజెపి దృష్టిపెట్టిందనడానికి రాష్ట్రబిజెపి అధ్యక్షురాలుగా పురందేశ్వరిని నియమించడమే నిదర్శనం అన్నారు. పురందేశ్వరి పోల్‌మేనేజ్మెంట్ తెలిసిన మంచిరాజకీయఅనుభవశాలిని అని ఆమె న్యాయకత్వంలో బిజెపి రాష్ట్రంలో ఉన్నత స్థానానికి ఎదుగుతుందని అన్నారు. భారతదేశచరిత్రలో ఒక రాష్ట్రానికి అధ్యక్షురాలుగా మహిళను నియమించిన ఘనత భారతీయజనతాపార్టీకే దక్కిందన్నారు. పురందేశ్వరికి ఈపదవి ఇచ్చిన ప్రధానమంత్రి మోడీ, బిజెపినాయకులు అమిత్‌షా, నడ్డాలకు ప్రత్యేక అభినందనలు తెలియచేసారు. పురందేశ్వరి తాను కాంగ్రెస్‌పార్టీలో ఉండగా ఆమెతో తనకు మంచి అవినాబావ సంభందం ఉందని విశాఖపట్నంలో ఆమె ఎంపిగా పోటీచేసినప్పుడు ఆమె గెలుపుకు అప్పట్లో జిల్లాగ్రంధాలయసంస్థ చైర్మన్‌గా తనవంతు కృషిచేసానన్నారు. అదేవిధంగా పలు ఎన్నికల్లో ఆమెతోపాటు ప్రచారంలో పాల్గొన్నట్లు చెప్పారు. ఇప్పటికే తెలుగుదేశంపార్టీ బిజెపితో పొత్తుపెట్టుకునేందుకు తహతహలాడుతుందని అన్నారు. ఇప్పటికే కాపుసామాజికవర్గంనకు చెందిన పవన్‌కళ్యాణ్ బిజెపితో పొత్తులో ఉన్నారని రెడ్డిసామాజికవర్గానికి చెందిన కిరణ్‌కుమార్‌రెడ్డి బిజెపిలో చేరారని ఖమ్మసామాజికవర్గానికి చెందిన పురందేశ్వరి రాష్ట్రఅధ్యక్షురాలుగా నియమించడంతో రాష్ట్రంలో బిజెపి హవా 2024ఎన్నికల్లో కొనసాగడం ఖాయం అన్నారు. కిరణ్‌కుమార్‌రెడ్డిని జాతీయకార్యవర్గసభ్యుడిగా నియమించడం పట్ల నగేష్ హర్షం వ్యక్తంచేసారు. ఈకార్యక్రమంలో బిజెపినాయకులు పాకలపాటిరవిరాజు, శ్రీరంగంరమేష్ సున్నంశ్రీనివాసరావు, మంచాలగాంధీ, ఇంజరపుసూరిబాబు, పెంకేశ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షలో అందరికీ సంక్షేమం



గొలుగొండ జూలై 3, ప్రభాతవార్త

జగనన్న సురక్షలో అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమం-సేవ అధించేందుకే ఈ పధకం తీసుకోచ్చిందని నర్సీపట్నం మార్కెట్‌కమిటీ చైర్మెన్ చిటికెల బాస్కరనాయుడు,జెడ్పిటీసి సుర్ల వెంకటగిరిబాబు అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష పథకంలో బాగంగా ఎఎల్ పురం-1,పాకలపాడు సచివాలయాల్లో సర్పంచ్‌లు లోచల సుజాత,రాజాన పద్మ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ప్రజలు అవవమైయ్యే 11రకాల కుటుంబ అనుబంధ సేవలను ఇంటివద్దే గుర్తించి మరలా ఇంటికే చేర్చే కార్యక్రమంగా వివరించారు. ప్రభుత్వం ప్రజా శ్రేయస్సుకోసమే జగనన్న సురక్ష ప్రవేశపెట్టిదన్నారు. ప్రజల వద్దకే నేరుగా ప్రభుత్వం అధికారులను పంపి వారి అవసరాలను గుర్తించి ఉచితంగా సేవలలు అందిస్తుదన్నారు. అవినీతి లేకుండా ప్రజా సంక్షేమాన్ని అమలు చేస్తుదన్నారు. ప్రతీపక్షాలు అన్ని కుయుక్తులు అదికారం దక్కించుకోవడం కోసమే అన్నారు. ఇంతటి ప్రజా క్షేమంతో ముందకు సాగుతున్న ప్రభుత్వాన్ని ప్రజలు అదరించాలని కోరారు. అలాగే తప్పుడు మాటలు,తప్పుడు ప్రకటనలు నమ్మవద్దని ప్రజలకు సూచించారు. అర్భుత ఒక్కటే కోలమానంగా పథకాలు అంధిస్తున్నారని అన్నారు. సురక్షలో గుర్తించిన కుటుంబానికి అవసరమైన పత్రాలు అందించారు. ఈ కార్య క్రమంలో ఎంపిపి గజ్జలపు మణికుమారి,మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, వైస్‌ఎంపిపి సుర్ల అదినారాయణ, పిఏసిఎస్ అధ్యక్షులు కిలపర్తి పెద్దిరాజు, మండల యూత్ అధ్యక్షుడు మాకిరెడ్డి రామకృష్ణనాయుడు, సచివాలయాల కన్వీనర్ కోరుప్రోలు ఫణిశంకరాం, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు నల్లబిల్లి శ్రీనివాసరావు, ఎఎంసి చైర్మెన్ కోల్లు సత్యనారాయణ, పార్టీ ప్రధాన కార్యదర్శి పత్తి రమణ,ఎంపిడిఓ ఎస్ డేవిడ్‌రాజు, తాహశీల్దార్ జి ఆనందరావు, ఇఓపిఆర్‌డి రఘురాం, ఆర్ఐ నాగరాజు, కార్యదర్శులు శ్రీనివాసరావు, రాజేష్, కిరణ్‌చంద్, సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు ప్రజలు పాల్గొన్నారు.

## నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

గొలుగొండ జూలై 5, ప్రభాతవార్త

మండల పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం ఏర్పాటు చేసినట్లు ఎంపిడిఒ ఎస్ డేవిడ్‌రాజు తెలిపారు. మధ్యాహ్నం 2గంటలకు సమావేశంలో సర్వసభ్య సమావేశం ఎంపిపి గజ్జలపు మణికుమారి అధ్యతన ఏర్పాటు చేసామన్నారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొనే సమావేశానికి మండల స్థాయి అధికారులు పూర్తిస్థాయి సమాచారంతో హాజరుకావాలన్నారు. అన్ని శాఖ అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది, కార్యర్శులు, వీఆర్‌ఓలు, సహాయ అధికారులు సమావేశంలో పాల్గొని ప్రజా సమస్యలపై చర్చలో తగిన సమాచారం ఇవ్వాలి అన్నారు.

## కశింకోటలో మొక్కలు నాటిన గృహ నిర్మాణ సిబ్బంది

కశింకోట, జూలై 5, ప్రభాతవార్త



అనకాపల్లిలో గల గృహ నిర్మాణ సంస్థ 44వ వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా మండల కేంద్రమైన కశింకోటలోని దాడి వారి వీధి జగనన్న కాలనీలో బుధవారం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి గృహనిర్మాణ సంస్థ జిల్లా అధికారాణి కొయ్య రమామణి ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటికార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ వ్యవస్థాపక దినోత్సవ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఆదేశాల మేరకు పలు జిల్లాలో 44వ వార్షికోత్సవం వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. పేదలకు సొంతింటి కల నిజం చేయనేగా గృహ నిర్మాణ సంస్థద్వారా ప్రభుత్వం అనేక సేవలందిస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు, సహాయ మేనేజరు చింతాడ కిరణ్‌బాబు, డిఈఈ వి.ప్రసాద్, సహాయ మేనేజరు కె.గౌతమ్, జేసిని నాయకులు విఏస్, జిల్లా వర్క్‌ఇన్‌స్పెక్టరు యూనియన్ జి.నూకరాజు, వెలగా శ్రీనివాసరావు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## తాళ్లపాలెంలో జగనన్న సురక్ష పథకం కార్యక్రమం



కశింకోట,జూలై 5, ప్రభాతవార్త

మండలంలోని తాళ్లపాలెం గ్రామ పంచాయతీలో జగనన్న సురక్ష పథకం కార్యక్రమంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ కలగా లక్ష్మిగున్నయ్యనాయుడు పాల్గొని ఈ పథకం ద్వారా అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందుతాయని తెలిపారు.అనంతరం సచివాలయం ద్వారా ధృవ పత్రాలు ఎంపిపి కలగా లక్ష్మీగున్నయ్యనాయుడు చేతుల మీద అందజేసారు.ఈ కార్యక్రమంలో అధికారి సతీష్,లగిశెట్టి గణేష్,వైస్ ఎంపీపీ నమ్మి మీనా,అధికారులు ఎస్‌ఆర్‌ఈజీఎస్ పిడి రోజామణి,పంచాయితీ కార్యదర్శి,వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కొండలింగంపర్తిలో రూ.8.20 లక్షలు నిధులతో సిసి రోడ్డు పనులు ప్రారంభం

రాజవొమ్మంగి, జూలై 5, ప్రభాతవార్త



రాజవొమ్మంగి మండలం బికెలింత పంచాయతీ కొండలింగంపర్తి గ్రామంలో గడప గడపకూ మనప్రభుత్వంలో రూ.8.20 లక్షలు నిధులతో మంజూరైన సిసి రోడ్డు నిర్మాణ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమం సర్పంచ్ కొండ్ల సూరిబాబు అధ్యక్షతన జరిగింది. ఆర్‌అండ్‌బి రోడ్డు నుండి గ్రామంలోకి వెళ్ళే విధంగా 200 మీటర్లు దూరంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు వలన చాలా ఉపయోగకరమని గ్రామస్తులు అన్నారు. వర్షాకాలం వస్తే రహదారి వెంబడి వెళ్ళలేని పరిస్థితి ఉంటుందని దూరిపల్లి రత్నారావు, వార్డుమెంబరు దబ్బా సునీత తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కొండ్ల సూరిబాబు, మండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, వార్డుమెంబరు దబ్బా సునీత, వైసిపి నాయకులు దూరిపల్లి రత్నారావు, దబ్బా రామిమోహన్, కొచ్చా వీర్రాజు, డి.దొరబాబు,యస్.సోమరాజు, జి.అనిల్‌కుమార్, యస్.వంటిబాబు, పంచాయతీ కార్యదర్శి కోటేశ్వరరావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ అప్పలరాజు, వలంటీర్లు పాల్గొన్నారు.

## జగన్నన సురక్షలో 11 రకాలు ఉచిత సేవలు : యంపిపి గోము వెంకటలక్ష్మి

రాజవొమ్మంగి, జూలై 5, ప్రభాతవార్త



జగన్నన సురక్ష కార్యక్రమంలో ఏవిధమైన రుసుం లేకుండా 11 రకాలను ప్రభుత్వ సేవలను ప్రజలకు వెంటనే అందించడం జరుగుతుందని యంపిపి గోము వెంకటలక్ష్మి అన్నారు. బుధవారం లబ్బర్తి, తంటికొండ సచివాలయాల వద్ద జగన్నన సురక్ష కార్యక్రమాలు జరిగాయి. లబ్బర్తిలో సర్పంచ్ మిరియాల సత్యవతి అద్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా లాగరాయి సర్పంచ్ మిరియాల గనిలక్ష్మి మాట్లాడుతూ పథకాలు పొందని వారుంటే ఈకార్యక్రమంలో అర్జీలు ఇస్తే వాటిని పరిశీలించి వెంటనే నమోదు జరుగుతుందన్నారు. 417 అర్జీలు రాగా, వాటిలో 135 అర్జీలకు ధ్రువపత్రాలను ప్రజాప్రతినిధులు పంపిణీ చేసారు. ఈకార్యక్రమంలో యంపిపి గోము వెంకటలక్ష్మి, సర్పంచులు మిరియాల సత్యవతి, మిరియాల గణిలక్ష్మి, జగన్నన సురక్ష ప్రత్యేకాధికారిణి, సిడిపిఓ ఎల్ దేవమణి, యంపిడిఓ ఎల్.యాదగిరేశ్వరరావు, డిప్యూటీ తహాశీల్ధారు అల్లి సత్యనారాయణ, వెలుగు ఏపియం ఆదినారాయణ, సెక్రటరీ వంశీ, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బొడ్డు వెంకటరమణ, ఆదివాసీ నాయకులు వంతు బాలకృష్ణ, తాము సూరిబాబు, విఆర్వో నాగేశ్వరరావు, అంజిబాబు, సత్యానందం,వీరంరెడ్డి బాబ్జీ, సచివాలయ ఉద్యోగులు, గృహసారధులు, వలంటీర్లు పాల్గొన్నారు.

### ప్రజలు వద్ధకే సేవలు : జెడ్‌పిటిసి జ్యోతి

ప్రజలు వద్ధకే వచ్చి వారికి అందని ప్రభుత్వ సహాయంపై నిర్వహిస్తున్న ప్రభుత్వం నిర్వహిస్తున్న బృహత్తర కార్యక్రమమే జగన్నన సురక్ష అని రాజవొమ్మంగి జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి అన్నారు. బుధవారం తంటికొండ పంచాయతీ వట్టిగడ్డ గ్రామంలో సర్పంచ్ ఆగూరి శుభలక్ష్మి అద్యక్షతన జగన్నన సురక్ష కార్యక్రమం జరిగింది. 135 అర్జీలు రాగా వాటిలో 86 ధ్రువపత్రాలను ప్రజాప్రతినిధులు, అధికారులు లబ్ధిదారులకు పంపిణీ చేసారు. ఈకార్యక్రమంలో జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, సర్పంచ్ ఆగూరి శుభలక్ష్మి, వైస్ యంపిపి జుర్రా రాజేశ్వరి, యంపిటిసి ఆవుగడ్డ నిర్మలాదేవి, ఉపసర్పంచ్ పల్లి వెంకటరమణ, తహాశీల్ధారు వై.వి. సుబ్రమణ్యాచారి, ఏపిఓ సురేష్‌కుమార్, ఇన్‌చార్జి ఇఓపిఆర్డీ శ్రీనివాస సుబ్రమణ్యం, కార్యదర్శి షేక్ నాగూర్‌వల్లీ, వైసిపి నాయకులు అంకం రవికుమార్, జుర్రా జాన్‌బాబు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, గృహసారధులు పాల్గొన్నారు.

## వైసిపిప్రభుత్వం ముందుకు ధరఖాస్తు చేయగానే దృవపత్రం సురక్ష ఉద్దేశ్యం
### పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మి



కొయ్యూరు, జూలై5, ప్రభాతవార్త

దేశంలోనూ, రాష్ట్రంలోనూ గతమెన్నడూలేనివిధంగా, వివిధ సంక్షేమ,అభివృద్ధి పధకాలతో సిఎం జగన్ నేతృత్వంలోని వైసిపిప్రభుత్వం ముందుకుసాగుతోందని, ఇటువంటి ప్రభుత్వాన్ని మరలా గెలిపించుకోవాల్సిన అవసరం ప్రతీఒక్కరిపైనా ఉందని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మి అన్నారు. బుధవారం మండలంలోని రేవళ్లర, కొయ్యూరు గ్రామసచివాలయాల్లో జగనన్నసురక్ష కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సంధర్భంగా రేవళ్లలో 582ప్రజలు హాజరై వీరిలో 357మంది వివిధ దృవపత్రాలకై ధరఖాస్తులుచేసుకోగా వారిలో 145మందికి దృవపత్రాలు పంపిణీచేసారు. అలాగే కొయ్యూరులో కూడా లబ్ధిదారులకు దృవపత్రాలు పంపిణీచేసారు. ఈ సంధర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ-అర్హులైన ప్రతీఒక్కరినీ ప్రభుత్వపధకాల లబ్ధిదారులుగా మార్చడమే జగనన్నసురక్ష లక్ష్యమన్నారు. రాష్ట్రంలో సంక్షేమపధకాల లబ్ధిదారుల సంఖ్య పెరిగేకొద్దీ, సంక్షేమపధకాలను రెట్టింపుగా అమలుచేస్తున్నారన్నారు. టిడిపిప్రభుత్వహయాంలో రాష్ట్రంలో 32లక్షలమంది మాత్రమే పెన్షన్‌లబ్ధిదారులు ఉండేవారని, కాని నేడు వైసిపిప్రభుత్వహయాంలో 64లక్షలమంది లబ్ధిదారులు ఉన్నారన్నారు. టిడిపిప్రభుత్వం కేవలం రూ.వెయ్యి చొప్పున మాత్రమే పింఛన్ అందించి, చివరి నాలుగైదునెలలుమాత్రమే రూ.2వేలుచేసిందని, కాని సిఎం జగన్ తొలుత రూ.2250నుండి ఇప్పటికీ రూ.2750చొప్పున పెన్షన్ అందిస్తున్నారని, వచ్చే సంక్రాంతినాటికి రూ.3వేలుకు పెంచనున్నారన్నారు. టిడిపిప్రభుత్వ హయాంలో జన్మభూమి పేరుతో కేవలం ధరఖాస్తులు స్వీకరించేవారని, కాని నేడు ఇంటివద్దకే పధకాలు అందించడమే లక్ష్యంగా వైసిపిప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. దేశంలో ఇంతపెద్ద మొత్తంలో సంక్షేమపధకాలను అమలుచేస్తున్న, ఇంటికే అందిస్తున్న ప్రభుత్వం మరొకటిలేదన్నారు. సురక్షలో జిల్లాలో మండలంలోనే అధికంగా దృవపత్రాలు మంజూరుచేయడం జరిగిందన్నారు. ఎంపిపి బడుగురమేష్‌బాబు మాట్లాడుతూ-దృవపత్రాల జారీలో ఎటువంటి అవకతవకలకు తావులేదన్నారు. కొందరు పనిగట్టుకుని సురక్షపై విమర్శలు చేస్తున్నారన్నారు. ఈ పధకంవల్ల ప్రజాధనం వృధాఅవుతుందని టిడిపి ఆరోపించడం సిగ్గుచేటన్నారు. గతంలో ఏ ప్రభుత్వం ఇటువంటి వినూత్నకార్యక్రమాలు అమలుచేయలేదన్నారు. రాష్ట్రంలో జగన్ మరలా సిఎం కావడం ఎంతఅవసరమో, నియోజకవర్గంలో మరలా భాగ్యలక్ష్మి ఎమ్మెల్యే కావడం అంతేఅవసరమన్నారు. ప్రతీఒక్కరూ భాగ్యమ్మను ఆశీర్వదించాలన్నారు. జెడ్పీటిసి వారానూకరాజు మాట్లాడుతూ-కేంద్రంలోని బిజెపిప్రభుత్వం గ్యాస్ వంటి నిత్యావసరధరలు పెంచుతుంటే కొంతమంది జగన్‌ను తిట్టుకుంటున్నారన్నారు. ప్రతీఒక్కరూ రాజకీయ అవగాహన కలిగియుండాలన్నారు. ఇంకా కార్యక్రమంలో చింతపల్లి ఎఎంసిచైర్మన్ రాజులమ్మ, బిసిడైరెక్టర్ గాడినాగమణి, వైసిపిమండలాధ్యక్షుడు జల్లిబాబులు, ఎంపిడిఒ లాలంసీతయ్య, తహశీల్దార్ తిరుమలరావు, మండలకన్వీనర్ బండిసుధాకర్, వైసిపినేత గాడిసత్యనారాయణ, సర్పంచ్‌లఫోరం అధ్యక్షుడు ముసిలినాయుడు తదితరులు ప్రసంగించారు. వేర్వేరుగా సాగిన కార్యక్రమంలో వైస్‌ఎంపిపి అప్పనవెంకటరమణ, ఇఒపిఆర్డీ ఆర్‌పినాయుడు, సర్పంచ్‌లు జలుమూరి వెంకటలక్ష్మి, మాకాడబాలరాజు, నత్తూరుసోమన్నదొర, ధోనిబాబ్జీ, రీమెలగంగాధర్, బల్లాప్రసాద్, ఎఎంసిడైరెక్టర్ అచ్యుత్ తదితర మండలస్థాయి అధికారులు, వైసిపినేతలు, గ్రామసచివాలయసిబ్బంది, గ్రామవాలంటీర్లు పాల్గొన్నారు.

## రేవళ్లలో డ్రైనేజీ నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

కొయ్యూరు, జూలై5, ప్రభాతవార్త



14వ ఆర్థికసంఘనిధులతో నిర్మించనున్న డ్రైనేజీ, కల్వర్టు నిర్మాణానికిగాను బుధవారం మండలంలోని రేవళ్లగ్రామంలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మి, ఎంపిపి బడుగురమేష్‌బాబు, జెడ్పీటిసి వారానూకరాజు, వైస్‌ఎంపిపి అప్పనవెంకటరమణ, చింతపల్లి ఎఎంసిచైర్మన్ జైతిరాజులమ్మ, రాష్ట్ర బిసిడైరెక్టర్ గాడినాగమణి, మండలకన్వీనర్ బండిసుధాకర్, ఎంపిడిఒ లాలంసీతయ్య, తహశీల్దార్ తిరుమలరావు భూమిపూజచేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసిపినేతలు గాడిసత్యనారాయణ, ధోనిబాబ్జీ, బల్లాప్రసాద్, ఎస్టీసెల్ మండలాధ్యక్షుడు రీమెలగంగాధర్, స్థానిక వైస్‌సర్పంచ్ నాగేంద్ర, కుశల, వనంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 7వ తేదీన ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్‌విద్యార్థులకు 6వ తరగతి ప్రవేశం



పాడేరు,జూలై 5,ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయసంస్థ ఆధ్వర్యంలో నడపబడుతున్న (11) ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ పాఠశాలలో2023-24 సంవత్సరంలో 6వ తరగతి ప్రవేశం కొరకు ప్రత్యేక పరీక్షలో 55 మార్కులు లేదా అంతకంటే ఎక్కువ మార్కులు వచ్చిన విద్యార్థినీ విద్యార్థులు కౌన్సెలింగ్‌కు తల్లిదండ్రులతో తమ యొక్క ఒరిజనల్ సర్టిఫికేట్లతో పాడేరు బాలికల ఎపిటిడబ్ల్యు స్కూల్ ఈనెల 7వ తేదీ ఉదయం 10 గంటలకు హాజరుకావాలని పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిఓ సూచించారు.


## నూతన సీజీఎంగా బాధ్యతలు చేపట్టిన ప్రవీణ్‌కుమార్‌కు సత్కారం



గాజువాక, జులై5, ప్రభాతవార్త.

ఇడీ వర్క్స్ బిల్డింగ్‌లో ప్రవీణ్‌కుమార్, సీజీఎం(సర్వీస్ స్) వర్క్స్ నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా స్టీల్‌ప్లాంట్ హెచ్‌ఎంఎస్ యూనియన్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలుపారు. పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా స్టీల్‌ప్లాంట్ పూర్తి ఉత్పత్తి, కార్మికులు కొత్త వేతనాలు, భద్రత, వివిద అంశములు గూర్చి చర్చించడం జరిగింది. కార్యక్రమంలో అధ్యక్షులు దొమ్మేటి అప్పారావు, జనరల్ సెక్రటరీ జి.గణపతిరెడ్డి, ద్వారపూడి ఈశ్వరరావు, గొందేశి అప్పలరాజురెడ్డి, జి.సత్యారావు, డి.కనకరాజు, ఎస్.ప్రసాద్, కనకరావు, సత్యారావు తదితరులు పాల్గొన్నారు.

## సురక్ష పథకం సర్టిఫికెట్‌లు జగనన్న బోమ్మకోసమే
### ఎన్నికల్లో జగన్ ఇచ్చిన హామీలు అమలు చేయాలి: మండల తెలుగుదేశం పార్టీ డిమాండ్



చింతూరు జూలై 5 ప్రభాతవార్త

జగనన్న సురక్ష పథకం పేరుతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొని వచ్చిన పథకం కేవలం జగనన్న బొమ్మకోసమేనని చింతూరు మండల తెలుగుదేశం నాయకులు విమర్శించారు. ఈ పథకంలో సర్టిఫికెట్ల మీద జగనన్న ఫోటో ఉండటం తప్పని, ఇప్పుడు తీసుకున్న సర్టిఫికెట్లు తరువాత ప్రభుత్వంలో ఉపయోగపడవని, కుల దృవీకరణ పత్రం ఒకసారి తీసుకుంటె సరిపోతుందని, ఆదాయ దృవీకరణ పత్రం వివిధ పత్రాల్లో జగన్ ఫోటో పెట్టి ప్రజలను తప్పు ద్రోవ పట్టిస్తున్నారని మండల అధ్యక్షులు చిన్నారెడ్డి విమర్శించారు. దీని వల్ల పేదలకు ఆర్థిక భారం తప్ప ఉపయోగం లేదని ఇతంతా ప్రచారం కోసమేనని ఆయన అన్నారు. దీనిని తెలుగుదేశం పార్టీ ఖండిస్తుందని తెలిపారు. అంతేగాక 41.5 పోలవరం కాంటూరు పాయింట్‌లో చిడుమూరు, చట్టి, కుమ్మూరు, వీరాపురం, కుయుగూరు,కల్లేరు, ముకునూరు, నర్సింగపేట, తిమ్మిరిగూడెం, నిమ్మలగూడెం, లక్ష్మిపురం గ్రామాలను పోలవరం ముంపు జాబితాలో చేర్చాలని, అలాగే ఎటువంటి కాంటూరు లెక్కలు లేకుండా ముంపులో ఉన్న అన్ని గ్రామాలకు ఆర్ అండ్ ఆర్ ఇవ్వాలని, పాత భూసేకరణ చట్ట ప్రకారం రూ॥1.15లక్షల పదిహేను వేలు ఇచ్చిన భూములకు జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో అదనంగా ఇస్తాను అన్న రూ॥5లక్షలు ఇవ్వాలని, ఆర్ అండ్ ఆర్ పరిహారం రూ॥10లక్షల ఇస్తానని జివో నెంబరు 224 అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆయనతో పాటు మండల నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఐటీఐలో 7న జాబ్‌మేళా

గాజువాక, జులై5, ప్రభాతవార్త



ఈనెల 7వ తేదీన ప్రభుత్వ ఐటీఐ వికాస్‌నగర్‌లో జాబ్‌మేళా జరుగుతుందని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగ నిర్మూలనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆశయమన్నారు. ఈ అవకాసాన్ని నిరుద్యోగులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పదవ తరగతి నుండి పీజీ వరకు ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు జరుగుతాయని చెప్పారు. కార్యక్రమంలో గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి, దొడ్డి రమణ, రీజనల్ స్కిల్ డవలప్‌మెంట్ అధికారి రోహిణి, డీఎస్ సాయికృష్ణ, చైతన్య, రమేష్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## సిమెంట్ తయారీ దాని ఉత్పత్తి పాడేరు పట్టణ తాపీ మేస్త్రీలకు అవగాహన



పాడేరు,జూలై 5,ప్రభాతవార్త

సాగర్ సిమెంట్ తయారీ పై దాని ఉత్పత్తిపై అల్లూరి జిల్లా పాడేరు కేంద్రంలో తాపీ మేస్త్రీలకు కంపెనీ ప్రతినిధులు బుధవారం సమావేశం అయ్యారు. జిల్లా కేంద్రం పాడేరు గిరిజన ఉద్యోగుల సంఘ భవనంలో పట్టణంలో ఉన్న తాపీ మేస్త్రీలో సమావేశం సాగర్ కంపెనీ ప్రతినిధులు నిర్వహించారు. ఈ సమావేశంలో సాగర్ సిమెంట్ ప్రతినిధి పరశురామరాజు, మేనేజర్ దుర్గాప్రసాద్, టెక్నీషియన్ జగదీష్ తాపీమేస్త్రీలను ఉద్దేశించి మాట్లాడారు. సాగర్ సిమెంట్ ఉత్పత్తి దానిలో ఉన్న నాణ్యత ప్రమాణాలను వివరిస్తూ సాగర్ సిమెంట్ తో హైవే రహదారులు, పెద్ద పెద్ద ఆస్పత్రులు నిర్మాణాలు ఏ విధంగా చేపడుతున్నారో వాటిని వివరించారు.సాగర్ సిమెంట్ నాణ్యతా ప్రమాణాలను పలువురు ప్రశంసలు పొందారని దీనిపై తాపీమేస్త్రీల్లో అవగాహన కల్పించడానికే ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 6 సాగర్ సిమెంట్ ప్లాంట్లు ఉన్నాయని రోజుకు 6లక్షల సిమెంట్ బస్తాలు ఉత్పత్తి జరుగుతున్నామంటే ఈ సిమెంట్‌కు భవన నిర్మాణాల్లో ఎంత ఖ్యాతి చెందిందో తాపీ మేస్త్రీలు అవగాహన పొందాలన్నారు. ఆరు సాగర్ సిమెంట్ ప్లాంటుల్లో ఒపిసి, పిపిసి, పిఎస్‌సి సిమెంట్లు తయారు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాడేరులో ఉన్న సిమెంట్ డీలర్లు, 200 మందికి పైగా తాపీ మేస్త్రీలు, కార్మికులు, సాగర్ సిమెంట్ కంపెనీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో పీడీఎస్‌వో ర్యాలీ

చోడవరం, జూలై 5, ప్రభాతవార్త




పీడీఎస్‌వో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆందోళనలో భాగంగా వడ్డాదిలో ఉన్నత పాఠశాల విద్యార్థులతో స్కూలు దగ్గర నుంచి వడ్డాది జంక్షన్ వరకు ర్యాలీ చేసి అనంతరం జంక్షన్‌లో మానవహారం చేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌వో జిల్లా నాయకుడు సియాద్రి రుద్రి మాట్లాడుతూ కరోనా కాలంలో కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యావిధానం 2020 తీసుకురాగా మన రాష్ట్ర ప్రభుత్వం దానిని అమలు చేసి విద్యారంగాన్ని ఆటు కేంద్రం, ఇటు రాష్ట్రం కలిపి నాశనం చేస్తున్నాయి. అలాగే 3,4,5 తరగతులను విలీనం పేరుతో వున్న ఉన్నత పాఠశాలలో కలిపి మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా 25వేల ప్రాథమిక పాఠశాలల మూసివేతకు రాష్ట్ర ప్రభుత్వం పూనుకుందన్నారు. గత ఏడాది వేలాది ప్రాథమిక పాఠశాలలను మూసివేయడం జరిగింది. అలాగే పాఠశాల విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం, సీబీఎస్‌ఈ సిలబస్ బైజూస్ ట్యాబ్‌లు సెమిస్టర్ పద్ధతి టీసీఈఎఫ్‌ఎల్ పరీక్ష ఇలా అనే అస్తవ్యస్థ విధానాలు ప్రవేశపెడుతూ విద్యార్థులను ఉపాధ్యాయులను గందరగోళ పరుస్తున్నారన్నారు. మరోపక్క హాస్టల్ విద్యార్థులకు ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలను పెంచడం లేదు. హాస్టల్ విద్యార్థులకు సొంత భవనాలు ఎక్కడ నిర్మించడం లేదు. జిల్లాలోన్ని గ్రామీణ పట్టణ ప్రాంతాలకు బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల విద్యార్థులు పాఠశాలలకు రావడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత ఏడాది డీజిల్ సెస్ పేరుతో బస్సు పాస్ ధరలను కూడా పెంచేశారు. మన అనకాపల్లి విశాఖ ఉమ్మడి జిల్లాల్లో 419 మంది ఉపాధ్యాఉలను బదిలీల పేరుతో తీసేసి ఏజెన్సీ ప్రాంతాల్లోకి పంపించారు. రాష్ట్రంలో ఖాళీగా వున్న 40వేల డీఎస్సి పోస్టులను భర్తీ చేయడం లేదు. విద్యారంగం ఇంత అస్తవ్యస్తంగా ఇంత వినాశనానికి గురికావడానికి ప్రభుత్వాల విధానాలే కారణం. విద్య నానాటికీ పేద విదా ర్థులకు దూరం కనబడుతుందని కావున విద్యార్థులు తమ డిమాండ్ల సాధనకు పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పీడీఎస్‌వో నాయకులు మౌనిక, సన్యాసయ్య, తోపాటు 200మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## సీపీఐ వార్డు మెంబస్ ఆధ్వర్యంలో శ్రమదానం


చోడవరం, జూలై 5, ప్రభాతవార్త



చోడవరం మేజర్‌పంచాయతీ పదవ వార్డు నెంబరు నేమాల ధనలక్ష్మీ ఆధ్వర్యంలో బుధవారం పెద్ద ఎత్తున శ్రమదానం చేశారు. చోడవరం చీడికాడ ప్రధాన రహదారిలో పూర్ణా థియేటర్ పక్కన గల విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ మొక్కలు విపరీతంగా పెరిగిపోవడంతో స్థానిక మహిళలు కుళ్ళాయి నీళ్ల పట్టే సమయంలో పలు ఇబ్బందులు పడుతున్నారు. విద్యుత్ ప్రమదాలు జరిగే అవకాశాలున్నాయని పలువురు ఆందోళన చెందుతున్నారు. దీంతో తక్షణమే స్పందించిన సీపీఐ పదోవార్డు మెంబర్ నేమాల ధనలక్ష్మి వీధి ప్రజల సహకారం శ్రమదానంతో మొక్కలు నరికించి శుభ్రత పరిశుభ్రత ను కాపాడారు. బానయ్య కోనేరను పక్కన నడిచే దారి ప్రభుత్వ ఆసుపత్రి నుంచి ఇందిరా పార్కుకు వెళ్లే రహదారి రెండు రోజులుగా కురుస్తున్న వానలతో అధ్వాన్నంగా తయారైందన్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతోపాటు శ్రీనివాస్ సినిమా థియేటర్ స్థలంలో జరుగుతున్న మట్టి తవ్వకాలు పనులు వలన రోజుకు పదుల సంఖ్యలో ట్రాక్టర్స్ నిరంతరం తిరగడం వల్ల ఈ రహదారి మరింత బురద మయంగా మారిందన్నారు. తరచూ ఈ రహదారి గుండా ప్రయాణం చేసే ప్రయాణీకులు వాహనదారులు జారి పడ్డం జరుగుతుందన్నారు. ఈ రహదారిలో రాకపోకలకు అంతరాయం ఏర్పడి ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వాటి పక్కనే వుంటున్న బానయ్యకోనేరు ప్రజలు బురద దోమలతో సహవాసం చేస్తూ తరచూ అనేక అంటు రోగాల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బురద పక్కనే పంచాయతీ కుళాయి వుండటం వల్ల తాగునీరు కలుషితం అవుతోందని అయినా పంచాయతీ అధికారులకు చీమ కుట్టినట్టు కూడా లేదని ఎద్దేవ చేశారు. వెకంటేశ్వర కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మండలస్థాయి పంచాయతీ అధికారులు హాజరు అయ్యారని అయినను అయినా అధికారులకు పక్కనే వున్న బురద సమస్య కనిపించలేదని ఎద్దేవా చేశారు. తక్షణమే పంచాయతీ అధికారులు స్పందించి బురద సమస్యను పరిష్కరించాలని ప్రజలు ప్రయాణీకులు కోరుతున్నారు. కార్యక్రమలంలో సీపీఐ మండల కార్యదర్శి నేమాల హరి, సీపీఐ నాయకులు నేమాల నర్సింగరావు, బండి అప్పలనర్స, సోమాదుల దేవి, సోమాదుల గౌరి, శీలా వెంకటలక్ష్మి, వరలక్ష్మి, శ్రీను, రవి, సన్యాసమ్మ, శంకరరావు, సీపీఐ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజవొమ్మంగి హైస్కూల్ హెచ్‌ఎంగా గోపాలకృష్ణ

రాజవొమ్మంగి, జూలై 5, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి అల్లూరి సీతారామరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాద్యాయులుగా డి.వి. గోపాలకృష్ణ బుధవారం విధుల్లోకి చేరారు. రాయవరం మండలం సోమేశ్వరం నుండి బదిలీపై ఆయన వచ్చారు. ఇటీవల లాగరాయి హైస్కూల్ నుండి వచ్చిన హెచ్‌ఎం సూరయ్యరెడ్డి యంఇఓ..2గా ఇదే మండలంలో పనిచేస్తున్నారు.


## రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

— 35 ఏళ్ళ లోపు వయస్సు
— ఇంటర్ లేదా డిగ్రీ
— స్థానికంగా నివాసం
— ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

### రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు
తగరపువలస, ఆనందపురం, పద్మనాభం, అచ్యుతాపురం

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 08-07-2023 శనివారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

### 'వార్త' కార్యాలయము
ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం
ఫోన్ : 8500297996

# విశాఖ ఉత్తర నియోజకవర్గం 43వ వార్డులో జగనన్న సురక్ష క్యాంపు

## ప్రజల వద్దకే పరిపాలన కె కె రాజు



విశాఖపట్నం, జూలై 5, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న సురక్ష క్యాంపు కార్యక్రమంలో భాగంగా బుధవారం విశాఖ ఉత్తర నియోజకవర్గం 43వ వార్డు శ్రీనివాసనగర్ దాడి రామూర్తి కళ్యాణ మండవం వద్ద జగనన్న సురక్ష క్యాంపు జరిగింది. ఈ కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొని లబ్ధిదారులకు సంబంధిత సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, 43వ వార్డు కార్పొరేటర్ పి ఉషశ్రీ జోనల్ కమిషన్ ఏపిడి పద్మావతి ఏఈ రమణమ్మ మాజీ కార్పొరేటర్ బులుసు జగదీష్ ఆర్ఐ ఇబ్రహీం విఆర్ఓ నాగేశ్వరరావు, 43వ వార్డు నాయకులు జక్కంపూడి సత్యనారాయణ, భైర వెంకట్, పారుపల్లి రవి, రమణబాబు, భాను మూర్తి మహాదాశ్య గోపి పద్మశేఖర్ ఏఈ రమణమ్మ, సూర్యకుమారి ఇతర ప్రభుత్వ అధికారులు సచివాలయం సిబ్బంది వాలంటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి అమర్నాథ్ వైఫల్యం వల్లే 6వందల మంది రైతులు నష్టపోయారు

## వెంటనే గత ఏడాది పంట నష్టపోయిన రైతులకు భీమా పరిహారం అందజేయాలి

## మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ



అనకాపల్లి, జూలై 5, ప్రభాతవార్త

జిల్లా మంత్రులూ గుడివాడ అమర్నాథ్ , డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు వైఫల్యం వల్లే జిల్లాలోనీ పంట నష్టపోయిన వేలాది మంది రైతులకు భీమా పరిహారం అందలేదని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి పీలా గోవిందసత్యనారాయణ ఆరోపించారు. వైకాపా ప్రభుత్వం పంటల ఉచిత భీమా పేరుతో రైతులను మరోసారి మోసం చేసిందనీ ఆరోపించారు గత ఏడాది భారీ వర్షాలకు అనకాపల్లి నియోజకవర్గం లోనే 600ఎకరాలలో పంట దెబ్బతిందని కానీ ఒక్క రైతుకు కూడా పంట భీమా పరిహారం అందలేదని ఆరోపించారు. జిల్లాలో వేలది ఎకరాల పంటదెబ్బతింటే ఒక్క గ్రామానికే భీమా పరిహారం రావడంలో అధికారులూ వైకాపా నాయకులు అసమర్థత ఉందని ఆరోపించారు. కశంకోట లో కౌలు రైతు ఆత్మహత్య చేసుకుంటే మంత్రి గుడివాడ అమర్నాథ్ అధికారులూ కనీసం పట్టించుకోలేదని ఆరోపించారు. ఈ రోజు అనకాపల్లి పట్టణం స్థానిక పార్టీ కారా ్యలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వెంటనే గత ఏడాది పంట నష్టపోయిన రైతులకు భీమా పరిహారం అందజేయాలి జిల్లా కలెక్టర్ ని కోరారు. జగన్మోహన్‌రెడ్డిది రైతు వ్యతిరేఖ ప్రభుత్వం అని మరొకసారి రుజువు అయ ్యందని అన్నారు. పంట నష్టంపై తప్పుడు నివేధికలను అందజేసిన వ్యవసాయ శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అప్పులు చేసి వ్యవసాయం చేస్తున్న కౌలు రైతులకు భీమా పరిహారం అందకపోతే ఎలా బ్రతుకుతారుని ప్రశ్నించారు. టీడీపీ హయంలో చెరుకు రైతులకు ఒంటి కన్ను విత్తనాలకు 30లక్షల సబ్సిడీ ఇచ్చామని ఇప్పుడు చెరుకు రైతులను పట్టించుకునే నాధుడే కరువయ్యాడు అని అన్నారు. ఆర్‌బికె లు పనితనానికి ఈ పరహారమే ఉదాహరణ అని అన్నారు. ఒక పక్క గ్రోయిన్లు మరమ్మత్తులు పంట కాలువలలో మరమ్మత్తులు పంట కాలువలలో పూడిక తీయకపోతే పంటలు ఎలా పండుతాయనీ అన్నారు. వెంటనే గ్రోయిన్లు మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు మళ్ళ సురేంద్ర కర్రి బాబీ, తలారి కాశీనాయుడు, దనాల విస్ను చౌదరి, సూరి సతీష్‌కుమార్, తలారి లక్ష్మీప్రసాద్, కరణం పవన్ కుమార్, కాంద్రేగుల రాజు వేగి కృష్ణా ఆళ్ల జగన్ తదితరులు పాల్గొన్నారు.

# కోస్టల్ క్లీన్ కార్యక్రమంలో ఎన్‌సిసి విద్యార్థులు

ఆరిలోవ, జూలై 5, ప్రభాతవార్త



సీతమ్మదారం ప్రాంతంలో ఉన్న ఎస్ఎఫ్ఎస్ స్కూల్ ఆంధ్రా గర్ల్స్ బెటాలియన్ ఎన్‌సిసి విద్యార్థులు మరియు ఎఎన్ఓ వరలక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం సాగరతీరంలో కోస్టల్ క్లీన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సముద్ర జీవులకు ముప్పు కలిగించే ప్లాస్టిక్ వస్తువులు, సీసాలు మరియు ఇతర వ్యర్థ పదార్థాలతో సహా వివిధ రకాల చెత్తను సేకరించి బీచ్‌ను సుభ్రపరిచారు. ఎన్‌సిసి విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మహా సముద్రాలు ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడంలో సమిష్టి చర్యలు యొక్క ప్రాముఖ్యతను గురించి సందర్శికులకు తెలియజేశారు.

# ఘనంగా కోటి శ్రీవిష్ణు సహస్రనామం పారాయణం ప్రారంభం



జగదాంబ,జూలై 5,ప్రభాతవార్త

వన్‌టౌన్ రాజప్పనాయుడు వీధిలో గల శ్రీగీతాభవన్లో శ్రీగీతాప్రచారసమితి ఆధ్వర్యంలో శ్రీగీతాప్రచారసమితి స్థాపించి 50 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా లోకకళ్యాణార్థం కోటి శ్రీవిష్ణుసహస్రనామ సామూహిక పారాయణం మంగళధ్వని వేదమంత్రాలతో ఘనంగా ప్రారంభమయ్యింది. ఈ కార్యక్రమాన్ని ఆచార్య సార్వభైమ డాక్టర్ వేదుల సుబ్రహ్మణ్యశాస్త్రి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అనంతరం భక్తులను ఉద్దేశించి ప్రసంగిస్తు శ్రీవిష్ణుసహస్రనామం పారాయణంఏయడం వలన లోకకళా ్యణంతోపాటు విశ్వశాంతి కగలగడమే కాకుండా సకల శుభాలు కలుగుతాయన్నాఉ. ఎగీతాప్రచారసమితి ద్వారా నిర్వాహకులు చేపడుతున్న ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. భక్తలందరూ ముక్తకంఠంతో సామూహికంగా శ్రీవిష్ణు సహస్రనామ పారాయణం చేసారు. కార ్యక్రమంలోశ్రీగీతాప్రచారసమితి గౌరవ అధ్యక్షులు వై.కృష్ణమూర్తి అధ్యక్షులు సిహెచ్ విశ్వేశ్వరరావు, ఉపాధ్యక్షులు పి.జగన్‌మోహన్‌రావు, ప్రధానకార్యదర్శిఎం.వనజాదేవి , కోశాదికారిజివిఆర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ అవార్డుల రద్దుపై నిరసన- అవార్డులు పునరుద్దరించాలి


జగదాంబ,జూలై 5,ప్రభాతవార్త

శాస్త్ర సాంకేతికతను శాస్త్రీయ దృక్పథాన్ని దెబ్బతీసేందుకుకే కేంద్ర ప్రభుత్వం సైన్స అవార్డులను రద్దు చేసింది. గత సంవత్సరం 300కి పైగా సైన్స్ అవార్లును రద్దుచేసిన ప్రభుత్వం ఈసారి 72 సైన్స్ అవార్డులను నిలిపివేయాలని శాస్త్ర, సాంకేతిక మంత్రిత్వశాఖ ఆదేశాల మేరకు ఇండియన్ నేషనల్ సైన్స అకాడమి (ఇన్‌స్సా) ఈ నిర్ణయం తీసుకుంది. శాస్త్రవేత్తల కోసం శాస్త్రవేత్తలు ఏర్పాటు చేసిన ఈ అవార్డులను రద్దు చేయడం సముచితంకాదు, సైన్సు శాస్త్రీయ దృక్పథాన్ని నిలబెట్టడానికి మరింత ప్రోత్సహించడానికి విద్యార్థులు, ఉపాధ్యాయుల, అధ్యాపకులు, శాస్త్రవేత్తలు, ప్రగతికాముకులు, సైన్స్ అవార్డులు రద్దు విషయాన్ని వెనక్కి తీసుకునే వరకు ఐక్యంగా పోరాడాలి. శాస్త్రీయదృక్పథాన్ని అభివృద్ధి చేయడం భారతపౌరుల ప్రాథమిక భాధ్యతగా రాజ్యాంగంలోనిఅధికరణ 51 ఎహెచ్‌పేర్కొంది. ప్రజలలోశాస్త్రీయ దృక్పథం హేతువాద దృష్టి పెరిగితే చాందస భావాలు, మూఢనమ్మకాలు దూరమవుతాయి. ఒకపక్క మూఢనమ్మకాలు వ్యాప్తిలో భాగానే పాఠ్యపుస్తకాలలో సైన్సు పాఠాలు తొలగించడం శోచనీయం. దేశ ప్రగతికి సైన్సే మూలాధారం ప్రపంచం వ్యాప్తంగా మన శాస్త్రజ్ఞులు, ఇంజనీర్లు, డాక్టర్లు, అగ్రభాగాన ఉన్నారు. అవార్డుల రద్దునిర్ణయం వెనక్కుతీసుకుని అవార్డులు కొనసాగించే విధంగా కేంద్రప్రభుత్వం న్ణియం తీసుకోవాలని భారత నాస్తిక సమాజం విజ్ఞప్తిచేస్తుందని రాష్ట్ర అధ్యక్షులు టి.శ్రీరామ్మూర్తి, జిల్లా అధ్యక్షులు వై.నూకరాజు తెలిపారు.

# చురుగ్గా కొత్తపల్లి- బంగారంపేట రోడ్డునిర్మాణం

## నాణ్యతను పరిశీలించిన సర్పంచ్ చంద్రరావు, ఎస్టీసెల్అధ్యక్షులు గంగాధర్

కొయ్యూరు, జూలై5, ప్రభాతవార్త



మండలంలోని అంతాడ పంచాయితీ కొత్తపల్లి నుండి బంగారంపేట తారురోడ్డు నిర్మాణపనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈమేరకు అంతాడసర్పంచ్ సుర్ల చంద్రరావు, మండల ఎస్టీసెల్ అధ్యక్షులు రీమెలచంద్రరావు, స్థానిక వైసిపినేత కన్నబాబు తదితరులు రోడ్డునిర్మాణతీరును పరిశీలించారు. నిర్మాణంలో నాణ్యతాప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ రోడ్డునిర్మాణం పూర్తయ్యాక ఎంపిపి బడుగురమేష్, జెడ్పీటిసి వారానూకరాజు, వైస్ఎంపిపిలు, వివిధ అనుబంధసంఘాలనేతలు, పార్టీసీనియర్‌నేతలు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు సమక్షంలో రోడ్డును ప్రారంభించనున్నట్టు సర్పంచ్ చంద్రరావు, ఎస్టీసెల్ మండలాధ్యక్షుడు రీమెలగంగాధర్ తెలిపారు.

# మంత్రి అమర్నాథ్ ప్రకటించిన 25లక్షలు ఉస్ కాకేనా?

## జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగజగదీష్



అనకాపల్లి, జూలై 5, ప్రభాతవార్త

అచ్చుతాపురం డీ నోటిపై ప్రాంతంలోని సాహితీ ఫార్మా లో ప్రమాదం జరిగి ఆరోరోజులు అవుతున్న అధికారులు నేటికీ ప్రమాదం ఎలా జరిగిందో ప్రకటించక పోవడం యాజమాన్యాన్ని రక్షించే ప్రయత్నంలో వాస్తవాలు వెలుగు చూడకుండా పేద కార్మికుల జీవితాలతో ఆడుకుంటున్నారని తెలుగుదేశం ఆర్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగజగదీష్ అధికారులపై విరుచుకుపడ్డరు జాయింట్ కలెక్టర్ నేతృత్వంలో సంబంధిత అధికారులతో విచారణ కమిటీని జిల్లా కలెక్టర్ రవిపట్టాన్ శెట్టి ్రమాదం జరిగిన రోజున 30వ తేదీన నియమించినప్పటికీ ఇంతవరకు విచారణ కమిటీ ప్రారంభించకపోవడం పూర్తిగా అలసత్వంతో కూడు కుందని ప్రజల జీవితాలతో చెలగాటం ఆడడమేనని అన్నారు. పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ స్థానిక ఎమ్మెల్యే యు వి రమణమూర్తిరాజు తూతూ మంత్రంగా సానుభూతిని తెలియజేశారు. తప్ప చనిపోయిన కుటుంబాలు బాధిత కుటుంబాలకు ఎంటువంటి భరోసా ఇవ్వకపోవడం వల్ల అగమ్య గోచారంలో ఉన్నారని ఇప్పటికైనా చనిపోయిన కుటుంబాలకు ప్రభుత్వం తరుపున మంత్రి అమర్నాథ్ ప్రకటించిన 25లక్షల రూపాయలు ఉష్ కాకేనని పరిశ్రమల యాజమాని ప్రకటించిన 34లోల తప్ప అమర్నాథ్ స్థానిక శాసనసభ్యులు ఎటువంటి చొరవ తీసుకోలేకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనం మని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మీరు ప్రకటించిన 25లక్షల రూపాయలు పారితోషకము ఇచ్చి మీ ఔదార్యాన్ని నిరూపించుకోవాలని ప్రమాద ప్రాంతంలోనే భౌతికస్థితి సాంపిల్స్ విశ్లేషణ ద్వారా ప్రమాదం ఎలా జరిగిందో రసాయన చర్యల్లో జరిగే ప్రక్రియను ప్రమాద అంచనాలను వేసే అవకాశం ఉంది. కాబట్టి సదర కారణాలను గుర్తించే జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు. సాల్వెంట్ శుద్ధి క్రమంలో ఈ ప్రమాదం జరుగుతున్నట్లు జరిగినట్లు నిపుణులు చెప్తుండగా విద్యుత్ సరఫరా లో హెచ్చుతగ్గు వల్ల ఈ ప్రమాదం ఫార్మా మేనేజర్ చెప్పిన వాదనను పరిశ్రమలు తనిఖీ అధికారుల బలపరచడం అన్యాయమనిఅన్నారు. భారీ పరిమాణంలో సాల్వెంట్ నిల్వకు అనుమతులు లేవని కాలుష్య నియంత్రణ మండలి పరిశ్రమల తనిఖీ అధికారులు ఉదాశీణత వలన ఇటువంటి తరచూ ప్రమాదాలు జరుగుచున్నాయని ఇప్పటికైనా మంత్రి స్థానిక ఎమ్మెల్యే కళ్ళు తెరిచి అదికారులు, పరిశ్రమల లో ప్రతినెల తనికీలు చేసే విధంగా కార్మికుల జీవితాలను కాపాడాలని మీ లంచాల వల్ల మీ అవినీతి అక్రమాల వల్ల ఇప్పటి వరకు వందల సంఖ్యలో కార్మికులు చనిపోయారి వారి కుటుంబాలు అనాధులైపోయారని నాగజగదీష్ అవేదన వ్యక్తపరిచారు. విలేకరుల సమావేశంలో బోడి వెంకటరావు, విల్లూరి రమణబాబు తదితరులు పాల్గొన్నారు.



# ముత్యాలమ్మ అమ్మవారి పండగ నేడు

గాజువాక, జులై5, ప్రభాతవార్త.

జీవీఎంసీ 69వ వార్డు తుంగ్లాంలో శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి పండగ మహోత్సవాలు గత నెల 24వ తదీ శనివారం నుండి ఈనెల 6వ తేదీ గురువారం వరుకు నిర్వహించనున్నారు. కావున పరిసర ప్రాంత భక్తులంతా అమ్మవారిని దర్శించుకొని తీర్ధ ప్రసాదాలను స్వీకరించాలను ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు.

# 'నీట్' ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిర్ణీత గడువులోగా పూర్తిచేయాలి

జగదాంబ,జూలై 5,ప్రభాతవార్త

ఔత్సాహిక వైద్య విద్యార్థులకు ఒక ముఖ్యమైన మైలురాయిగా నీట్ యుజి-2023 కౌన్సిలింగ్ తేదీ సమీపిస్తున్న కారణంగా విదా ్యప్రమాణంలో ఈ కీలకదశ మీ భవిష్యత్‌ను రూపొందించడంలో లెక్కలేనన్ని అవకాశాలు అందుకోవడానికి ఇది కీలకమైనదని ఈ కీలకమైన ప్రక్రియను నావిగేట్ చేయడంలో మీకుసహాయపడటానికి, థామ్సన్ డిజిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సిఇఒ వినయ్‌కుమార్‌సింగ్ ముఖ్యవివరాలను మీడియా సమావేశంలో తెలియచేసారు. నీట్ యుజి-2023 కౌన్సిలింగ్ ప్రక్రియ అనేది ఒక క్లిష్టమైన ప్రక్రియ, జాగ్రత్తగా ప్లాన్‌చేయడం అవసరం. నీట్ యుజి కౌని ్సలింగ్‌లో ముఖ్యవివరాలు జాగ్రత్తగా ప్లాన్ చేయడం అవసరం ఈ కౌన్సిలింగ్ ప్రక్రియ తేదీ ప్రారంభమయ్యేటప్పుడు సెట్ చేయబడుతుంది. కౌన్సిలింగ్ తేదీలకు సంబంధించి ఏవైనా అప్డేట్‌లకోసం అధికారిక 'నీట్' యూజి వెబ్‌సైట్ లేదా నియమించబడిన కౌన్సిలింగ్ అథారిటీ యొక్క పోర్టల్‌తో అప్‌డేట్ అవ్వాలి. అటుతర్వాత రిజిస్ట్రేషన్: ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తిచేయడం చాలా ముఖ్యమైన విషయం.ఇది ప్రారంభించే ముందు అవసరమైన పత్రాలు సమాచారం సిద్దంగా ఉంచుకోవాలి. అప్రమత్తంగా ఉండి, రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఏవైనా మార్పులకోసం అధికారిక మూలాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలి. డాక్యుమెంట్ వెరిఫికేషన్ కౌన్సిలింగ్‌ప్రక్రియలో భాగంగా మీ అర్హతనుబట్టి డాక్యుమెంట్ వెరిఫికేషన్ కీలకపాత్రపోసిస్తుందని నీట్‌ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సిఇఒ వినయ్‌కుమార్ సింగ్ తెలిపారు. మీ 'నీట్‌స్కోర్ కార్డు, అడ్మిట్‌కార్డ్,ఐడెంటిటీప్రూఫ్ ఎడ్యుకేషనల్‌సర్టిఫికేట్‌లు,కే టగిరి సర్టిఫికేట్‌లు సహా అవసరమైన అన్ని డాక్యుమెంట్‌లను సేకరించాలి. చాయిస్ ఫిల్లింగ్, లాకింగ్‌ఈ దశ మీకు ఇష్టమైన మెడికల్ కాలేజీలు, కోర్సులకుప్రాధన్యతనిచ్చే అవకాశాన్ని అందిస్తుంది. మీ ఆకాంక్షలు, ప్రాధాన్యతలు, పరిశోధన ఆధారంగా సమాచారంతో కూడిన నిర్ణయం తీసుకోండి. మీ ప్రాధాన్య ఎంపికలను సురక్షితంగా ఉంచడానికి, ఇచ్చినసమయవ్యవధిలో తెలివిగా ఎంచుకోండి.కేటియించిన కళాశలాలకు నివేదించడం సీటుపొందినందుకుఅభినదనలు, సీటు అలాట్‌మెంట్ తర్వాత,నిర్ణీతగడువులోగా కేటాయించిన కాలేజీకి రిపోర్ట్ చేయడ చాలా కీలకం.మీ అడ్మిషన్‌ను భద్రపరచయడానికి అడ్మిషన్‌ఫార్మాలిటీలను వెంటనే పూర్తిచేయాలి. మిష్టర్ వినయ్‌కుమార్‌సింగ్ మాట్లాడుతూ విజయం కేవలం మీరు కలిగి ఉన్న జ్ఞానం ద్వారా సాధించబడదు. కానీ మీరు ప్రదర్శించే సంకల్పం, పట్టుల, అచంచలమైన నిబద్దదత ద్వారా విజయం సాధించవచ్చున్నారు. మీ కృషి అంకిత భావమే మిమ్మల్ని ఇంతదూరం తీసుకొచ్చిందని తెల్సుకుని ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో స్వీకరించండని ఎగ్జిక్యూటివ్ డైరెకర్, సిఇఒ వినయ్‌కుమార్ సింగ్ తెలిపారు.

# కించిలిలో మహిళాసమాఖ్య జిల్లా ప్రధమమహాసభ

కొయ్యూరు, జూలై5, ప్రభాతవార్త



బుధవారం మండలంలోని కించిలిలో సిపిఐ అనుబంధమైన మహిళా సమాఖ్య జిల్లా ప్రధమ మహాసభ జరిగింది. ఈ మహిళా సమాఖ్య మహాసభలో మహిళల ఐక్యతగూర్చి వక్తలు వివరించారు. మహిళలంతా ఐక్యంగా ఉన్నప్పుడే మహిళా సమస్యలు పరిష్కారమవుతాయని అభిప్రాపడ్డారు. భీమలమ్మ అధ్యతన జరిగిన ఈ మహాసభలో మహిళాసమాఖ్య రాష్ట్రప్రధాన కార్యదర్శి గంగాభవాని, రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ విమల, సిపిఐజిల్లా కార్యదర్శి పొట్టికసత్యనారాయణ, ఎంపిటిసి ఇరువాడ సత్యవేణి, సిపిఐమండలకార్యదర్శి ఇరువాడదేముడు, నేతలు వియ్యపునానాజి, పలువురు అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిసిసి తాత్కాలిక ఉద్యోగులను తొలగించినట్టు డియం ప్రకటన

## బిజేపి నిరాహార దీక్షల విరమణ



చింతూరు జూలై 5 ప్రభాతవార్త

చింతూరు జిసిసిలో పనిచేస్తున్న తాత్కలిక ఉద్యోగులను తొలగించాలని,జిసిసిలో జరిగిన అక్రమాలపై విచారణ చేపట్టాలని బిజేపి జిల్లా నాయకులు పాయం వెంకయ్య,మండల నాయకులు డివి రమణారెడ్డిలు గత కొంత కాలంగా ఆందోళన చేస్తున్నారు.సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ బుధవారం జిసిసి కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలకు శ్రీకారం చుట్టారు.దాంతో జిసిసి డియం యం.భాస్కర్‌రావు చింతూరు చేరుకొని ఆందోళన చేపట్టిన బిజేపి నాయకులతో చర్చలు జరిపి చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చి నిమ్మరసం అందించి నిరాహారదీక్ష విరమింపజేశారు.ఈ సందర్భంగా విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసిన డియం ఫిర్యాదుల నేపథ్యంలో జిసిసిలో పనిచేస్తున్న తాత్కలిక ఉద్యోగులను తొలించినట్టు తెలిపారు.పత్రికా ప్రకటనను విలేఖరులకు అందజేశారు.

# ఎంపిపి పాఠశాలకు రూ.1.25 లక్షల విలువైన ప్లంబింగ్ ఎలక్ట్రికల్ పరికరాలు అందించిన క్రెడయ్

జగదాంబ,జూలై 5,ప్రభాతవార్త



క్రెడయ్ విశాఖపట్నం చాప్టర్ ద్వారా సిఎస్ఆర్ ఇనీషియేటివ్,క్రెడాయ్ విశాఖపట్నం తన సిఎస్ఆర్ కార్యకలాపాలలో భాగంగా బుధవారం ఆరిలోవలోని 11వ వార్డు(మేయర్ వార్డు)లో ఉన్న ఎంపిపి పాఠశాలకు దాదాపు రూ.1.25 లక్షల విలువైన ప్లంబింగ్ , ఎలక్ట్రికల్ సామగ్రిని ఆ పాఠశాలకు అందచేసింది.పాఠశాలకు మరమ్మతులు అవసరమవుతాయి మరియు బుధవారం క్రెడాయ్ విశాఖపట్నం చాప్టర్ విరాళంగా అందించిన పరికరాలు చాలా అవసరం. సిఎస్ఆర్ అనేది క్రెడాయ్ విశాఖపట్నానికి విశ్వాసం కలిగించే కథనం,మరియు సిఎస్ఆర్ కార్యకలాపాలను చేపట్టడంలో ఇది ఎల్లప్పుడూ ముందంజలో క్రెడాయ్ ఉంటుంది. క్రెడాయ్ విశాఖపట్నం ఉపాధ్యక్షులు ఇ.అశోక్‌కుమార్, సిహెచ్.గోవిందరాజు, గౌరవ సెక్రటరీ వి.శ్రీను, సంయుక్త కార్యదర్శులు మరియు జి.కార్తీక్, సివైడబుల్యు కో ఆర్డినేటర్ శ్రీబివి శ్రీధర్, సివైడబ్ల్యు సెక్రటరీ పవన్ సంక, సిడబ్ల్యు సభ్యులు , ఇతర సభ్యులు పాల్గొన్నారు.క్రెడాయ్ విశాఖపట్నం సహాయానికి హెచ్ఎం, రాజులు, ఇతరసిబ్బందితో సహా పాఠశాల యాజమాన్యం ధన్యవాదాలు తెలిపింది.

# 2సిటిఆర్2:సీజనల్ వ్యాధులు ప్రభలకుండా ముందస్తు చర్యలపై పివో సమీక్ష సమావేశ దృశ్యం



చింతూరు జూలై 5 ప్రభాతవార్త

వర్షాకాలం ప్రారంభం కావటంతో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్త చర్యలు, వ్యాధులు నిర్మూలనకు తీసుకోవలసిన చర్యలపై ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే వైద్యాధికారులు, క్షేత్రస్థాయి సిబ్బందితో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పివో మాట్లాడుతూ హెల్త్ అసిస్టెంట్లు క్షేత్ర స్థాయిలో గ్రామాల్లో ఇంటింటికి తప్పని సరిగా వెళ్ళి పరీక్ష నిర్వహించాలని, మలేరియా లేదా డింగ్యూ కేసులు నమోదు అయితే తక్షణం చర్యలు తీసుకోవటం, వైద్యాధికారులు దృష్టికి తీసుకొని వెళ్ళటం చేయాలని సూచించారు. వైద్యాధికారులు క్షేత్రస్థాయి సిబ్బంది, ల్యాబ్ టెక్నిషియన్ల పనితీరును పరిశీలించాలని సూచించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మలేరియా, డెంగ్యూ నివారణకు కావలసిన మందులు, పరీక్షల నిర్వహణకు కావలసిన కెమికల్స్ అందుబాటులో ఉంచుకోవాలని, ప్రతి రోజు నమోదు అయ్యే మలేరియా కేసుల వివరాలు తెలియజేయాలని జిల్లా ఉపవైద్యాధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపవైద్యాధికారి పుల్లయ్య, ఏరియా ఆసుపత్రి ప్రధాన వైద్యాధికారి డా॥కోటిరెడ్డి, నాలుగు మండలాల్లో వైద్యాధికారులు ,సబ్‌యూనిట్ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు. స్పందనలో వచ్చి ఫిర్యాదులను తక్షణం పరిష్కరించాలి: స్పందనలో వచ్చిన అర్జీలను తక్షణం పరిక్షరించాలని యూనిట్ అధికారులకు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సూరజ్‌గనోరె సూచించారు.బుధవారం చింతూరు ఐటిడిఎలో నిర్వహించిన స్పందన కార్యక్రమములో భూసమస్య పరిష్కరించాలని 4, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి ఇవ్వాలని 4, ఉపాధి కల్పించాలని 5, అడ్మిషన్లు ఇప్పించాలని 6, ఇతరులు 10 అర్జీలు ప్రాజెక్టు అధికారికి అందాయి. ఆసుపత్రిలో అదనపు గదులను ప్రారంభించిన పివో చింతూరు సిహెచ్‌సిలో ఇటీవల నిర్మించిన అదనపు గదులను ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరె బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆసుపత్రి ప్రధాన వైద్యాధికారి కోటిరెడ్డికి పివో సూచించారు.

# విద్యార్థుల మెనూ కచ్చితంగా అమలు చేయాలని :పాడేరు ఐటిడిఏ పివో అభిషేక్

ముంచంగిపుట్టు, జూలై 5, ప్రభాతవార్త



ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే మెనూ కచ్చితంగా అమలు చేయాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని పాడేరు ఐటిడిఏ పివో అభిషేక్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాల-2ను ఐటిడిఏపివో బుధవారం ఆకస్మికంగా తనిఖీలు చేసి రికార్డులు, విద్యాభోదన, విద్యార్థుల హాజర్, పాఠశాలల్లో పౌకర్యాలపై ఆరా తీశారు, విద్యార్థులతో మాట్లాడగా ప్రభుత్వం అందించే బూట్లు ఇవ్వక పోవడం హెచ్ ఎంపైపివో ఆగ్రహం వ్యక్తం చేశారు. స్టాక్ రూమ్‌ను పరిశీలించగా కాలం చెల్లిన పెరుగు గదిలో ఉండడంపై హెచ్ఎం, వార్డెన్‌లు విద్యార్థులకు అందించే ఆహారంలో నాణ్యతను



పాటించాలని సూచించారు. 3వ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థుల పఠనాశక్తిని పరిశీలించారు. విద్యార్థుల అందరికి జగనన్న విద్యా కనుక కిట్లు అందించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పివో అభిషేక్ మాట్లాడుతూ విద్యార్థులకు అందించే మెనూ నాణ్యత తో ఉండాలని, మెనూ చార్ట్ ప్రకారం ప్రతి రోజులు అమలు చేయాలని, ఉపాధ్యాయులు విద్యా ప్రమాణాలు పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, భోదనతో పాటు విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ద పెట్టాలని, ఆశ్రమల్లో ప్రభుత్వ నిబంధనలు పక్కగా అమలు చేయాలని ఆయన అన్నారు. అనంతరం లబ్బూరు పీహెచ్‌సీని తనిఖీ చేశారు. ఒపి మలేరియా కేసుల నమోదు రికార్డులను పరిశీలించారు. రక్తపరీక్షల గదిని చూసి నమోదు అవుతున్న వ్యాధుల వివరాలను ఎల్‌టీని అడిగి తెలుసుకున్నారు. నిత్యం వైద్యాధికారులు. వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని సూచించారు.మండలంలో గల అత్యంత మారుమూల రంగబయలు పంచాయితీ కేంద్రానికి వేసిన నూతన తారు రోడ్డు పివో అభిషేక్ పరిశీలించారు. ఇటివలే కోతకు జోడిగుమ్మ తారు రోడ్డను పరిశీలించి, కోతకు గురి కావడానికి గల కారణాలను పంచాయితీ రాజ్ అధికారులకు అడిగి తెలుసుకున్నారు. ఘాటీ మార్గంలో రహదారి నిర్మాణ డ్రైవర్సన్‌ను మార్చాలని, జోడిగుమ్మ, కోసం పుట్టు, పట్నపడాల్ పుట్టు గ్రామాల గిరిజనుల రాకపోకలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులకు అదేశించారు. అటవీ శాఖ అనుమతుల కోసం ఏమైనా అడ్డంకులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని పిఆర్‌డిఈఈ రవికుమార్, ఏఈఈ సంతోష్‌లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో రమేష్, ఎటిడబ్ల్యూవో స్వర్ణలత, ఎంఈవో-1 క్రిష్ణమూర్తి, వైస్ఎంపీపీ భాగ్యవతి. సర్పంచ్ దనియా హెచ్ఎంలు పాల్గొన్నారు.

# 6వ విశాఖ సంగీత కళాకారుల సర్వసభ్య సమావేశం

## సీక్రెట్ బ్యాలట్ పై కళాకారులు ఎన్నికల తేదీ ప్రకటన

విశాఖపట్నం , జూలై 5, ప్రభాతవార్త

గాయనీ గాయకులు సంగీత కళా కళాకారులతో 13ఏళ్ల క్రితం ఆవిర్భవించిన విశాక సంగీత కళాకారులు సంక్షేమ సంఘం సర్వ సభ్య సమావేశం ఈనెల 6వ తేదీన సాయంత్రం విశాఖ నగర గ్రంధాలయంలో జరుగుతుందని ఆ సంఘం ప్రతినిధులు చెన్నా తిరుమలరావు భయ్యా శ్రీనివాస్ సంయుక్త ప్రకటనలో తెలిపారు. పాతపాలక వర్గం పలు అంశాలపై చర్చ గాయినీ గాయకులు, కళాసంస్థల అధినేతల సభ్యత్వ నమోదు , పాత పాలక వర్గాన్ని రద్దుచేయుట, అడ హాక్ కమిటీని నియమించుట, ఎన్నికల తేదీని ఖరారు చేయడం చేతలు ఎత్తే సంస్కృతిక కాకుండా సీక్రెట్ బ్యాలట్ పై ఎన్నికలు జరిపించే విధంగా తీర్మాణం చేయుట వంటి 5జెండాలలోని అంశాలపై సమావేశం జరుగనుందన్నారు. కావున సంగీత సంస్థల ప్రతినిధులు, గాయనీ గాయకులు, నిర్ణీత సమయానికి సభ్యులందరూ హాజరై ఎవరిపై వ్యక్తి గత దూషనలకు తావి లేకుండా కళాకారుల అభ్యున్నతికి కోసం కళా సేవా చేయాలని అసక్తి గల వారు పోటీలో నిల్చోవచ్చని చెన్నా తిరుమలరావు, భయ్యా శ్రీనివాసులు తెలిపారు.

వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, SYED ZAHEER AHAMED S/o ABDUL RAZAK SYED R/o 45-46-4/E, FNO 405 PRK Nag Anand Heights, Srinivasa Nagar, Akkayya palem, Vizag changing my name from Syed Zaheer Ahamed to Syed Jaheer Ahmed S/o Abdul Razak Syed henceforth being called as SYED JAHEER AHMED for all purposes. (Ro.No. 15205)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి



పీఎం పాలెం, జూలై 5, ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు, గిరిజా కోలనీ పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడ సిబ్బందితో అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. పట్టణ ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఎఫ్ఆర్ఎస్ హాజరు పరిశీలించి సిబ్బంది అందరూ సమయపాలన పాటించాలని ఈహెచ్ఆర్, ఓపి రిజిస్టర్‌ను పరిశీలించారు. ఎన్‌సిడి సర్వే, గర్భిణులను గుర్తించి టి.టి. అందచేయాలని, బర్త్ ప్లానింగ్ గురించి, హైరిస్క్ గర్భిణులను గుర్తించి డాక్టర్స్ సలహా నిమిత్తం ఐరన్ ఫోలిక్ మాత్రలు, పోషకాహారం తీసుకునేటట్లు ప్రోత్సహించాలి. ఎంఎల్‌హెచ్‌పి, ఎఎన్ఎంలు ఎన్‌సిడి సిడి సర్వే శత శాతం అయ్యేలా చూడాలని ఆదేశించారు. గర్భిణుల ఆభా ఐడిన్ మ్యాపింగ్ త్వరితగతిన పూర్తి చేయాలని తెలియచేశారు. తదుపరి ఫార్మసీ స్టాక్ రిజిస్టర్, వ్యాధి నిరోధక టీకాల రిజిస్టర్, వాక్సిన్ పోటేన్సీ క్షుణ్ణంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. పట్టణ ఆరోగ్య కేంద్రంలో యాంటి సిరం వాక్సిన్ అందుబాటులో లేకపోవడంతో తక్షణమే డిస్ట్రిక్ట్ స్టోర్స్ నుండి తెప్పించుకోవాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయి సిబ్బంది సందర్శనకి వెళ్ళినప్పుడు మూవ్‌మెంట్ రిజిస్టర్‌లో వివరాలు నమోదు చేసి వెళ్ళవలెనని ఆదేశించారు. పట్టణ ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీపై విత్తనాలు పంపిణీ



రంపచోడవరం, జూలై 5, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలంలోని ముసలిమిల్లి పంచాయితీ రైతు భరోసా కేంద్రంలో 90శాతం రాయితీ విత్తనాలు ఎంపీటీసీ వంశీ, సర్పంచ్ రమేష్ బాబు ఆధ్వర్యంలో అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీటీసీ వంశీ మాట్లాడుతూ రైతుల కోసం ఆలోచించే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని గిరిజన రైతులకు 90% రాయితీ విత్తనాలు ఇస్తున్నారని సిహెచ్ గ్రూపుల ద్వారా యంత్ర పరికరాలు అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు వైఎస్ఆర్‌సిపి నాయకులు వైఎస్ఆర్‌సిపి నాయకులు బొబ్బా శేఖర్, రాజన్న దొర, అగ్రికల్చర్ అసిస్టెంట్ కరంచంద్ తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ మేరీస్ స్కూల్ ఆధ్వర్యంలో అల్లూరి జయంతి వేడుకలు



అడ్డతీగల, జూలై5, ప్రభాతవార్త

బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా స్థానిక సెయింట్ మేరీస్ పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పాఠశాల నుండి మొదలై పోలీస్ స్టేషన్, గాంధీ బొమ్మ సెంటర్, మార్కెట్ రోడ్ మీదగా సీతపల్లి జంక్షన్, సోమాలమ్మ తల్లి గుడి మీదగా కొన సాగింది. ఈ ర్యాలీలో విద్యార్థులు అందరూ ఉత్సాహం గా పాల్గొని అల్లూరి గొప్పతనం, పోరాట పటిమను తెలియజేస్తూ నినాదాలు చేశారు. అనంతరం అల్లూరి సీతారామరాజు దాడి చేసిన పాత అడ్డతీగల పోలీస్ స్టేషన్‌ను విద్యార్థులకు చూపించి అల్లూరి సీతారామరాజు చరిత్రను వివరించారు. ఈ సందర్భంగా సెయింట్ మేరీస్ స్కూల్ ప్రిన్సిపల్ మిని మోల్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు వంటి నిస్వార్థ స్వాతంత్ర సమరయోధుల గొప్పదనం, వారి ఆశయాల సాధన, పోరాడిన తీరును వివరిస్తూ వారిని ఆదర్శంగా తీసుకొని జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ ర్యాలీలో సెయింట్ మేరీస్ స్కూల్ ఉపాధ్యాయులు రెడ్డి, వెంకట్ డేవిడ్, ప్రసన్న, నిఖిల్, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి : జడ్పీటీసి పోతురాజు బాలయ్య



చింతపల్లి, జూన్ 5, ప్రభాతవార్త

ప్రభుత్వం నుండి ప్రతి సంక్షేమ పథకం అందాలంటే జగనన్న సురక్ష కార్యక్రమంను ఖచ్చితంగా ఉపయోగించుకోవాల్సిందని చింతపల్లి జడ్పీటిసి పోతురాజు బాలయ్య అన్నారు. బుధవారం మండలంలోని అన్నవరం సచివాలయ పరిధిలోని జగనన్న సురక్ష కార్యక్రమం సభలో మాట్లాడుతూ, ఏ ఒక్కరూ మండల కేంద్రంలో ఉన్న కార్యాలయాలకు వెళ్లకుండా మీ ఇంటి ముందుకే మీ దగ్గరకే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో మీకు అవసరమైనటువంటి 11 రకాల వివిధ సర్టిఫికెట్లను అప్పటికప్పుడే అందజేయడం జరుగుతుందని తెలిపారు. గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలు సిఫార్సు చేసిన వాళ్లకే ఈ పథకాలు సర్టిఫికెట్లు అందజేసేవారని, కానీ వైఎస్సార్ ప్రభుత్వం వచ్చినప్పుడు నుంచి ప్రజలకు ఉపయోగపడే అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో రూ.40 లక్షలు జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి కొరకు ఇవ్వడం జరిగింది అని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలో ముఖ్యంగా భూమి పట్టాలు విడదీసుకోలేని వారు చాలామంది ఉన్నారని, ఈ కార్యక్రమంలో పట్టాల మార్పిడి చేసుకోవాలని ఆయన తెలిపారు. ఉచితంగా ఈ పదకొండు రకాల సర్టిఫికెట్లను ప్రభుత్వం అందజేస్తుందని ఆయన తెలిపారు. అనంతరం ఎంపీడీవో ఆశాజ్యోతి మాట్లాడుతూ ప్రభుత్వం మీ దగ్గరకు వచ్చింది ఆధార్ కేంద్రం కూడా మీ దగ్గరే ఉంటుంది. మీకు ఏ సర్టిఫికెట్ కావాలన్నా ఉచితంగా చేయించుకోవచ్చు. ప్రభుత్వ పథకాలు ఏమైనా అందాలి అనుకుంటే జగనన్న సురక్ష కార్యక్రమంలో సర్టిఫికెట్లను అప్పటికప్పుడు మీరు తీసుకోవచ్చు కనుక ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ రాజకుమార్, అగ్రికల్చర్ అధికారి శ్రీనివాస్ జగనన్న సురక్ష మండల కన్వీనర్ గుణ బాబు, సచివాలయ కన్వీనర్ బచ్చలి బొజ్జన్నదొర, సర్పంచ్ సన్యాసమ్మ, ఎంపిటిసి సోని, వంతల శ్రీను, ఉపసర్పంచ్ నాగేశ్వరరావు, నాగమణి, కర్రినాయుడు, కార్యదర్శి చిరంజీవి, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ వికాస్ బ్యాంకులో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కారం చేయాలి



### గిరిజన సంఘం ఉపాధ్యక్షులు పాంగి ధనుంజయ్

చింతపల్లి, జూలై 5, ప్రభాతవార్త

స్థానిక గ్రామీణ వికాస్ బ్యాంక్‌లో నెలకొన్న ఖాతాదారుల సమస్యలు తక్షణమే పరిష్కారం చేయాలని గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాంగి ధనంజయ్ డిమాండ్ చేశారు. బుధవారం గిరిజన సంఘం ఆధ్వర్యంలో గ్రామీణ వికాస్ బ్యాంక్ ఎదుట ఖాతాదారులతో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంక్ ఖాతాదారులు సుమారు రెండు నెల నుంచి వారి ఖాతాలో జమ అయిన నగదును తీసుకునే వెలుసుబాటు లేకుండా బ్యాంక్ సర్వర్ నిలిపి వేశారని మండిపడ్డారు. చింతపల్లి గ్రామీణ వికాస్ బ్యాంకులో చింతపల్లి, జికె వీధి మండలాలకు చెందిన సుమారు 38,000 మంది ఖాతాదారులున్నారన్నారు. వారి ఖాతాల్లో వివిధ పథకాల క్రింద జమైన నగదును వ్యక్తిగత అవసరాల నిమిత్తం తీసుకోవాలంటే రూ.2 వేలకు మించి నగదు ఇవ్వడం లేదని అత్యవసరాలు ఉన్న ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బ్యాంకు మిత్రలు గ్రామాలకు వచ్చినప్పుడు వారివద్ద నగదు తీసుకుంటే వారు సేవా రుసుము వసూలు చేస్తున్నారని ఖాతాదారులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారన్నారు. అంతేకాకుండా ఏటీఎం ద్వారా కూడా డబ్బులు తీసుకోవటానికి అవకాశం లేకుండా ఉందాన్నారు.ఖాతాదారులు సుమారు 40 కి.మీ.దూరం నుండి వచ్చి సాయంకాలం వరకు పడిగాపులు కాస్తే రూ.2 వేలు కొద్ది మందికి యిచ్చి తిరిగి గ్రామాలకు వెళ్లడం జరుగుతుందని ఈ నగదు కొరకు 2,3 రోజులు 40 కి.మీ. నుంచి తిరగటానికి ఖాతాదారులకు సుమారు రూ.4 వందలు ఖర్చవుతుందని ఆయన మండిపడ్డారు.ఈ సమస్య 5 రోజులోగా పరిష్కరించ కుంటే ఖాతాదారులతో బ్యాంకు వద్ద నిరసన కార్యక్రమం ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ విషయమై గ్రామీణ బ్యాంక్ మేనేజర్ హర్షను వివరణ కోరగా స్టేట్ బ్యాంక్ వారు ప్రతీ రోజు మాకు రూ.20 లక్షలకు మించి నగదు ఇవ్వరన్నారు. వివిధ పథకాల క్రింద బ్యాంక్ ఖాతాదా రులకు సుమారు రూ.3.50 కోట్ల నగదు జమైందన్నారు.అందుకే వచ్చిన ఖాతాదారులలో కొద్దిమందికే నగదు చెల్లించ గలుగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల కార్యదర్శి సాగిన చిరంజీవి, నాయకులు మజ్జి రాంబాబు, ఖాతాదారులు వంతల రాము, సాగిన లోవరాజు, వంతల రాంబాబు, సిహెచ్ కొండల రావు, జె చిట్టిబాబు, పి రాంబాబు 150 మంది ఖాతాదారులు పాల్గొన్నారు.

## అన్నవరం గ్రామాన్ని పోలవరం ప్రాజెక్ట్ ముంపులో చేర్చాలని గిరిజనుల ధర్నా



విఆర్ పురం, జూలై 5, ప్రభాతవార్త

మండలంలోని రేఖపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోగల అన్నవరం గ్రామాన్ని పోలవరం ప్రాజెక్ట్ ముంపు మొదటి జాబితాలో చేర్చాలని, మంగళవారం ఆ గ్రామ గిరిజనులు స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఆందోళనాకారులకు టిడిపి నాయకులు బీరకా సూర్యప్రకాష్ రావు, బురకా కన్నారావు, సిపిఎం నాయకులు సోయం చిన్నబాబు, స్థానిక సర్పంచ్ పూనెం సరోజిని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బాదిత గిరిజనులు తమ సమస్యను పరిష్కరించాలని నినాదాలు చేశారు. ప్రభుత్వం తక్షణమే తమ గ్రామాన్ని మొదటి జాబితాలో చేర్చి పునరావాసం, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేశారు. అనంతరం వారు సీనియర్ అసిస్టెంట్ రవ్వా రామయ్యకు వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రం అందించారు. వినతి పత్రాన్ని పరిశీలించిన అధికారి, సమస్యను ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుకొని వెళ్తానని హామీ ఇచ్చారు.

## జగనన్న సురక్ష కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాలి : నర్సీపట్నం ఎంపిపి సుర్ల రాజేశ్వరి



నర్సీపట్నం, జూలై 5, ప్రభాతవార్త

జగనన్న సురక్ష కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాలని నర్సీపట్నం ఎంపిపి సుర్లరాజేశ్వరి అన్నారు. బుధవారం నర్సీపట్నం మండలం చెట్టుపల్లి సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ప్రజలకు మరింత ప్రభుత్వ సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో సీఎం జగన్మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని రూపొందించారన్నారు. ఈ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయమాధవి, వైస్ ఎంపీపీ ఇన్నం రత్నం, మండల సచివాలయ కన్వీనర్ వెంకటరత్నం, సచివాలయ కన్వీనర్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్స్ పాల్గొన్నారు.

## పోలవరం ప్రాజక్ట్ ముంపును మంత్రికి వివరించిన సిపిఎం బృందం



వి.ఆర్.పురం, జూలై 5, ప్రభాతవార్త

పోలవరం ప్రాజక్ట్ ముంపు ప్రాంతాల నిర్వాసితుల సమస్యలను సిపిఎం రాష్ట్ర కార్యాదర్శి వి.శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో ఆ పార్టీ బృందం బుధవారం రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి అంబటి రాంబాబును, అమరావతిలోని ఆయన చాంబర్‌లో కలుసుకొని వివరించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు గత ఏడాది సంభవించిన గోదావరి నది వరదలకు ముంపు ప్రాంతాల్లో జరిగిన నష్టం, ప్రజలు ఎదుర్కొన్న సమస్యలు, ప్రభుత్వం ద్వారా బాధితులకు అందాల్సిన సహాయ, సహాకారాలు అందకపోవటాన్ని మంత్రికి వివరించారు. ఇవే సమస్యలపై జూన్ 20న అల్లూరి సీతారామరాజు జిల్లా, ఎటపాక మండలంలో ప్రారంభమైన సిపిఎం పోలవరం పోరుయాత్ర, ముంపు గ్రామాల మీదుగా 400 కిమీ, 20 రోజులపాటు సాగి, జూలై 4న విజయవాడలో భారీ ప్రదర్శన, సభతో ముగిసిన విషయం తెలిసిందే. పాదయాత్ర సందర్భంగా ముంపు గ్రామాల్లోని ప్రజలు పాదయాత్ర బృందానికి వినతిపత్రాల ద్వారా వివరించిన సమశ్యలను నేతలు మంత్రి అంబాటికి వివరించి, వాటిని పరిష్కరించాలని కోరారు. అదే విధంగా ముంపు గ్రామాల్లోని నిర్వాసితులకు, పునరావాసం, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజిలు వెంటనే చెల్లించాలని, అదే విధంగా గోదావరినది వరదలకు సమయం ఆసన్నమైనందున, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని, ఇప్పటి నుండే వరద ప్రభావిత గ్రామాల్లో సహాయక చర్యలు చేపట్టాలని సిపిఎం నేతలు మంత్రిని కోరారు. సిపిఎం బృందం మంత్రి దృష్టికి తీసుకొని వెళ్ళిన సమశ్యలపట్ల ఆయన సానుకూలంగా స్పందించారు. మంత్రిని కలిసిన వారిలో పిడిఎఫ్ ఎంఎల్ సి లక్ష్మణ్ రావు, సిపిఎం రాష్ట్ర కార్యాదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారాం, రంపచోడవరం కార్యదర్శి బొప్పిన కిరణ్, జిల్లా కార్యాదర్శి వర్గ సభ్యులు మర్లపాటి నాగేశ్వరావు, జిల్లా కమిటి సభ్యులు పల్లపు వెంకట్ తదితరులు ఉన్నారు.

## జగనన్న సురక్ష అందరికీ ఉపయోగకరం : జెడ్పిటిసి రేగం మత్యలింగం



హుకుంపేట, జూలై 5, ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం అందరికీ ఉపయోగకరంగా ఉందని జడ్పిటిసి రేగం మత్స్యలింగం అన్నారు. హుకుంపేట మండలం గత్తం పంచాయితీ మద్దిపుట్టు గ్రామంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ముఖ్య అతిథిగా హాజరైన హుకుంపేట జడ్పిటిసి రేగం మత్స్యలింగం సర్టిఫికెట్లను అందించారు. ఈ సందర్భంగా మత్స్యలింగం మాట్లాడుతూ ఎటువంటి రుసుము తీసుకోకుండా ప్రజలకు అవసరమైన ధృవీకరణ పత్రాలు అందించేందుకు ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని తీసుకొచ్చిందన్నారు. ఈ కార్యక్రమంతో అర్హత ఉన్నా ఇప్పటికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల పొందని వారు ధృవీకరణ పత్రాలు తీసుకొని లబ్ధి పొందేందుకు అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా అధికారులే నేరుగా ఇంటిముంగిటకు వచ్చి సేవలు అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకట్రావు, ఆర్డబ్ల్యూఎస్ జెఈ రమేష్, పిఆర్‌జెఈ సంజీవ్, డిప్యూటీ తహశీల్దార్ రంగారావు, సర్పంచ్ పాడి పోతురాజు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు పెంపుడు కుక్కలకు ఉచిత వ్యాక్సిన్

హుకుంపేట, జూలై 5, ప్రభాతవార్త

ప్రపంచ జూనోసీస్ దినోత్సవాన్ని పురస్కారించుకుని పెంపుడు కుక్కలకు యాంటి రేబీస్ వ్యాక్సిన్ కార్యక్రమం గురువారం నిర్వహిస్తున్నట్లు స్థానిక పశువైద్యాధికారి డా.కూడా చరణ్ తెలిపారు. మండల కేంద్రాంలోని స్థానిక పశువైద్యా ఆస్పత్రిలో ఈ ఉచిత వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మండలంలోని కుక్కలు పెంచేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నర్సీపట్నం మున్సిపాలిటీని అగమ్యగోచరంగా మార్చేసిన వైసిపి పాలకులు

## జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ సూర్యచంద్ర



నర్సీపట్నం, జూలై 5, ప్రభాతవార్త

వైసిపి పాలనలో నర్సీపట్నం మున్సిపాలిటీ అగమ్యగోచరంగా మారిందని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర ఆరోపించారు. బుధవారం నర్సీపట్నం మునిసిపాల్టీ 21వ వార్డులో జనసేన నాయకులు చిరంజీవి శ్రీను, లంకా వీరపాత్రుడు ఆధ్వర్యంలో జనం కోసం జనసేన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర జనసైనికులతో కలిసి వార్డులోని ప్రతీ ఇంటికి వెళ్లి వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు జనసేన పార్టీకి ఒక్క అవకాశం ఇచ్చి పవన్ కళ్యాణ్‌ను ముఖ్యమంత్రిని చేయాలని కోరుతూ జనసేన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మున్సిపాలిటీలో సమస్యలు ఎక్కువయ్యాయన్నారు. వీధుల్లో రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా దయనీయంగా ఉందన్నారు. వార్డులో అపారిశుధ్యం రాజ్యమౌతుందన్నారు. కాలువల్లో పూడికలు తీయకపోవడం వల్ల దుర్గంధం వెదజల్లుతూ ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారన్నారు. ఈ వార్డులో ఇక్కడ సుజల స్రవంతి భవనం శిధిలావస్థకు చేరి కూలిపోయే స్థితిలో ఉందన్నారు. భారీ మంచినీటి ప్రాజెక్టు అని చెప్పి గోతులు తవ్వేసి పైపులు వేసి ఇప్పుడు అ పనులు ఏమయ్యాయని ప్రశ్నించారు. మున్సిపాలిటీలో ఉన్న పేదలకు టిడ్కో ఇళ్లు ఇప్పటికీ అందించలేదన్నారు. అమ్మబడి బటన్ నొక్కారు కానీ ఇంకా చాలా మంది లబ్దిదారులు అకౌంట్లలో డబ్బులు పడలేదన్నారు. మున్సిపాలిటీలోని ప్రతి వార్డులో చెత్తాచెదారంతో నిండి అధ్వాన్నంగా దర్శనమిస్తున్నాయన్నారు. అసలే వర్షాకాలం ప్రారంభం కావడంతో ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉందన్నారు. అలాగే పందుల బెడద తీవ్రంగా ఉందన్నారు. ఇళ్ల మధ్యలో పందులు స్వైరవిహారం చేస్తున్నాయని, దీనిపై అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా. కనీసం పట్టించు కోవలేదని వార్డు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు మున్సి పాలిటీలో అపారిశుద్యం, మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టిసారించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోయిన చిరంజీవి, బైన మురళి, రమణరాజు, డాక్టర్ నారాయణరావు, వేగిశెట్టి శ్రీను, పోలుపర్తి సూరిబాబు, బంగారు నాయుడు, జనసైనికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష సద్వినియోగపరచుకోండి



మాడుగుల, జూలై 5, ప్రభాతవార్త


జగనన్న సురక్ష పథకాన్ని ప్రజలందరూ సద్వినియోగపరచుకోవాలని తహశీల్దార్ పివి రత్నం విజ్ఞప్తి చేశారు. బుధవారం మాడుగుల ఒకటో సచివాలయం పరిధిలో నిర్వహించిన సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తహ శీల్దార్ మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు అవస రమైన 11 రకాల ధృవపత్రాలను అక్కడికక్కడే అందజేసే బృహత్తర కార్యక్రమమని చెప్పారు. గతంలో ఇలాంటి ధృవపత్రాలు పొందాలంటే ప్రయాసకు గురయ్యావారని కానీ ఈ ప్రభుత్వం ప్రజల సమస్యలను దృష్టిలో పెట్టుకొని ఎక్కడకక్కడ సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటుందని ప్రతి ఒక్కరు సభ్యునిగా మర్చిపోవాలని కోరారు. గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి, ఉపసర్పంచ్ శ్రీనివాసరావు, సచివాలయ కన్వీనర్ బి శ్రీనివాసరావు తదితరులు కూడా సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగపరచుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మొత్తం 630 ధృవపత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. గ్రామ కార్యదర్శి సిహెచ్ నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు పొలిమేర విజయలక్ష్మి, కుక్కర్ మహేశ్వరి, వార్డు సభ్యులు డి అచ్యుతం, వై హేమంత్, ఎస్ వాసు, ఆర్‌బి కే చైర్మన్ కే శ్రీధర్ పాల్గొన్నారు.

## నేడు పెంపుడు కుక్కలకు ఉచిత రేబిస్ వ్యాధి నిరోధక టీకా కార్యక్రమం

మాడుగుల, జూలై 5, ప్రభాతవార్త

ప్రపంచ జూనోసిస్ డే సందర్భంగా గురువారం మాడుగుల మండలంలో గల అన్ని పశువైద్య కేంద్రాల్లో పెంపుడు కుక్కలకి ఉచితంగా రేబిస్ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహించనున్నట్టు మాడుగుల ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డా.వీ చిట్టి నాయుడు బుధవారం తెలిపారు. కాబట్టి పెంపుడు కుక్కలు వున్న వారందరు ఈ అవకాశాన్ని వినియోగించు కోవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

## వైఎస్ జయంతి సందర్భంగా వివిధ సేవా కార్యక్రమాలు



చోడవరం, జూలై 5, ప్రభాతవార్త

ఈనెల 8వ తేదీన దివంగత మహానేత డా.వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని పురస్కరించుకొని చొడవరం నియోజకవర్గంలోని ఉన్న రోలుగుంట, రావికమతం, బుచ్చయ్యపేట, చోడవరం మండలాలలో ప్రత్యేక సేవ కార్యక్రమంలో నిర్వహించినట్టు స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా వై.ఎస్.ఆర్ విగ్రహాలను శుభ్రపరిచి నూతన రంగులతో అలంకరించడంతో పాటు, ఆరోజు పలు సేవా కార్యక్రమాలు అనగా పుస్తకాలు, పండ్లు, దుస్తుల పంపిణీ, అన్నదానం, రక్తదానం నిర్వహించేందుకు సమాయత్తం కావలసిందిగా పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు.

## చీడికాడ ఎంఈఓ 2గా బత్తిన నియామకం



మాడుగుల, జూలై 5, ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గం చీడికాడ మండల విద్యాశాఖ అధికారి 2గా బత్తి వెంకటరమణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనను మర్యాదపూర్వ కంగా కలిసిన చీడికాడ మండల ఏపీటిఎఫ్ మండల శాఖ తరపున స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సన్యాసినాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు ఎంఎంఎల్ నాయుడు, మండల అధ్యక్ష కార్యదర్శులు జిపిఏ నాయుడు, వరహామూర్తి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే పిఆర్‌టియు అధ్యక్షుడు శ్రీనివాస్ పాల్గొన్నారు. బత్తి వెంకటరమణ గతంలో వ్యాయామ దర్శకుడుగా పనిచేశారు. తర్వాత ఖండివరం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులుగా కూడా పనిచేశారు. జాతీయ స్థాయి లో ఎంతో మంది విద్యార్థులు క్రీడాకారులను తయారుచేశారు. అలాగే జాతీయ స్థాయిలో కోచ్‌గా, మేనే జర్‌గా విధులు నిర్వహించారు. పెదగోగాడలో సాధారణ రైతు కుటుంబంలో జన్మించి అంచెలంచెలుగా ఎదిగి చీడికాడ మండల విద్యాశాఖాధికారిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా చీడికాడ మండల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రజలకు అందుబాటులో జగనన్న సురక్ష



యలమంచిలి, జూలై 5,ప్రభాతవార్త

ప్రజలకు మరిన్ని సేవలందించేందుకు జగనన్న సురక్ష ప్రజలకు అందుబాటులో ఉంటుందని యలమంచిలి శాసన సభ్యులు యువి రమణ మూర్తి రాజు అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలో సోమ లింగపాలెం గ్రామంలో జగనన్న సురక్ష పనితీరును పరిశీలించారు. జగనన్న సురక్ష ద్వారా త్వరితగతిన పూర్తి అయిన సర్టిఫికెట్లను ఎమ్మెల్యే చేతుల మీద అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనలో ప్రజలకు సంక్షేమంతోపాటు, ఇల్లు లేని వారికి ఇల్లు, ప్రజలకు అవసరమైన 14 రకాల సేవలను జగనన్న సురక్ష ద్వారా సకాలంలోపూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్పర్సన్ రమా కుమార్ మాట్లాడుతూ వైసీపీ పాలనలో పార్టీలకతీతంగా అందరికీ సంపూర్ణ సంక్షేమ కల్పించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ, తహశీల్దార్ రాణి అమ్మాజీ, కమిషనర్ వీరయ్య టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీలక్ష్మి, ఆర్వో నీలిమ, డిపిఓ రాజ్యలక్ష్మి, ఇన్స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు, మెప్మా ఏపీఓ పద్మావతి, కౌన్సిలర్లు కర్రి లక్ష్మి, పండురి హరినాథ్, రాపేటి సంతోష్, ఎలమంచిలి మున్సిపల్ కన్వీనర్ కర్రి శివ, వైసిపి నాయకులు పిల్ల గోవిందయ్యల నాయుడు, ఎల్లపు గోపి, వేగి ఆదినారాయణ, భూలోక నాయుడు ఎల్లపు శ్రీను, మున్సిపల్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ జనరల్ బాడీ సమావేశం



యలమంచిలి, జూలై 5, ప్రభాతవార్త

జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ విశాఖపట్నంలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో సంఘ చైర్‌పర్సన్ మల్ల కొండ బాబు సంఘ ఆర్థిక పరిస్థితిని వివరిస్తూ సంఘాన్ని ఆదు కోవాలని కోరారు. ఈ సందర్భంగా పై విషయమును పరిశీలించుటకు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సీఈఓ డివిఎస్ వర్మ బుధవారం సంఘమును సందర్శించారు. సంఘ చైర్‌పర్సన్ మల్ల కొండబాబు సీఈవో వర్మను సత్కరించి సంఘ ఆర్థిక పరిస్థితులను వివరించారు. సానుకూలంగా స్పందించి పై అధికారులతో చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డీజీఎం ఎం.అశోక్ కుమార్ ఏజీఎం శ్రీనివాసరావు నోడల్ ఆఫీసర్ కిషోర్ బ్రాంచ్ మేనేజర్ లావణ్య ఫీల్డ్ ఆఫీసర్ అనంత్ కుమార్ సంఘ డైరెక్టర్లు పందిరి రాంబాబు ఎర్రం శెట్టి చిన్నబ్బాయి సంఘ సీఈవో పిల్లా మహాలక్ష్మి నాయుడు సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## అల్లూరి పరిశోధన వ్యాసాల సంకలనం ఆవిష్కరణ



భీమునిపట్నం, జూలై 5, ప్రభాతవార్త

భీమిలికి చెందిన ప్రముఖ రచయిత, ప్రభుత్వ ఉపాధ్యాయుడు పొత్తూరు రాజేంద్రప్రసాద్ వర్మ రాసిన విప్లవ జ్యోతి అల్లూరి జ్ఞాపకాలు పరిశోధన వ్యాసాల సంకలనం విజయవాడలో మంగళవారం జరిగిన అల్లూరి జయంతి సభలో ఆవిష్కరణ జరిగింది. టిడిపి అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, వైసిపి, బిజెపి, సీపీఐ జనసేన, లోక్ సత్తా తదితర పార్టీల రాష్ట్ర నాయకులు సమక్షంలో వర్మను సన్మానించి మెమెంటో బహూకరించారు. అల్లూరి జీవిత ఘట్టాలు ఎవరికి తెలియని అంశాలు వెలుగులోకి తీసుకుని వచ్చినందుకు అభినందించారు. ఉపాధ్యాయుడిగా రచయితగా మారిన్ని విజయాలు సాధించాలని కోరారు. కాగా వర్మ కథ నవల రచయితగా వందలాది కథలు రాశారు. ఎన్నో బహుమతులు అందుకున్నారు. ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న రాజేంద్రప్రసాద్ వర్మ గతంలో ముగ్గురు ముఖ్యమంత్రులతో పురస్కారాలు పొందారు. సీనియర్ జర్నలిస్ట్‌గా ఎన్నో మానవీయ కథనాలు వెలుగులోకి తెచ్చారు. భీమిలిలో వర్ధమాన రచయితల సంఘానికి అధ్యక్షునిగా వున్నారు. గత కొన్ని ఏళ్లుగా ఉపాధ్యాయ సంఘాలు అధ్యక్షుడుగా ఉన్న ఈయన ప్రస్తుతం పి.ఆర్.పి.యూ టీచర్ల సంఘానికి విశాఖ జిల్లా అధ్యక్షునిగా వున్నారు. ఈయన రాస్తున్న అల్లూరి పరిశోధన కథనాలు అన్ని రాజకీయ పార్టీల నాయకుల ప్రశంసలు పొందడం పట్ల భీమిలి ప్రజలు అభినందిస్తున్నారు.

## నేడు పెంపుడు కుక్కలకు ఉచితంగా టీకాలు

భీమునిపట్నం, జూలై 5, ప్రభాతవార్త

ప్రపంచ జూనోసిస్ డే సందర్భంగా భీమునిపట్నం ప్రాంతీయ పశు వైద్యశాలలో నేడు (గురువారం) పెంపుడు కుక్కలకు, వీధి కుక్కలకు ఉచితంగా యాంటీ రాబిన్ టీకాలు వెయ్యనున్నట్లు పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డా.బి.వెంకటరమణ తెలిపారు. భీమిలి పరిధిలో ఉన్న పెంపుడు కుక్కలు యాజ మాన్యలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు టీకాలు వేస్తామన్నారు. భీమిలితో పాటు అన్ని పశువైద్యశాలలో ఈ టీకాలు వేస్తారని అన్నారు. కుక్కల ద్వారా మనుషులకు వచ్చే ప్రాణాంతకారమైన వ్యాధి రాబిస్ అని అన్నారు. కుక్క చొంగ ద్వారా, కుక్క కాటు ద్వారా ఇది వ్యాప్తి చెందుతుంది. వ్యాధి లక్షణాలు బయట పడిన తర్వాత చికిత్స లేదన్నారు. ఈ వ్యాధి సోకుండా ఉండాలంటే కుక్కలకు ప్రతి సంవత్సరం రాబిస్ నిరోధక టీకాలు వేయించుకోవాలని సూచించారు.

## స్టీల్ ప్లాంట్ రక్షణ కోరుతూ చేపడుతున్న నిరసన దీక్షను జయప్రదం చేయండి



అరకులోయ, జులై 5, ప్రభాతవార్త


స్టీల్ ప్లాంట్ రక్షణ కోరుతూ ఈనెల 7న విశాఖ జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద, ఉత్తరాంధ్ర సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శులు చేపడుతున్న 24గం.ల నిరసన దీక్ష కార్యక్రమంను జయప్రదం చేయాలని అల్లూరి జిల్లా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్స కోరారు. బుధవారం స్థానిక గిరిజన సంఘం కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ ఈ నెల 7వ తేదీన స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం 24 గంటల నిరసన దీక్ష చేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ, స్టీల్ ప్లాంట్ అమ్మకానికి సిద్ధపడడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. కార్మికుల హక్కులు కాలరాస్తూ స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనుల కేటాయించకుండా, ఆంధ్ర రాష్ట్రానికి గుండెకాయ లాంటి స్టీల్ ప్లాంట్ అమ్మకానికి రాష్ట్ర ప్రభుత్వం మౌనంగా ఉండడానికి ఆంతర్యమేమని ప్రశ్నించారు. 64 గ్రామాల రైతులు 22 వేల ఎకరాల భూమి త్యాగం చేసిన రైతులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. స్టీల్ ప్లాంట్ సాధన కోసం 32 మంది ప్రాణాలు బలిదానం 64 మంది కమ్యూనిస్టు ఎమ్మెల్యేల పదవి త్యాగంతో సాధించిన విశాఖ ఉక్కును, నరేంద్ర మోడీ ప్రయివేటు వ్యక్తులకు అప్పగించాలని చూస్తే సహించేది లేదని అన్నారు. విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం మూడు సంవత్సరాల పాటు పోరాడుతున్నా, కనీసం స్పందించకుండా స్టీల్ ప్లాంట్ ప్రైవేటు వ్యక్తులకు దారాదత్తంపై రాష్ట్రంలో టిడిపి జనసేన పార్టీలు కూడా కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయకుండా రాయబారులు చేస్తున్నట్టు, ప్రచారానికి పరిమితం కావడం బాధాకరమన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం ప్రత్యక్ష పోరాటానికి దిగి, కార్మికులకు అండగా నిలబడి స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు సహకరించాలని అన్నారు. విలేకరుల సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కిండంగి రామారావు, డుంబ్రిగుడ పార్టీ మండల కార్యదర్శి ఎస్ బి.పోతురాజు పాల్గొన్నారు.

## జగనన్న లేఅవుట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

ఎస్.రాయవరం, జూలై 5, ప్రభాతవార్త

మండలంలోని కొత్త పోలవరం గ్రామంలో గల జగనన్న లేఅవుట్లను అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జగనన్న ఇళ్లను పరిశీలించిన అనంతరం, లబ్ధిదారులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా గల సమస్యలను గుర్తించి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం స్థానిక అధికారులతో మాట్లాడుతూ జగనన్న గృహాలను త్వరతగతిన పూర్తిచేయాలని, ఏమైనా సమస్యలు ఉంటే పై అధికారులకు తెలిపి సమస్యలు పరిష్కరించాలని, ఎటువంటి పెండింగ్ పనులు లేకుండా పూర్తి చేయాలని స్థానిక అధికారులను ఆదేశించారు. మండల డిప్యూటీ తహశీల్దార్ శ్యామ్ కుమార్, సర్పంచ్ మల్లె లోవరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి : ఎంపిడివో రామచంద్రమూర్తి



ఎస్.రాయవరం, జూలై 5, ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారానికై నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగించుకోవాలని ఎస్.రాయవరం ఎంపిడివో రామచంద్రమూర్తి అన్నారు. మండలంలోని కోరుప్రోలు గ్రామంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత కలిగి ప్రభుత్వ పథకాలు అందని వారు ఎవరైనా నేరుగా సచివాలయం వద్దకు వచ్చి ఈ కార్యక్రమం ద్వారా తగు పత్రాలు సమర్పించి లబ్ది పొందవచ్చునని, ఈ పథకంలో భాగంగా సుమారు 11 రకాల సమస్యలకు సత్వర పరిష్కారం జరిగేలా రూపకల్పన చేయడం జరిగిందని, ఈ కార్యక్రమంలో భాగంగా సమస్యల పరిష్కారానికి గ్రామ వాలంటీర్లు, సచివాలయ సిబ్బందితో పాటుగా, స్థానిక ప్రజాప్రతినిధులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ కె.శ్యామ్ కుమార్, సర్పంచ్ కె.గోపాలం, పిఎసియస్ అధ్యక్షులు చేకూరి రామచంద్ర రాజు, ఎంపిటిసి వెంకట లక్ష్మి,పంచాయతీ కార్యదర్శి రామలక్ష్మి, పంచాయితీ సిబ్బంది అప్పారావు, రాజు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు చిన్నదొడ్డిగల్లు సత్తెమ్మ తల్లి పండుగ.... ఘనంగా ఏర్పాట్లు....



నక్కపల్లి, జూలై 5, ప్రభాతవార్త

చరిత్ర కలిగిన మండలంలోని చిన్న దొడ్డి గల్లు సత్తెమ్మ తల్లి పండగ గురువారం ఘనంగా నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న అమ్మవారి దేవాలయానికి ఈ పండుగ సందర్భంగా నియోజకవర్గ నలుమూలల నుంచి భక్తులు పెద్ద ఎత్తున మొక్కుబళ్లు చెల్లించు కోవడానికి రావడం ఆనవాయితీ ఈ ఏడాది సకాలంలో వర్షాలు పడాలని పంటలు బాగా పండాలని, ఈ విధంగా ప్రత్యేక పూజలు నిర్వహించడానికి వేలాదిగా భక్తులు వస్తారని అంచనాలతో ఏర్పాట్లు చేశారు. చింతలపాటి కుటుంబీకులు, ఆలయ నిర్వాహకులు నడింపల్లి సూర్యనారాయణ రాజుల ఆధ్వర్యంలో ఏర్పాట్లు ఘనంగా చేశారు. ఈ పండుగను జయప్రదం చేయాలని కోరారు. ఎటువంటి అవాంఛనీయమైన సంఘటన జరగకుండా ఎస్సై శిరీష బందోబస్తు ఏర్పాటు చేశారు.

## చంద్రబాబు మూసేస్తాడు... జగన్ పునరుద్ధరిస్తారు...

5వ పేజీ తరువాయి..

మంది పాల ఉత్పత్తిదారులకు మెరుగైన ఆదాయం అందుతుందని అన్నారు. దీంతో చిత్తూరులో పాడిపరిశ్రమ తిరిగి పుంజుకుంటుందని అన్నారు.

### నేనున్నానని బాధితులకు సీఎం జగన్మోహన్‌రెడ్డి భరోసా....

చిత్తూరు జిల్లా తిరుగు ప్రయాణంలో సమస్యలు చెప్పుకున్న బాధితులకు సత్వరమే ప్రభుత్వం తరఫున సాయం చేయాలని సీఎం జగన్మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారని అన్నారు. కష్టాలు చెప్పుకున్న బాధితులకు తక్షణ వైద్య ఆర్థిక సాయం అందించాలని అధికారులకు సీఎం జగన్మోహన్‌రెడ్డి ఆదేశించారని విజయసాయిరెడ్డి తెలిపారు.

## సంక్షేమ పథకాల అమలే సర్కార్ పనితీరుకి కొలమానం

విశాఖపట్నం, జూలై 5, ప్రభాతవార్త

మాడుగుల మండలంలోని జాలంపల్లి సచివాలయం పరిధిలో గల శివారు గ్రామాలైన ఎల్. కొత్తపల్లి, గొప్పులపాలెం, మాదవీడు, సిరిపురం, గొప్పూరు, కుమ్మందాని పేట, కొత్త మామిడిపాలెం, రావిపాలెం, పెద్ద పిట్టగద్ద, చిన్న పిట్టగద్ద, జారపాలెం జాలంపల్లి, పాతూరు, కామకుంటం, కొండదిబ్బలలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు గడపగడపలో తిరుగుతూ అన్ని గ్రామాల్లో 12 రకాలైన పథకాల ద్వారా 3001 మందికి 16,79,42,00 కోట్ల రూపాయల సంక్షేమ లబ్ది చేకూర్చామని తెలిపారు. ప్రతి ఇంటికి మంచి నీరు అందించే దిశగా 2.3 కోట్ల రూపాయలతో అన్ని గ్రామాలకు మంచినీరు అందిస్తున్నామని, ఆవిధంగా 69 మంది లబ్దిదారులకు 1.24 కోట్ల రూపాయలతో జగనన్న ఇల్లు మంజూరు చేసామని మంత్రి తెలిపారు. అనంతరం నలభై లక్ష రూపాయలతో ఏర్పాటు చేసిన నూతన సచివాలయ భవనాన్ని ప్రారంభించారు. జలంపల్లిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు 20.9 లక్షల రూపాయలతోను, గొప్పుల పాలెంలో 12.75 లక్షల రూపాయలతో ఆధునీకరించిన నాడు-నేడు పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించి మెరుగైన ప్రతిభ కనబరిచిన అంగన్వాడీ కేంద్ర నిర్వాహకులను మంత్రి సన్మానించారు. నూతన అంగన్వాడీ కేంద్రాలకు ప్రతిపాదన సిద్ధం చేయమని అధికారులను సూచన చేశారు. కొండ వీధి నుండి కామ కుంటం గ్రామానికి రోడ్డు నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కే రమణమ్మ, ఎంపిపి వి రామధర్మజ, వైస్ ఎంపిపి టి రాజారామ్, ఎంపిడిఓ. పి మీనా కుమారి మండల గ్రామ స్థాయి అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మంత్రి అమర్నాథ్‌ని కలిసిన కియా మోటార్స్‌ప్రతినిధులు

విశాఖపట్నం, జూలై 5, ప్రభాతవార్త

రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ను కియా మోటార్స్ ప్రతినిధులు గురువారం స్థానిక సర్క్యూట్ హౌస్‌లో కలుసుకున్నారు. కియా మోటార్స్ కంపెనీ గడిచిన నాలుగు సంవత్సరాలలో 10లక్షల కార్ల ఉత్పత్తిని పూర్తి చేసుకున్న నేపథ్యంలో ఈనెల 13వ తేదీన అనంతపురంలో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమానికి మంత్రి అమర్నాథ్ ను ఆహ్వానించారు కియా మోటార్స్ డాంగ్ లీ తదితరులు మంత్రి అమర్నాథ్‌తో మాట్లాడుతూ గడిచిన నాలుగు సంవత్సరాలలో తమ కంపెనీ ఎదుగుదలకు ప్రభుత్వం ఇచ్చిన సహాయ సహకారాలు కృతజ్ఞతలు తెలియజేశారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ సహకారంతో భారతదేశంలో కియా కంపెనీ ఆటోమోటివ్ మ్యానుఫ్యాక్చరింగ్ భారతదేశంలో కియా కంపెనీ ఆటోమోటివ్ మ్యానుఫ్యాక్చరింగ్ రంగంలో ఉన్నత శిఖరాలకు చేరుకుందని చెప్పారు. 13వ తేదీ జరిగే కార్యక్రమంలో కంపెనీ తయారుచేసిన 10లక్షల కారు విడుదల మంత్రి అమర్నాథ్ డాంగ్ లీ కోరారు.

## 25వార్డులో జీవీఎంసీ స్కూల్‌లో అదనపు అంతస్తుకు శంకుస్థాపన

5వ పేజీ తరువాయి..

జరిగింది. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ ఛైర్మన్ కె కె రాజు పాల్గొని కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ విజయలక్ష్మి 14వ వార్డు కార్పొరేటర్ కె అనిల్‌కుమార్‌రాజు, ఏపిడిఇ దుర్గ ప్రసాద్ ఏఈ గుప్తా, హైస్కూల్ హెచ్ఎంశాంతికుమారి, మేడమ్ ప్రైమరీ స్కూల్ హెచ్ఎం దేముడుబాబు, 25వ వార్డు నాయకులు భోగాపల్లి గోవింద్ సమ్మెట్ల వెంకటేశ్ హరికృష్ణ సన్నీ స్కూల్ సిబ్బంది సచివాలయ సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## పశ్చిమ నియోజకవర్గంలో కోట్ల రూపాయలతో మౌలిక సదుపాయాలు కల్పన

5వ పేజీ తరువాయి..

వికలాంగులకు రెండు వీల్ కుర్చీలను అందజేశారు. ఈకార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ పశ్చిమ నియోజకవర్గం 59వ వార్డు అధ్యక్షులు పుర్రె సురేష్, వార్డు ఇంచార్జిరేవల సత్యనారాయణ, మార్కెటింగ్ డైరెక్టర్ మక్క వరలక్ష్మి సచివాలయం కన్వీనర్లు సన్యాసిరావు ఆదినారాయణ భూపతి పై సత్యనారాయణ సచివాలయాలు పెంటారావు ఆదినారాయణ వైఎస్ఆర్సీపీ నాయకులు ఖాన్ రాము, ఐ అప్పారావు, శ్రీను, గిరి డి సత్యనారాయణ, రమణి, సచివాలయం సిబ్బంది వాలంటీర్లు గృహ సారదులు పాల్గొన్నారు.

## 51వ వార్డు అభివృద్ధిపనులకు శంకుస్థాపన చేసిన కెకె రాజు

5వ పేజీ తరువాయి..

రూపాయల వ్యయంతో మహత్మకాలనీలో డ్రైన్లు కల్వర్టుల పనులకు సంబంధించి శంకుస్థాపన కార్యక్రమం 51వ వార్డు కార్పొరేటర్ రేయ్యి వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ ఛైర్మన్ కె కె రాజు పాల్గొని కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో డిఈ భరణి, 51వ వార్డు నాయకులు తిరుమలరావు రత్నం వరలక్ష్మి, ధర్మవతి రాజేశ్వర రావు, శ్యామ్ గణేష్ రాణి వినోద్ ధర్మేంద్ర త్రినాథ్ రమణ, ఎల్లజి గ్రామ పెద్దలు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## డిజైన్ థింకింగ్ అంశంపై ....

విశాఖపట్నం, జూలై 5, ప్రభాతవార్త

ఆంధ్రవిశ్వవిద్యాలయం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చైర్ ట్రాన్స్ డిసిప్లినరీ రీసెర్చ్ హబ్‌ల సంయుక్త నిర్వహణలో ఈనెల 7, 8 తేదీలలో డిజైన్ థింకింగ్ ట్రాన్స్ డిసిప్లినరీ చాలెంజెస్ అండ్ ఆపర్చునిటీస్ అంశంపై జాతీయ సదస్సును నిర్వహిస్తున్నట్లు ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం ఏయూ సెనేట్ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సదస్సు వివరాలు వెల్లడించారు. సదస్సును కుల్లపతి ఉదయం కేంద్ర సామాజిక న్యాయ, సాధికారిత మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి ఏ నారాయణ స్వామి ముఖ్య అతిథిగా హాజరై సదస్సును ప్రారంభిస్తారు. సదస్సులో ఎన్ఐటీటీటీఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఉష. శ్రీనివాసరావు, ప్రముఖ డిజైన్ థింకింగ్ నిపుణులు ఐఐఎస్ ఎస్ ఇఎన్ఏస్ సంస్థ వ్యవస్థాపక సంచాలకులు సాయిరాం బొల్లాప్రగడ కీలకోపన్యాసం అందిస్తారు. సదస్సుకు దేశ వ్యాప్తంగా 886మంది ప్రతినిధులు హాజరవుతున్నారు. సదస్సుకు 1500కు పైగా పరిశోధన పత్రాలు వచ్చాయని వీటిలో కేవలం 452పరిశోధన పత్రాలను ఎంపిక చేసి సదస్సులో చర్చించడం జరుగుతుందన్నారు. సదస్సును 33అంశాలపై నిర్వహిస్తున్నామన్నారు. సదస్సులో సమర్పించిన పరిశోధన పత్రాలతో నాలుగు పుస్తకాలు తీసుకువస్తామని ఇంజనీరింగ్ విభాగంలో రెండు ఆర్ట్స్ న్యాయ శాస్త్రాలకు ఫార్మసీ-సైన్స్ కోర్సులకు ఒక్కో పుస్తక రూపంలో తీసుకురావడం జరుగుతుందన్నారు. అదే విధంగా ప్రఖ్యాత స్ప్రింగర్ సంస్థ అత్యుత్తమ పరిశోధనలను అందించడానికి డిజైన్ థింకింగ్‌ఎంతో అవసరమని తెలిపారు. దీనికి రానున్న కాలంలో ఎంతో ప్రాముఖ్యం ప్రాధాన్యత పెరుగుతుంది దీనిని గుర్తించి సదస్సు అంశం ఎంపిక చేసామన్నారు.మానవ కేంద్రీకృత ఆలోచన విధానంగా ఇది నిలుస్తుందన్నారు. ఏయూ విభిన్న శాస్త్ర అంశాలలో నవ్య పరిశోధనలకు జరిపే దిశగా ట్రాన్స్ డిసిప్లినరీ రీసెర్చ్ హబ్‌ను నెలకొల్పడం జరిగిందన్నారు. ఏయూకు అనుబంధంగా పనిచేస్తున్న డిగ్రీ పీజీ కళాశాలల్లో పనిచేస్తున్న పరిశోధన మార్గదర్శకులు అందించే అర్హత కలిగిన వారిని తీసుకుని దీనిని నిర్వహించడం జరుగుతోందన్నారు. విభిన్న శాస్త్రాలను అనుసంధానం చేసే కేంద్రంగా ఏయూ టీడీఆర్ హబ్ నిలుస్తోందన్నారు. ఇదే విధానంలో కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన నూతన విద్య విధానం 2020 ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం సైతం నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ ను ఏర్పాటు చేసిందన్నారు. విలేకరుల సమావేశంలో అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ సదస్సు కన్వీనర్ ఆచార్య ఎం జేమ్స్ స్టీఫెన్ సమ కన్వీనర్లు ఆచార్య ఎస్ హరినాథ్ ఆచార్య బి ముని స్వామి తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి రవాణాపై .....

5వ పేజీ తరువాయి..

టాస్క్‌ఫోర్సకు ప్రత్యేక ఆదేశాలు ఇచ్చారు. ఈ మేరకుసిటి టాస్క్‌ఫోర్స్ ఎసిపి త్రినాధరావు ఆదేశాల మేరకు సిటిఎఫ్ బృందాలుగంజాయి వినియోగం, రవాణాలపై ఫోకస్ పెట్టారు. రైల్వేన్యూకాలనీలో గంజాయివిక్రయాలు జరుగుతున్నట్టు పక్కా సమాచారంరావడంతోమంగళవారంరాత్రి ఆ ప్రాంతంపై నిఘా పెట్టారు. ఈ మేరకు మాడుగుల ఏజెన్సీ నుంచి గంజాయి తీసుకొచ్చి రైల్వేన్యూకాలనీ ప్రాంతంలో విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న రవీంద్రనగర్, ఆరిలోవకు చెందిన అలంకరి పాలురాజు, జెకె వీధికిచెందిన గిర్లసురేంద్ర , ఎఎస్ఆర్ జిల్లాకు చెందిన పోతరంగి చిన్నంనాయుడు, జి.మాడుగులకు చెందిన కోళ్ళపారి శ్రీనుబాబు, గవర కంచరపాలెంకుచెందిన తిరువాడ చలపతిలను అదుపులోకి తీసుకున్నారు. వీరిలో కొలపల్లె శ్రీను బాబుపై జి.మాడుగుల పోలీస్‌స్టేషన్లో నకిలీ మావోయిస్టుకేసు ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. తదుపరి విచారణ అనంతరం నిందితులను నాల్గవ పట్టణ పోలీసలకు అప్పగించారు. ఫోర్త్ టౌన్ సిఐ శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసులో మరికొంతమంది ప్రమేయం ఉండడంతో వారికోసం గాలిస్తున్నారు.

## రోడ్డు ప్రమాదాల నియంత్రణ ...

5వ పేజీ తరువాయి..

తీసుకొచ్చారు. బుధవారం నగర ఆర్మ్‌డ్ రిజర్వు మైదానంలో నగర పోలీస్ కమిషనర్ డా.సియం. త్రివిక్రమవర్మ నగర పోలీసు ఉన్నతాధికారులతో కలిసి పలు ట్రాఫిక్ పరికరాలను ప్రారంభించారు. విశాఖ డైరీ, ఆలీవ్‌సతీష్, నార్త్ ఇండియన్ అసోసియేషన్ సౌజన్యంతో రూ.13,13,690లు విలువగల సిగ్నేచర్ బోర్డ్స్, ట్రాఫిక్ బారికేడ్లు, రేడియం జాకెట్లు, థెర్మోప్లాస్టిక్ రెహీటెడ్ పెయింటింగ్ మిషిన్, లాంగ్ ఫోల్డింగ్ బారికేడ్‌లు ట్రాఫిక్ పరికరాలను పోలీస్ కమిషనర్ త్రివిక్రమవర్మ సమక్షంలో ట్రాఫిక్ విభాగానికి అందించారు. ఈ సందర్భంగా సిపి త్రివిక్రమవర్మ మాట్లాడుతు నగరంలో జరిగే రోడ్డుప్రమాదాలను అరికట్టుడంలో , నగర ట్రాఫిక్‌ను సరళీకృతం చేయడంలో, రోడ్డుప్రమాదాల బారిన పడకుండా ప్రజలను జాగృతం చేయడంలో ఈ పరికరాలు పూర్తిగా సద్వినియోగించుకుంటామన్నారు. పరికరాలు సమకూర్చిన విశాఖ డైరీ, ఆలీవ్ సతీష్, నార్త్ ఇండియన్ అసోసియేషన్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసారు.

## టీడీపీని గెలిపించాల్సిన బాధ్యత ప్రజలదే

### వివిధ పార్టీల నాయకులకు టీడీపీ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్



పాడేరు, జూలై5, ప్రభాతవార్త

అరకు నియోజకవర్గం పెదబయలు మండలం లక్ష్మీపేట పంచాయతీలో సుమారుగా ఐదు గ్రామాల ప్రజలతో లక్ష్మీపేట గ్రామంలో సుమారుగా ఐదు గ్రామాల మండల అధ్యక్షురాలు శికరి సుకుమారి, మాజీ సర్పంచ్ నరంజి ప్రసాద్, బత్తిరి రామారావు ఆధ్వర్యంలో భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో అరకు నియోజకవర్గం ఇంచార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమారుగా ఐదు గ్రామాల వైసీపీ పార్టీ నాయకులు మాజీ వార్డు మెంబర్ తాళబు రమణమ్మ, గ్రామ పెద్ద కాకరి బంగారయ్య, కాకరి లక్ష్మయ్య సూరిబాబు, కిల్లో వెంకట్, గణేష్‌తో సహా మహిళలు సుమారు 150 కుటుంబాలకు మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ తెలుగుదేశం పార్టీ కండువా కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వాంచడం జరిగింది అనంతరం మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం చేసిందేమీ లేదని లక్ష్మీపేట గ్రామంలో కనీసం సీసీ రోడ్డు డ్రైనేజి మంజూరు చేయలేని దుర్మార్గ పాలన సాగుతుందని వీధిలో నడవటానికి కనీసం అవకాశం లేకుండా వర్షం పడితే బురద మాయంగా మారుతుందని కాలు పెట్టలేని పరిస్థితి ఏర్పడుతుందని గిరిజన ప్రాంతంలో నలుగున్నరా సంలు గడిచిన కనీసం ఒక్క అభివృద్ధి పనులు చేసిన దాఖలు లేవని గిరిజన ప్రాంతంలో అయిపట్టు వంటి జీవో నెం.3 వైసీపీ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తరవాత నిర్వీర్యం చేసిన దుర్మార్గపు జగన్ పాలన తెలుగుదేశం పార్టీ గిరిజన నిరుద్యగుల కోసం అమ్మాలోకి తెచ్చిన జీవో నెం.3 ద్వారా అనేక మంది గిరిజన నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీ చంద్రబాబు నాయుడిదే నని మహానాడు మినీ మేనిపెస్టో ఆవిష్కరణ చేసి తెలుగుదేశం పార్టీ పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోకరంగా ఉందని రాబోయే ఎన్నికలో చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ప్రజలు వైసీపీ ప్రభుత్వంలో సంతోషంగా లేరని ఎక్కడ చూసిన సమస్యలే దర్శనం ఇస్తున్నాయాని 2024వ ఎన్నికలో తెలుగుదేశం పార్టీ గెలుపుకు ఖాయమని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు శికరి సుకుమారి, ఉపాధ్యక్షులు పాంగి నాగేశ్వరరావు,వైస్ ఎంపీపీ పాంగి సోన్నే, మాజీ సర్పంచ్ తైసాబు త్రినాథ్, రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజర్ సెక్రటరీ సాగర సుబ్బారావు, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి బాకూరు వెంకటరమణ రాజు, టీడీపీ డివిజన్ నాయకులు పాంగి పాండురంగ స్వామి, అరకు పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు తామర్ల సత్యనారాయణ, అరకు వేలి మాజీ వైస్ ఎంపీపీ పొద్దు అమ్మన్న అడుగులపుట్టు సర్పంచ్ కొర్ర నూకరాజు, హుకుంపేట ఎంపీటీసీ కొమ్మ రమ,అరకు పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి శికరి వెంకటేష్, నరంజి ప్రసాద్ మాజీ సర్పంచ్ నరంజి కమల, మండల మహిళా అధ్యక్షురాలు కిముడు మహేశ్వరీ, అరకు అసెంబ్లీ ఎస్టీ సెల్ అధ్యక్షులు సల్లంగి రవి కుమార్, మాజీ వైస్ సర్పంచ్ మర్రిచ్చేట్టు అప్పలనాయుడు, మాజీ ఎంపీటీసీ కటారి బాలం నాయుడు, మాజీ కో ఓప్షన్ చైర్మన్ కొర్ర లక్ష్మణ్, వార్డు మెంబర్ కిముడు తిరుపతి, అరకు అసెంబ్లీ ఐటీడీపి కో కన్వీనర్ ఉబ్బేటి శివ సాగర్‌లో, టీడీపీ సీనియర్ నాయకులు పాంగి దన్ను లకే రమణ దొర, శికరి వెంకటరమణ, కాకరి రామబాబు, కాకరి జీవన్ కోటి, ధనుంజయ, మేఘరాజు, నాగేంద్ర, బొండ గణేష్, టీడీపీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### టీడీపీ మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ కిడారి సర్వేస్వరరావు హయాంలో

## మంజూరైన రోడ్డు పనులు వేగవంతం చేయండి

### ఐటీడీఏ పిఓతో మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్

పాడేరు, జూలై 5, ప్రభాతవార్త



పెదబయలు మండలంలో తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గం ఇంచార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పర్యటనలో భాగంగా ఐటీడీఏ పిఓ వి.అభిషేక్‌తో మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడారు. ఈ సందర్భంగా కిడారి మాట్లాడుతూ గత తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ కిడారి సర్వేశ్వరరావు హయాంలో చింతలవీధి నుండి జోలాపుట్టు వరకు రోడ్డు విస్తీర్ణం కోసం మంజూరు చేయడం జరిగిందను రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తరవాత రోడ్డు పనులు చేయడంలో అలసత్వం వహిస్తున్నారని రోడ్డు వెడల్పు లేని కారణంగా ఎక్కడ పడితే అక్కడ ప్రమాదాలు జరుగుతూ ప్రజలు ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితి ఉందని రోడ్డు పనులు వేగవంతం చేయాలనీ మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు శికరి సుకుమారి, రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజర్ సెక్రటరీ సాగర సుబ్బారావు, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి బాకూరు వెంకటరమణ రాజు, దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, అండీభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ, మాజీ సర్పంచ్ తైసాభూ త్రినాథ్, అరకు పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి శికరి వెంకటేష్, ఎంపీటీసీ రమ సీతగుంట వార్డు మెంబర్ కిముడు తిరుపతి, టీడీపీ లైకోన్, మహేశ్వరీ, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్హులెవ్వరూ పథకాలకు దూరం కాకుడదు

### వాలంటీర్లదే కీలక పాత్ర -703 ధృవపత్రాలు పంపిణీ : ప్రత్యేకాధికారి గోవింద రాజులు



పాడేరు, జూలై5,ప్రభాతవార్త

అర్హులెవ్వరూ ప్రభుత్వ పథకాలకు దూరం కాకూడదని వారికి అవసరమైన ధృవపత్రాలు జారీ చేయటానికి ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి డిపిఆర్ఓ పి.గోవింద రాజులు సూచించారు. బుధవారం జి.మాడుగుల మండలం శోలభం-1, గడుతూరు సచివాలాయాల పరిధిలో ఏర్పాటు చేసిన జగనన్న శిభిరాలలో పాల్గొన్న ప్రత్యేకాధికారి మాట్లాడుతూ అర్హత కలిగినప్పటికీ సంక్షేమ కార్యక్రమాలకు సంభందిత ధృవపత్రాలు లేక సంక్షేమ ఫలాలు అందుకోలేని వారి కోసం వాలంటీర్లు ఇంటింటి సర్వే నిర్వహించి ప్రజలతో మమేకమై వారి అవసరాలను గుర్తించి ధృవ పత్రాలు జారీకి కృషి చేస్తున్న వాలంటీర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని అభినందించారు. ఐనప్పటికీ కొన్ని ప్రాంతాలలో వాలంటీర్లపై ఫిర్యాదులు వస్తున్నందున వారు మరింత అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. జగనన్న సురక్ష పథకంలో గుర్తించబడిన 11 రకాల సేవలను లబ్దిదారులకు ఉచితంగా అందించటం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. బుధవారం మండల పరిధిలో గల శోలభం-1 సచివాలయ ఫరిధిలో 563 టోకెన్లు నమోదు కాగా 507 ఆన్లైన్ చేయడం జరిగిందని, 363 ధృవపత్రాలు పంపిణీ చేయటం జరిగిందని, అదే విధంగా గడుతూరు సచివాలయ ఫరిధిలో 1423 టోకెన్లు నమోదు కాగా 519 ఆన్లైన్ చేయడం జరిగిందని, 340 ధృవపత్రాలు పంపిణీ చేయటం జరిగిందని తద్వారా జగనన్న సురక్ష కార్యక్రమంలో 703 ధృవపత్రాలు లబ్ధిదారులకు పంపిణీ చేయటం జరిగిందని వివరించారు. అదేవిధంగా ఈ నెల ఏడవ తేదీన గెమ్మెలి, వంజరి-1 సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాలలో ఎంపిపి కె. పద్మ, తహశీల్దార్ అప్పలస్వామి, ఎంపిడిఓ చంద్ర శేఖర్, ఎటిడబ్ల్యుఓ పాల్, సిడిపిఓ సువర్ణమ్మ, జేసిఎస్ ఇంచార్జ్ లెంకల కళ్యాణ్, సర్పంచులు హనుమంత రావు, కె.అప్పలమ్మ, వైస్ ప్రసిడెంట్ కె. చిన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

### గర్భిణులకు స్కానింగ్ తీసే విధంగా చర్యలు తీసుకోవాలని

## డాక్టర్‌ని కోరిన మండల మహిళా అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ



ముంచంగిపుట్టు, జూలై 5, ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గం ఇంచార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు ప్రభుత్వ ఆసుపత్రిలో తెలుగుదేశం పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ పరిశీలించారు ఈ సందర్భంగా గర్భిణులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం కిల్లో సన్యాసమ్మ మాట్లాడుతూ పీహెచ్‌గా ఉన్న ఆసుపత్రిని సిహెచ్‌సిగా మార్చిన ఘనత తెలుగుదేశం పార్టీదే నని గత నెల రోజుల నుండి గర్భిణులకు స్కానింగ్ లేక మైదాన ప్రాంతానికి వెళ్ళి స్కానింగ్ తీయించుకోవాలంటే చాలా ఇబ్బందికరంగా ఉందని తక్షణమే ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు స్పందించి గర్భిణులకు స్కానింగ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డాక్టర్‌ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తమర్భ మురళి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## లెప్రసీ వ్యాధి గుర్తింపు ప్రచార కార్యక్రమం నిర్వహించిన వైద్యాధికారులు

### ప్రారంభ దశలోనే వ్యాధిని గుర్తించేలా అవగాహన

గూడెంకొత్తవీధి, జూలై 5, ప్రభాతవార్త



మండలంలో అల్లూరి సీతారామరాజు జిల్లా టీబి కంట్రోల్, జిల్లా లెప్రసి అధికారి డాక్టర్ విశ్వేశ్వర నాయుడు ఆధ్వర్యంలో జికెవీధి, జర్రిల, పెద వలస, సప్పర్ల వైద్యాధికారుల సమక్షంలో లెప్రసి వ్యాధి గుర్తింపు ప్రచార కార్యక్రమం నిర్వహిం చారు. రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసి లెప్రసీ వ్యాధి లక్షణాలు ప్రారంభ దశలోనే గుర్తించడానికి ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. అన్ని వ్యాధుల లాగా ఈ వ్యాధి లక్షణాలు త్వరగా బయటపడవని సుమారు రెండు సంవత్స రాల నుండి ఐదు సంవత్సరాల కాలం పడుతుందని ప్రారంభ దశలోని లక్షణాలు గుర్తించి ఆరు నెలల బహుళ ఔషధ చికిత్స అందిస్తే అంగవైకాల్యానికి గురికాకుండా కాపాడవచ్చని తెలిపారు. ఈ వ్యాధి మైక్రో బ్యాక్టీరియా లెప్రే అనే క్రిమి ద్వారా వ్యాపించి శరీరానికి నరాలకు సాకుతుందని వివరించారు. మానవ శరీరంలో ఈ క్రిమి ప్రవేశించడానికి 12 నుండి 14 రోజులు పడుతుందని ఈ వ్యాధి సోగ కుండా తగు జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ప్రతిరోజు ఆశా కార్యకర్తలు ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈఓలు, పిహెచ్ఎన్‌లు, హెచ్విలు, హెచ్ ఎస్‌లులో హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## నూతన బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలిగా మాజీ కేంద్ర మంత్రులు దగ్గుపాటి పురెందేశ్వరికి శుభాకాంక్షలు

### బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు



పాడేరు, జూలై 5, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు పాడేరు జిల్లా బీజేపీ పార్టీలో జిల్లా బీజేపీ ముఖ్యమైన నాయకులు సమావేశం జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు ఆధ్వర్యంలో బీజేపీ జిల్లా ఇంచార్జ్ పరశురామ రాజు సమక్షంలో నిన్న నూతన ఆంధ్రప్రదేశ్ బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన పురందేశ్వరికి శుభాకాంక్షలు తెలియజేసారు.తరువాత పార్టీ సంస్థాగత నిర్మాణ పనుల్లో బూత్ కమిటీ, శక్తి కేంద్ర ఇంచార్జ్, మండల ఇంఛార్జీలు నిమ్మిచడానికి శత్రస్థాయి పార్టీ నిర్మాణ చేసి 2024వ సంవత్సరం జరగబోయే ఎన్నికల లక్ష్యంగా పని చేయాలని ముఖ్యాతిధిగా పాల్గొని బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు జిల్లా ముఖ్యమైన నాయకులకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మట్టం శాంతకుమారి, బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు, జిల్లా ఇంచార్జ్ పరశరమ రాజు,జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు, పాడేరు అసెంబ్లీ కన్వీనర్ కూడా కృష్ణారావు,పాడేరు అసెంబ్లీ కో-కన్వీనర్ జైతి ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షులు శరభ వేమన బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణా, డా.రాఘవేంద్ర, జిల్లా కోశాధికారి ఆనందరావు, జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు తంగుల సత్యవతి, మండల అధ్యక్షులు సుబ్బారావు, మండల ప్రధాన కార్యదర్శిలు అచ్చుత్, మండల మోర్చా నాయకులు కొండకించంగి ఆనంతయ్య, పాంగి సురేష్, కిల్లో గణేష్, జిల్లా పార్టీ కార్యాలయం ఇన్‌చార్జ్ త్రినాధ్, జిల్లా విస్తరక్ పవన్ మరియు ముఖ్యమై నాయకులు పాల్గొన్నారు. జీకేవీధి మనం వార్తాపత్రిక పాత్రికేయుని అంత్యక్రియలకు పాల్గొని పాడే మోసిన ప్రజా ప్రతినిధులు

## దిగ్భ్రాంతిలో ఉన్న కుటుంబానికి మేమున్నామంటూ భరోసా కల్పించిన పలువురు

గూడెంకొత్తవీధి, జూలై 5, ప్రభాతవార్త



మండల కేంద్రంలో మనం వార్తాపత్రిక విలేఖరిగా పనిచేస్తున్న మాధురి బాలకృష్ణ(45) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతూ పలుమార్లు ఆసుపత్రులకు చేరి కోలుకొని తిరిగి అనారోగ్యానికి గురై చింతపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆరోగ్యం క్షీణించడంతో మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు తుది శ్వాస విడిచారు. కుటుంబీకుల సమక్షంలో బుధవారం అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు రాజకీయ ప్రజా ప్రతినిధులు హాజరై నివాళులు అర్పించారు.పెద్దదిక్కు కోల్పోవడంతో దిగ్భ్రాంతికి గురైన కుటుంబానికి మేమున్నామంటూ భరోసానిచ్చారు. స్వయానా పాడేమోసి మానవత్వం చాటుకున్నారు.

## రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు కాంతారావు యాదవ్ ఆకస్మిక తనిఖీలు



నర్సీపట్నం, జూలై 5, ప్రభాతవార్త

బుధవారం నర్సీపట్నంలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యు లు బక్క ముంతల కాంతారావుయాదవ్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ముందుగా నర్సీపట్నంలోని రేషన్ డిపోలు, కొత్తబయపురెడ్డిపాలెంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రాలను పరిశీలించారు. రేషన్ డిపో 43లో నిల్వ చేసిన బియ్యం నాలుగు బస్తాలు అధికంగా ఉన్నట్లు గుర్తించి వాటిపై కేసు నమోదు చేయాలని ఆదేశించారు. దీనిపై సమాధానం చెప్పాలని డీలర్ శివాజీని ప్రశ్నించారు. అదేవిధంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో భోజనం పరిశీలించి విద్యార్థులతో మాట్లాడుతూ మెనూ సక్రమంగా అమలు చేస్తున్నారా లేదా పాఠ్యాంశాలు బోధన ఉపాధ్యాయులు ఏ విధంగా చెబు తున్నారని పిల్లల్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడి నుంచి వేములపూడి అంగన్వాడి కేంద్రాల ను జడ్పీ హైస్కూల్ బాలురు పాఠశాలలో పరిశీలించి అక్కడ భోజనం ఏ విధంగా పెడుతుందోనని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఐసిడిఎస్ అధికారులు, ఎఎస్ డబ్ల్యూఓ తదితరులు పాల్గొన్నారు.

## పేకేటి రాజారావు మా పార్టీ కాదు... కిషన్ మోర్చా ఉత్తరాంధ్ర కన్వీనర్ పాకలపాటి

నక్కపల్లి, జూన్ 5, ప్రభాతవార్త



మండలంలోని ఉద్దండపురం గ్రామానికి చెందిన పేకేటి రాజారావు భారతీయ జనతా పార్టీతో ఎటువంటి సంబంధం లేదని అసలు ఆయన ఏ పార్టీకి చెందిన వారిని బిజెపి ఉత్తరాంధ్ర కిసాన్ మోర్చా కన్వీనర్ పాకలపాటి రవిరాజు ప్రశ్నించారు. బుధవారం నక్కపల్లి బిజెపి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రాజారావుకు బిజెపికి ఎటువంటి సంబంధం లేదని ఏనాడు కూడా పార్టీలో స్థిరంగా ఉండలేదని అన్నారు. ఆయన ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీకే నష్టం తప్ప ఆయనవల్ల పార్టీకి వచ్చే లాభం ఏమి లేదని, అందువల్లనే సుమారుగా రెండు సంవత్సరాల నుండి భారతీయ జనతా పార్టీ దూరంగా పెట్టిందన్నారు. ఈ సమావేశంలో నక్కపల్లి మండల పార్టీ అధ్యక్షులు కోసూరు శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షులు పోల్నాటి నానాజీ ఉన్నారు.

## అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందించడమే మన జగనన్న లక్ష్యం



### జగనన్న సురక్ష కార్యక్రమంలో వీసం

నక్కపల్లి, జూలై 5, ప్రభాతవార్త

పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరు సక్రమంగా వినియోగించుకోవాలనేదే జగనన్న ప్రధాన లక్ష్యం అని పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ప్రభుత్వ శాఖ డైరెక్టర్ వీసం రామకృష్ణ అన్నారు. కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అర్హతుంటే ధృవపత్రాలు కారణంగా అందలేదు అనే మాట రాకూడదు అనే ఉద్దేశంతోనే ఉచితంగా ఈ కార్యక్రమంలో ధృపత్రాలను అందజేస్తున్నారని, ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని కోరారు. మండలంలోని చందనాడ, బుచ్చిరాజుపేట సచివాలయాల్లో బుధవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర అసెంబ్లీ ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబురావు ఆధ్వర్యంలో ఏ ఒక్కరికి అన్యాయం జరగకూడదని రాజకీయాలకతీతంగా ఉచితంగా ధృవపత్రాలను అందజేస్తున్నామని చెప్పారు. ప్రతిష్టాత్మంగా జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ధృవపత్రాలను పంపిణీ చేశారు. ముందుగా ఆయా గ్రామాల్లో ధృవపత్రాల కోసం దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులు వివరాలను ఎండిఓ దెందుకూరి సీతారామరాజు, తహశీల్దార్ అంబేద్కర్, ఉప తాసిల్దార్ నీరజ, ఈఓఆర్ డి.వెంకట్ నారాయణలు కలిసి వివరించారు. అనంతరం సక్రమమైన ధ్రువ పత్రాలు లేక సంక్షేమ పథకాలు పందులేని ఎంతోమంది పరిస్థితులు తెలుసుకున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అర్హత కలిగిన వారికి సర్టిఫికెట్ ఇచ్చి పథకాలు అందేటట్లు ఒకేసారి ఒక యజ్ఞం లాగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారని, ఇటువంటి కార్యక్రమం దేశంలో ఎవరు చేయలేదని అన్నారు. ప్రతి తలుపు తట్టి ఎవరికి ఏ ధృవపత్రం అవసరమో అది గుర్తించి ఉచితంగా సచివాలయం ద్వారా అందజేసే కార్యక్రమం చారిత్రాతకమైన కార్యక్రమాన్ని అన్నారు. ఒక సర్టిఫికెట్ పొందాలంటే కార్యాలయాలు చుట్టూ తిరిగే వారిని కానీ ఈనాడు ఇంటి వద్దకే తెచ్చి ఇస్తున్నారంటే జగనన్న ప్రభుత్వం మీ ప్రభుత్వంగా నడిపిస్తున్నారని, అటువంటి ముఖ్యమంత్రి ఈ రాష్ట్రానికి 30 సంవత్సరాలు పాటు కొనసాగాలని ఆ విధంగా మీరందరూ దీవించాలని రామకృష్ణ పిలుపునిచ్చారు. సర్పంచులు తల్లా రోహిణి, కాళ్ల శ్రీను, పల్లా నాగరత్నం, గొర్ల రాఘవకుమారి ఎంపీటీసీలు గంట తిరుపతి రావు తదితరులు పర్యవేక్షణలో మండల పరిషత్ ప్రత్యేక అధికారి పి.త్రినాధ రావు ఆధ్వర్యంలో పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ప్రభుత్వ శాఖ డైరెక్టర్ వీసం రామకృష్ణ, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పిటిసి గోసలకాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, అదనపు ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వరరావుల చేతుల మీదుగా ధ్రువపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ ఉపాధ్యక్షులు ఐనంపూడి మనిరాజు, మండల పార్టీ అధ్యక్షులు పొడగట్ల పాపారావు, గొర్ల నరసింహమూర్తి, చంటరాజు, దండు బలరామరాజు, తల్లా భార్గవ్, పార్టీ సీనియర్ నాయకులు రంగరాజు రామరాజు, తల్లా అప్పలస్వామి, పంచాయతీ కార్యదర్శులు రెవిన్యూ కార్యదర్శులు, మండల జేవైసి కన్వీనర్ వియ్యపు శ్రీను, ఆర్ఐ శివ, సచివాలయ, కన్వీనర్లు, సచివాలయం వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఉమ్మడి విశాఖ జిల్లాలో తరచూ జరుగుతున్న ఫార్మా ప్రమాదాలపై...

5వ పేజీ తరువాయి..

గాయపడ్డారని జీవితాంతం ఆదుకోవాలి. జగన్ మరోసారి ఢిల్లీకి ప్రధానిని కలవడానికి వెళ్లారు. ఎందుకు వెళ్లారో ప్రజలకు చెప్పాలి. తనమీద వున్న కేసుల్ని ఎప్పుడు ఎత్తాస్తారా అని వేడుకోడానికి వెళతున్నారు. తన మీద వున్న కేసుల్ని ఎప్పుడు ఎత్తాస్తారా అని వేడుకోడానికి వెళుతున్నారు. కేసుల నుంచి బైట పడటానికే వెళుతున్నారు కేసుల నుంచి బైట పడటానికి చేసే ప్రయత్నాలే తప్పా ప్రజలకోసం చేసేదేమిలేదు అన్నారు. ఏపి లో ఇసుక మద్యం లావేదేవీల్లో యుపిఐ చెల్లింపులు ఎందుకు అమలు చేయడంలేదు దీనిపై సిబిఐ విచారణ జరిపించాలి అని అన్నారు. వీటి నుంచి వచ్చే ఆదాయం ఎక్కడికి వెళుతోందో సమాధానం చెప్పాలి అని అన్నారు.

## పీవీ సురేష్‌కు జేడీ పరామర్శ

గాజువాక, జులై5, ప్రభాతవార్త



ఇటీవల మాతృవియోగం పొందిన పీవీఎస్ హెల్పింగ్ హ్యాండ్స్ చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు, జీవీఎంసీ 60వ వార్డు కార్పొరేటర్ పీవీ సురేష్ కుటుంభాన్ని సీబీఐ మాజీ జాయింట్ డైరక్టర్ వివి లక్ష్మీ నారాయణ బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా సురేష్ తండ్రి పిండి సత్యనారాయణ సహా కుటుంభ సభ్యులను లక్ష్మీనారాయణ ఓదార్చి ధైర్యం చెప్పారు.

# అర్హులైన ప్రతి పేదవాడికి పథకాలు అందాలి

**ఎంఎల్‌సి నర్తు రామారావు**

కవిటి, జూలై 5 ప్రభాతవార్త:



అర్హులైన ప్రతిపేదవాడికి పథకాలు అందాలన్న ధ్యేయంతోనే నేడు జగనన్న సురక్ష కార్యక్రమము ఏర్పాటు చేసి ఎంతోకాలంగా ధృవపత్రాలకు నోచుకోని అర్హులకు పత్రాలు అందించే కార్యక్రమము ముఖ్యమంత్రి జగనన్న చేపట్టారని ఎంఎల్‌సి నర్తు రామారావు అన్నారు. ఈ మేరకు బుధవారంనాడు జగనన్న సురక్ష కార్యక్రమము మండలం బెజ్జిపుట్టుగ పంచాయితీలో జగనన్న సురక్ష ప్రత్యేక కార్యక్రమము నిర్వహించబడింది. ఈ కార్యక్రమముకు ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎంఎల్‌సి నర్తు రామారావు మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి పేదవాడికి పథకం అందాలి, ఇందుకు అవసరమైన ధృవపత్రాలు సంబందిత అధికారులు అందజేయాలి అన్నది ముఖ్యమంత్రి జగనన్న ధ్యేయం. ఆ దిశగా నేడు అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పత్రాలు అందించిన ఘనత కూడా ముఖ్యమంత్రి జగనన్నదేనంటూ కొనియాడారు. ఈ కార్యక్రమములో సర్పంచ్‌లు ఎస్‌ఫి నారాయణస్వామి, దుగాన భద్రాచలం, ఎంపిడిఒ సూర్యనారాయణ, మండలపరిషత్ ఉపాధ్యక్షులు గోపయ్య, మాజీ ఎంపిపి పిఎం తిలక్‌లతోపాటు పలువురు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# బెంతులకు అడుగడుగునా అన్యాయం

**మాకు మౌకిక ఆదేవాలంటున్న తహాశీల్ధార్ శేఖర్ -బలిపశువులుగా వాలంటీర్లు -ప్రాణ త్యాగానికైనా సిద్ధం అంటున్న బెంతులు -కొందరు నేతల స్వార్థాలుతోనే అన్యాయం**

కవిటి, జూలై 5ప్రభాతవార్త



బెంతులకు అడుగడునా అన్యాయం చేస్తున్నారంటూ వందలాదిమంది బెంతు ఒరియాలు బుధవారంనాడు ముక్తకంఠంతో ఆందోళన చేపట్టిన సంఘటన మండలం బొరివంక గ్రామములో చోటు చేసుకుంది. బుధవారంనాడు స్థానిక సర్పంచ్ బెందాళం శ్రీరాంప్రసాద్ అధ్యక్షతన జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమము రసాభసాగా మారింది. ప్రభుత్వం జగనన్న సురక్ష పథకంలో వాలంటీర్లుతో చేపడుతున్న సర్వేలో సర్వే పత్రంలో 11వ కోలంలో కులదృవపత్రాలు అలానే కులంకు సంబందించి ఎటువంటి సమస్యలైనా ఉన్నాయా అనే కోలంలో మాపట్ల నిర్లక్ష్యం వహిస్తూ సంబందింత వాలంటీర్లతో కోలం ఎటువంటి ప్రశ్న తలెత్తకుంటా వాటిని



రూపుమాపి ఎటువంటి సమస్యలు చూపించకపోవడంతో బెంతు ఒరియాలంతా అధికారులను అలానే ప్రజాప్రతినిధులను నిలదీసారు. దశాబ్ధాలు కాలంగా బెంతు ఒరియాలం మాకు నాడు ఉన్న ఎస్‌టి కుల దృవపత్రాలు యదావిధిగా అందించాలని పదేపదే చెబుతున్నా పెడచెవిన పెట్టి నేడు ముఖ్యమంత్రి జగనన్న దృవపత్రాలుపై ఏమైనా సమస్యలు ఉంటే చెప్పాలని ఒక కోలం ఏర్పాటు చేస్తే ఆ విషయంలో ఆదికారులు మాకు అన్యాయం చేయడం ఎంతవరకు సమంజసమని అన్నారు. ఇందుకు తహాశీల్ధార్ పి శేఖర్: మాట్లాడుతూ మాకు మౌకిక ఆదేశాలు ఉన్నాయంటూ చెప్పడంతో సభ మరింత రసాభసాగా మారింది. ఈ సందర్బములో సుమన్ బిసాయి అనే బెంతు ఒరియా ప్రతినిది అలానే మాజీ బెంతు ఒరియా అధ్యక్షులు రజనీకుమార్ మాట్లాడుతూ మాపై కావాలనే ఇటువంటి చర్యలు చేపడుతున్నారని మాకు ప్రభుత్వంపై ఎటువంటి వ్యతిరుకత లేదని కావాలనే కొందరు నియోజకవర్గ నేతలు మాకు ఎస్‌టి వస్తే ఈ నియోజకవర్గం ఎస్‌టికి కేటాయిస్తారని బెంతులు నేతలుగా మారిపోతారని స్వయంగా వారే మాపై ఆటంకాలు కలిగిస్తున్నారని ధ్వజమెత్తారు. స్థానిక సర్పంచ్ బెందాళం శ్రీరాంప్రసాద్‌తోపాటు కవిటి సర్పంచ్ పూడి లక్ష్మణరావు అలానే స్థానిక అదికారులు ఈ విషయంపై ఉన్నతాదికారులు అలానే ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి న్యాయం చేస్తామని చెప్పినప్పటికి వారంతా ఆందోళన విరమించకపోవడం విశేషం.

**సమావేశానికి ప్రధాన నేతలు డుమ్మా**

బొరివంక గ్రామములో బుధవారంనాడు జరిగిన జగనన్న సురక్ష పథకానికి సంబందించిన సమావేశంలో ప్రధాన నాయకులు దుమ్మా కొట్టారు. బొరివంకలో ఇటీవల జగనన్న సురక్షలో జరిగిన సమస్యపై నేడు ఈ సమావేశంలో సమస్య తలెత్తుతుందని అనే సమాచారం తెలియడంతో ప్రధాన నాయకులు దుమ్మాకొట్టిన వైనంపై బెంతు ఒరియాలు పెదవ విరుపు.

# మున్సిపల్ కాంట్రాక్టర్ల గూడుపుఠాణి


**ఇంజనీరింగ్ అధికారులపై డిప్యూటీ స్పీకర్ ఫిర్యాదు?**

విజయనగరం కార్పొరేషన్, జూలై 5 ప్రభాతవార్త :

విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్‌లో కొంతమంది కాంట్రాక్టర్ల హవా కొనసాగుతోంది. మంత్రిపేరు చెప్పి ఒకరు. డిప్యూటీ స్పీకర్ పేరు చెప్పి మరొకరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులపై పెత్తనం చెలాయిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అరకొర పనులు చేసి పార్ట్‌పేమెంట్లకు అలవాటు పడిన కొంత మంది కాంట్రాక్టర్లు నాయకుల పేరు చెప్పి, వారితో ఉన్న పరిచయాలను అలుసుగా తీసుకుని ఇష్టారాజ్యాంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతంతమాత్రంగా నాణ్యతలేని పనులు చేస్తున్న కాంట్రాక్టర్ల నిక్కచ్చిగా వ్యవహరిస్తున్న ఇంజనీరింగ్ అధికారులను టార్గెట్ చేస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా కొంతమంది కాంట్రాక్టర్లు గూడుపుఠాణిగా వ్యవహరించి నగరపాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుతో పాటు మరికొంతమంది అసిస్టెంట్ ఇంజనీర్లపై డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామికి ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. వాస్తవానికి నగరంలో కోట్లాది రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులు మందకొడిగా జరుగుతున్నాయి. అలాగే గడపగడపకు కార్యక్రమం కింద చేపట్టిన పనులు కూడా ముందుకు సాగడం లేదు. ఇక ప్యాచ్‌వర్క్‌ల పనులు గురించి వేరే విధంగా చెప్పనవసరం లేదని నగర ప్రజలు వాపోతున్నారు. నిర్ణీత కాలవ్యవధిలో పనులు పూర్తి చేయాలని ఒకవైపు ఇంజనీరింగ్ అధికారులు ఒత్తిడి చేస్తుంటే, మరోవైపు పూర్తయిన పనులకు బిల్లులు చెల్లించడం కాంట్రాక్టర్లు వాపోతున్నారు. ఈ నేపథ్యంలో డిప్యూటీ స్పీకర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఇప్పటికే రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయనే కారణంగా ఇక్కడకు రావడానికి ఎవరూ ఇష్టపడటం లేదు. ఇక్కడ నుంచి వేరే చోటకు బదిలీ అయిన వారిని కూడా రిలీవ్‌చేయడం లేదు. ఈ పరిస్థితుల్లో ఇంజనీరింగ్ అధికారులపై ఫిర్యాదు చేయడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

# భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం

మెరకముడిదాం, జూలై 5 ప్రభాతవార్త :



భవిష్యత్‌కి గ్యారంటీ అనే కార్యక్రమంలో భాగంగా గురువారం సాయంత్రం 4 గంటలకు మెరకముడిదాం మండలం గర్భం గ్రామంలో జరగబోతున్న ప్రజాగర్జన సభకు మండలానికి చెందిన టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి ఈ సభను విజయవంతం చేయాలని మెరకముడిదాం మండల కమిటీ ఆధ్వర్యంలో పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తాడ్డి సన్యాసినాయుడు, ప్రధాన కార్యదర్శి కెంగువ ధనుంజయ్, ఉపాధ్యక్షులు పిన్నింటి సన్యాసినాయుడు, గర్భం మాజీ సర్పంచ్ తాడ్డి శ్రీధర్ తెలుగు యువత అధ్యక్షులు చల్లా శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# విత్తనశుద్ధిపై అవగాహన

గజపతినగరం, జూలై 5 ప్రభాతవార్త



గజపతినగర వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలోని పిడిశీల క్లస్టర్ సీతారాంపురం గ్రామంలో బుధవారం సామూహికంగా విత్తనశుద్ధి చేయడంపై రైతులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. విత్తనశుద్ధి చేయడం వల్ల 40 రోజుల వరకు ఎటువంటి తెగుళ్ళు రావని, అలాగే మొలక శాతం బాగా వస్తుందని రైతులకు ఐసిఆర్‌పి అప్పలనాయుడు వివరించారు. అలాగే ప్రకృతి వ్యవసాయంలో ప్రతిఒక్క రైతు విత్తనశుద్ధి చేసి విత్తనాలు నాటుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలు ఎం.సత్యవతి, ఎల్.సంతోషి రైతులు మహిళా సంఘభ్యులు పాల్గొన్నారు.

# తంగుడుబిల్లి బాధితులకు అండగా టిడిపి

**పార్టీ జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున -నియోజకవర్గంలో అట్టహాసంగా బస్సు యాత్ర**

నెల్లిమర్ల, జూలై 5 ప్రభాతవార్త



నెల్లిమర్ల మండలం తంగుడుబిల్లిలో అధికార పార్టీ నాయకుడు గ్రానైట్ క్వారీ తవ్వకాలకు దొంగచాటుగా అనుమతులు తీసుకువచ్చారని టిడిపి జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున ఆరోపించారు. గ్రానైట్ క్వారీ తవ్వకాల వల్ల గ్రామానికి చెందిన చాలా మంది రైతులు తీవ్రంగా నష్టపోతారని, అందువల్ల బాధిత రైతులకు తెలుగుదేశం పార్టీ అండగా ఉండి పోరాటం చేస్తుందని ఆయన వెల్లడించారు. టిడిపి ఆధ్వర్యంలో నెల్లిమర్ల నియోజక వర్గంలో పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు, పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్ ఆధ్వర్యంలో నెల్లిమర్లలో బుధవారం ఉదయం స్థానిక రామతీర్థం జంక్షన్ వద్ద భవిష్యత్తుకు గ్యారంటీ' బస్సు యాత్ర ను కేంద్ర మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు పి.అశోక్ గజపతిరాజు జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. అంతకు ముందు



స్వర్గీయ ఎన్‌టిఆర్ నిలువెత్తు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బస్సు యాత్రలో భాగంగా పార్టీ జిల్లా స్థాయి నాయకులు తంగుడుబిల్లి చేరుకుని వెదురుకొండ గ్రానైట్ క్వారీని పరిశీలించారు. కొండ వద్ద స్థానికులు ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శనను తిలకించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, బాధిత రైతులతో పార్టీ జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున, కర్రోతు బంగార్రాజు, కోండ్రు మురళీమోహన్ తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా నాగార్జున విలేకర్లతో మాట్లాడుతూ అధికార పార్టీ నాయకుడు చీకటి మార్గంలో క్వారీ అనుమతులు తెచ్చుకున్నారని అన్నారు. కనీసం బాధిత రైతుల గురించి ఆలోచించలేదని అన్నారు. రెవెన్యూ అధికారులు వాస్తవ పరిస్థితులను పరిశీలించకుండా ఎన్‌ఓసిలు జారీ చేశారని అన్నారు. కనీసం ప్రజాభిప్రాయ సేకరణ జరగకుండా ఎలా అనుమతులు ఇస్తారని ఆయన ప్రశ్నించారు. మాజీమంత్రి కోండ్రు మురళీమోహన్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ హయాంలో ల్యాండ్, శ్యాండ్, మైన్, వైన్ ఈ నాలుగింటి లో దోపిడీ పెచ్చుమీరిపోయిందని అన్నారు. విశాఖలో 40 వేల కోట్ల రూపాయిల విలువైన భూములను దోచుకున్నారని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్ష కోట్ల దోపిడీజరిగిందని అంచనా అని పేర్కొన్నారు. నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు మాట్లాడుతూ బడ్డుకొండ మణిదీప్ పేరిట జారీ అయిన అనుమతులను తమ ప్రభుత్వం రాగానే రద్దు చేస్తామని చెప్పారు. గ్రానైట్ కొండ క్వారీ తవ్వకాలు చేపడతే పోరాటం ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. అనంతరం బస్సు యాత్ర పూసపాటిరేగ మండలం కుమిలి మీదుగా కామవరం చేరుకున్నది. అంతకు ముందు పార్టీ నాయకులు రామతీర్థం రామస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకుల నుంచి ఆశీర్వాదం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ బంగార్రాజులతో పాటు జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి, మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, ఎంఎల్‌సి చిరంజీవి, మాజీ ఎంఎల్‌సి గుమ్మడి సంధ్యారాణి, మాజీ ఎంఎల్‌ఏ డాక్టర్ కొండపల్లి అప్పలనాయుడు, మాజీ మంత్రి ప్రతిభా భారతి, కిమిడి రామ్‌మల్లిక్ నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు, మాజీ జిల్లా అధ్యక్షుడు మహంతి చిన్నంనాయుడు, డెంకాడ మాజీ ఎంపిపి కంది చంద్రశేఖర్, మాజీ జెడ్‌పిటిసి పతివాడ అప్పలనారాయణ, పతివాడ తమ్మినాయుడు ,అప్పలనాయుడు, కర్రోతు సత్యనారాయణ, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు., జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, మాజీ జెడ్‌పిటిసి ఆకిరి ప్రసాదరావు, బయిరెడ్డి లీలావతి, అట్టాడ శ్రీధర్ (బుజ్జి), పసుపులేటి గోపి, రెడ్డి వేణు, కళావతి, నల్లం శ్రీనివాసరావు, దన్నాన రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు

# మేలు కొలుపు పుస్తకావిష్కరణ

విజయనగరం టౌన్, జూలై 5 ప్రభాతవార్త :



తెలుగు భాష బాషపరిరక్షణతోనే తెలుగు వారి మనుగడ కొనసాగుతుందని వాజీ చానల్ మేనేజింగ్ డైరెక్టర్ గణపతినీడి శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం వాజీచానల్ కార్యాలయంలో తెలుగుభాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో డాక్టర్ జక్కు రామకృష్ణ రాసిన మేలుకొలుపు అనే పద్యకావ్యాన్ని గణపతినీడి శ్రీనివాసరావు ఆవిష్కరించి మాట్లాడుతూ మాతృభాష మాతృమూర్తి వంటిదని, తల్లిని గౌరవించినట్లే మాతృభాషను కూడా గౌరవించాలన్నారు. తెలుగులోనే సంభాషించాలని, మధురమైన మాతృభాష మనుగడకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. డాక్టర్ జక్కు రామకృష్ణ మాట్లాడుతూ తెలుగోడు, మన తెలుగు వెలుగు, ఆంధ్రత్వం, శాంతి సందేశం వంటి రచనలు పుస్తకంలో ఉన్నాయన్నారు. పుస్తకావిష్కరణలో తెలుగు భాషా పరిరక్షణ వ్యవస్థాపక అధ్యక్షుడు సముద్రాల గురుప్రసాద్, రచయిత కాగుపాటి నారాయణమూర్తి పాల్గొన్నారు.

# చేయూత గ్రంథాలయంకి కుర్చీల వితరణ

లక్కవరపుకోట, జూలై 5 ప్రభాతవార్త



మండలంలోని తలారీ గ్రామంలో గల చేయూత స్వచ్ఛంద సంస్థ ఆద్వర్యంలో నడుపుతున్న చేయూత గ్రంథాలయానికి పది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బుధవారం సంస్థ సభ్యులు గుమ్మడి శ్రీనివాస్, సంస్థ కార్యదర్శి, కొట్యాడ అప్పల నరసింహం, తలారి స్టీల్ అసిస్టెంట్ కలిసి 20 చైర్స్ గ్రంథాలయాలకు వితరణ చేశారు. అలాగే అల్లూరి సీతారామరాజు జన్మదిన సందర్భంగా సభ్యులు పిల్లలకు పెన్‌లు, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముమ్మని రమణ మాస్టారు, అవతారం మాస్టారు పాల్గొన్నారు.


# బీజామృతంతో విత్తనశుద్ధి చేసిన రైతులు

లక్కవరపుకోట, జూలై 5 ప్రభాతవార్త

మండలంలోని లింగంపేట క్లస్టర్ లింగంపేట, మార్లాపల్లి, చందులూరు, భూమిరెడ్డిపాలెం, లచ్చంపేట, కిత్తన్నపేట, రేగ, సంతపేట గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయ పద్దతులలో భాగంగా రైతులతో సామూహిక విత్తనశుద్ధి కార్యక్రమం సభల సంస్థ ఆధ్వర్యంలో చేయడం జరిగిందని సంస్థ కోఆర్డినేటర్ ఈశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తనశుద్ధి చేయడం వల్ల విత్తనం ద్వారా వచ్చే పురుగులను, తెగుళ్లను నివారించడంతో పాటు వరిలో ప్రధానంగా వచ్చే పొడతెగులు, అగ్గి తెగులు, కాండం తొలిచే పురుగులను నివారించడంతో పాటు విత్తనాలు మంచిగా మొలక రావడానికి అధిక శాతం మొలక ఎత్తడానికి భీజామృతం ఉపయోగపడుతుందని తెలియజేయడం జరిగిందిపంటకు ముందు ప్రతి ఒక్క రైతు విత్తన శుద్ధి చేయడం అంటే పంటకు టీకా వేయడం వంటిదని తెలియ జేయడం జరిగింది. దీనివల్ల భవిష్యత్‌లో పంటను తెగుళ్ళు, పురుగులను రాకుండా నివారించవచ్చునని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వి.ఎ.ఎలు, ఎపిసిఎన్‌ఎఫ్ సిబ్బంది ఆయా గ్రామాలు నుంచి అధిఖ సంఖ్యలో రైతులు పాల్గొని విత్తనశుద్ధి చేసుకున్నారు. నారు మడులు కూడా వేశారు.

# జగనన్న సురక్ష సద్వినియోగం చేసుకోండి

విజయనగరం, జూలై 5 ప్రభాతవార్త



జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా లబ్దిదారులకు వివిధ రకాల దృవపత్రాలను కలెక్టర్ పంపిణీ చేశారు. డెంకాడ మండలం చింతలవలస, పూసపాటిరేగ మండలం కందివలస గ్రామాల్లో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమాల్లో కలెక్టర్ పాల్గొన్నారు. జడ్పీ సిఇఒ కె.రాజ్‌కుమార్, డిఎల్‌డిఒ నిర్మలాదేవితో కలిసి సురక్ష కార్యక్రమాలను పరిశీలించారు. గ్రామస్తులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. కందివలస సచివాలయాన్ని సందర్శించి, ఆధార్ అప్‌డేట్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హత ఉన్నవారందరికీ సంక్షేమ పథకాలను అందించడమే కాకుండా, అవసరమైన ప్రభుత్వ సేవలను అందించడానికి జగనన్న సరక్ష కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. దీనిలో భాగంగా 11 రకాల సేవలను ఉచితంగా అందిస్తున్నామని చెప్పారు. ప్రతీఒక్కరికీ ఏదో ఒక దృవపత్రం అవసరం ఉంటుందని, దానికోసం ప్రభుత్వం కార్యాలయాలకు వెళ్ళాల్సిన అవసరం లేకుండా, గ్రామంలోనే అందించడం జరుగుతోందని తెలిపారు. దీనికోసం ఇంటింటి సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎవరికైనా అర్హత ఉండి ప్రభుత్వం పథకాలు అందకపోతే, తమ పేర్లు నమోదు చేయించుకోవాలని తమ సమస్యలను తెలియజేయాలని సూచించారు. ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. కందివలసలో జరిగిన కార్యక్రమంలో పూసపాటిరేగ తహశీల్దార్ బాస్కరరావు, ఎంపిడిఒ రామారావు, సర్పంచ్ గణేష్, చింతలవలసలో జరిగిన కార్యక్రమంలో ఎంపిపి బంటుపల్లి వెంకట వాసుదేవరావు, వైస్ ఎంపిపి పిన్నింటి తమ్మినాయుడు, తహశీల్దార్ పి.ఆదిలక్ష్మి, ఎంపిడిఒ స్వరూపరాణి, సర్పంచ్ ఎర్రయ్యమ్మ, ఎంపిటిసిలు, స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది వలంటీర్లు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త

# పూర్తయిన భవనాలు అప్పగించాలి

పార్వతీపురం టౌన్, జూలై 5 ప్రభాతవార్త



నిర్మాణాలు పూర్తయిన భవనాలను సంబంధించి శాఖాధికారులకు అప్పగించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రాధాన్యతా భవనాల నిర్మాణాల పురోగతిపై మండలాలవారీగా పంచాయతీ రాజ్‌శాఖ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పూర్తి చేసిన సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, వెల్‌నెస్ సెంటర్ల భవనాలను సంబంధిత అధికారులను వెంటనే అప్పగించలన్నారు. నిర్మాణ పనులు పూర్తికాకుండా పూర్తయినట్లుగా నివేదికలు అందజేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, నిర్మాణాలు పూర్తయిన భవనాలలో టాయిలెట్స్, నీటి సరఫరా వంటి మౌళిక సదుపాయాలు పూర్తి చేసి ఉండాలన్నారు. ఫైనల్ స్థితిలో భవనాలను జూలై 12వ తేదీ నాటికి పూర్తి చేసి అప్పగించాలని తెలిపారు. పూర్తి చేసిన భవనాలకు బిల్లులు చెలి ంచడం జరిగిందని, భవన నిర్మాణాలు త్వరగా పూర్తి చేసి బిల్లులు చెల్లింపులు పూర్తి చేయాలని సూచించారు. బేస్‌మెంటు దాటిన భవన నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. వెల్‌నెస్ సెంటర్ల నిర్మాణానికి నిధులు సమస్యలేదని, మంజూరైన మొత్తం వెల్‌నెస్ సెంటర్ల నిర్మాణాలు పూర్తి చేయాలని తెలిపారు. నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సిమె ్మంటు కొనుగోలుకు ప్రభుత్వం అనుమతిచ్చిందన్నారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్‌శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, సహాయ ఇంజనీర్లు పాల్గొన్నారు.

# ప్రజలవద్దకే ప్రభుత్వ పథకాలు

దత్తిరాజేరు, జూలై 5 ప్రభాతవార్త



మనదేశానికి స్వాతంత్ర్య వచ్చిన తరువాత ఇటువంటి పరిపాలన ఏ ముఖ్యమంత్రి చేయలేదని ప్రభుత్వ పథకాలు నేరుగా ఇంటి వద్దకే అందించడం జరుగుతుందని ఎంపిపి సింహాద్రప్పలనాయుడు, జడ్పీటీసీ రౌతు రాజేశ్వరి అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని పాచలవలస, గడసాం గ్రామాలలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమాల్లో 11 రకాల సేవలను ప్రభుత్వం అందిస్తుందని వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. న సమస్యలు లేని గ్రామాలుగా ప్రభుత్వ పథకాలు అందని కుటుంబంగా ఉండకూడదని ఉద్దేశంతో సురక్ష ముఖ్య ఉద్దేశ్యమని తెలి పారు. గత ప్రభుత్వాలు ప్రజలను ఆఫీసుల చుట్టూ అధికారాలు చుట్టూ తిప్పకునే వారిని ఈ ప్రభుత్వం మీ ఇంటి ముందుకే పథకాలు అందించే ప్రభుత్వమని ఈ రాష్ట్రంలో ఇన్ని సంక్షేమ పథకాలను ఏ ముఖ్యమంత్రి పెట్టలేదని వాలంటరీ వ్యవస్థ ఏర్పాటు చేసి ఇంటి వద్దకే ప్రభుత్వ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందని కొనియాడారు. ప్రజలను నమ్ముకునే పరిపాలన చేస్తున్న సిఎంకు ప్రజలు ఓట్లు ద్వారా ఆయన రుణం తీర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపిపిలు బమ్మిడి అప్పలనాయుడు, మిత్తిరెడ్డి రమేష్ నాయుడు, బిసిసెల్ అధ్యక్షులు మంత్రి అప్పలనాయుడు, ఎ.ఎం. సివైస్ చైర్మన్ మండల శ్రీనివాసరావు, జెసిఎస్ కన్వీనర్ మహాదేవి, ఫణీంద్ర, ఎంపిడిఒ సుబ్రహ్మణ్యం, డిప్యూటీ తహశీల్దార్ రమేష్, సర్పంచ్ శ్యామల, వైసిపి నాయకులు గోవింద్, అప్పారావు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల సమ్మెకు ప్రజలందరూ మద్దతు ఇవ్వాలి

రామభద్రపురం, జూలై 5 ప్రభాతవార్త



రామభద్రపురం పంచాయతీలో శానిటేషన్ కార్మికులుగా మేము పని చేస్తున్నాం. ఏడుగురికి 8200, ఏడుగురికి 5,700 జీతం ఇస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనం పంచాయతీ కార్మికులకి పదివేల రూపాయలు ఇవ్వాలని జీవో ఉన్నప్పటికీ మాకు అమలు కావడం లేదు. పంచాయతీ అధికారికి, సర్పంచ్‌కి ఎన్నిసార్లు విన్నవించుకున్న పరిష్కారం చేయడం లేదు. చాలీచాలని జీతంతో బతుకుతున్నాయి. ఒకపక్క ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. కాబట్టి అందరికీ జీవో ప్రకారం పదివేల రూపాయలు ఇవ్వాలని, ఈఎస్ఐ, పిఎఫ్ అమలు చేయాలని, జీతం బ్యాంకుల్లో వేయాలని కోరుతున్నారు. తమరు కలుగజేసుకుని మాకు న్యాయం చేయాలల్సిందిగా కోరుతున్నారు. తమరు కలుగజేసుకుని మాకు న్యాయం చేయాల్సిందిగా కోరుతున్నారు.

# విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించడానికి వైఎస్సార్ పొలంబడి

పాచిపెంట, జూలై 5 ప్రభాతవార్త



విషయ పరిజ్ఞానానికి వైఎస్సార్ పొలంబడి కార్యక్రమం ఎంతో దోహద పడుతుందని వ్యవసాయ సహాయ సంచాలకులు మధుసూధనరావు అన్నారు. మండలంలో అమ్మవలస గ్రామంలో పొలంబడి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి బుధవారం వైఎస్సార్ పొలంబడి 14 వారాలపాటు నిర్వహించబడుతుందని రైతులు విషయ పరిజ్ఞానాన్ని పొలంబడి నిర్వహణకు ముందుగా తెలుసుకునేందుకు వివిధ అంశాలపై బ్యాలెట్‌బాక్స్ టెస్ట్ నిర్వహించడం చాలా ముఖ్యమని సాలూరు సబ్‌డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు అన్నారు. బ్యాలెట్ ఆక్స్ టెస్ట్ పొలంబడి ప్రారంభానికి ముందు రైతులు విషయ పరిజ్ఞానాన్ని తెలుసుకోవడానికి నిర్వహించబడుతుందని అలాగే 14 వారాల పొలంబడి నిర్వహణ తరువాత కూడా బ్యాలెట్‌బాక్స్ టెస్ట్ నిర్వహించబడుతుందని పొలంబడి ప్రారంభానికి ముందుగా రైతులతో 15 నిముషాలు పాటు ఆటలాడించడం వల్ల రైతులను సమాయత్త పరచవచ్చని కాబట్టి తప్పనిసరిగా ప్రతివారం రైతులతో ఆటలాడిపించి సమిష్టి నిర్ణయాల దిశగా రైతులను సమాయత్త పరచాలని తెలిపారు. అనంతరం రైతులను బృందాలుగా విభజించి బృంద విన్యాసాలు చేపట్టారు. సామాజిక చెరువు గట్ల మీద కంది విత్తనాలు నాటించారు. గట్లపై కంది విత్తనాలు నాటడం వల్ల అదనపు ఆదాయం వస్తుందని కాబట్టి వంద శాతం రాయితీపై ప్రభుత్వం కంది విత్తనాలను అందిస్తుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు, ప్రకృతి సేద్య సిఆర్పీ బాలకృష్ణ, ఐసిఆర్పీ విజయ్, విఏఏ మోహన్ కృష్ణ, గ్రామ పెద్ద అప్పారావు, రైతులు పాల్గొన్నారు.

# డిజిటల్ బోదనపై ఉపాధ్యాయులకు శిక్షణ


గరివిడి, జూలై 5 ప్రభాతవార్త



ప్రభుత్వ బడుల్లో చదువుతున్న విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధికి సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. జాతీయ విద్యావిధానం అమలులో ఇతర రాష్ట్రాలతో ప్రభుత్వ పాఠశాలలు పోటీ పడేలా సన్నద్ధం చేస్తోంది. దీంట్లో భాగంగా ప్రభుత్వ ఉపాధ్యాయులకు డిజిటల్ బోదనపై పట్టుసారించాలన్న దృడ ఆశయంతో ప్రత్యేక శిక్షణను అవంతీస్ సెయింట్ థెరిసా కళాశాల అందిస్తూ ఉపాధ్యాయులకు డిజిటల్ రంగంలో నిష్ణాతులను చేసే క్రమంలో ముందుకు సాగుతుంది. డిజిటల్ బోదనపై గరివిడి అవంతీస్ సెయింట్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో ఉపాధ్యాయుల శిక్షణకు సంబంధించి ప్రత్యేక తరగతుల బోదన కార్యక్రమం కళాశాలలో ప్రారంభమైంది. ఉపాధ్యాయునికి రెండురోజుల చొప్పున 1500 మంది ఉపాధ్యాయులకు ఈ నెల 8వతేదీవరకు శిక్షణ అందివ్వనున్నారు. అవంతీస్ ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులు, రీసోర్స్ పర్సన్స్‌గా వ్యవహరిస్తూ ఉపాధ్యాయులకు అందించే శిక్షణలో రేగిడి, ఆముదాలవలస, వంగర, గరివిడి, చీపురుపల్లి, సంతకవిటి, పాలకొండ మండలాలకు చెందిన వారికి ప్రాధాన్యత క్రమంలో అందిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జాషువా జయప్రసాద్ తెలిపారు. డిజిటల్ కంటెంట్ యుటిలైజేషన్, బైజూస్ యాడ్ డైరెక్టర్ కనెక్టవిటీ ఇంటరె ్నట్ నుంచి వాట్సాప్ పెన్‌డ్రైవ్‌లకు డేటా బదిలీ, స్క్రీన్ రికార్డింగ్ వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ప్రభుత్వం ఈ డిజిటల్ బోదనను ఇంటరాక్టివ్ ప్లాట్ ప్యానెల్, స్మార్ట్‌టీవీస్, ట్యాబ్స్ అందిస్తుందన ఆనరు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు పి.రామారావు, దుర్గాసి అప్పన్న, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఇ.వెంకటరమణ, పరిపాలనాధికారి జి.అనిల్‌కుమార్ పాల్గొని డిజిటల్ బోదన ప్రాధాన్యతను వివరించారు.

# ఉపాధ్యాయ సేవలను వెలకట్టలేము ఎంపిపి

దత్తిరాజేరు, జూలై 5 ప్రభాతవార్త



ఉపాధ్యాయ సేవలను వెలకట్టలేమని ఎంపిపి సింహాద్రప్పలనాయుడు అన్నారు. మండలంలోని చౌదంతివలస మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా పని చేసి నా అప్పలనాయుడు మాస్టర్ పది సంవత్సరాలు పాటు మీ అమూల్యమైన విద్యను మా పిల్లలకు అందించి మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్న పి.వి అప్పలనాయుడు మాస్టర్ బదిలీపై వచ్చిన శ్రీహరి మాస్టర్ ముంతాజ్ మేడమ్‌కుకు ఎంపిపి శాలువ కప్పి సన్మానం చేశారు. నర్సింగరావు, గ్రామ పెద్దలు యువత పాల్గొని వారికి సత్కారం చేశారు.

# నీటి ముంపులో సంగమేశ్వరుడు



వంగర, జూలై 5 ప్రభాతవార్త

మండలంలో గల సంగాం వద్ద త్రివేణి సంగమం వద్ద వెలసిన సంగమేశ్వరుడు నీటి ముంపులో ఉన్నారు. దాదాపుగా ప్రతీ ఏడాది కూడా సంగమేశ్వరుడు నీటి ముంపులో ఉంటారు. జులై నెల నుంచి కార్తీకమాసం పూర్తయినంతవరకు నిత్యం సంగమేశ్వరర ఆలయంలో శివలింగం పూర్తిగా నీటిలో ఉండటం ఆనవాయితీగా వస్తోంది. అధిక వర్షంలో కురిసిన నాగావళి సువర్ణముఖీ నదుల్లో నీటి మట్టం పెరుగుతుండటం, వర్షాలు కురుస్తుండటం తదితర వాటివల్ల సంగమేశ్వర ఆలయంలో గల గర్భగుడిలో పలకు నీరు ఊరుగుతుండటం, కొన్ని సందర్భాల్ల గుడిలోకి నదుల్లో గల వరదనీరు చేరటం వల్ల ఈ ఆరు నెలలు శివుడు నీటిలోనే ఉటుండటం ఆది నుంచి ఇదే పరిస్థితి ఇక్కడ ప్రత్యేకంగా ఆలయ అర్చకులు చెబుతున్నారు. అక్కడ ప్రస్తుత పరిస్థితి ఇదే అయితే నిత్య పూజలందుకొంటున్న శివలింగంను ముంపు నుంచి నీటిని యటకు మోటార్లతో ఆలయ చైర్మన్ బోను ఆనందరావు ప్రత్యేక శ్రద్ధ కనబరిచి మోటారును ఏర్పాటు చేసి బయటకు నీటిని తరలించి ఈ ఆలయానికి పూజలు, రుద్రాభిషేకాలకు ఎటువంటి ఆటంకం లేకుండా చేస్తుంటారు. ఈ ఆరునెలలు కూడా ఇక్కడ ఇదే పరిస్థితి సంగమేశ్వరుడు ఆరు నెలలు నీటిలో, ఆరు నెలలు బయట ఉండటం తెలియందికాదు. సువర్ణముఖి, వేఘావతి, నాగావళి నదులు కలిసి త్రివేణి సంగమం వద్ద ఏర్పాటైన ఈ ఆలయంనకు ఒక ప్రత్యేక కథ ఉంది. రాష్ట్రం మూడు నదుల కలిసి చోట ఉండటంతో ఈ శివాలయానికి ఏడాది మొత్తం పైన పూజలు చేస్తుండటం విశేషంగా చెప్పక తప్పదు.

# సంక్షేమ పథకాలకు అర్హత కలిగిన ఏ ఒక్క కుటుంబం దూరం కాకూడదు : డిప్యూటీ సీఎం రాజన్నదొర




మక్కువ, జూలై 5 ప్రభాతవార్త

సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష ద్వారా 11 రకాల సేవలను గ్రామంలోనే అందించడం జరుగుతుందని ఈ సేవలను ఉచితంగా అందించడం ఎంతో శుభ పరిణామం అని డిప్యూటీ సీఎం రాజన్నదొర అన్నారు. బుధవారం మక్కువలో సురక్ష కార్యక్రమం అవగాహన సదస్సులో డిప్యూటీ సీఎం రాజదొర పాల్గొన్నారు. ఈ సందర ంగా రాజన్నదొర మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేని విధంగా ఒక్క మన రాష్ట్రంలోనే లబ్దిదారుని ఇంటికి నేరుగా ఉచితంగా సంక్షేమ పథకాలను ందించడం సీఎం జగన్మోహన్‌రెడ్డి ఉద్దేశ్యమన్నారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి సురక్ష అనే బృహత్తర కార్యక్రమం ప్రవేశపెట్టారని గ్రామంలో మండల స్థాయిలో అధికారులు గృహ సారథులు కన్వీనర్లు వాలంటీర్లు లబ్దిదారుని ఇంటి వద్దకి వెళ్ళి ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్న సేవలను వివరించి లబ్దిదారుని అందించాలని అన్నారు. జడ్పీటీసీ మావుడి శ్రీనివాసరావు, ఎంపిపి మ ర్రిపారమ్మ మండల వైఎస్సా ర్‌సిపి అధ్యక్షుడు మావుడి రంగంనాయుడు, తహశీల్దార్ సూర్యనారాయణ, ఎంపిడిఒ సూర్యనారాయణ వైఎస్సా ర్‌సిపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# విద్యారంగానికి సీఎం జగన్ కృషి : ఎమ్మెల్యే



శృంగవరపుకోట, జూలై 5 ప్రభాతవార్త

విద్యారంగానికి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ ఎనలేని కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు కడుబండి శ్రీనివాసరావు, ఇందుకూరి రఘురాజు తెలిపారు. బుధవారం ఎస్.కోట జిల్లాపరిషత్ బాలికల హైస్కూల్‌లో అమ్మఒడి నిధులు విడుదల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర భంగా ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ ప్రతీయేటా బడ్జెట్‌లో వేలాది కోట్ల రూపాయలు కేటాయిస్తున్నారని తెలిపారు. మండలంలో 6,016 మంది విద్యార్థులు తల్లులకు అమ్మఒడి పథకం కింద వరుసుగా నాలుగు విడతలుగా 9.02 కోట్ల రూపాయలు చెక్కును అందజేశారు. ఎ.ఎం.సి చైర్మన్ ఎం.కసూర్తి, తహశీల్దార్ శ్రీనివాసరావు, ఎంపిడిఒ శేషుబాబు, వైస్ ఎంపిపి వెంకట రమణ, ఎంఇఒ నర్సింగరావు, ఎంఇఒ -2 లక్ష్మి, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు ఎల్గొన్నారు.

# రాజాం మున్సిపాలిటీ ముందుస్తు ప్రీ ఆడిట్ విధానం



రాజాం, జూలై 5 ప్రభాతవార్త

రాష్ట్రంలో 123 మున్సిపాలిటీల్లో ముందుస్తు ప్రీ ఆడిట్ విధానాన్ని అమలు చేస్తున్నామని రాష్ట్ర ఆడిట్ శాఖ డైరెక్టర్ హరిప్రకాష్ తెలిపారు. ఈ విధానాన్ని అమలు చేసేందుకు రాజాం మున్సిపాలిటీ కమిషనర్ కృష్ణారావును కలవడం జరిగింది. ఇంతకుముందు పేమెంటు అయిన తరువాత సంవత్సరంలో పోస్టు ఆడిట్‌ను కొనసాగించామని, ఇప్పుడు ఆడిట్‌ను కొనసాగించామని, దానికి భిన్నంగా ఇప్పుడు బిల్లులు పరిశీలించిన పిమ్మట ప్రీఆడిట్ జరిపి ఖజానాశాఖ నుంచి పేమెంటు చేయబడుతుంది. ఈ విధానం కొనసాగించడంపై ఉద్యోగస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో విజయనగరం జిల్లా ఐ.టి అధికారి అరుణకుమారి, సహాయ ఐటి అధికారి ప్రభావతి, సిడిఎంఎ కమిషనర్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే టిక్కెట్‌కి పోటీ.. పార్టీలో లేదు పోటీ

కురుపాం, జూలై 5 ప్రభాతవార్త



కురుపాం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీలో టిక్కెట్ విషయంలోనే పోటీగాని పార్టీలో కాదని ఎవరికి టిక్కెట్టు ఇచ్చిన పార్టీ అంతా కలిసి పని చేస్తుందని మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ దత్తిలక్ష్మణరావు అన్నారు. బుధవారం జియ్యమ్మవలస మండలం పెదమేరంగిలో టిడీపీ నాయకులు మాజీ గ్రంథాలయ చైర్మన్ దత్తిలక్ష్మణరావు ఆధ్వర్యంలో టీడీపీ భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురుపాం నియోజకవర్గంలో టీడీపీ గెలుపు తథ్యమని ఆయన అన్నారు. టీడీపీ గెలుపు ఖాయమని ఈ సారి టిక్కెట్లు పార్టీ నాయకత్వం, మాజీ ముఖ్యమంత్రి పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ఆశామాసీగా టిక్కెట్టు ఇవ్వరని గెలుపు గుర్రానికి టిక్కెట్టు ఖాయమని ఆయన అన్నారు. ఎవరో రికమండ్ చేస్తూ టిక్కెట్టు ఇస్తారనే రోజులు పోయాయని పార్టీ కోసం అసలైన గిరిజనుల కోసం టిక్కెట్టు ఈ సారి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గరుగుబిల్లి మండల ఎంపిటిసి సత్యనారాయణ, ఆశావహులు పువ్వుల లావణ్య , బిడ్డిక పద్మావతి, భూపతి మాస్టారు, పార్టీ టిక్కెట్ ఆశిస్తున్న పలువురు ఆశావహులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రంగరాయపురంలో ఉచిత పశువైద్య శిబిరం



లక్కవరపుకోట, జూలై 5 ప్రభాతవార్త

మండలంలోని రంగరాయపురం గ్రామంలో బుధవారం పశు గర్భకోశ వ్యాధుల చికిత్సా శిబిరం ఎల్.కోట వెటర్నరీ డాక్టర్ కె.గాయత్రి ఆధ్వర్యంలో నిర్వహించి పలు పదవులకి వైద్యం అందించారు. ఈ శిబిరంలో 42 పశువులకు చూలు తనిఖీలు, కృత్రిమ గర్భదారణ ఇంజెక్లు, ఎదకి రాని పశువులను, తిరగపోర్లుతున్న పశువులకు, గర్భకోశ వ్యాధులకు వైద్యం అందించడమైందని గాయత్రి తెలిపారు. అలాగే ఈ శిబిరంలో రైతులకు ఆడ పెయ్యిలు ఉత ్పత్తి పథకం, పశుగ్రాస పెంపకం ప్రాముఖ్యత, వర్షకాలంలో పశు పోషణ, యాజమాన్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు కోసం తెలియజేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ సిబ్బంది, పాడి రైతులు పాల్గొన్నారు.

# నేడు వెటర్నరీ పోలిక్ క్లినిక్‌లో ఉచిత రేబిస్ వ్యాక్సినేషన్

విజయనగరం కార్పొరేషన్, జూలై 5 ప్రభాతవార్త

ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర భంగా వెటర్నరీ పోలిక్ క్లినిక్ ఆవరణలో గురువారం పెంపుడు కుక్కలకు,పిల్లిలకు ఉచితంగా రేబిస్ వ్యాధి నివారణ టీకాలు వేయనున్నట్లు బహూళార్థక పశువైద్యశాల ఉప సంచాలకులు డాక్టర్ బాస్కరరాజు తెలిపారు. గురువారం ఉదయం 8 గంటలకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని మూడు నెలలు వయస్సు దాటిన పెంపుడు కుక్కల పిల్లిలకు ఉచితంగా రేబిస్ వ్యాధి నివారణ టీకాలు వేస్తామని, అదేవిధంగా జూనోసిస్ వ్యాధుల పట్ల అవగాహన సదస్సు నిర్వహిస్తామన్నారు. అదేవిధంగా కార్యక్రమం అనంతరం వివిధ కంపెనీలకు చెందిన శాంపిల్స్‌ను ఉచితంగా అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ బాస్కర్‌రాజు తెలిపారు.

# అర్హులైన పిల్లలందరికీ టీకా వేయాల్సిందే

## జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి జగన్మోహన్‌రావు

వీరఘట్టం, జూలై 5 ప్రభాతవార్త



పిల్లలందరికీ వ్యాధి నిరోధక టీకాలు పూర్త య్యేలా వైద్య సిబ్బంది తగు చర్యలు చేపట్టా లని జిల్లా ఇమ్యునై జేషన్ అధికారి (డిఐఒ) డాక్టర్ టి.జగన్మోహన రావు సూచించారు. ఈ మేరకు ఆయన బుధవారం మం డలంలో నడుకూరు, కంబర, నడిమికెల్ల గ్రామాల్లో టీకా కార్యక్రమ నిర్వహణను తనిఖీ చేశారు. రికార్డుల్లో అర్హుల జాబితా పరిశీలించి ఎంత మందికి టీకా వేశారో, ఏఏ టీకాలు వేయబడినవి సిబ్బందిని ఆరా తీశారు. టీకా కార్డులో టీకా నమోదు తేదీలు, గడువు తేదీలను పరిశీలించారు. పిల్లలకు వేస్తున్న ప్రతి టీకా యొక్క ఆవశ్యకతపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా టీకా కేంద్రంలో ఉండాల్సిన అత్యవసర మందులు కిట్, హబ్‌కట్టర్, వ్యాక్సిన్ క్యారియర్, వ్యాక్సిన్ స్థితి తనిఖీ చేశారు. నిర్ణీత సమయానికి వ్యాక్సిన్ కిట్‌ను పిహెచ్‌సికి చేర్చాలని సిబ్బందిని సూచించారు. టీకా నిర్వహణ వివరాలన్నీ ఎప్పటికప్పుడు రికార్డుల్లో ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని డిఐఒ జగన్మోహనరావు సిబ్బందిని ఆదేశించారు. నవజాత శిశువుల ఆరోగ్యంపై ప్రత్యక్ష పర్యవేక్షణ తరచుగా చేయాలని, ఏ చిన్న సమస్య గుర్తించినా వెంటనే వైద్యాధికారి దృష్టికి తీసుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ జయగౌడ్, వైద్య సిబ్బంది శకుంతల, హేమలత, సరస్వతి, హరిక రామకృష్ణ, అనూష, అంగన్వాడీ సిబ్బంది రోజారాణి, శ్రీదేవి, గౌరీశ్వరి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జీడిపరిశ్రమల యజమానులు లాభాల కోసం ఉపాధి కోల్పోతున్న కార్మికులు




పలాస, జూలై 5 ప్రభాతవార్త

ఈ నెల 5 నుంచి 25 రోజుల పాటు జీడి పరిశ్రమల బందు కార్మికులకు ఉపాధి లేకుండా చేస్తున్నారు. ఈ బంధు చట్ట వ్యతిరేకమైనదని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.గణపతి, మండల కన్వీనర్ ఎం.లావణ్య, కోకన్వీనర్ టి.సింహాద్రి అన్నారు. బుధవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీడి యాజమాన్యాలు జూలై 5 నుంచి ఆగస్టు 1 వరకు పరిశ్రమలు బందు ప్రకటించి అటు రైతాంగాన్ని, ఇటు కార్మికులకు తీవ్రంగా దోచుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. జీడిపరిశ్రమల్లో పని చేస్తున్న సుమారు 25వేల మంది జీడి కార్మికులు పరిశ్రమల బంద్‌తో ఉపాధి కోల్పోతున్నారని అన్నారు. యాజమాన్యాలు బందు ప్రకటించిన రోజులకు కార్మికులందరికీ వేతనాలు చెల్లించాలని, చట్టపరమైన సౌకర్యాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని జిల్లాలో జీడి పరిశ్రమలన్నీ యధావిధిగా నడిచే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జీడి పరిశ్రమలు బందు చేసేందుకు చట్టపరమైన అనుమతులు ఎవరు ఇచ్చారో బహిర్గత పర్చాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిఐటియు మండల కమిటీ సభ్యులు జి.జ్యోతి, వి.రజిని పాల్గొన్నారు.

# నౌపడలో ఆగని ఉపాధి వేతనాలు దోపిడీ

## -తీరు మారని ఫీల్డ్ అసిస్టెంట్

సంతబొమ్మాళి, జూలై 5 ప్రభాతవార్త



మండలంలోని నౌపడ పంచాయతీలో ఉపాధి వేతనదారులు నుంచి వేతనాలు ఆగలేదు.పని మీరు చేయండి మేము ఇచ్చిన వేతనాలలో కొంత మొత్తం నాకు ఇవ్వాలి అంటూ ఫీల్డ్ అసిస్టెంట్ వేతనదారులు నుంచి ముక్కుపిండి వసూళ్లకు పాల్పడుతున్నాడు. గతంలో వేతనదారుల ఉంచి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నాడని పీల్డ్ అసిస్టెంట్ నీలాపు ప్రసాద్‌రెడ్డిని సంబంధిత అధికారులు సోకాజ్ నోటీసు ఇచ్చారు. ఇది ఇచ్చి నెల రోజులు గడవక ముందే మళ్లీ వేతనదారులు నుంచి వసూళ్లకు పాల్పడుతున్నాడని వేతనదారులు రోడ్డెక్కి బహిరంగంగా ఆరోపిస్తున్నారు. నౌపడ గ్రామంలో ఉపాధిహామీ పనుల్లో దందా ఆగడం లేదు. గ్రామంలో మొత్తం 3వేల వరకు వేతనదారులు ఈ ఏడాది మూడు వారాలు పాటు ఉపాధి పనులు చేపట్టారు. దీంతో ఒక్కొక్క వారానికి రూ.1436, రూ.1525, రూ.1350 బిల్లులు పడ్డాయి. అవినీతి అక్రమాలకు ఆరితీరిన ఫీల్డ్ అసిస్టెంట్ ఇక్కడే తన తెలివిని ప్రదర్శించాడు. గతంలో నేరుగా బిల్లు వచ్చిన ప్రతి సందర్భంలో వేతనదారులకు డబ్బులు అడిగి గుంజుకునేవాడు. అయితే ఇప్పుడు ప్రతి 50మంది వేతనదారులకు ఒక మేట్‌ను ఏర్పాటు చేశారు. వారికి ప్రతినెలా 5వేల రూపాయలు జీతం వస్తుందని నమ్మబలికాడు. అయితే మీరు చేయవల్సిందల్లా ఉపాధి పనులకు వచ్చి బిల్లుపడిన వారి వద్ద రూ.50లు అసలు పనికి రాకపోయినా వారి వద్ద నుంచి రూ.100 నుంచి రూ.200లు వసూలు చేయాలని ఆదేశాలు ఇచ్చారు. దీంతో వారి అమాయకత్వాన్ని అలుసుగా చేసుకుని నౌపడలో 30 మంది మేట్లతో ఒక్కొక్క వారినికి వేతనదారుల నుంచి సుమారు 4లక్షల రూపాయల వరకు వసూలు చేశారు. వంద రూపాయలు ఇచ్చిన వారిని వివరాలు రాసుకుని, ఇవ్వని వారికి మరోసారి బిల్లులు రాకుండా చేస్తానని బెదిరిస్తున్నట్లు వేతనదారులు చెబుతున్నారు. వీటిలో కొంత మొత్తం మేట్లుకు అప్పగించి మిగతా మొత్తాన్ని ఫీల్డ్ అసిస్టెంట్ దోచుకుంటున్నాడని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఇదే విషయంపై పలుమార్లు అధికారులు ఎదుట విచారణ ఎదుర్కొన్న ఫీల్డ్ అసిస్టెంట్ ఎప్పటికీ తన తీరును మార్చుకోలేదు. విచారణకు వచ్చిన అధికారులు కూడా ఇతనిపై చర్యలు తీసుకోకుండా తాత్సారం చేస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ వ్యవహారంతో ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని పలువురు వైసీపీ నాయకులు వ్యతిరేకిస్తున్నారు. ఇప్పటికైనా ఫీల్డ్ అసిస్టెంట్ దందాను అరికట్టి అతనిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# జోరున కురిసిన వర్షంతో అన్నదాత హర్షం

బూర్జ, జూలై 5 ప్రభాతవార్త



మండలంలోని బుధవారం వర్షం ఎడతెరిపి లేకుండా కురవడంతో అన్నదాత ఆనందం వ్యక్తం చేశారు. గత నెల రోజులుగా సరైన వర్షాలు లేక మండుతున్నఎండలకు ప్రజలు భరించలేక బెంబేలెత్తిపోయారు. ప్రస్తుతం కురిసిన వర్షంతో వాతావరణం చల్లబడడంతో పాటు ఇటీవల వరి విత్తనాలు జల్లిన రైతులు హర్షం వ్యక్తం చేశారు. పొలాల్లో, కాలువల్లో నీరు చేరింది.

# రైల్వే స్టేషన్ అభివృద్ధికి కృషి చేస్తా

## ఎంపి రామ్మోహన్‌నాయుడు దృష్టికి పలువురు వినతులు

కంచిలి, జూలై 5 ప్రభాతవార్త

సోంపేట రైల్వేస్టేషన్ అభివృద్ధికి కృషి చేస్తానని ఎంపిరామ్మోహన్‌నాయుడు ఇచ్ఛాపురం ఎమ్మెల్యే అశోక్‌బాబుతో కలిసి పరిశీలించారు. బుధవారం ఆయన సోంపేట రైల్వేస్టేషన్‌లో నెలకొన్న సమస్యలకు స్థానికుల నుంచి అడిగి తెలుసుకున్నారు. కంచిలి పాత జాతీయ రహదారి నుంచి రైల్వేగేటుమీదుగా గొల్లకంచిలి, పురుషోత్తపురం, బాసుబంజిరి, రామచంద్రాపురం గ్రామాలకు వెళ్లడానికి రైల్వేగేటు రైళ్ల కోసం వేస్తుండడంతో చాలా సమయం వరకు వేచి ఉండాల్సి వస్తుందని చెప్పారు. అలాగే రైల్వే గేటు వద్ద గాని, కంచమ్మ గుడి వద్ద గాని అండర్ బ్రిడ్జి ఏర్పాటు చేస్తే రాకపోకలకు సౌలభ్యంగా ఉంటుందని వినతిపత్రంలో కోరారు. అలాగే వృద్ధులు రైలు దిగే సమయంలో ప్లాట్‌ఫాం దాటేందుకుచాలా ఇబ్బందులు పడుతున్నారని రైల్వేస్టేషన్ సమీపంలో ప్లాట్‌ఫాం వద్ద వీల్‌చైర్‌లో తీసుకు వెళ్లేందుకు ప్లాట్‌ఫారంలు ఏర్పాటు చేయాలని దీని కోసం సోంపేట రోటరీ క్లబ్ అధ్యక్షులు, కార్యదర్శి కృష్ణారావులు వినతిపత్రం అందించారు. అలాగే స్టేషన్‌లో భోగిలు తెలిపేందుకు సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, అలాగే స్టేషన్‌ను ఆధునీకరించాలని వైజాగ్ నుంచి పలాస వరకు వస్తున్న ఇఎంయును ఇచ్ఛాపురం వరకు పొడిగించాలని, ఈ రైలు పొడిగిస్తే ముఖ్యంగా విశాఖపట్నం వెళ్లేందుకు రోగులకు సౌకర్యంగా ఉంటుందని ఈ ప్రాంతంలో కిడ్నీ సమస్య ఎక్కువగా ఉండడం వల్ల విశాఖపట్నం వెళ్లి రావాల్సి వస్తుందని, ఈ ప్రాంతంలో నిరుపేద కిడ్నీ రోగులు వేకువజామున వెళ్లేందుకు ప్రైవేటు బస్సులను ఆశ్రయిస్తున్నారని ప్రైవేటు బస్సుల ధరలు 500 నుంచి వెయ్యి రూపాయల వరకుచెల్లించాల్సి వస్తుందని అన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎంపి, ఎమ్మెల్యేలు ఇచ్ఛాపురం, జాడుపూడి, సోంపేట, బారువ, మందస, పలాసస్టేషన్‌లతో పాటు మిగతా స్టేషన్లు కూడా అభివృద్ధి జరిగేలా పార్లమెంట్‌లో సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కారమయ్యేలా చూస్తానని అన్నారు. అంపురం రైల్వే గేటు వద్ద కూడా రాకపోకలు సాగించేందుకు చాలా సమయం వేచి ఉండాల్సి వస్తుందని అక్కడ కూడా అండర్ బైపాస్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో మద్దిల ఆనందరావు, బంగారు కురయ్య, మాదిన రామారావు, బంగారు కురయ్య, మద్దిల భాస్కరరావు, గేదెల రమేష్, కిషోర్, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జగనన్న పాలనలో అందరికీ పథకాలు

కంచిలి, జూలై 5 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో అందరికీ పథకాలు అందుతాయని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. బుధవారం కంచిలి మండలం జె.శాసనాం గ్రామంలో అమ్మఒడి విజయవంతం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో అర్హులందరికీ పథకాలు అందిస్తామని పార్టీలకు సంబంధం లేదని అన్నారు. కార్యక్రమంలో ఇప్పిలి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# రూ.10వేలు డిఎంహెచ్‌ఓ పింఛను అందజేత



కోటబొమ్మాళి, జూలై 5 ప్రభాతవార్త

మండలం జర్జంగి గ్రామ సచివాలయ పరిధి అదే గ్రామ ఎస్సీ కాలనీకి చెందిన చిన్నారి దండాసి రోణి విల్సన్ సికిల్ సెల్ ఎనిమియాతో బాధ పడుతున్న నేపథ్యంలో మంజూరైన పింఛను పది వేల రూపాయలు జెడ్పీటిసి సభ్యులు దుబ్బ వెంకటరావు, వైసీపీ సీనియర్ నాయకులు, ఎంపీటీసీ ప్రతినిధి అన్నెపు రామారావులు అ ందజేశారు. ఈ కార్యక్రమంలో క్షేత్రసహాయకుడు కవిటి రమేష్, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

# నిర్మాణాల్లో జాప్యమెందుకు?



కోటబొమ్మాళి, జూలై 5 ప్రభాతవార్త

జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాల్లో లబ్ధిదారులు ఎందుకు జాప్యం చేస్తున్నారని టెక్కలి సబ్‌కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి ప్రశ్నించారు. బుధవారం హరిశ్చంద్రపురం పంచాయతీ వింజాంపాడు శ్రీజగన్నాధపురం పంచాయతీలో పలు గ్రామాల్లో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ఇళ్ల నిర్మాణాలు ఎందుకు జాప్యం జరుగుతున్నాయని ఆరా తీశారు. హుదూద్ తుపాన్‌లో తనకున్న పూరిగుడిసె కూలిపోవడంతో నిలువ నీడ లేక వింజాంపాడు గ్రామంలో ఉన్న ఉప్పాడ వెంకన్నకు జగనన్న కాలనీలో ఇళ్లు మంజూరైన నిర్మాణం ఎందుకు జరగలేదని సబ్‌కలెక్టర్ ఆగ్రామానికి వెళ్లి ఆరా తీశారు. లబ్ధిదారు వెంకన్నతో పాటు అక్కడి గ్రామస్తులు వెంకన్న ఆర్థిక పరిస్థితి, పెరిగిన ధరలు తదితర విషయాలు సబ్‌కలెక్టర్‌కు వివరించారు. అయితే ఈ విషయంలో ఎవరూ నిర్లక్ష్యం చేసినా నిర్మాణం చేపట్టని ఇళ్లు పట్టాలను రద్దు చేయడం జరుగుతుందని ఇది అందరికీ వర్తిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈయనతో పాటు తహశీల్దార్ జి.ఈశ్వరమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

# డీలర్లు మహాసభను విజయవంతం చేయాలి

కోటబొమ్మాళి, జూలై 5 ప్రభాతవార్త

ఈ నెల 23న విజయవాడలో జరగబోయే రేషన్ డీలర్ల మహాసభను డీలర్లందరూ హాజరై విజయవంతం చేయాలని డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షులు సోమేశ్వరరావు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రం ఎంఎల్ఎస్ పాయింట్‌లో కోటబొమ్మాళి, సంతబొమ్మాళి మండలాల డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బియ్యం తూకం వేసి ఇవ్వాలని, తరుగుదల లేకుండా చూడాలని, కందిపప్పు పంపిణీ చేయకపోవడం తదితర సమస్యలను డీలర్లతో చర్చించారు. ఈ సమావేశంలో డీలర్ల ప్రతినిధులు ఆరంగి రామారావు, దానయ్య, సుంకరి రాము, దాలెప్ప, తదితరులు పాల్గొన్నారు.





# ప్రేమించడంతో సరిపోదు..

ప్రేమబంధంతో మనసులు కలిశాయనుకుంటే సరిపోదు. దాన్ని నిలబెట్టుకోవడానికి ఇద్దరూ కృషి చేస్తేనే ఆ బంధం శాశ్వతం అవుతుందంటున్నారు నిపుణులు. కొందరు లవ్ ఎట్ ఫస్ట్ సైట్ అంటూ తేలికగా ప్రేమలో పడిపోతారు. వారి మనసునీ తమ ప్రేమతో ముడిపడేలా చేయగలరు. మరికొందరు అవతలివ్యక్తి గురించి తెలిసిన తర్వాత ప్రేమించడం మొదలు పెడతారు. ప్రేమికులుగా ఆ సమయంలో ప్రేమంత మధురమైది మరేదీ ప్రపంచంలో లేదనిపిస్తుంది. ఒకరికొకరు తమ గురించి అవతలివారికి చెప్పడానికి ప్రయత్నిస్తారు. ఎదుటివారి గురించి తెలుసుకోవడానికి ఉవ్విళ్లూరతారు. ఇరువురి నడుమ ప్రతి చిన్న విషయమూ తీయగా అనిపిస్తుంది. చిన్న చిన్న తగవులు కూడా ఆ ప్రేమికులను మరింత దగ్గర చేస్తాయి. ఒకరితో మరొకరు ఎక్కువ సమయం గడపడానికి ప్రయత్నిస్తారు.

**కృషితో..** ఏడడుగులు నడిచిన తర్వాత కొత్త కాపురాన్ని తీయగా ప్రారంభించడంతో ఆ నూతన దంపతులకు జీవితం రంగుల మయంగా అనిపిస్తుంది. మధురమైన ఆ ప్రేమ బంధానికి రెండో భాగం మొదలవుతుంది. ఆ తర్వాత దాన్ని శాశ్వతం చేసుకోవాల్సిన బాధ్యత ఇరువురిదీ. మొదట్లో ఉండే ప్రేమను కలకాలం ఉండేలా నిలబెట్టు కోవడానికి భార్యాభర్తలిద్దరూ కృషి చేయాలి. ఎదుటివారిని అర్థం చేసుకోవడం ప్రారంభించాలి. వారి బలాలు, బలహీనతలను గుర్తించి గౌరవించాలి. బలాలను ప్రశంసించకపోయినా ఫరవాలేదు. బలహీనతలను మాత్రం విమర్శించకూడదు. అలా చేస్తే వారిని అవమానించినట్లుగా భావించే ప్రమాదం ఉంటుంది.

**పంచుకొని...** మనసుకు నచ్చినవారిని ప్రేమించేలా చేసుకోవడంలో పడ్డ కష్టం కన్నా, ఆ బంధానికి కట్టుబడి, దాన్ని శాశ్వతం చేసుకోవడానికి మరెన్నో రెట్లు కష్టపడాల్సి ఉంది. ఇరువురూ తమకంటూ సమయాన్ని కేటాయించుకోవాలి. సంతోషాన్ని మాత్రమే కాకుండా, జీవితంలో వివిధ దశల్లో వచ్చే సవాళ్లను కూడా కలిపి ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలి. సమస్య వచ్చినప్పుడు అది ఏ ఒక్కరిదైనా ఇరువురిదీ అనుకోవాలి. తమ బాధ్యతగా స్వీకరించి పంచుకొని, చర్చించాలి. కుటుంబ సమస్యలనూ సున్నితంగా పరిష్కరించుకోగలగాలి. అప్పుడే ఇరువురి మనసులూ.. ఒకేలా ఆలోచించడం మొదలు పెడతాయి. ఒకరి కోసం మరొకరు అన్నట్లు మనసులు ముడిపడి, ఇద్దరి మధ్య ప్రేమ బంధం శాశ్వతమవుతుంది. ❑

# గిరిజన మహిళలకు చేయూతనివ్వాలని..

**ఉద్యోగబాధ్యతల తర్వాత గిరిజన మహిళలకు చేయూతనివ్వాలనుకుంది ఓ మహిళాబృందం. ఆ ఆశయమే 'కమలి ట్రైబ్స్' సేవాసంస్థగా మారింది. చదువుకోవాలనే కలను వీడి, ఉపాధి కోసం కూలీగా మారే యువతుల ఆశయాలను బతికిస్తోంది. పేదరికంలోమగ్గుతున్న వేల మంది గిరిజన మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని ఆ మహిళాబృందం స్ఫూర్తి తెలుసుకుందాం..**

రిచా ఖేర్వాడకు టీచర్ అవ్వాలనికల. రాళ్లు పగలగొటే చోట తండ్రి కూలీగా పనిచేసేవాడు. చదువుకొని కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలవాలనుకున్న రిచాకు పదో తరగతిలోనే అనుకోని అవాంతరమెదురైంది. తీవ్ర అనారోగ్యానికి గురై తండ్రి మంచాన పడ్డాడు. దీంతో రిచా చదువు మానేసి కూలీగా మారింది. అప్పుడే తనకు 'కమలి ట్రైబ్స్' గురించి తెలిసింది. హస్తకళల్లో శిక్షణనిచ్చి ఉపాధి కల్పిస్తున్నట్లు తెలుసుకొంది. 18 ఏళ్ల పూర్ణిమది కూడా ఇలాంటి కథే. తల్లిదండ్రుల సంపాదన కుటుంబానికి సరిపోక, చదువుకు దూరమైందీమె. ఉన్నతవిద్యాభ్యాస కలను పక్కనపెట్టి, కూలీ అయ్యింది. ఇలా చదువు మానేసికూలీలుగా మారుతున్న మహిళలెందరికో చేయూత నిస్తోంది 'కమలి ట్రైబ్స్'.

**బృందంగా ఏర్పడి...** గిరిజన మహిళల సామాజికాభివృద్ధి కోసం తమవంతు సేవనందించాలనుకున్నారు కొందరు వదాన్యులు. వారే సరళ ముంద్ర, డాక్టర్ రాధిక, క్రాంతి మాధుర్, కుసుం బోర్దియా, శ్యామల వెర్దియా, విమలా ముంద్ర, సరోజ్‌బాప్నా. వీరంతా వివిధ వృత్తులు, వ్యాపారాల్లో రెండు దశాబ్దాలకుపైగా అనుభవజ్ఞులు, విద్య వంటివి అందించడంలో సేవలందిస్తున్న 'రాజస్థాన్ వనవాసీ కల్యాణ్ పరిషద్ (ఆర్వీకేపి)' అనే ఎన్జీవోతో ఏడేళ్లక్రితం చేయి కలిపి, 'కమలి ట్రైబ్స్' ప్రారంభించారు. ఈ మహిళా బృందం చేయూతతో ఉదయ్‌పూర్ చుట్టుపక్కల భిల్, సహారియా, మీనా, గరాసియాస్, దామోర్ వంటి ప్రాంతాల్లో వెయ్యిమందికిపైగా మహిళలిప్పుడు ఆర్థికంగా నిలబడ్డారు. రిచా, పావెల్ వంటి యువతులు ఇక్కడ పని చేస్తూనే ఉన్నత విద్యాభ్యాసాన్నీ.. పూర్తి చేస్తున్నారు. నచ్చిన రంగాల్లో అడుగు పెడుతున్నారు.





**వర్క్‌షాపులతో....** ఫైన్‌ఆర్ట్స్‌లో మాస్టర్స్ చేసిన సరళా ముంద్ర చీఫ్ డిజైనర్‌గా కమలి ట్రైబ్స్‌లో మహిళలకు పలురకాల హస్తకళల్లో శిక్షణనిస్తున్నారు. 'కాగితాలతో బొమ్మలు, కవర్ల తయారీ, మట్టి పాత్రలపై పెయింటింగ్, హ్యాండ్ బ్లాక్ ప్రింటింగ్, పోట్లీ బ్యాగులు కుట్టడం, కుషన్ కవర్లపై ఎంబ్రాయిడరీ, పూసల ఆభరణాలు వంటి 65 రకాల ఉత్పత్తుల తయారీలో శిక్షణనిస్తాం. వీరికందరికీ ముడిసరకును ఇప్పించడమే కాకుండా 15 మందిని ఒక బృందంగా చేసి దానికి వారిలోనే ఒకరిని నేతృత్వం వహించేలా శిక్షణనిస్తాం. అలా ప్రతి బృందాన్ని ఆ హెడ్ పర్యవేక్షిస్తుంటారు. తయారీ నుంచి మార్కెటింగ్ వరకు కావాల్సిన నైపుణ్యాలు అందిస్తున్నాం. పలు ప్రాంతాల్లో వర్క్‌షాపులు నిర్వహించి కాంతా, క్రాస్ స్టిచ్ తదితర ఎంబ్రాయిడరీల్లో శిక్షణనిస్తున్నాం. కమలి ట్రైబ్స్ ద్వారా ప్రతి మహిళ నెలకు కనీసం రూ.5 నుంచి రూ.10వే ఆదాయాన్ని అందుకుంటూ ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తున్నారు. చదువుపై ఆసక్తి ఉన్నవారు ఇందులో పనిచేస్తూనే ఉన్న విద్యాభ్యాసం చేస్తున్నారు. ఈ ఉత్పత్తులన్నింటినీ ఆన్‌లైన్ ద్వారా విక్రయిస్తున్నాం. కమలి ట్రైబ్స్ వార్షికాదాయం రూ.50 లక్షలు. అలాగే కొత్తట్రెండ్ డిజైన్స్ కోసం నిఫ్ట్ డిజైనర్స్‌తో కలిసి పనిచేస్తూ, వాటిని గిరిజన మహిళలకు నేర్పుతున్నాం. ఈ సంస్థ ద్వారా మరెందరికో ఆర్థిక స్వాతంత్ర్యాన్ని కల్పించాలనే లక్ష్యంతో ఉన్నాం' అంటున్నారు సరళాముంద్ర. ❑



# క్యాప్సికంలో భలే పోషకాలు..

**సాధారణంగా ప్రతి ఒక్కరికీ కొన్ని కూరగాయలు నచ్చవు. దాంతో వంటకం చేస్తే అస్సలు నోట్లో పెట్టుకోలేం. అలా మీరు క్యాప్సికం లేదా బెల్‌పెప్పర్ తినడానికి ఇబ్బంది పడుతున్నారా? దీని ప్రయోజానలు తెలిస్తే అస్సలు వదలరు.**

- సలాడ్లూ, ఫాస్ట్ ఫుడ్ వంటకాల్లో వీటిని ఎక్కువగా వాడుతుంటారు. ఇందులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు మెండుగా ఉంటాయి. వీటిలోని యాంటీ ఆక్సిడెంట్లు గ్యాస్ట్రిక్, మూత్రాశయ, గర్భాశయ క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. అలానే ఇవి ఫ్రీరాడికల్స్‌కు వ్యతిరేకంగా పోరాడతాయి. చర్మ సంస్యలను తగ్గిస్తాయి. వృద్ధాప్య సంకేతాలను నియంత్రిస్తాయి.
- ఇందులో విటమిన్ సి పుష్కంగా ఉంటుంది. ఇది బలమైన కొలాజెన్‌ని నిర్మించడంలో సహాయపడుతుంది. అలాగే మహిళలకు ఎక్కువగా ఇబ్బంది పెట్టే ఆర్థరైటిస్ ప్రమాదాన్నీ తగ్గిస్తుంది. రోగ నిరోధక శక్తిని కల్పించి అనేక వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తుంది.
- క్యాప్సికంలో లైకోపీన్, పొటాషియం పుష్కలంగా ఉన్నాయి. ఇది హోమోసిస్టీన్ స్థాయులను తగ్గిస్తుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. రక్తపోటును అదుపులో ఉంచుతాయి. ❑






# మగువలకు వైవిధ్యమైన నగలు

తరాలెన్ని మారినా, యుగాలెన్ని గడిచినా.. మగువలకు నగలపై మక్కువ తీరనిది. అందుకే తయారీదారులు ఎప్పటికప్పుడు నయా ట్రెండ్‌లెన్నో సృష్టించి వారిని మెప్పిస్తూ ఉంటారు. అలాంటివే ఈ ఎసెమెట్రికల్ నెక్లెస్‌లు కూడా. విభిన్నమైన డిజైన్లనూ, ఆకృతులనూ కలగలిపి తయారు చేసిన ఆ ఆభరణాలు..అమ్మాయిల మెడ సోయగాన్ని మరింత పెంచేస్తున్నాయి. వాటిని మీరూ ఓసారి చూసేయండి.













## చెలి చిట్కా

ఎంత ముచ్చటపడి చేయించుకున్నా.. కప్‌బోర్డులు కొద్ది కాలానికే కళ తప్పినట్లుగా తయారవుతాయి కదా! ఒక గిన్నెలో కొబ్బరి నూనె తీసుకుని, వస్త్ర తో తుడవండి. మళ్లీ కొత్తవాటిలా మెరిసి పోతాయి. ❑

## వ్యథ


# కౌన్సెలింగ్‌తో ప్రవర్తన మార్చవచ్చు !



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

**ప్రశ్న:** నేను ఒంటరి మహిళను ఐదేళ్ల క్రితం నా భర్త చనిపోయారు డ్రైవరుగా వృత్తి సాగిస్తున్న ఆయన తాగుడుకు బానిసయ్యారు. దీనివల్ల లివర్ వాచి పోయి, చిట్లిపోవడంతో వాంతులు, విరేచనాలలో రక్తస్రావం అయ్యింది. తీవ్రమైన ఈ జబ్బు తగ్గించడానికి లివర్ మార్చడమే పరిష్కరమని డాక్టర్లు చెప్పారు. దీనికి కనీసం 50,60 లక్షలు ఖర్చు అవుతుందని తెలిపారు. మాకు అంత ఆర్థిక స్థోమత లేకపోవడంతో ఆయనను బ్రతికించుకోలేకపోయాము. ఆయన చనిపోయిన తరువాత మా నాన్న సహాయంతో చిన్న కొట్టుపెట్టుకుని పిల్లలను పోషించుంటు బతుకుబండిని లాగుతున్నాను. నా కుమారుడు రెండేళ్ళ క్రితం ఇంటర్ ఫెయిలయ్యాడు. ఇక చదవడం తనవల్ల కాదని చెప్పాడు. తాను తన తండ్రి లాగా డ్రైవర్ అవుతానన్నాడు. మా ఆయన అనుభవం వల్ల అతనికి డ్రైవింగ్ నేర్పకుండా, కొద్ది విస్తరించిన మా షాపును చూసుకోమన్నాను. అయితే అతను షాపులో డబ్బు తీసుకుని సినిమాలు, షికార్లుకు వెళ్లడం చూసి భయమేసింది. దీంతో తెలిసిన వారి వద్ద పనికి కుదిర్చాను అక్కడా సరిగా పనిచేయడం లేదు. అతన్ని ఎలా బాగుచేయాలో అర్థంకాని పరిస్థితుల్లో నా కూతురి నిర్వాకం నెత్తిన బండలా మారింది. ఆమె ఒక అబ్బాయితో వెళ్లిపోయింది. పోలీసులకు ఫిర్యాదు చేస్తే మూడు రోజులు వెదికి పట్టుకున్నారు. అబ్బాయి కూడ మైనర్ కావడంతో పోలీసులు ఇద్దరికి కౌన్సెలింగ్ చేసి పంపేశారు. అయితే ఆ అబ్బాయి పోతూ పోతూ ఎప్పటికైనా మా అమ్మాయిని తన భార్యను చేసుకుంటానని సవాలు చేశాడు. దీంతో భయపడి ఆమెను కాలేజి మాన్పించేశాను. మా అమ్మ, నాన్న ఇతర పెద్దలు బుద్ధిమాటలు చెప్పి ఆమెను మార్చే ప్రయత్నం చేశారు. అయినా ఆమె ప్రవర్తనలో మార్పురాలేదు. తాను మేజర్ కాగానే వెళ్లి పోయి అతన్నే పెళ్ళి చేసుకుంటానని అంటున్నది. ఆమె కోసం తపిస్తున్న నన్ను విమర్శిస్తున్నది. నా గయ్యాళితనం వల్లనే మావారు తాగుబోతు అయ్యారని అంటున్నది. భర్తను బ్రతికించుకోలేని దద్దమ్మ అంటు ఈసడిస్తున్నది. ఇంట్లో కూర్చుని పని పాటా లేకుండా సెల్‌ఫోన్ చూసుకుంటు కాలం గడుపుతున్నది నాకు ఇంటిపనిలో కొంత సాయం చేయమంటే ససేమిరా అంటోంది. ఎంత సేపు సెల్‌ఫోన్ చూడటం ఎందుకని లాక్కోపోతే ఉగ్రరూపం దాల్చి తిట్టి, తిరగడబడి కొట్టడానికి వస్తోంది. ఆమెకు వ్యతిరేకంగా ఏమి చెప్పినా అరచి కేకలు పెడుతున్నది. అర్థరాత్రి దాటిన సెల్‌ఫోన్ చూస్తూ గడిపేస్తుంది. ఉదయం తొమ్మిది అయినా నిద్ర లేవదు. పదిరోజుల క్రితం చేతిమణికట్టు వద్ద బ్లేడుతో కోసుకుని గాయ పరచుకున్నది. దీంతో స్నేహితుల సలహాతో సైకియాట్రిస్టువద్దకు తీసుకెళ్లాను. ఆయన అన్ని పరీక్షలు చేసి మా అమ్మాయి ఉద్వేగలోపాలతో బాధపడుతున్నదని చెప్పారు. ఆలోచనలు తగ్గి మనసు కుదుటపడేందుకు మందులు రాసిచ్చారు. మందులు వాడుతున్నందున ఆమె కొంత నెమ్మదించింది. అయినా అబ్బాయితో ప్రేమ విషయం మరచి పోవడం లేదు. తాను కాలేజికి వెళతానని అంటున్నది. అయితే ఆమెను కాలేజికి పంపడానికి నాకు ధైర్యం చాలడం లేదు. అయితే సైకాలజిస్టు ద్వారా కౌన్సెలింగ్ చేయిస్తే ఆమెలో మార్పు వస్తుందని నా స్నేహితురాలు ఒకామె చెప్పింది. మేము ఇంతమంది చెప్పినా, డాక్టరు మందులు ఇచ్చినా మారనివ్యక్తి సైకాలజిస్టు చెపితే మారుతుందా అన్నది నా అనుమానం. ఈ దశలో మా అందరి సమస్యలకు తగిన పరిష్కార మార్గాలు చూపగలరు.

- ఒక సోదరి, ఒంగోలు



**జవాబు:** అమ్మా, మీ బాధ అర్థం అయ్యింది. అబ్బాయి అలా, అమ్మాయి ఇలా, ఒంటరి జీవితం ఎలా అన్న సంఘర్షణ మిమ్మల్ని వెంటాడుతున్నది. మీ లాంటి సమస్యలు ఎదుర్కొంటున్న వారు అక్కడక్కడ తారస పడుతుంటారు. అయితే ప్రతి ఇంటిలోను ఏదో ఒక సమస్య మనసును బాధిస్తుంటుంది. సమస్యలు ఎదురయినపుడు బాధపడటం, సానుభూతికోసం అందరికి చెప్పుకోవడం కంటే నిపుణులను కలవడం మంచిది. మీ అబ్బాయి అమ్మాయి ఇద్దరిలోను ప్రవర్తనా లోపాలు ఉన్నాయి. అమ్మాయిలో ఉద్వేగలోపాలు కూడ ఉన్నాయి. ప్రవర్తనా లోపాలను కౌన్సెలింగ్ ద్వారా సరిదిద్దవచ్చు. ఉద్వేగ లోపాలను ఒక స్థాయి వరకు తగ్గించవచ్చు. ప్రవర్తనా లోపాలకు ఆలోచనలో లోపం, పరిసరాల ప్రభావం, పెంపక లోపాలకు ఆలోచనలో లోపం, పరిసరాల ప్రభావం, పెంపక లోపం లాంటివి కారణం. ఉద్వేగలోపాలకు వీటితోపాటు హార్మోన్ల లోపము ఉండవచ్చు. మీవారు తాగడం, దానివల్ల ఆయన లివర్ పాడవటం మరణించడం దురదృష్టంగా మీరు భావిస్తారు. అయితే మొదటే మేల్కొని ఆయనకు చికిత్స చేయించి మందు మాన్పించి ఉంటే సమస్య వచ్చేది కాదు. చేతులుకాలిన తరువాత ఆకులు పట్టుకున్నట్టు, చాల మంది ఇలానే బాధపడుతుంటారు. మీ భర్త వ్యసనం వల్ల మీరు ఒంటరిగా మిగిలారు. మీ పిల్లల్లో ప్రవర్తనా లోపాలు తలెత్తాయి. సహజంగా ఎదిగే వయసులో సరైన నియంత్రణ లేకపోతే కొందరు పిల్లలు దారితప్పే అవకాశం ఉంటుంది. ఒంటరి మహిళలో పెంపకంలో పెరిగిన వారిలో లోపాలు తలెత్తే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి అనుభవం ఉన్న సైకాలజిస్టు ద్వారా కౌన్సెలింగ్ చేయిస్తే మీ సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది. మీ అమ్మాయి విషయంలో మరింత జాగ్రత్త అవసరం. ఆమెకు సైకియాట్రిస్టు వద్ద చికిత్స కొనసాగించండి. పిల్లలు ఇద్దరికి సానుకూల ప్రేరణ, మంచి లక్ష్యాల నిర్దేశం అవసరం. సైకాలజిస్టు కాగ్నెటివ్ బిహేవియర్ థెరపి, ఉపశమన మార్గాల ద్వారా వారిలో మార్పు తీసుక వస్తారని నమ్మండి. ❑

## ఆధ్యాత్మికం



# మీమాంస



సాయి భక్తుడు సాయి బాబానే పూజిస్తాడు. అర్చిస్తాడు. సాయి తెలిపిన పారాయణ గ్రంథాలు పారాయణ చేస్తాడు. ఇలా ఎన్నో మార్గముల ద్వారా సాయిని మదిలో నిలపుకొనటానికి ప్రయత్నిస్తాడు. సాయి తప్ప వేరెవరినీ ధ్యానించడు. ప్రార్థించడు. అంటే కేవలం సాయికే అంకితమై ఉంటాడు. బెంగళూరు నివాసి శ్రీ ఎం.రామారావు. ఆయన సాయి పరిధిలోనికి వచ్చాడు. ఆయన కుమార్తె అత్తవారు మధ్వ సాంప్రదాయానికి చెందిన వారు. ఆయన మనుమరాలు అంటే కూతురు, కూతురు చిన్న బిడ్డ, రామారావుగారి వద్దనే ఉంటోంది. ఒకసారి ఆ బిడ్డకు నలతగా ఉన్నది. రామారావుగారి భార్య, భర్తను రాఘవేంద్ర స్వామి మఠమునకు పోయి మనమరాలికి నవగ్రహ తాయత్తును తెమ్మని చెప్పింది.రామారావు ఎప్పటికప్పుడు వాయిదా వేస్తూవచ్చారు. ఆ తాయత్తును తేవటానికి. ఎందుకంటే తాను సాయిని నమ్మినాడు. వేరొకరి వద్దకు పోయి తాయత్తును తెచ్చుట సాయి భక్తికి భంగమవుననే ఉద్దేశ్యంతో తెచ్చుట లేదు. కాని ఒకసారి తెచ్చుట తప్పనిసరి అయినది. అది మార్చి 11న 1986లో జరిగింది. అలా ఆయన తాయత్తును తెచ్చుట సమంజసమా? కాదా? అనే మీమాంసలో పడినాడు. ఎటు తేల్చు కొనలేకపోయినాడు ఆయన. ఆ పరిసర ప్రాంతముల వద్ద నుండు శ్రీ టీ.కే. అయ్యం గార్ అనే సత్పురుషుని తాను చేసినది సబబా? కాదా? అని ప్రశ్నించాడు. ఆయన ఉన్నది ఒకటేనని, అంతా ఏకత్వమనే అభిప్రాయాన్ని చెప్పారు. పురందరదాసు శైవ సాంప్రదాయకుడు, అయినను హరిని కీర్తించాడు. విజయదాసు మధ్వ యోగి అయినను శివుని కీర్తించాడు. ఒక సాయి సాహిత్యంలోనికి వస్తే, మాతాజీ కృష్ణప్రియ రాఘవేంద్ర స్వామి భక్తురాలు. చివరకు సాయి భక్తురాలైంది. ఏ యోగి చెప్పినా, యోగులందరూ ఒకటే అనే భావన కలుగుతుంది. నా ప్రయాణంలో కాని తీరం చేరుకున్నాను, తీరా చూస్తే, ఆ తీరంలో ఉన్నది నీవే.. అనే భావన కలిగితే చాలు.

- యం.పి.సాయినాథ్

శ్రీకాకుళం వార్త 25 Glorious years



# ఇచ్ఛాపురం రైల్వే సమస్యలు పరిష్కరించండి

## ఎంపీ రామ్మోహన్‌నాయుడు

ఇచ్ఛాపురం, జూలై 5 ప్రభాతవార్త



ఇచ్ఛాపురం రైల్వే సమస్యలను పరిష్కరించాలని ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు కోరారు. ఈ మేరకు ఈస్ట్‌కోస్ట్ రైల్వే ఖుర్దా డివిజన్ డిఆర్ఎం రింకేష్ రాయ్‌కు వినతిపత్రం అంద జేశారు. ఇచ్ఛాపురం రైల్వేస్టేషన్ సందర్శించిన డిఆర్ఎంను ఎంపి రామ్మోహన్‌నాయుడు స్టేషన్ ఆవరణలో కలిసారు. ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు, రోడ్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలని కోరారు. ఎక్స్‌ప్రెస్ ట్రైన్లుకు హాల్టులుకల్పించాలని కోరారు. ఖుర్దా డివిజన్‌పరిధిలో గల ఇచ్ఛాపురంనుంచి పలాస వరకు గల స్టేషన్ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. అండర్ పాసెజ్‌లు నిర్మాణం చేపట్టినప్పుడు నీరు నిల్వ లేకుండా సాంకేతిక సమస్యలను అధిగమించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బెందాళం అశోక్, పలాస టీడీపీ ఇన్‌చార్జ్ గౌతు శిరీష, జిల్లా తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి ఆశి లీలారాణి, బిసి సాధికార సమితి కన్వీనర్ కొండ శంకర్‌రెడ్డి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కాళ జయదేవ్ యాదవ్,పట్టణాధ్యక్షులు కాళ్ల ధర్మారావు, జన్నెల సంతోష్‌కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ మొదటి సెమిస్టర్ ఫలితాల్లో స్వర్ణభారతి విద్యార్థుల ప్రతిభ

ఇచ్ఛాపురం, జూలై 5 ప్రభాతవార్త



డిగ్రీ మొదటి సెమిస్టర్ ఫలితాల్లో స్వర్ణభారతి డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. వలపల హర్షిత 9.5 గ్రేడ్ పాయింట్లు సాధించారు. వలపల దుర్గాభవానీ ద్వితీయ సెమిస్టర్ ఫలితాల్లో ప్రథమస్థానంలో నిలిచారు. వీరిద్దరు అక్కాచెల్లెలు కాగా నిరుపేద కుటుంబీకులు. వీరి తండ్రి కోవిడ్ మరణం చెందగా తల్లి కూలి పనులుచేయిస్తూ చదివిస్తుంది. హర్షితను విద్యాసంస్థల చైర్మన్ చాట్ల తులసీదాస్‌రెడ్డి, ప్రిన్సిపాల్ కె.సందీప్, జయప్రకాష్ తదితరులు అభినందించారు.

# ఈదుపురం బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్‌కు సన్మానం

ఇచ్ఛాపురం, జూలై 5 ప్రభాతవార్త




జెసిఐ క్లబ్ ఆధ్వర్యంలో ఈదుపురం బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్ ఉలాసి దూదమ్మకు సన్మానించారు. సెల్యూట్ ది పైలెట్‌స్టార్ అనే బిరుదుతో సత్కరించారు. ఆమె సేవలను సబ్‌పోస్ట్‌మాస్టర్ భానుప్రకాష్ కొనియాడారు. ఉత్తమ 6వ ఉద్యోగిగా రాష్ట్ర పోస్టల్ సర్వీసులో బిరుదు పొందారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జెసిఐ అధ్యక్షులు స్వరూప్‌కుమార్, ఢిల్లేస్, షన్ముఖరావు, మహిళా ప్రతినిధి పైడిశెట్టి స్నిగ్ధ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు లేని రాష్ట్రం జగనన్న ధ్యేయం

పాతపట్నం,జూలై 5 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్‌ను సమస్యలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడమే జగనన్న ముఖ్య ధ్యేయమని అందుకుగాను ప్రతి ఒక్కరు జగనన్నకు సహకరించాలని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి కోరారు. మండలం పెద్దలోగిడి గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆమె పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల్లో అర్హులైన ప్రతి ఒక్కరూ జగనన్న పథకాలు అందుకోవాలని అదే విధంగా పలు రకాల ధృవపత్రాలు పైసా ఖర్చు లేకుండా పొందాలని అన్నారు. అనంతరం ఆమె లబ్ధిదారులకు ధృవపత్రాలను అందించారు. గ్రామసర్పంచ్ డాకర చిన్నారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డిఎల్‌డిఓ అలవేలు మంగా, మండల ప్రత్యేకాధికారి మంచు కరుణాకరరావు, వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, జెఎస్‌సి కన్వీనర్ ఏనుగుతల సూర్యం, ఎంపీటీసీ దువ్వానా జోగారావు, పలువురు మండల స్థాయి అధికారులు, సర్పంచ్‌లు, ముఖ్య నాయకులు, సచివాలయం సిబ్బంది, కన్వీనర్లు, గృహసారధులు, వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నిరుపేదల సమస్యల సత్వర పరిష్కారానికే జగనన్న సురక్ష

## ఎమ్మెల్యే రెడ్డి శాంతి

కొత్తూరు, జూలై 5 ప్రభాతవార్త



రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి మంచి చేసేందుకే జగనన్న ప్రభుత్వం పని చేస్తుందని నిరుపేదల సమస్యల సత్వర పరిష్కారానికే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రారంభించారని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. బుధవారం కొత్తూరు సచివాలయం 1లో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ఎమ్మెల్యేరెడ్డి శాంతి, టెక్కలి సబ్‌కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి హాజరయ్యారు. అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా ఇంకా ఎవరైనా మిగిలిపోతే వారికి కూడా సంక్షేమ పథకాలు, ప్రజా సమస్యలు సంతృప్త స్థాయిలో పరిష్కారమే లక్ష్యంగా జగనన్న ప్రభుత్వం తీసుకు వచ్చిన జగనన్న సురక్ష వినూత్న కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగ పర్చుకోవాలన్నారు. పలువురు కొత్తూరులో తీవ్రమైన నీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నట్లు టెక్కలి సబ్‌కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే సంబంధిత ఆర్‌డబ్ల్యుఎస్ అధికారిని పిలిచి వారంలోగా సమస్య పరిష్కారం చేయాలని ఆదేశించారు. నీటి సమస్య ప్రస్తావనపై కొంత వాగ్వివాదం జరిగింది. కొత్తూరు మండల స్థాయిలో వరుసగా నాల్గవ ఏడాది జగనన్న అమ్మఒడి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి విద్యార్థుల తల్లులకు అమ్మఒడి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా నేతలు ఎస్.ప్రసాదరావు, సిహెచ్.సూర్యనారాయణ, జి.ఆనందరావు, సర్పంచ్ పి.కృష్ణవేణి, ఎంపీటీసీ జి.రత్నకుమారి, జెడ్పీటీసీ కె.భాగ్యవతి, బూర్లె శ్రీనివాసరావు, పి.లక్ష్మణరావు, వి.లక్ష్మీనారాయణ, బమ్మిడి మాజీ సర్పంచ్ బి.రామకృష్ణ, పంకజ్‌దాస్, కె.నూకరాజు, పలువురుసర్పంచ్‌లు, తహశీల్దార్ చక్రవర్తి, ఈఓపిఆర్‌డి కె.కృష్ణారావు, ఐసిడిఎస్ సిడిపిఓ యు.విమలకుమారి, ఆర్‌డబ్ల్యుఎస్ జెఇ మణికంఠ, పలుశాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

# నేడు వరసిద్ధి గణపతి స్వామికి ఆద్యం అభిషేకం

పాతపట్నం, జూలై 5 ప్రభాతవార్త



గురువారం శ్రీనీలకంఠేశ్వరస్వామి ఆలయంలో గల వరసిద్ధి గణపతిస్వామికి సంకష్టహర చతుర్ధి సందర్భంగా ఆద్యం (నెయ్యి)తో అభిషేకం మరియు అర్చన గణపతి హోమం కార్యక్రమం సాయం కాలం నాలుగు గంటలకు నిర్వహించబడును. కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని కార్యనిర్వహణాధికారి, ఆలయఅర్చకులు కోరారు.

# అర్హులకు మరింత లబ్ధి చేకూర్చడమే జగనన్న సురక్ష




కోటబొమ్మాళి, జూలై 5 ప్రభాతవార్త

గ్రామ సచివాలయాల ద్వారా అర్హులకు లబ్ధి చేకూరుతున్నప్పటికీ బడుగు బలహీనవర్గాల ప్రజలకు మరింత లబ్ధి చేకూరాలన్న ఉద్దేశ్యంతోనేముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టడం జరిగిందని టెక్కలి నియోజకవర్గం సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. బుధవారం మండలంలోని దంత గ్రామంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు సచివాలయాలకు వచ్చి తమ సమస్యలు చెప్పుకోలేని వారు ఇంకా ఉన్నారేమోనని గ్రహించి ప్రజలకు మరింత చేరువ చేయాలన్నా ధ్యేయంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. పలువురు లబ్ధిదారులకు వివిధ రకాలైన ధృవపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ గుండు చాందిని, నరసన్నపేట సీనియర్ శాసనభ్యుడు మాజీ ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాసు వ్యక్తిగత సహాయకుడు గుండు మురళి, ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటిసి దుబ్బ వెంకటరావు, కళింగ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, గ్రామానికి చెందిన సీనియర్ కార్యకర్తలు చల్ల తిరుపతిరావు, వెలమల కుమార్, బాడాన గోవిందరావు, వివిధ కార్పోరేషన్ల డైరెక్టర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండల ప్రత్యేకాధికారి డాక్టర్ మంద లోకనాథం, తహశీల్దార్ జి.ఈశ్వరమ్మ, ఎంపిడిఓ కె.ఫణేంద్రకుమార్, ఉపతహశీల్దార్ ఆర్.మధు, కార్యదర్శి బి.నరేష్, విఆర్వో ఏకాశి, తదితరులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

# మౌళిక సదుపాయాల కల్పనకు చర్యలు : తిలక్

నందిగాం, జూలై 5 ప్రభాతవార్త



గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర కళింగ కార్పోరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ అన్నారు. బుధవారం నందిగాం పంచాయతీ పెంటూరు గ్రామంలో పంచాయతీ నిధులతో నిర్మించనున్న చెరువు మెట్లు నిర్మాణానికి ఎంపీపీ నడుపూరు శ్రీరామ్మూర్తి, పిఎసిఎస్ అధ్యక్షులు కురమాన బాలకృష్ణారావు, సర్పంచ్ జడ్యాడ జయరాంతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా తిలక్ మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు పూర్తిస్థాయిలో చేపట్టడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు అండోడి విష్ణు, అట్టాడ ప్రభాకరరావునాయుడు, బొడ్డ జనార్ధనరావు, అట్టాడ నారాయణరావు, గోవిందరావు, గున్న జగన్మోహనరావు, అట్టాడ సీతారాం, పిన్నింటి అజిత్‌కుమార్, అట్టాడ రమేష్, బాలక మోహన్, కొత్తపల్లి మోహనరావు, లమ్మత ధనుంజయరావు, లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న సురక్షతో సంక్షేమ రాజ్య స్థాపన : తిలక్

నందిగాం, జూలై 5 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమంతో గ్రామాల్లో అన్ని సమస్యలు పరిష్కారమై సంక్షేమ రాజ్యం స్థాపన జరుగుతుందని రాష్ట్ర కళింగ కార్పోరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ అన్నారు. బుధవారం దేవపురం గ్రామంలో మాజీ ఎంపీపీ వై.చక్రవర్తి అధ్యక్షతన జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో తిలక్ పాల్గొని మాట్లాడారు. అన్ని వర్గాల సంక్షేమం, నిరుపేదలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే ముఖ్యమంత్రి ధ్యేయమని, గ్రామాల్లో ఉన్న కొద్దిపాటి సమస్యలు పరిష్కరించాలన్న లక్ష్యంతోనే జగన్మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నడుపూరు శ్రీరామ్మూర్తి, పిఎసిఎస్ అధ్యక్షులు కురమాన బాలకృష్ణారావు, మండల స్పెషల్ ఆఫీసర్ మురళీకృష్ణ, తహశీల్దార్ పద్మావతి, మండల జెసిఎస్ కన్వీనర్ జడ్యాడ జయరాం, మండల పార్టీ అధ్యక్షులు తమిరి ఫల్గుణరావు, సర్పంచ్‌లు కవిటి ఎర్రన్న, బొమ్మాళి గున్నయ , పోలాకి మోహనరావు, ఎంపీటీసీ సభ్యులు సైలాడ లావన్న, వైఎస్సార్‌సీపీ నాయకులు బలరాం, హనుమంతు బుజ్జిదొర, పేరాడ అంబికా ప్రసాద్, కణితి కృష్ణమూర్తి, ఈఓఆర్‌డి రాజారావు, వ్యవసాయ శాఖ అధికారి శ్రీకాంత్‌వర్మ పలువురు మండల అధికారులు పాల్గొన్నారు.

# వాలంటీర్ అభ్యర్థులకు ఇంటర్వ్యూలు చేసిన ఎంపీడీఓ

సంతబొమ్మాళి, జూలై 5 ప్రభాతవార



వాలంటీర్ పోస్టులకు ధరఖాస్తు చేసిన అభ్యర్థులకు ఎంపీడీఓ ప్రేమలీల బుధవారం ఇంటర్వ్యూలు చేశారు. మండలంలో కొల్లిపాడు, కోటపాడు, యమలపేట, కె.నౌపడ, కాకరపల్లి పంచాయతీలకు సంబంధించి 8 మంది వాలంటీర్లు పోస్టులకు ఇటీవల ధరఖాస్తులు కోరారు. ఈ పంచాయతీలో కాకరాపల్లి మినహా మిగిలిన పంచాయతీల నుంచి అభ్యర్థులు ధరఖాస్తులు చేయగా పది మంది ఇంటర్వ్యూలకు అర్హత ధృవపత్రాలతో హాజరయ్యారు. అభ్యర్థుల ధృవపత్రాలు పరిశీలించిన ఎంపీడీఓ సంక్షేమ పథకాలపై వివరాలు అడిగారు. ఈ ఇంటర్వ్యూలో పంచాయతీ విస్తరణాధికారి హనుమంతు శశిభూషణరావు, మండల పరిషత్ పరిపాలనాధికారిణి ఉమాసుందరి పాల్గొన్నారు.

# మూలపేట పోర్టును సందర్శించిన కార్మిక సలహా బోర్డు చైర్మన్

సంతబొమ్మాళి, జూలై 5 ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న సంతబొమ్మాళి మండలంలోని మూలపేటలో నిర్మాణం జరుగుతున్న పోర్టును కేంద్ర భవన నిర్మాణ కార్మికుల సలహా బోర్డు చైర్మన్ యన్.శ్రీనివాస్‌నాయుడు, బిజెపి నాయకులు, కార్మిక శాఖ అధికారులతో కలిసి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈయనతో పాటు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పైడి వేణుగోపాలరావు, రాష్ట్ర అధికార ప్రతినిధి పూడి తిరుపతిరావు, టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ అట్టాడ రవిబాబ్జి, శ్రీకాకుళంజిల్లా అధ్యక్షులు బర్లంగి ఉమామహేశ్వరరావు, యువ మోర్చ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు బూరే నరేంద్రచక్రవర్తి, బిజెపి ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, రాంజీ, లింగరాజు, ఉమాబాబు, రాజ్‌కుమార్, కార్మికశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష

ఆమదాలవలస, జూలై 5 ప్రభాతవార్త



ప్రజా సమస్యలు క్షేత్రస్థాయిలో పరిష్కరించే మార్గమే జగనన్న సురక్ష కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని మండల ప్రత్యేకాధికారి కాళేశ్వరరావు అన్నారు. మండలంలో బెలమాం గ్రామ సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా 11 రకాల సేవలను ప్రజలకు అందజేస్తుందని తెలిపారు. ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించడంతో పాటు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. అనంతరం ధరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు వివిధ రకాల ధృవపత్రాలు మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎస్.వాసుదేవరావు, తహశీల్దార్ గణపతిరావు, ఏఓ మెట్ట మోహనరావు, పంచాయతీ కార్యదర్శి దమయంతి, సర్పంచ్ కణుగుల కిషోర్, సచివాలయాల మండల కోఆర్డినేటర్ బొడ్డేపల్లి నిరంజన్, పార్టీ నాయకులు గాంధీ, మల్లేశ్వరరావు, సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రెడ్డి శాంతికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ఓంద్రుజోల గ్రామస్తులు

కొత్తూరు, జూలై 5 ప్రభాతవార్త



మండలంలోని ఓంద్రుజోల గ్రామానికి ఉన్న విద్యుత్ సమస్య గురించి పాతపట్నం శాసనసభ్యురాలు రెడ్డి శాంతి కృషితో ఇదివరలో కొత్తూరు మండలం ఓంద్రుజోల గ్రామపంచాయతీలో టెక్కలి సబ్‌కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి మొట్టమొదటిసారిగా డివిజన్‌స్థాయి స్పందన కార్యక్రమం జరిగిన సంగతి పాఠకులకు విధితమే. డివిజన్‌స్థాయి స్పందనలో విద్యుత్ సమస్యపై సర్పంచ్ గంధవరపు ఈశ్వరి గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు 16 కెవి డిటిఆర్ మరియు ఏడు స్తంభాలు, వీధిదీపాలు మంజూరై సమస్య పరిష్కారమైంది. ఇదిలా ఉండగా కార్యక్రమం ప్రారంభోత్సవానికి పిఎసిఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణరావు, ఉపసర్పంచ్ చింతాడ వెంకటసత్యం, సర్పంచ్ ప్రతినిధి గంధవరపు నాగేంద్ర, పేడాడ వెంకటరావు, మాజీ ఎంపీటీసీ చింతాడ నారాయణరావు, బొడ్డేపల్లి మన్మధరావు, కె.ఫల్గుణరావు, గ్రామస్తులు, ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్ సహాయ లైన్‌మెన్ పి.శశిభూషణరావు,జూనియర్ లైన్‌మెన్ డి.మణికంఠ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానంతరం ఓంద్రుజోల సర్పంచ్ జి.ఈశ్వరి, ఉపసర్పంచ్ చింతాడ సత్యం, సర్పంచ్ ప్రతినిధి జి.నాగేంద్ర గ్రామస్తులంతా ఎమ్మెల్యే రెడ్డి శాంతమ్మకు టెక్కలి సబ్‌కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కృష్ణప్రశాంతికి అశ్రునివాళి

మందస, జూలై 5 ప్రభాతవార్త



కొత్తపల్లి ప్రాథమిక పాఠశాల సెకండరీ గ్రేడ్‌ఉపాధ్యాయినిగా పని చేస్తున్న కృష్ణప్రశాంతి గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతూ నిన్న సాయంత్రం ఆమె స్వగ్రామమైన మఖరజోలలో పరమపదించారు. ఈ సందర్భంగా బుధవారం కొత్తపల్లిలో ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు సంయుక్తంగా సంతాప కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థుల అభ్యున్నతికి నిరంతరం తపించేవారని, విద్యార్థులను తమ సొంత బిడ్డలుగా భావించి బోధన చేసేవారని ఒక ప్రకటనలో తెలిపారు. అంతకు ముందు ప్రార్ధనా సమయంలో విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు ఒక రెండు నిమిషాలు మౌనం పాటించి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. స్థానిక కొత్తపల్లి ఉన్నతపాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు సవర గణేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ సంతాప కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఎం.దామోదరం,జి.గోపాలకృష్ణ, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు గవ్వ భీమారావు, ఎం.లక్ష్మణరావు, ఎస్.కిరణ్‌కుమార్, ఎస్.అబ్రహం, పి.రాంబాబు, బి.రమేష్ మరియు పిఎంసి చైర్‌పర్సన్ టి.జ్యోతి, మధ్యాహ్న భోజనం సిబ్బంది పాల్గొన్నారు.

# సాగునీటిని రైతులకు అందించడంలో విఫలమైన ప్రభుత్వాలు

మందస, జూలై 5 ప్రభాతవార్త



పలాస నియోజకవర్గంలో ప్రస్తుత పాలక ప్రతిపక్ష పార్టీలు రెండూ సాగునీటిని రైతులకు అందించడంలో కొన్ని దశాబ్దాల పాటు ఘోరంగా విఫలమయ్యాయని ప్రముఖ సామాజికవేత్త, విద్యావేత్త, విశ్రాంత గ్రూప్ 1 అధికారి జుత్తు తాతారావు విమర్శించారు. గ్రామీణ నేపథ్యం అధికంగా ఉన్న పలాసనియోజకవర్గంలో మూడు మండలాల్లో రైతులు అధికంగా ఉన్నారని, వాకికి వ్యవసాయమే ప్రధాన ఆదాయ వనరు అని తెలిసి కూడా ఈ ప్రభుత్వం సాగునీటి సమస్యల పరిష్కారంపై దృష్టి సారించకపోవడం అత్యంత బాధాకరమైన విషయమని ఆవేదనవ్యక్తం చేశారు. మందస మండలంలో కళింగదల్, దామోదర్‌సాగర్, సంకుజోడి రిజర్వాయర్ల కాలువల్లో పూడికతీత ఇప్పటికి పూర్తి చేయకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతుండడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. స్థానిక రైతులు ప్రధానంగా వరి, జీడి,మామిడి, కొబ్బరి వంటి పంటలు మీద ఆధార పడుతున్నారనే విషయం ప్రభుత్వం గుర్తెరగాలని సూచన చేశారు. రైతుల సమస్యలు పరిష్కారం కోసం సాగునీటి ప్రాజెక్టుల పనుల అభివృద్ధి కోసం అవసరమైతే రైతుల తరపున పోరాటానికి సిద్ధమేనని ఈ సందర్భంగా తెలిపారు. ఇప్పటికైనా యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టి ఈ ఖరీఫ్ సీజన్‌కి సాగునీరు అందేలా చూడాలని డిమాండ్ చేశారు.

# ఎర్రయ్య చెరువులో మట్టిని తోడేస్తున్నారు!

## చోద్యం చూస్తున్న అధికారులు

ఆమదాలవలస, జూలై 5 ప్రభాతవార్త



ఆమదాలవలస మున్సిపాలిటీలో చెరువులన్నీ కొన్ని ఆక్రమణలకు గురవ్వగా మరికొన్ని చెరువులు వైకాపా చోటా నాయకుడు మట్టిని తవ్వి సొమ్ము చేసుకుంటున్నాడు. మున్సిపాలిటీలో ఈ చోటా నాయకుడు ఏ చెరువును వదల్లేదు. అన్ని చెరువులు బావుల కన్నా లోతుగా తవ్వడం వల్ల పశువుల కాపాలదారులు, గొర్రెల కాపలాదారులు, గేదెల కాపలాదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. గొయ్యలు ఎక్కడ ఉన్నాయో తెలియక ఇబ్బందులు పడుతున్నారు. ఈ గొయ్యల్లో చాలా పశువులు నీరుకు దిగి మరణిస్తున్నాయని ఆయా కాపలాదారులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. బొబ్బిలిపేట అనుసరించి ఉన్న చెరువులు, తిమ్మాపురం చెరువులు, బొడ్డేపల్లిపేట చెరువులు, పార్వతీశంపేట చెరువులు, కృష్ణాపురం చెరువులు పూర్తిగా రూపురేఖలు కోల్పోయాయని పట్టణంలో ఉన్న వృద్ధులు ఆరోపిస్తున్నారు. ఆనాడు చెరువులు నిండుగా ఉండేవని ఇప్పుడు పూర్తిగా గొయ్యలతో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో లక్ష్ముడిపేట అనుసరించి ఉన్న ఎర్రయ్యచెరువును వైకాపా చోటానాయకుడు చెరువులో ఉన్న మట్టిని తవ్వుతుంటే సచివాలయ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది దాడిచేసి రెండు ట్రాక్టర్లు, ఒక జెసిబిని పట్టుకుని నెంబర్లు నమోదు చేసుకుని విడిచిపెట్టారు. అప్పట్లో పెద్ద దుమారం లేపింది. సాక్షాత్తు జిల్లా కలెక్టర్ పర్యటనలో భాగంగా విలేకర్లు అడిగిన ప్రశ్నకు బదులిస్తూ ట్రాక్టర్లు, జెసిబిలను సీజ్ చేయాలని ఆదేశాలు జారీ చేసినప్పటికి నేటికి చర్యలు శూన్యమని చెప్పారు. కలెక్టర్ ఆదేశాలను కూడా ఇక్కడ అధికారులు పక్కన పెట్టారని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆ చోటా నాయకుడు గత వారం రోజులు నుంచి ఆ చెరువును పూర్తిగా మట్టిని తవ్వి తరలిస్తే పట్టించుకునే నాథుడే కరువయ్యారని ఆయా గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. పట్టణ నడిబొడ్డున ఉన్న ఎర్రయ్య చెరువులోపట్టపగలు మట్టిని తరలిస్తున్నా రెవెన్యూ అధికారులు, గాని మున్సిపాలిటీ అధికారులు గాని మైనింగ్ అధికారులు ఎర్రయ్య చెరువుకు కూతవేటు దూరంలో ఉన్న సచివాలయ సిబ్బంది ఏమీ చేస్తున్నారని,ముని స్పాలిటీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు మున్సిపాలిటీలో ఉన్న చెరువులను ఒక్కసారి పరిశీలిస్తే నిజాలు బయటకు వస్తాయని పట్టణ ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, మైన్స్ అధికారులు ఈ చెరువులపై దృష్టి పెట్టి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న మట్టి తవ్వకాలు ఆక్రమణదారులపై ఉక్కుపాదం మోపాలని ప్రజలందరూ ముక్తకంఠంతో కోరుతున్నారు.

# బంధన్ మ్యూచువల్ ఫండ్ ప్రారంభం

సరుబుజ్జిలి, జూలై 5 ప్రభాతవార్త

ఓపెన్ ఎండెడ్ ఈక్విటీ స్కీమ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఫండ్‌ను ప్రారంభించినట్లు బంధన్ మ్యూచువల్ ఫండ్ వెల్లడించింది. ఇది పెట్టుబడిదారులకు ఆర్థిక సేవల రంగంలో బహుళ సంవత్సరాల వృద్ధి అవకాశాల నుంచి ప్రయోజనం పొందే అవకాశాన్ని అందిస్తుందని బంధన్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఫండ్ కోసం మేనేజర్ సుమిత్ అగర్వాల్ తెలిపారు. ఈ ఆకర్షణీయమై వాల్యూచైన్ అంతటా విస్తృత శ్రేణి అవకాశాలను ఉపయోగించుకోవడంలో బలమైన వారసత్వం, నైపుణ్యం కలిగిన బృందం ద్వారా ఫండ్ చురుకుగా నిర్వహించబడుతుందన్నారు. ఇది పెట్టుబడిదారులకు ఆర్థిక వ్యవస్థ యొక్క వృద్ధి కథనం నుంచి ప్రయోజనం పొందే అవకాశాన్ని అందిస్తుంది. కొత్త ఫండ్ ఆఫర్ సోమవారం జూలై 10న తెరవబడుతుందని, జూలై24న ముగుస్తుందన్నారు.

# చెరువు ఆక్రమణలపై నివేదిక ఇవ్వండి : ఎన్‌జీటీ

నరసన్నపేట, జూలై 5 ప్రభాతవార్త



నరసన్నపేటలోని చెరువు ఆక్రమణలపై నివేదిక ఇవ్వాలని జాతీయ హరిత ట్రిబ్యునల్ దక్షిణాది జోన్ (చెన్నై) మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ నరసన్నపేట మండల తహశీల్దార్ స్పందించాలని పేర్కొంది. హైదరాబాద్‌కు చెందిన గరీబ్ గైడ్ సంస్థ చేసిన పిటిషన్‌పై ఎన్‌జిటి విచారణ ప్రారంభించింది. నరసన్నపేట పరిధిలోని సర్వే నెంబరు 219లో గ్రామకంఠం, రాజుల చెరువు అని రికార్డుల్లో ఉందని పిటిషనర్ కోర్టుకు తెలిపారు.

# వాలంటీర్ల పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించిన ఎంపీడీఓ

సోంపేట, జూలై 5 ప్రభాతవార్త



ప్రజలకు ప్రభుత్వ పథకాలను అత్యంత చేరువ చేయాలన్న లక్ష్యంతో ఏపీలోని వైసీపీ ప్రభుత్వం వాలంటీర్ల వ్యవస్థను తీసుకు వచ్చింది. దీంతో లక్షలాదిమంది నిరుద్యోగులకు ఉపాధి లభించాయి. ఎక్కడైనా వాలంటీర్ ఉద్యోగాల్లో ఖాళీలు ఏర్పడితే వెంటనే వాటిని అధికారులు భర్తీ చేస్తున్నారు. తాజాగా సోంపేట మండలంలో పంచాయతీల వారీగా ఖాళీగా ఉన్న వాలంటీర్ పోస్టుల భర్తీ కోసం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ బి.వెంకటరమణ హాజరై అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ మండలంలో ఖాళీగా ఉన్న పంచాయతీల వారీగా సోంపేట-1, బారువ-1, బిఆర్‌సిపురం-1, కొర్లాం-1, గొల్లగండి-3 మొత్తం ఏడు పోస్టులకు గాను 15 మంది ధరఖాస్తు చేయగా పది మంది ఇంటర్వ్యూకి హాజరయ్యారని ఐదుగురు హాజరు కాలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# పద్మాపురంలో జగనన్న సురక్ష

మెళియాపుట్టి, జూలై 5 ప్రభాతవార్త



మెళియాపుట్టి మండలం పెద్ద పద్మాపురం పంచాయతీ గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా డిఎల్‌పిఓ రమణ ఆకస్మికంగా తనిఖీ చేసి గ్రామపంచాయతీ రికార్డులు పరిశీలన చేశారు.చెత్తనుంచి సంపద కేంద్రం సందర్శించారు. మరింత మెరుగ్గా చెత్త నుంచి సంపద తయారు చేసే కేంద్రాల నిర్వహణ చేయాలని సూచించారు. పెద్దపద్మాపురం గ్రామపంచాయతీలో అక్రమ కట్టడాలపై డిఎల్‌పిఓ దర్యాప్తు చేసి దర్యాప్తు తుది తీర్పు వారం రోజుల లోపల ఇస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ విస్తరణాధికారి తారకేశ్వరి, ఎంపీటీసీ సభ్యురాలు హంశమ్మ, గ్రామ సర్పంచ్ ప్రతినిధి శ్రీధర్, ఎంపీటీసీ ప్రతినిధి ఉర్లాన రుషి, గ్రామ సచివాలయం సిబ్బంది మరియు గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.



## టీమిండియా ఆటతీరు మాకు బాగా తెలుసు

### వెస్టిండీస్ కెప్టెన్ బ్రాత్‌వైట్

**డొమినికా:** తమకు భారత్ టీమ్‌గురించి బాగా తెలుసునని దానికితోడు బాగా తెలిసిన పిచ్‌లపై ఆడుతున్నామని వెస్టిండీస్ కెప్టెన్ క్రెగ్ బాత్‌వైట్ అన్నాడు. భారత్ విండీస్ రెండు జట్లు ఈనెల 12నుంచి తొలిటెస్టు ఆడనున్నాయి. డొమినికా వేదికగా జరిగే ఈ మ్యాచ్‌కోసం ఇప్పటికే భారత్‌జట్టుప్రాక్టీస్‌ప్రారంభించింది. కెన్నింగ్టన్ ఓవల్‌లో భారత బృందం ప్రాక్టీస్ చేస్తోంది. టెస్టుసిరీస్‌కోసం ఆతృతగా ఎదురుచూస్తున్నట్లు విండీస్ కెప్టెన్ చెప్పారు. ప్రపంచకప్ క్వాలిఫయర్స్‌లో విండీస్ ఓటమి పాలయిన సంగతి తెలిసిందే..వరుస మూడు ఓటములతో వరల్డ్‌కప్ రేసు నుంచి టీమ్ తప్పుకుంది.కోలుకుని తమ డబ్ల్యుటిసి సైకిల్‌ను పాజిటివ్‌గా ఆరంభించేందుకు విండీస్‌కృషిచేస్తోంది. ఆటీమ్‌లో ఉన్న జేసన్ హాభోల్డర్, అల్జారీ జోసెఫ్‌లు ఇద్దరూ విండీస్ జట్టుతో కలిసారు. కరీబియన్ జట్టు చివరిగా భారత్‌ను 2002లో ఓడించింది. తర్వాత నాలుగు సార్లు తలపడ్డాయి. ఈసారి పట్టుదలగా ఆడి విజయం సాధిస్తామని బ్రాత్‌వైట్ అన్నాడు. పిచ్ ఎలా ఉంటుందో మాకు ఒక ఐడియా ఉంటుంది. టీమిండియా ఎలా ఆడుతుందో కూడా మాకు బాగా తెలుసని మెంటల్‌గా సిద్ధం కావడంముఖ్యమని, బౌలర్లు, బ్యాటర్లుగా రెండు విభాగాల్లో ప్లాన్లు సరిగా అర్థం చేసుకోవాలి. వాటిని ఎలా అమలుచేస్తామ నేదే ఫలితాన్ని నిర్దేశిస్తుందని బ్రాత్‌వైట్ అన్నాడు. డొమినికాలో తొలిమ్యాచ్ జరుగుతుందని ఫ్యాన్స్ అంతా స్టేడియానికి వచ్చి మద్దతివ్వాలని కోరాడు.

### మార్పులు చేర్పులతో యాషెస్ మూడో టెస్టుకు

# ఇంగ్లిష్‌టీమ్ రెడీ



**లండన్:** యాషెస్‌కు ఆతిథ్యం ఇస్తున్న ఇంగ్లండ్‌కు దారుణపరాభవం ఎదురవుతోంది. వరుస విజయాలతో పట్టుమీదున్న ఇంగ్లండ్‌కు ఆస్ట్రేలియా షాక్ ఇచ్చింది. రెండుమ్యాచ్‌ల్లో గెలిచి ఇంగ్లండ్‌ను సవాల్‌చేసింది. ఈక్రమంలో హెడింగ్లే వేదికగా ఆరోతేదీ మూడో టెస్టుకు రెండు జట్లు రెడీ అవుతున్నాయి. రెండో టెస్టులో బెయిర్‌స్టో స్టంపౌట్‌తో రెండుజట్లమధ్య వివాదం జరుగుతోంది. ఇంగ్లండ్ టీమ్‌తో ఈఘటన పెద్ద నిప్పురాజేసినట్లు తెలుస్తోంది. అందరూ ఊహించినట్లు లెజెండరీ పేసర్‌ను పక్కనపెట్టింది. ఇంగ్లండ్‌ఓడితే యాషెస్ సిరీస్ నష్టపోయినట్లే. గత యాషెస్‌ను కూడా ఆసీస్ గెలిచింది. ఈమ్యాచ్‌తోనే సిరీస్ ముగించేయాలని ట్రోఫీ తమ ఖాతాలో వేసుకోవాలని ఆస్ట్రేలియా భావిస్తోంది. ఆసీస్ స్టార్ స్టీవ్‌స్మిత్‌కు ఇది వందోటెస్టు అవుతుంది. గాయపడిన స్టీవ్‌స్మిత్ ఈ మూడో టెస్టుకు దూరం అయ్యాడు. యువ స్పిన్నర్ టాడ్‌మర్ఫీ ఈ మ్యాచ్‌లో స్పిన్‌బాధ్యతలు తీసుకుని ఆసీస్‌జట్టును నడిపిస్తున్నాడు. ఇక ఇంగ్లండ్‌జట్టుపరంగాచూస్తేమ ఊడో టెస్టు ఆడే జట్టులోకి మార్క్‌వుడ్, క్రిస్ వోక్స్‌ను తీసుకున్నారు. ఇద్దరికోసం జేమ్స్ ఆండర్సన్, జోష్‌టంగ్‌ను పక్కనపెట్టింది. టంగ్ చివరిటెస్టులో భాగా రాణించాడు. మూడు కీలక వికెట్లు తీసుకుని సత్తాచూపించాడు. క్రిస్‌వోక్‌తో బ్యాటింగ్‌లోకూడా బలం పెరిగినట్లయింది. ఇక మోయిన్ ఆలీకూడా రీ ఎంట్రీ ఇస్తున్నాడు. దీనితోమూడో టెస్టుకు ఇంగ్లండ్ టీమ్‌లో జాక్‌క్రాలీ, బెన్‌డకెట్, హ్యారీబ్రూక్,జోరూట్, జానీ బెయిర్‌స్టో, బెన్‌స్టోక్స్, మొయిన్ ఆలీ, క్రిస్‌వోక్స్, ఓలిరాబిన్సన్, స్టువర్ట్‌బ్రాడ్, మార్క్‌వుడ్ తదితరులు ఉన్నారు.



## విండీస్ దిగ్గజంతో టీమిండియా ముచ్చట్లు!

**డొమినికా:** వెస్టిండీస్‌తో టెస్టుసిరీస్‌కోసం భారత జట్టు సన్నద్ధం అవుతోంది. భారత బృందం అంతా విండీస్‌చేరింది. కెన్నింగ్టన్ ఓవల్‌ప్రాక్టీస్ సమయంలో టీమిండియాను ఒక విశేష అతిథి కలుసుకున్నారు. మాజీ లెజెండ్ విండీస్ దిగ్గజం సర్‌గారీఫీల్డ్‌సోబర్స్ అందరినీ కలిసారు. గ్యారీఫీల్డ్‌ను చూడగానే టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ, విరాట్‌కోహ్లీ వంటి వాళ్లు ఆతని దగ్గరకు వెళ్లి కలిసారు. గారీఫీల్డ్‌తో ఆటపై చర్చలు జరిపారు. టీమిండియా హెడ్‌కోచ్ రాహుల్‌ద్రావిడ్‌కూడా వచ్చి కలిసాడు. తనతోపాటు శుభ్‌మన్‌గిల్‌ను తీసుకొచ్చి పరిచయంచేసాడు. ఆ తర్వాత శార్దూల్‌ఠాకూర్‌ను ద్రావిడ్‌పరచియంచేసాడు. అజింక్యరహానె, రవిచంద్రన్ అశ్విన్‌లు కూడా గారీఫీల్డ్‌తో కరచాలనంచేసారు. గ్రేట్‌నెస్‌ముందు నిలబడితే అంటూ ఒక విడియోను బిసిసిఐ షేర్‌చేసింది. విండీస్‌లో ఉన్న అతిగొప్ప ఆల్‌రౌండర్లలో గారీఫీల్డ్‌సోబర్స్ ఒకడు. తన గౌరవార్థం కెన్నింగ్టన్ ఓవల్‌లో ఒక పెవిలియన్‌కు ఆయనపేరుపెట్టారు. ప్రస్తుతం సోబర్స్ వయసు 86 ఏళ్లు. ఆయినా క్రికెట్‌గురించి టీమిండియా జట్టుతో ఉత్సాహంగా మాట్లాడాడు.చిన్నతనంలో చూసినమ్యాచ్‌లు గుర్తొచ్చాయనిఅశ్విన్‌పోస్టుచేసాడు. 1990లు, 2000ల సంవత్సరాల్లో భారత్ ఇక్కడ ఆడుతుంటే టివిలోచూసిన రోజులు గుర్తొచ్చాయని ఆంటిగ్వాలో సర్‌వివ్‌రిచర్డ్స్‌ను కలిసానని,ఇపుడు సర్‌గ్యారీని కలిసిన గౌరవం దక్కిందని అశ్విన్‌పోస్టుచేసాడు.

## మా కుటుంబాలకు అదనపు భద్రత పెంచండి

### లీడ్స్ మేనేజ్‌మెంట్‌కు ఆసీస్‌జట్టు వెల్లడి



**లండన్:** యాషెస్‌సిరీస్‌లో ఇంగ్లండ్, ఆస్ట్రేలియాజట్లమధ్య జరుగుతున్న మూడో టెస్టు సందర్భంగా మా కుటుంబాలకు మరింతభద్రత కల్పించాలని ఆసీస్ జట్టు సభ్యులు కోరుతున్నారు. లీడ్స్ వేదికగా జరిగేమూడో టెస్టులోను విజయం సాధిస్తే యాషెస్ సిరీస్ ఆసీస్ సొంతం అవుతుంది. రెండోటెస్టు సందర్భంగా లార్డ్స్ లాంగ్‌రూమ్‌లోని సంఘటనల దృష్ట్యా అలాగేప్రేక్షకులు ప్రవర్తించిన తీరుతో తమ కుటుంబాలకు మరింతభద్రత కల్పించాలని ఆసీస్ ఆటగాళ్లు కోరారు. బెయిర్‌స్టో వివాదాస్పద స్టంపౌట్‌పై రాద్ధాంతం జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇంగ్లండ్‌ఫ్యాన్స్ మోసగాళ్లు, మోసగాళ్లు అంటూ ఆసీస్‌టీమ్‌ను లాంగ్‌రూమ్‌వద్ద నినాదాలుచేసి హేళన చేసారు. అలాగే ఆసీస్ ఆటగాళ్లపట్ల ఎంసిసి సభ్యులు దురుసుగా ప్రవర్తించారు. దీనితో వారిపై ఎంసిసి సస్పెన్షన్ వేటువేసింది. మూడో టెస్టు జరిగే లీడ్స్‌లో బెయిర్‌స్టో సొంతమైదానంకావడంతో తమ కుటుంబసభ్యులకు అదనపు భద్రత కేటాయించాలని ఆసీస్ ఆటగాళ్లు విజ్ఞప్తిచేసారు. రెండో టెస్టుతర్వాత లార్డ్స్ మైదానంలో ఫ్యాన్స్ ఆసీస్‌జట్టు సహాయక సిబ్బంది కుమారుడిపట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లు మాదృష్టికి వచ్చింది. మరో ప్లేయర్ తల్లిపట్లకూడా దురుసుగా వ్యవహరించినట్లు ఫిర్యాదులు వచ్చాయి. ఆసీస్ స్టార్ బ్యాటర్ స్టీవ్‌స్మిత్ తల్లి మైదానంనుంచి కాస్త ముందుగా బయటకువెళ్లేందుకు వస్తే ఆమెను గుర్తించిన పలువురు అసభ్యంగా వ్యవహరించారు.



## టీమిండియా మాజీ క్రికెటర్‌కు తృటిలో తప్పిన ప్రమాదం

**మీరట్:** టీమిండియా మాజీ క్రికెటర్‌ప్రవీణ్‌కుమార్‌కు తృటిలో పెద్దప్రమాదం తప్పింది. యుపిలోని మీరట్‌లో ప్రవీణ్‌కారును ఒక వాహనం ఢీకొట్టింది. కమిషనర్ నివాసం సమీపంలోనే ఈప్రమాదంజరిగింది. ప్రవీణ్‌తోపాటు ఆతడికుమారుడుకారులోఉన్నారు. పాండవ్‌నగర్ నుంచి తన ల్యాండ్‌రోవర్‌కారులో వస్తుండగా ఈప్రమాదంజరిగింది. కారుతీవ్రంగా ధ్వంసంకాగా ప్రవీణ్ ఆతడికుమారుడు మాత్రం సురక్షితంగా బయటపడ్డారు. ప్రమాదానికి కారణమైన వాహనం డ్రైవర్‌ను స్థానిక పోలీసులు అరెస్టుచేసారు. ప్రవీణ్ మీరట్‌లోనిముల్తాన్‌నగర్‌లో ఉంటున్నాడు. 2008లోలో ఆస్ట్రేలియాపై భారత్ సిబి సిరీస్ గెలవడంలో కీలకంగా ఉన్నాడు. టీమిండియా తరపున ఆరు టెస్టులు 68 వన్డేలు, పది టి20లు ఆడినప్రవీణ్‌కుమార్ 119 ఐపిఎల్‌మ్యాచ్‌లు ఆడాడు. వన్డేల్లో 5.13 ఎకానమీతో 78 వికెట్లుతీసాడు. ఆతడి అత్యుత్తమ బౌలింగ్‌ప్రదర్శన 4/31.

## విండీస్ ప్రాక్టీస్‌లో జైస్వాల్‌కు కోహ్లీ పాఠాలు




**డొమినికా:** వెస్టిండీస్‌తో టెస్టుసిరీస్‌కుముందు టీమిండియాస్టార్‌బ్యాటర్ విరాట్‌కోహ్లీ నెట్స్‌లో తీవ్రంగా శ్రమిస్తున్నాడు. సహచర ఆటగాళ్లతోకలిసి నెట్‌ప్రాక్టీస్‌లో బిజీగా గడుపుతున్నాడు. రవిచంద్రన్‌అశ్విన్, రవీంద్ర జడేజా, జయదేవ్ ఉనద్కత్ వంటి సీనియర్ల బౌలింగ్‌లో కోహ్లీప్రాక్టీస్‌లో ఉన్నాడు. వెటరన్ ఆఫ్‌స్పిన్నర్ అశ్విన్‌బౌలింగ్‌లో రివర్స్ స్వీప్‌షాట్లను కోహ్లీప్రాక్టీస్‌చేసాడు. అంతర్జాతీయ క్రికెట్‌లోకోహ్లీ ఎప్పుడూ రివర్స్ స్వీప్‌షాట్లకు ప్రయత్నించడు. అయితేనెట్స్‌లో మాత్రం అశ్విన్‌బౌలింగ్‌లో రివర్స్‌స్వీప్ షాట్‌కు రవీంద్రజడేజా ఫిదా అయిపోయాడు. నెట్స్‌లో జైస్వాల్‌తో చాలా సమయం కోహ్లీగడిపాడు. ఆతడికి చాలా విషయాలు నేర్పాడు. తొలిసారిగా భారత టెస్టుజట్టులో జైస్వాల్‌కు చోటు దక్కింది. దేశవాళీ క్రికెట్‌తోపాటు ఐపిఎల్‌లో అద్భుతంగా రాణించడంతో సెలక్టర్లు ఈ యువ ఆటగాడికి పిలుపునిచ్చారు. డొమినికా వేదికగా జులై 12నుంచి ఈ రెండుమ్యాచ్‌ల టెస్టుసిరీస్‌ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌జ ఐస్వాల్ టెస్టుల్లో అంతర్జాతీయ అరంగేట్రంచేసే ఛాన్స్ ఉంది.

# వాణిజ్యం

# మారుతి సుజుకీ నుంచి 'ఇన్విక్టో'

**ముంబై, జులై 5:** హైబ్రిడ్ కార్ల మార్కెట్‌పై పట్టు బిగించేందుకు మారుతి మరో అడుగు ముందుకేసింది. స్ట్రాంగ్ హైబ్రిడ్ విభాగంలో రెండో కారును వినియోగదారులకు అందుబాటులోకి తెచ్చింది. 'ఇన్విక్టో' పేరిట ఎంపివిని బుధవారం మార్కెట్లోకి విడుదల చేసింది. ఈ కారు బుకింగ్స్‌ను జూన్ 19 నుంచే మారుతీ స్వీకరించడం మొదలుపెట్టిన విషయం విదితమే. ఇన్విక్టో విక్రయాలను మారుతి ప్రీమియం రేంజి కార్లకోసం ఏర్పాటు చేసిన నెక్సా షోరూంలలో చేపట్టనున్నారు. మూడు వరుసల సీట్లున్న ఈ కారు అందుబాటులో ఉంటుంది. ఈ కారు 4,755 ఎంఎం పొడవు, 1,850 ఎంఎం వెడల్పు, 1,795 ఎంఎం ఎత్తు ఉంది. నెక్సా బ్లూ, మిస్టిక్ వైట్, మెజిస్టిక్ సిల్వర్, స్టెల్లార్ బ్రాంజ్ వర్ణాల్లో ఇది విక్రయానికి సిద్ధమైంది. ఈ కారులో ఇంటెలిజెంట్ ఎలక్ట్రిక్ హైబ్రిడ్ సిస్టమ్‌తో 2.0 లీటర్ ఇంజిన్, 10.1 అంగుళాల స్మార్ట్ ప్లే మాగ్నమ్, డ్రైవ్ మోడ్ కలర్ థీమ్‌లతో కూడిన 7 అంగుళాల మల్టీ ఇన్ఫోటైన్‌మెంట్, ఆరు ఎయిర్ బ్యాగ్స్, నెక్స్ట్ జెన్ సుజుకీ కనెక్ట్ నుంచి 50 ఫీచర్లు, వన్‌టచ్ పవర్ టెయిల్ గేట్, హిల్‌హోల్డ్ అసిస్ట్, టిపిఎంఎస్, డ్యూయల్ జోన్ క్లైమెట్ కంట్రోల్, 360 డిగ్రీ వ్యూ మానిటర్, యాంబియంట్ లైటింగ్, పనోరమిక్ సన్‌రూఫ్ వంటి ఆకర్షణయమైన ఫీచర్లున్నాయి. ఇటీవల మా కొత్త కార్లు గ్రాండ్ విటారా, ఫ్రాంక్స్, జిమ్ని రాకతో విక్రయాలు స్థిరంగా వృద్ధి చెందుతున్నాయి. కార్బన్ న్యూట్రాలిటీకి మారుతి కట్టుబడి ఉంది. 2030-31 నాటికి సంస్థ మొత్తం ఆరు ఎస్‌యువిలను మార్కెట్లోకి తీసుకురానుంది. భారత మార్కెట్లో నెక్సా లైనప్‌లోని ఎనిమిదో కారు ఇన్విక్టో. ఈ కారు విసయవంతమై మార్కెట్లో మా విక్రయాల సంఖ్యను పెంచుతుందని బలంగా నమ్ముతున్నాం అని ఈ సందర్భంగా కంపెనీ ఎండి, సిఇఒ హిసాషీ టకేయుచి పేర్కొన్నారు. యువి విభాగంలో గత ఆరేళ్లుగా మారుతి లీడర్‌గా ఉంది. బ్రెజ్జా, ఎర్టిగా, ఎక్స్‌ఎల్-6 వాహనాలు బ్రాండ్‌ను నిలబెట్టాయి అని సంస్థ విక్రయాలు, మార్కెటింగ్ విభాగం సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శశాంక్ శ్రీవాస్తవ వెల్లడించారు. తాజాగా టయోటా ఇన్నోవా హైక్రాస్ వాహనాన్ని మారుతి రీబ్యాడ్జ్ చేసి ఇన్విక్టోగా తీసుకొచ్చింది.



## జిఎస్‌టి దెబ్బకు 'హవాయి' కనుమరుగు

**ముంబై, జులై 5:** పేదలు, దిగువ మధ్యతరగతి ప్రజలు ధరించే హవాయి చెప్పులు జిఎస్‌టి దెబ్బకు కనుమరుగవుతున్నాయి. పెరిగిన జిఎస్‌టితో వందలాది తయారీ కేంద్రాలు మూతపడుతున్నాయి. జిఎస్‌టి పెంపు కారణంగా దాదాపు 325 హవాయి చెప్పుల తయారీ యూనిట్లు మూతపడ్డాయని జలంధర్ రబ్బర్ గూడ్స్ మాన్యు ఫ్యాక్చరర్స్ అసోసియేషన్ తాజాగా తెలిపింది.

ఏడేళ్లక్రితం ఒక్క జలంధర్‌లోనే 400 హవాయి చెప్పుల తయారీ యూనిట్లు ఎంఎస్‌ఎంఇ పరిశ్రమలుగా ఉండేవి. జిఎస్‌టిని పెంచడం, అదే సమయంలో ప్రభుత్వ ప్రోత్సాహం లేకపోవడంతో వీటిలో దాదాపు 325 యూనిట్లు మూత



పడ్డాయని అసోసియేషన్ పేర్కొంటోంది. హవాయి చెప్పులపై జిఎస్‌టిని 5శాతం నుంచి 12 శాతానికి పెంచడమే యూనిట్ల మూసివేతకు కారణమని ఆయా పరిశ్రమల నిర్వాహకులు ఆరోపిస్తున్నారు. జలంధర్ రబ్బర్ గూడ్స్ తయారీదారుల సంఘం కార్యదర్శి రాకేష్ బెహల్ మాట్లాడుతూ, 2017 జులై 1న జిఎస్‌టిని ప్రవేశపెట్టినప్పుడు రూ.1000 కంటే తక్కువ ధర ఉన్న పాదరక్షలు, వస్త్రాలను 5శాతం జిఎస్‌టి శ్లాబ్ కింద ఉంచాలని నిర్ణయించారు. ఆ తర్వాత జిఎస్‌టి 7శాతం పెంచి 2 శాతం శ్లాబ్ కిందకు చేర్చారు. దీని ప్రభావం దేశవ్యాప్తంగా హవాయి చెప్పుల డిమాండ్, సరఫరాపై తీవ్రంగా పడింది అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతకుముందు ఈ ఉత్పత్తులపై వ్యాట్ రేటు చాలా రాష్ట్రాల్లో సున్నా లేదా కొన్ని రాష్ట్రాల్లో 0.5శాతం ఉండేది. పేదలు, దిగువ మధ్యతరగతి ప్రజలు ధరించే తక్కువ ధర హవాయి చెప్పులపై 12 శాతం జిఎస్‌టి అస్సలు సమర్థనీయం కాదని, వెంటిలేటర్‌పై ఉన్న హవాయి చెప్పుల పరిశ్రమను బతికించాలని పరిశ్రమల నిర్వాహకులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## స్టార్టప్ వ్యవస్థ బలోపేతానికి కృషి: పియూష్ గోయల్

**గురుగావ్, జులై 5:** అంకుర సంస్థలను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ చెప్పారు. స్టార్టప్‌ల వ్యవస్థను ప్రోత్సహించేందుకే తప్ప నియంత్రించేందుకు ప్రభుత్వం ప్రయత్నించబోదని ఆయన స్పష్టం చేశారు. ఆ వ్యవస్థలో భాగమైన వర్గాలే స్వీయ నియంత్రణ పాటించాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. స్టార్టప్ 20 సదస్సులో పాల్గొన్న సందర్భంగా మంత్రి ఈ విషయాలు చెప్పారు. అంకుర సంస్థల పురోగతికి అవరోధాలు కల్పించాలనేది ప్రభుత్వాల ఉద్దేశం కాదనే స్పష్టమైన సందేశం స్టార్టప్‌లకు చేరాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు.



భారత్‌లో అవకాశాలను అందిపుచ్చుకోవాలని అంకుర సంస్థలను ఆహ్వానించారు. 2030 నాటికి అంకుర సంస్థల వ్యవస్థలోకి జీ20 దేశాలన్నీ కలిసి యేటా లక్ష కోట్ల డాలర్లు పెట్టుబడులు పెట్టేలా చూసేందుకు స్టార్టప్ 20 గ్రూప్ చేస్తున్న ప్రయత్నాలు సాకారమైతే స్టార్టప్‌లకు మరిన్ని ప్రయోజనాలు చేకూరగలవని గోయల్ చెప్పారు. సరైన అంకుర సంస్థలకు పెట్టుబడుల కొరతేమీ లేదని జీ20 షెర్పా అమితాబ్ కాంత్ స్పష్టం చేశారు. పటిష్టమైన వ్యాపార విధానాలున్న మంచి స్టార్టప్‌లకు నిధుల లభ్యత బాగానే ఉందని ఆయన చెప్పారు. ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లకు పరిష్కార మార్గాలను కనుగొనేందుకు స్టార్టప్ వ్యవస్థ చురుగ్గా పని చేస్తోందని స్టార్టప్ 20 శిఖర సదస్సులో పాల్గొన్న సందర్భంగా ఆయన పేర్కొన్నారు. భారత్‌లో లక్ష పైచిలుకు స్టార్టప్‌లు, 108 యూనికార్న్‌లు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

## రూ.15లకే లీటరు పెట్రోల్..కేంద్ర మంత్రి గడ్కరీ!

**న్యూఢిల్లీ, జులై 5:** భారీగా పెరిగిన పెట్రోల్ ధరలతో సామాన్యులు ఇబ్బందిపడుతున్నారు. అయితే పెట్రోల్ ధరకు సంబంధించి కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ కీలక ప్రకటన చేశారు. లీటరు పెట్రోల్‌ను రూ.15లకే అందించవచ్చని చెప్పారు. కానీ సగటున 60శాతం ఇథనాల్, 40శాతం విద్యుత్ తీసుకుంటే లీటరుకు రూ.15 చొప్పున పెట్రోల్ లభిస్తుందని తెలిపారు. ఇలా చేస్తే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. రాజస్థాన్‌లోని ప్రతప్‌గఢ్‌లో రూ.5,600 కోట్ల విలువైన 11 జాతీయ రహదారి ప్రాజెక్టులకు గడ్కరీ శంకుస్థాపన చేశారు. 219 కిలో మీటర్ల దూరం రూ.3,775 కోట్ల వ్యయంతో నాలుగు జాతీయ రహదారులు ప్రారంభించారు. 'సగటున 60శాతం ఇథనాల్, 40శాతం విద్యుత్ తీసుకుంటే, పెట్రోల్ లీటరుకు రూ.15 చొప్పున అందుబాటులో ఉంటుంది. ప్రజలకు ప్రయోజనం చేకూరుతుంది. కాలుష్యం, దిగుమతులు తగ్గుతాయి. దిగుమతులు సొమ్ము రూ.16లక్షల కోట్లు రైతుల ఇళ్లకు వెళ్తుంది అని గడ్కరీ అన్నారు. ప్రతాప్‌గఢ్ బైపాస్ నిర్మాణం వల్ల నగరంలో ట్రాఫిక్ ఒత్తిడి తగ్గుతుంది. రాస్ నుంచి బియోరా వరకు రోడ్డు నిర్మాణంతో భిల్వారా వైపు వెళ్లే వాహనాలు సులభ తరం అవుతాయన్నారు. దుంగార్‌పూర్, ఉదయ్‌పూర్, బన్స్వారా ప్రాంతాల్లోని గిరిజన ప్రాంతాలకు మెరుగైన కనెక్టివిటీ లభిస్తుందని చెప్పారు.



## నష్టాల్లో సెన్సెక్స్, లాభాల్లో నిఫ్టీ

**ముంబై. జులై 5:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుస లాభాలకు బ్రేక్ వేసి నష్టాల్లో ముగిసాయి. విదేశీ ఇన్వెస్టర్ల కొనుగోళ్లతో కొత్త రికార్డులు నెలకొల్పుతూ దూసుకెళ్లిన సూచీలు బుధవారం అవాంతరం ఎదురైంది. ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు, ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు దిగడంతో ఒడుదుడుకుల అనంతరం సూచీలు ఫ్లాట్‌గా ముగిసాయి. చివరికి సెన్సెక్స్ 33.01 పాయింట్లు క్షీణించి 65,446.04 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 9.50 పాయింట్ల లాభంతో 19,398.50 పాయింట్ల వద్ద నిలిచింది. మారుతి సుజుకీ, టెక్ మహీంద్రా, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఐటిసి, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, బజాజ్ ఫైనాన్స్, విప్రో, టాటా మోటార్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. కన్‌స్ట్రక్షన్, హాస్పిటాలిటీ సంస్థ పికెహెచ్ వెంచర్స్ తన ఐపిఒను ఉపసంహరించుకుంది. మంగళవారంతో ముగిసిన ఐపిఒ సబ్‌స్క్రిప్షన్‌కు ఆశించిన స్థాయిలో ఇన్వెస్టర్ల నుంచి స్పందన లేకపోవడంతో ఈ నిర్ణయం తీసుకుంది. 2,56,32,000 షేర్లు సబ్‌స్క్రిప్షన్‌కు ఉంచగా, 1,67,25,800 షేర్లకు మాత్రమే బిడ్లు లభించాయి. ఈ నేపథ్యంలో ఐపిఒను ఉపసంహరించుకుంటున్నట్లు ఆ కంపెనీ ఎన్‌ఎస్‌ఇకి సమాచారం అందించింది.



## మస్క్ నిర్ణయం సరైనదే: ట్విట్టర్ సిఇఒ

**వాషింగ్టన్, జులై 5:** ట్వీట్స్ వీక్షణకు లిమిట్ తీసుకొచ్చిన మస్క్ నిర్ణయంపై ట్విట్టర్ సిఇఒ లిండా యాకారినో స్పందించారు. మస్క్ తీసుకున్న కొత్త నిర్ణయాన్ని ఆమె సమర్థించారు. ట్విట్టర్ లాంటి ప్లాట్‌ఫామ్‌ను బలపరచడానికి ఈ నిర్ణయం సహాయపడుతుందన్నారు. ఈ విషయాన్ని ఆమె తన అధికారిక ట్విట్టర్ ఖాతాలో పంచుకున్నారు. మస్క్ నిర్ణయంపై తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో సిఇఒ ట్వీట్ చేశారు. 'ట్విట్టర్ లాంటి ప్లాట్‌ఫామ్‌ను బలోపేతం చేయడానికి ఇటువంటి నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ నిర్ణయం సరైనది' అంటూ ట్విట్టర్ సిఇఒ యాకారినో తన అభిప్రాయాన్ని వెల్లడించారు. ట్విట్టర్‌లోని బాట్స్‌ను గుర్తించి అరికట్టడం కోసమే ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. అయితే ఈ నిర్ణయంతో సాధారణ యూజర్లపై ఎక్కువ ప్రభావం ఉండదన్నారు.



ఎలాన్‌మస్క్ నిర్ణయం తీసుకున్న మూడు రోజుల తర్వాత ఈ సంస్థ సిఇఒ చేసిన మొదటి ట్వీట్ ఇదే కావడం విశేషం. ట్విట్టర్ సేవల్లో శనివారం రాత్రి నుంచి అంతరాయం ఏర్పడింది. ట్వీట్లను చూడలేకపోతున్నామంటూ చాలా మంది యూజర్లు యాప్‌లో నెలకొన్న అంతరాయంపై ఫిర్యాదు చేశారు. దీనిపై మస్క్ స్పందిస్తూ ట్విట్టర్‌లో పోస్టులను వీక్షించడంపై పరిమితులు తీసుకొచ్చినట్లు ప్రకటించారు. డేటా స్క్రాపింగ్, సిస్టమ్ మానిప్యులేషన్ల సమస్యలను పరిష్కరించడానికి ఈ నిర్ణయం తీసుకొచ్చినట్లు ఆయన వివరించారు. అయితే మస్క్ నిర్ణయంపై చాలా మంది అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇదే సరైన సమయంగా భావించిన మెటా, ట్విట్టర్‌కు పోటీగా థ్రెడ్స్‌ను తీసుకురానున్నట్లు ప్రకటించిన విషయం విదితమే.

## ఇన్ఫోసిస్‌కు సిఐఎస్‌ఒ గుడ్‌బై

**న్యూఢిల్లీ, జులై 5:** భారత ఐటి సేవల సంస్థ ఇన్ఫోసిస్ వరుసగా ఎదురు దెబ్బలు చవిచూస్తోంది. ఆరు నెలల కాలంలోనే ఇద్దరు ఉన్నత స్థాయి అధికారులు కంపెనీని వీడడం ఇన్వెస్టర్లను కొంత కలవరానికి గురి చేస్తోంది. ప్రస్తుతం కంపెనీలో చీఫ్ ఇన్ఫర్మేషన్ స్ట్రాటజీ ఆఫీసర్ (సిఐఎస్‌ఒ)గా ఉన్న విశాల్ సాల్వి ఇన్ఫోసిస్‌ను వీడారు. ఆయన సైబర్ సెక్యూరిటీ కంపెనీ క్విక్‌హీల్‌కి నూతన సిఇఒగా బాధ్యతలు చేపట్టేందుకు తాజా నిర్ణయం తీసుకున్నారు. సైబర్ సెక్యూరిటీ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో సాల్వి విస్తృతమైన నైపుణ్యాన్ని కలిగి ఉన్నారు. ఇన్ఫోసిస్, పిడబ్ల్యూసి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, స్టాండర్డ్ చార్టర్డ్ బ్యాంకు, గ్లోబల్ ట్రస్ట్ బ్యాంకు, డెవలప్‌మెంట్ క్రెడిట్ బ్యాంకు, క్రాంప్టన్ గ్రీవ్స్ వంటి ప్రఖ్యాత సంస్థల్లో కీలక పాత్రల్లో పనిచేశారు. సైబర్ సెక్యూరిటీ రంగంలో 29యేళ్ల పాటు సుదీర్ఘ అనుభవం కలిగిన సాల్వి ఇన్ఫోసిస్ కంపెనీలో దాదాపు 7 సంవత్సరాలు పనిచేశారు. సైబర్ సెక్యూరిటీ పరిశ్రమలో విశ్వసనీయ సంస్థగా ఉన్న క్విక్ హీల్ సిఇఒగా విశాల్ బాధ్యతలు చేపట్టం కంపెనీకి కలిసొచ్చే అంశంగా ఉంది. నిరంతరం పెరుగుతున్న సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ భద్రత ప్రాధాన్యతలు ఈ రంగంలో వ్యాపారాన్ని పెంచుతున్నాయి. ఈ క్రమంలో సైబర్ భద్రతను అందరికీ ప్రాథమిక హక్కుగా మార్చే భాగస్వామ్య లక్ష్యానికి తాను పూర్తిగా కట్టుబడి ఉన్నట్లు విశాల్ సాల్వి తన నియామకం తర్వాత ఒక ప్రకటనలో తెలిపారు. సాల్వి బాధ్యతలు స్వీకరించిన క్విక్ హీల్ సైబర్ సెక్యూరిటీ కంపెనీ వ్యవస్థాపకుడు, అవుట్‌గోయింగ్ సిఇఒ కైలాష్ కట్కర్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా మారతారు. కస్టమర్ సెంట్రిసిటీ, ఇన్నోవేషన్ తమను ముందుకు నడుపుతుందని ఆయన తెలిపారు. భారతదేశంలోని సైబర్ సెక్యూరిటీ పర్యావరణ వ్యవస్థను మార్చడంతో పాటు ప్రపంచ పటంలో తమ స్థానాన్ని పటిష్టం చేసుకునేందుకు పూర్తిగా కట్టుబడి ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ మధ్యకాలంలో ఐటి కంపెనీ నుంచి ఉన్నతాధికారి స్థాయి వ్యక్తులు రాజీనామాలు చేయడం కొనసాగుతున్నాయి. 2023 ప్రారంభంలో ఇన్ఫోసిస్ ప్రెసిడెంట్ మోహిత్ జోషి, టెక్ మహీంద్రా సిఇఒగా చేరడానికి కంపెనీని వీడారు. దీనికి ముందు ప్రెసిడెంట్ రవికుమార్ ఎస్ కాగ్నిజెంట్ సిఇఒగా చేరారు. అలాగే సుదీప్ సింగ్ ఇన్ఫోటెక్ సిఇఒగా చేరడానికి వైదొలిగారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.